# బైబిల్ సంబంధమైన సువార్త మరియు శిష్యత్వము

shepherds
GLOBAL CLASSROOM

క్రీస్తు శరీరాన్ని శక్తివంతం చేయడానికి ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న క్రైస్తవ నాయకుల కోసం పాఠ్యాంశాలను అందిస్తు వారిని సిద్ధ పరుస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆధ్యాత్మిక శిక్షకులకు 20-కోర్సుల పాఠ్యాంశాల సాధనాన్ని అందించడం ద్వారా, స్వదేశీ శిక్షణా కార్యక్రమాల సంఖ్యను విస్తరించాలని మేము ఆశిస్తున్నాము.

ఈ కోర్సు ఉచితంగా అందుబాటులో ఉంది డౌన్‌లోడ్ చేసుకోవడానికి https://www.shepherdsglobal.org/courses

ప్రధాన రచయిత: Dr. Stephen K. Gibson

కాపీరైట్ 2023 Shepherds Global Classroom

మూడవ ఇంగ్లీష్ ఎడిషన్ నుండి తెలుగులోకి అనువదించబడింది.

థర్డ్-పార్టీ మెటీరియల్‌లు వేర్వేరు లైసెన్సుల క్రింద షేర్ చేయబడతాయి మరియు వాటి సంబంధిత యజమానుల కాపీరైట్ ద్వారా రక్షించబడతాయి.

సూచించకపోతే, అన్ని వాక్యాలు తెలుగు తెలుగు ఓల్డ్ వెర్షన్ బైబిల్ - పరిశుద్ధ గ్రంథము O.V. బైబిల్ నుచి తీసుకొనబడినవి. కాపీరైట్ © 2016 బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా అనుమతి ద్వారా ఉపయోగించబడుతుంది. ప్రపంచవ్యాప్తంగా అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

**పర్మిషన్ నోటీసు:**

ఈ కోర్సు క్రింది మార్గదర్శకాల ప్రకారం ప్రింట్ మరియు డిజిటల్ ఫార్మాట్‌లలో ఉచితంగా ముద్రించబడుతుంది మరియు పంపిణీ చేయబడుతుంది: (1) కోర్సు కంటెంట్ ఏ విధంగానూ మార్చబడకపోవచ్చు. (2) కాపీలను లాభం కోసం అమ్మకూడదు. (3) విద్యా సంస్థలు ఈ కోర్సును ఉచితంగా లేదా ట్యూషన్ ఫీజు తీస్కొని కాపీ గా ఉపయోగించు కోవచ్చు (4) Shepherds Global Classroom అనుమతి మరియు పర్యవేక్షణ లేకుండా కోర్సు అనువదించబడదు.

# విషయాసూచిక


కోర్సు యొక్క అవలోకనం ........................................ 5

(1) గొప్ప ఆజ్ఞను అంగీకరించుట ........................................ 9

(2) మార్పును తెలిపే వేదాంతశాస్త్రం ........................................ 17

(3) సువార్త యొక్క అత్యవసరత ........................................ 29

(4) సువార్త యొక్క ప్రాముఖ్యమైన అంశాలు ........................................ 35

(5) సువార్తీకరణ మరియు సువార్త ప్రాధాన్యత ........................................ 39

(6) పరిశుద్ధాత్ముని యొక్క కార్యము ........................................ 47

(7) ప్రార్థన మరియు ఉపవాసం ........................................ 53

(8) యేసు విధానం ........................................ 63

(9) సువార్త ప్రకటనలో "వంతెన" ........................................ 75

(10) రోమాకు రహదారి ........................................ 83

(11) సువార్త బోధ ........................................ 91

(12) తెరువబడిన ద్వారములు ........................................ 101

(13) సువార్తీకరణ పద్ధతులను స్వీకరించడం ........................................ 111

(14) పిల్లల పరిచర్య ........................................ 119

(15) సంఘము యొక్క రూపకల్పన ........................................ 133

(16) నిజమైన శిష్యులు ........................................ 141

(17) అధ్యాత్మిక పరిపక్వత వైపు ........................................ 153

(18) చిన్న సమూహాల నమూనా ........................................ 163

(19) శిష్యత్వము: ప్రార్థన మరియు అభ్యాసం ........................................ 177

సిఫార్సు చేయబడిన పుస్తకాలు ........................................ 181

బైబిల్ సువార్త మరియు శిష్యత్వం అసైన్‌మెంట్‌ల రికార్డ్ ........................ **Error! Bookmark not defined.**

# కోర్సు యొక్క అవలోకనం

### కోర్సు యొక్క వివరణ

ఈ కోర్సు సంఘము తన పరిచర్యను నెరవేర్చడంలో సహాయపడే ఒక సాధనం.

ఈ కోర్సు స్థానిక సంఘమే కేంద్రము అనే విషయమును నొక్కి చెబుతుంది, సువార్తయే సంఘము యొక్క లక్ష్యం అని చూపిస్తుంది మరియు సువార్త యొక్క స్వభావమే సంఘానికి ఆకారమును ఇస్తుంది.

సువార్త యొక్క ప్రాథమిక సత్యాలను వివరించడం ద్వారా, పాపిని నిజమైన మారుమనస్సు మరియు సరియైన క్రైస్తవ జీవితములోనికి నడిపించే ఆధునిక పద్ధతులలోని కొన్ని లోపాలను ఇది సరిదిద్దుతుంది.

విద్యార్థి తన పరిచర్యను అభివృద్ధి చేసుకోనుటకు సన్నద్ధమవుతారు.

కోర్సులోని చాలా పాఠాలు వివిధ రకాల సమూహాలకు పూర్తి అంశాలుగా బోధించబడతాయి. ఉదాహరణకు:- ఒక పాఠాన్ని సువార్తను ప్రకటించడానికి ఒక పద్ధతినిగా ఉపయోగించవచ్చు.

ఈ కోర్సులో శిష్యులను ఎలా తయారు చేయాలో విద్యార్థులు నేర్చుకుంటున్నారు. శిష్యత్వం కోసం ప్రత్యేకంగా కొత్త విశ్వాసులతో ఉపయోగం కోసం రూపొందించబడిన ఒక సాధనం షెపర్డ్స్ గ్లోబల్ క్లాస్‌రూమ్. మీరు కల్టివేట్ శిష్యత్వ పాఠాలు శిష్యత్వ పాఠ్య పుస్తకాన్ని shepherdsglobal.org నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. కల్టివేట్ శిష్యత్వ పాఠాలు 26 పాఠాల్లో ప్రతిదానికి విద్యార్థి పేజీలు మరియు టీచర్ గైడ్ ఉన్నాయి.

### కోర్సు యొక్క లక్ష్యాలు

(1) సంఘము యొక్క స్వభావం మరియు రూపకల్పన కొరకు సువార్త లోని తాత్పర్యంను వివరించుట.

(2) సువార్త యొక్క ప్రాథమిక సిద్ధాంతాలను సమీక్షించుట.

(3) విశ్వాసులకు ఆచరణాత్మక పద్ధతుల్లో సువార్త వివరిచుటకై శిక్షణ ఇచ్చుట.

(4) శిష్యత్వానికి సంబంధించిన సంఘము యొక్క బాధ్యతను అర్థం చేసుకొనుట.

(5) శిష్యత్వములోని బాధ్యతలు నిర్వచించుట మరియు వివరించుట.

(6) శిష్యత్వము కొరకు ఒక చిన్న సమూహాన్ని నడిపించడానికి ఆచరణాత్మక పద్ధతులను నేర్పించుట.

(7) క్రొత్తగా నమ్మిన వారిని శిష్యత్వములో నడిపించుటకు ఉపయోగించాల్సిన పాఠాల  అందించుట.

**తరగతి నాయకులకు వివరణలు మరియు పద్ధతులు**

*తరగతి నాయకులకు గమనికలు,* పాఠం యొక్క ఖచ్చితమైన భాగాలకు సూచనలతో కోర్సు అంతట చేర్చబడతాయి. ***అవి ప్రత్యేకముగా వ్రాయబడిఉన్నా యి.***

► అనేది చర్చా ప్రశ్నలు మరియు తరగతి కార్యకలాపాలను సూచిస్తుంది. చర్చా ప్రశ్న వేసేటప్పుడు, తరగతి నాయకుడు దానిని అడగాలి మరియు తరగతికి ప్రతిస్పందించడానికి అవకాశం ఇవ్వాలి. చర్చ ప్రశ్నకు సమగ్ర ప్రతిస్పందనను అందించాల్సిన అవసరం లేదు. ప్రశ్న పాఠ్య ప్రణాళికలో ప్రస్తావించబడుతుంది. నాయకుడు ఒక విద్యార్థిని ఇలా అడగవచ్చు, "ఐసయ్య, ఈ ప్రశ్నకు మీరు ఎలా సమాధానం ఇస్తారు?" వారు సాధారణంగా ముందుగా సమాధానం ఇచ్చినట్లయితే లేదా కొంతమంది విద్యార్థులు సమాధానం ఇవ్వకూడదని ఎంచుకుంటే.

ప్రతి పాఠం **ప్రత్యకమైన పనుల (అసైన్‌మెంట్‌లు)** చేత ముగుస్తుంది. అసైన్‌మెంట్‌లు పూర్తి చేసి , తదుపరి పాఠము సమయానికి ముందే అప్పగించాలి. ఒక విద్యార్థి అప్పగింతను పూర్తి చేయకపోతే, అతడు దానిని తరువాత చేయవచ్చు, సమయము యివ్వండి. ఏదేమైనా, నాయకుడు విద్యార్థులను ప్రస్తుత క్రమపరచిన పాఠాల నుండి కొనసాగించమని ప్రోత్సహించాలి, తద్వారా వారు తరగతి నుండి మరింత నేర్చుకుంటారు.

విద్యార్థులు అనేక రకాల **వ్రాతపూర్వక పనులను** పూర్తి చేస్తారు. సాధారణంగా తరగతి నాయకుడు, తరగతి సమయం ప్రారంభంలోనే వ్రాతపూర్వక పనులను సేకరించాలి. రెండు అసైన్‌మెంట్‌లు (పాఠం 6, అసైన్‌మెంట్ 1, మరియు పాఠం 14, అసైన్‌మెంట్ 1) అయిపోయయి అని సమాచారం ఇస్తే సరిపోతుంది. వాటిని రాతపూర్వక పేపర్ లో తిరగండి అవసరం లేదు.

తరగతిలో నేర్చుకున్న పద్ధతులను ఉపయోగించి విద్యార్థులు **సువార్తను చాలా మందికి ప్రకటిస్తారు**. ప్రతి ప్రెజెంటేషన్ తరువాత, వారు తమ ముఖ్యమైన అనుభవమును గురించి వ్రాస్తారు మరియు ప్రెజెంటేషన్లు ఎలా చెప్పారో తరగతిలో పంచుకుంటారు. వారు పెద్దలకు సువార్త ప్రకటనను మరియు పిల్లలకు ఒక పాఠాన్ని సిద్ధం చేస్తారు. ఈ కోర్సులో 5 మరియు 10 పాఠాలకు పైగా రెండు పరీక్షలు ఉన్నాయి. విద్యార్థులు ఏ అంశమును చూడకుండా లేదా ఒకరితో ఒకరు మాట్లాడకుండా జ్ఞాపకశక్తిలో నుండి సమాధానాలు వ్రాయాలి. తరగతి నాయకుడికి జవాబు కీ ఇవ్వబడలేదు, ఎందుకంటే అన్ని సమాధానాలు పాఠంలో సులభంగా కనిపిస్తాయి. తరగతి నాయకుడు కూడా పాఠంపై చక్కని అవగాహన కలిగి ఉండాలి.

పాఠం 13 లో సువార్త పత్రాలను పంపిణీ చేయడానికి ఆజ్ఞలు ఉన్నాయి. పంపిణీ కొరకు కొన్ని మార్గాలను ఎక్కడ పొందాలో విద్యార్థులు తెలుసుకోవాలి. వీలైతే, ఆ తరగతి సెషన్‌కు సరఫరాను చేయాలి.

విద్యార్థి **Shepherd’s Global Classroom నుండి సర్టిఫికేట్ సంపాదించాలనుకుంటే**, అతడు తరగతులన్ని సెషన్స్‌కు హాజరుకావాలి మరియు అన్ని వ్రాతపరీక్షలను పూర్తిచేయాలి. పూర్తి చేసిన పనులను రికార్డ్ చేయడానికి కోర్సు చివరిలో ఒక ఫారం అందించబడుతుంది.

# పాఠం 1

# గొప్ప ఆజ్ఞను అంగీకరించుట

## పరిచయం

► ఒక విద్యార్థి, సమూహము కొరకు మత్తయి 28:18-20 వచనాలను చదవాలి.

ఈ ఆజ్ఞ అపొస్తలులకు మాత్రమే అని కొంతమంది నమ్ముచున్నారు.

► ఈ ఆజ్ఞ ఆ రోజు విన్న ప్రజలకు మాత్రమేనా? మీ సమాధానం వివరించండి.

విలియం కేరీ 1761-1834 నివసించారు. అతడు ఇంగ్లాండ్ నుండి వచ్చాడు. అతడు చెప్పులు కుట్టేవాడు, సువార్తను వ్యాప్తి చేయాలనే బలమైన కోరికతో రగిలిపోయేవాడు. అతడు ఉన్న సంఘానికి విదేశాలలో సువార్త ప్రకటించుట మీద పెద్దగా ఆసక్తి లేదు. వారు, దేవుడు ఇప్పటికే వీరిలో నిర్ణయించుకొన్న వారే వెళ్తారు దానికి మానవ సహాయం అక్కర లేదు అని నమ్మేవారు.

ఒక పాస్టర్స్ సమావేశంలో, కేరీ చర్చ కొరకు ఒక అంశమును సూచించాడు: భూదిగంతముల వరకు క్రీస్తు సంఘానికి ఈ గొప్ప ఆజ్ఞ ఇచ్చి ఉంటే, తప్పక క్రీస్తు ఈ గొప్ప ఆజ్ఞ నేరవేర్చు వరుకు అనగా, యుగ సమాప్తి వరకు తోడై ఉంటాడు, అని అన్నాడు. సమావేశ నాయకుడు, "యువకుడా, కూర్చోండి, మీరు అతి ఉత్సాహంగా ఉన్నారు (మతోన్మాదిలా). అన్యజనులను మార్చడానికి దేవుడు ఇష్టపడినప్పుడు, అతడు మీ సహాయం లేదా నా సహాయము లేకుండా చేస్తాడు," అని అన్నాడు.

భూదిగంతముల వరకు సంఘానికి ఆజ్ఞ ఇవ్వబడిందని మనకు తెలుసు. సువార్తను ప్రకటించే వారితో, యుగ సమాప్తి వరకు తోడై ఉంటానని యేసు వాగ్దానం చేశాడు. ఈ సువార్త బాధ్యత అన్ని తరాల ద్వారా సంఘానికి చెపుతూనే ఉన్నాడు. అపొస్తలులు తమ జీవితకాలంలో ఆ పనిని పూర్తి చేయలేకపోయారు. కాని ప్రతి దేశంలోను, సకల జనులకు సువార్త ప్రకటించబడుతుందని యేసు చెప్పాడు (మత్తయి 24:14).

కాబట్టి సువార్త యొక్క బాధ్యత సంఘము యొక్క ప్రతి తరం ఒక వారసత్వంగా పొందుతుంది.

► మత్తయి 28:18-20 వివరాలను మళ్ళీ చూడండి. ప్రత్యేకంగా ఏమి ఆజ్ఞాపించబడింది?

యేసు యొక్క ఖచ్చితమైన ఆజ్ఞ ఏమిటంటే సంఘము ప్రతి స్థలానికి వెళ్లి శిష్యులనుగా చేయుట.

ఆజ్ఞలో సువార్త ప్రకటన ఉంటుంది, ఎందుకంటే అతడు మారుమనస్సు పొందితే తప్ప ఒక వ్యక్తి శిష్యుడిగా ఉండలేడు.

ఆజ్ఞ అంటే సంఘము సువార్త ప్రకటనకు మరియు శిష్యత్వ తర్ఫీదుకు ప్రాధాన్యత ఇవ్వాలి, మరియు ఉత్సాహపూరితమైన పరిచర్య చేయాలి; లేకపోతే, ఆదిమ సంఘము యొక్క ఉద్దేశము నెరవేర్చ జాలదు.

"సర్వ లోకము" (అంటే ప్రతి జాతి) అనే పదం విదేశాలకు సువార్త పని ఆజ్ఞాపించబడిందని చూపిస్తుంది, ఎందుకంటే ప్రతి జాతికి, సువార్తను వారి వద్దకు తీసుకొని వెళ్ళాలి. ఏ వర్గాన్ని, జాతిని మినహాయించకూడదు.

ఆజ్ఞ అంటే సువార్త ప్రకటించడానికి మాత్రమే కాదు. బోధించే ప్రక్రియ కూడా అవసరం ఎందుకంటే యేసు మనకు ఆజ్ఞాపించిన ప్రతిదాన్ని బోధించాలి.

> మన యజమానుడు ఆయన తన మొదటి శిష్యులకు ఒక మార్గదర్శిగా ఇచ్చిన దిశలను, హామీలను మనం పూర్తిగా తీసుకుంటే, వారు మన కాలానికి తగినట్లుగా ఉండాలని నేను ఎప్పటినుంచో నమ్ముతున్నాను. అవి మన కాలానికి కూడా ఇవ్వబడ్డాయి.
> (జె. హడ్సన్ టేలర్, "ది కాల్ టు సర్వీస్").

క్రీస్తు ఆజ్ఞలను పాటించటానికి ఉపాధ్యాయునికి పూర్తి వ్యక్తిగత సమర్పణ ఉండాలి, ఎందుకంటే అతడు మంచి మాదిరికలిగి ఉండాలి, క్రీస్తుకు విధేయత కలిగి జీవించటము ఎలాగో క్రొత్తగా నమ్మిన వారి ఎదుట దానిని చూపించాలి, విధేయతతో జీవించాలి.

మారుమనస్సు క్రీస్తుకు లోబడి ఉండుటకు కట్టుబడి ఉండాలి, ఎందుకంటే క్రీస్తు ఆజ్ఞలను నేర్చుకోవడము మాత్రమే సరిపోదు దాని ప్రకారము జీవించాలి. అతడు నేర్చుకున్న వాటిని పాటించకపోతే, అతడు శిష్యత్వపు పనిని వ్యతిరేకిస్తున్నవాడు. శిష్యత్వ ప్రక్రియ నేర్చుకొనుట మాత్రమే కాదు, దాని ప్రకారము జీవించుట.

### సువార్తీకరణ అనేది ఒక లేఖన ప్రాధాన్యత

గొప్ప ఆజ్ఞతో పాటు, సంఘానికి సువార్త ప్రకటన దేవుని ప్రాధాన్యత అని చూపించే అనేక లేఖనములు బైబిల్లో ఉన్నాయి.

*తరగతి నాయకుడికి గమనిక: విద్యార్థులు ఈ క్రింది సూచనలను పరిశీలించి, సువార్త ప్రకటన ఒక లేఖన ప్రాధాన్యత అని ప్రతి ఒక్కరూ ఎలా నిరూపిస్తారో వారికి చెప్పాలి. అందించిన వ్యాఖ్యలను చూపుతూ వారికి సహాయం చేయండి.*

**మత్తయి 9:36-38**. తన శిష్యులు పాపుల యెడల కనికరమును చూపాలని యేసు కోరుచున్నాడు. మరియు అధ్యాత్మిక కోతకు పనివారిని పంపుతామని, పంపుటకు దేవున్ని ప్రార్థించమని కోరాడు.

**అపొస్తలుల కార్యములు 4:29.** సంఘము మొదట హింసను ఎదుర్కొన్నప్పుడు, వారి మొదటి ఆందోళన వారి శారీరక ప్రమాదం కాదు, గాని సువార్తకు ఆటంకం కలిగిందని భావించారు. హింస ఉన్నప్పటికీ దేవుని వాక్యం వ్యాపించాలని వారు ప్రార్థించారు.

**అపొస్తలుల కార్యములు 11:18.** అన్యజనులకు రక్షణ అనుగ్రహించబడినదని యూదుల సంఘము దేవుణ్ణి మహిమపరిచింది.

**ఫిలిప్పీయులకు 1:18.** తాను జైలుశిక్ష అనుభవించినప్పటికీ కూడా క్రీస్తు ప్రకటించబడ్డాడని పౌలు సంతోషించాడు.

**ఎఫెసీయులకు 6:19.** సమర్థవంతమైన సువార్త ప్రకటన కొరకు ప్రార్థించమని పౌలు వేడుకొన్నాడు.

**రోమా 10:13-15.** సువార్త ప్రకటించు వారు కావాలని పౌలు నొక్కిచెప్పాడు, ఎందుకంటే రక్షణ విన్న మరియు విశ్వసించిన వారే పొందుదురు.

► ప్రజలు రక్షించబడుట చూడటానికి విశ్వసించినవాడు కోరుకోసే కొన్ని కారణాలు ఏమిటి?

**ఒక విశ్వాసి, తప్పిపోయినవారు మారుమనస్సు పొందాలని ఎందుకు కోరుకుంటాడు?**

- తప్పిపోయినవారు రక్షణపొందుటకై, మరణించడానికే పరలోకాన్ని విడిచి వచ్చిన యేసు మాదిరిని అనుసరించాలని విశ్వాసి కోరుకోవాలి.
- తిరుగుబాటుదారుడు దేవుని ఆరాధకుడిగా మార్పు చెందుట ద్వారా దేవుడు మహిమపరచబడాలని విశ్వాసి కోరుకోవాలి.
- సువార్త ప్రకటన క్రీస్తు ప్రాయశ్చిత్తము, మరియు క్రీస్తు విజయముగా విశ్వాసి చూడాలి.
- సువార్త ప్రకటన దేవుని ప్రాధాన్యమైన పనిగా ఉండగా, విశ్వాసి అందులో పాల్గొనాలి.
- వారి పాపాలకు నిత్యమైన తీర్పును ఎదుర్కొంటున్న తప్పిపోయిన పాపి పట్ల, విశ్వాసి కనికరము కలిగి ఉండాలి.

► ఒక వ్యక్తికి (తప్పు) కారణాలతో సువార్త ప్రకటించాలి అని కోరిక కలగడం సాధ్యమేనా? ఆ (తప్పు) కారణాలు ఏమైయివుంటాయి?

పరిచర్యలో విజయం సాధించాలని మరియు స్థానిక సంఘము అభివృద్ధి చెందాలని కోరుకోవడం తప్పు కాదు.

సఫలతను బట్టి అతిశయించక, ఇతర సంఘములతో పోటీ లేదా వాదనలు లేక ప్రేమతో మనం ప్రేరేపించబడటం ముఖ్యం.

కొంతమంది విశ్వాసులను సువార్త ప్రకటించడానికి దేవుడు ప్రత్యేకంగా పిలుస్తారు మరియు వారికి కృపావరములను ఇస్తాడు (ఎఫెసీయులకు 4:11). విశ్వాసులందరూ ఒకే విధంగా సువార్త ప్రకటించే నైపుణ్యం గలవారుగా ఉండరని నాయకులు గుర్తుంచుకోవాలి. ఏదేమైనా, ప్రతి విశ్వాసి, సంఘము సువార్త ప్రకటన నెరవేర్చడానికి సహాయపడుటలో కట్టుబడి ఉండాలి, మరియు సువార్తను పంచుకోవడానికి సిద్ధంగా ఉండాలి.

## కొంతమంది క్రైస్తవులు సువార్త ప్రకటించక పోవడానికి కారణాలు

► క్రైస్తవులందరూ ఎందుకు సువార్త ప్రకటించరు?

*తరగతి నాయకుడికి గమనిక: విద్యార్థులు ఈ క్రింద వ్రాయబడిన జాబితాను చూసే ముందు వారు తమకు తామే ఆలోచించగల కారణాలను జాబితా వ్రాయించాలి.*

- సాధారణ అధ్యాత్మిక ఉత్సాహం లేకపోవడం
- సువార్త ప్రకటన వ్యక్తిగత బాధ్యతగా అనుకోరు
- అధ్యాత్మిక సంభాషణను ఎలా ప్రారంభించాలో తెలియదు.
- సువార్తను ఎలా ప్రకటించాలో తెలియదు.
- అభ్యంతరాలకు సమాధానం ఇవ్వలేమేమో అనే భయం.
- లోకానికి భిన్నంగా, ప్రత్యేకముగా ఉండటంలో ఇబ్బందిపడుదురు.
- అతని ప్రయత్నాలు ప్రభావవంతంగా ఉండవేమో అనే అనుమానము.
- హింసకు భయపడువారు.

► ఈ కారణాలు ఏవైనా సరిపోతాయా?

## సువార్త పని ప్రారంభించుట

► నశించిపోయిన వారి రక్షణ నిమిత్తము ఒక వ్యక్తి ఏమీ చేయకపోతే, అతడు ఆ పని ప్రారంభించడానికి ఏమి అవసరం?

అతనికి అధ్యాత్మిక ఆసక్తి లేకపోతే, అతనికి వ్యక్తిగత, అధ్యాత్మిక పునరుజ్జీవ సలహా అవసరం.

ఒక వ్యక్తి అధ్యాత్మికంగా, సజీవంగా, ఉత్సాహంగా, మరియు గొప్ప ఆజ్ఞ నెరవేర్చుటలో పాల్గొనడానికి తన వ్యక్తిగత బాధ్యతను గ్రహించినట్లయితే, ఈ క్రింది రెండు అంశాలు అతడు ప్రారంభించడానికి అవసరమైనవి.

1. **విశ్వాసం** - సువార్తను శక్తివంతముగా ప్రకటించడానికి దేవుడు ఏమి చేస్తాడో అతడు నమ్మాలి.

2. **సిద్ధపాటు** - సువార్తను ప్రకటించడానికి ఆయనకు శిక్షణ అవసరం.

► ఒక విద్యార్థి సమూహము కొరకు యోహాను 4:28-30, 39 చదవాలి. ప్రజలను యేసు వద్దకు తీసుకురావడానికి సమరయ స్త్రీకి ఉన్న అర్హత ఏమిటి?

ఆమెకు శిక్షణ లేదు. ఆమెకు కృప యొక్క అనుభవం మరియు యేసును గురించి ఇతరులకు చెప్పే ప్రాధాన్యత ఆమె హృదయములో ఉన్నది.

ఒక వ్యక్తికి ఆ రెండు విషయాలు ఉంటే, కృప యొక్క అనుభవం మరియు ఇతరులకు చెప్పాలనే కోరిక ఉంటే, అతనికి సువార్తికుని యొక్క అతి ముఖ్యమైన అర్హతలు ఉన్నాయి. శిక్షణ మంచిది, ఒక వ్యక్తికి ఆ రెండు అర్హతలు లేనట్లయితే, ఏ శిక్షణ అయినా అతన్ని సువార్త ప్రకటించువానిగా చేయజాలవు.

> ఆయన సంఘము గెలవడానికి ఇదే మార్గం - రక్షకుడిని బాగా తెలిసిన వారి అంకితభావ జీవితాల ద్వారా, అతని ఆత్మ మరియు పద్ధతి ఇతరులకు చెప్పడానికి వారిని ప్రేరేపించింది.
> (రాబర్ట్ కోల్మన్, ది మాస్టర్స్ ప్లాన్).

**ముఖ్యమైన విషయం: మీకు సువార్త ప్రారంభించడానికి ఏమి కావాలి?**

► సువార్తను వ్యాప్తి చేయడానికి మీరు ఇప్పటికే ఏమి చేస్తున్నారు? మీరు చేస్తున్న పనితో మీరు సంతృప్తి చెందుతున్నారా?

► సువార్తను మరింత ఉత్సాహంగా మరియు సమర్థవంతంగా ప్రకటించడానికి మీకు ఏది సహాయపడుతుంది?

## సువార్తికుడి యొక్క లక్షణాలు

గొప్ప ఆజ్ఞను అంగీకరించగల వ్యక్తి గురించి మాట్లాడుదాం.

క్రొత్తగా మారుమనస్సు పొందిన వ్యక్తికూడా తన సాక్ష్యమును పంచుకోవచ్చు మరియు అతన్ని మారుమనస్సుకు నడిపించిన సత్యాలను వివరించవచ్చు.

> క్రైస్తవ సమాచార మార్పుకు ప్రధానమైన వ్యక్తి సంభాషణకర్త. అతడు ఎటువంటి వ్యక్తియై ఉండాలి. అతడు క్రైస్తవ విశ్వాసం, ప్రేమ మరియు పవిత్రత కలిగిన వ్యక్తిగా ఉండాలి. అంటే, అతడు పరిశుద్ధాత్మ యొక్క పరివర్తన శక్తి యొక్క వ్యక్తిగత మరియు వృద్ధిచెందు అనుభవాన్ని కలిగి ఉండాలి, తద్వారా యేసుక్రీస్తు యొక్క పోలిక వారి స్వభావం మరియు వైఖరిలో మరింత స్పష్టంగా కనిపిస్తుంది.
> (ది లాసాన్ కమిటీ ఫర్ వరల్డ్ ఎవాంజలైజేషన్, ది విల్లోబ్యాంక్ రిపోర్ట్)

ఏదేమైనా, సువార్తికుడుగా దీర్ఘకాలంగా ప్రభావవంతంగా దేవుడు ఉపయోగించగల వ్యక్తికి కొన్ని లక్షణాలు అవసరం. అవి.

**(1) మారుమనస్సు పొందిన వ్యక్తి**

సువార్తికుడు మారుమనస్సు పొందిన వ్యక్తియై ఉండాలి, ఎందుకంటే

1. సువార్త ప్రకటించడానికి సాక్ష్యం అవసరం.
2. మారుమనస్సు అనుభవము లేకుండా దానిని అర్థం చేసుకోలేరు.
3. మారుమనస్సు పొందిన సమయములో నిజమైన మార్పును కలిగి ఉండాలి.

మారుమనస్సు పొందని వ్యక్తి దేవుని పని చేస్తుంటే అతనికి ఏమి, ఎందుకు ఆ పని చేస్తున్నాడో అర్థం కాదు. ఆయన ఏమి చేస్తున్నాడో అర్థం చేసుకోరు మరియు తప్పు ఉద్దేశ్యాలతో ఉన్నారు.

**(2) క్రైస్తవ జీవితములో స్థిరత**

సువార్తను పంచుకునే అవకాశాన్ని మనం ఎప్పటికీ పోగొట్టుకొనకూడదు, ఒక వ్యక్తి తాను విశ్వసించిన వ్యక్తి నుండి సువార్తను విన్నప్పుడు ఆ సువార్త చాలా ప్రభావవంతంగా ఉంటుంది. మీరు ఎక్కువగా విశ్వసించే వ్యక్తులు మీకు బాగా తెలిసిన వ్యక్తులై ఉండాలి. సువార్తికుడు దేవునికి స్థిరమైన విధేయతతో, దేవునికి అంకితమైన జీవితాన్ని ప్రదర్శించాలి.

**(3) స్థానిక సంఘానికి చెందినవాడై ఉండాలి**

సువార్తికుడు సంఘములో సమర్పణ గల సభ్యుడిగా ఉండాలి, ఎందుకంటే

1. అతను ఇతరులను విశ్వస కుటుంబంలోనికి ఆహ్వానించగల సామర్థ్యం కలిగి ఉండాలి
2. క్రొత్తగా నమ్మిన వారిని శిష్యులనుగా చేయుటలో అతను సంఘము యొక్క సహాయం తీసుకోవాలి.
3. అతనికి ఆధ్యాత్మిక జవాబుదారీతనం అవసరం
4. అతనికిసంఘము యొక్క మద్దతు మరియు ప్రోత్సాహం తప్పక అవసరం.

అతడు తన అధ్యాత్మిక సోదరులు మరియు సోదరీల నమ్మకమును కలిగి ఉండాలి. అతడు సంఘములో ఉన్న నాయకత్వమును మరియు పనిని గౌరవించాలి.

అతడు క్రైస్తవుడని మరియు సంఘము లేకుండా తన పరిచర్య చేయగలడని అనుకుంటే, అతడు సంఘాన్ని సరిగా అర్థం చేసుకోలేదు మరియు సువార్త ప్రకటనను సరిగా అర్థం చేసుకోలేదు.

**(4) సత్యము విషయమై నమ్మకమైన వాడై ఉండాలి**

సువార్తను పంచుకొనే సమయములో, దేవుని వాక్యం, సత్యం యొక్క నిధి అని సువార్తికుడు నమ్మాలి. రక్షణ మరియు దేవునితో సంబంధాల నిబంధనలను బైబిల్ తెలియజేయును. మన సందేశాన్ని మరింత ఆమోదయోగ్యంగా మార్చడానికి మనం ఎప్పటికీ సత్యాన్ని మార్చకూడదు (1 కొరింథీయులకు 4:1-2).

బైబిల్ లో వ్రాయబడిన దానిని బట్టి, ప్రతి వ్యక్తి చివరికి నిత్య పరలోకమునకు గాని లేదా నిత్యమైన నరకమునకు గాని, వెళ్తారని తెలుసుకోవాలి. సువార్తికుడు ఆ వాక్య నమ్మకంతో ప్రేరేపించబడాలి.

**(5) పరిశుద్ధాత్మతో నింపబడి ఉండాలి**

పరిశుద్ధాత్మ సువార్త శక్తిని ఇస్తాడు. అతడు పాపాన్ని ఒప్పించి, అధ్యాత్మిక కోరికను ఇస్తాడు మరియు అప్పుడు పాపి విశ్వాసంతో ప్రతిస్పందించగలడు.

సువార్తికుడు పరిశుద్ధాత్మ చేత ఉపయోగించబడినప్పుడు మాత్రమే ప్రభావవంతంగా ఉంటాడు. అందువల్ల, అతడు వినయంగా దేవునిపై ఆధారపడాలి. అతడు ప్రార్ధనాపూర్వకంగా ఉండాలి. అతడు దేవుని యొద్ద నుండి నడిపింపును కోరాలి.

సువార్తికుడు ఆత్మచేత నింపబడటానికి ప్రయత్నించాలి. హృదయాన్ని శుభ్రపరచుకోవాలి మరియు పరిచర్యకు శక్తినిచ్చే ఆత్మచేత నింపబడాలి. ఆత్మయొక్క ఈ పనికై కనిపెట్టమని యేసు అపొస్తలులకు చెప్పాడు (అపొస్తలుల కార్యములు 1:4-5). అపొస్తలులు పెంతేకొస్తు పండుగ సమయములో ఆత్మచేత నింపబడుట అనే అనుభవమును అనుభవించారు (అపొస్తలుల కార్యములు 1:8, 2:4, 15:8-9).

దేవుడు ప్రత్యేకమైన ఆత్మాభిషేకం ఇచ్చే సందర్భాలు కూడా ఉన్నాయి, తద్వారా సువార్తికుడు ఒక ఖచ్చితమైన సవాలును ఎదుర్కోగలడు (అపొస్తలుల కార్యములు 13:9-12).

## పాఠం 1 అసైన్‌మెంట్‌లు

(1) గడచిన 12 నెలల్లో మీరు వ్యక్తిగతంగా సువార్త ప్రకటన మరియు శిష్యత్వానికి సంబంధించిన విషయాలలో ఎలా పాల్గొన్నారో వివరించే కొన్ని పేరాలు వ్రాయండి. భవిష్యత్తు కొరకు మీ లక్ష్యాలు ఏమిటి? ఈ కోర్సు నుండి మీరు ఏమి నేర్చుకోవాలనుకుంటున్నారు?

(2) మీ ప్రాంతంలోని సంఘములు సువార్త వ్యాప్తి కొరకు ఏమి చేస్తున్నారు? గమనించి ప్రశ్నలు అడగండి, ఆపై 2-3 పేజీల వివరణ వ్రాయండి.

# పాఠం 2

# మార్పును తెలిపే వేదాంతశాస్త్రం

## పరిచయం

*తరగతి నాయకుడికి గమనిక: ఈ పాఠంలో చర్చించిన లేఖన భాగాలతో పాటు, ఫుట్‌నోట్స్‌లో అనేక లేఖన సూచనలు అందించబడ్డాయి. తరగతి సెషన్లో వాటిని చూసేందుకు మరియు చదవడానికి తగినంత సమయం ఉండకపోవచ్చు. తరగతి నాయకుడు చదవడానికి కొన్ని బైబిల్ లేఖనాలను ఎంచుకోవచ్చు.*

మారుమనస్సు అనే పదం ఒక వ్యక్తి రక్షించబడినప్పుడు జరిగే మార్పును సూచిస్తుంది. మారుమనస్సు అనుభవానికి పాపిని నడిపించడమే సువార్త ప్రకటన యొక్క ముఖ్యలక్ష్యం.

► 1 థెస్సలొనీక 1వ అధ్యాయము చదవండి. థెస్సలొనీక మారుమనస్సు పొందినప్పుడు వారిలో జరిగిన మార్పు వివరాలు ఏమిటి?

ఒక వ్యక్తిని ఎందుకు మారుమనస్సు పొంద అవసరం ఉందో అర్థం చేసుకోవడానికి, మరియు ఒక వ్యక్తి Zమారుమనస్సు పొందినప్పుడు ఏమి జరుగుతుందో అర్థం చేసుకోవడానికి, మారుమనస్సుకు ముందు పాపి యొక్క స్థితిని మనం అర్థం చేసుకోవాలి.

## మారుమనస్సుకి ముందు మానవ పరిస్థితి

► ఒక వ్యక్తి రక్షింపబడటానికి ముందు అతని పరిస్థితిని మీరు ఎలా వివరిస్తారు?

ఆదాము చేసిన పాపం వల్ల, ప్రతి వ్యక్తి పుట్టినప్పుడు దేవుని నుండి వేరు చేయబడతాడు (రోమా 5:12). అంటే ప్రతి వ్యక్తి స్వార్థపరుడు మరియు తనదైన సొంత మార్గంలో వెళ్తాడు.

**పాపి యొక్క నాలుగు లక్షణాలు క్రింది పేరాల్లో ఇవ్వబడ్డాయి.**

ఒక వ్యక్తి ఎన్నుకోవడము ప్రారంభించిన వెంటనే, అతడు పాపం చేయడం ప్రారంభిస్తాడు. **ప్రతి పాపి అనేక పాప క్రియల్లో దోషి** (రోమా 3:23).

పాపం దేవుని ధర్మశాస్త్రమును మీరడమే (1యోహాను 3:4. యాకోబు 2:10-11). ఎందుకంటే దేవుడు న్యాయవంతుడు, పాపాన్ని చూచి చూడనట్లుగా ఉండడు మరియు ప్రతివ్యక్తి అతడు చేసిన దానికి తీర్పు తీర్చును (2 కొరింథీయులకు 5:10, ప్రకటన 20:12-13). వ్యక్తి యొక్క అపరాధమును గూర్చిన ప్రశ్న, లేదా అతని తీర్పును గురించి ప్రశ్న లేదు. ప్రతిపాపి ఇప్పటికే ఖండించబడ్డాడు (యోహాను 3:18-19).

**పాపి దేవునికి శత్రువు** (రోమా 5:10). దేవునికి వ్యతిరేకంగా చేసిన పాపాలను తీసివేయకపోతే పాపి దేవునితో సంబంధంలోనికి రాడు.

పాపి కూడా **తన కోరికలు అపరిశుద్ధమైనందున** దేవునితో సంబంధానికి అనర్హుడిని అనే స్థితిలో ఉన్నాడు.(ఎఫెస్సి 2:3) అతడు పాపానికి దాసుడు అయినందున, **పాపి తన పరిస్థితిని మార్చుకొనుటకు శక్తిలేనివాడు** (రోమా 5:20, 7:23).

కాబట్టి పాపికి అవసరమైన రక్షణ ఏమిటి? పాపి దోషి కాబట్టి, రక్షణ అంటే పాప క్షమాపణ. అతడు దేవుని శత్రువు కాబట్టి, రక్షణ అంటే దేవునితో సంధి. అతడు అపవిత్రుడు కాబట్టి, రక్షణ అంటే ప్రాయశ్చిత్తం. అతడు శక్తిలేనివాడు కాబట్టి, రక్షణ అంటే శక్తివంతమైన విమోచన. ఇవి పాపికి అవసరమైన రక్షణకు సంబంధించిన కొన్ని అంశాలు మాత్రమే.

మారుమనస్సు సమయంలో, పాపి క్షమించబడతాడు, దేవునితో రాజీపడతాడు, పరిశుద్ధపరచబడతాడు మరియు పాపపు శక్తి నుండి విమోచన పొందుతాడు. కొరింథీయులకు విశ్వాసుల మునుపటి పాపపు పరిస్థితిని పౌలు వివరించాడు, ఇందులో చాలా భయంకరమైన పాపాలు ఉన్నాయి. అతడు ఇలా అన్నాడు "మీలో కొందరు అట్టివారై యుంటిరి గాని, ప్రభువైన యేసు క్రీస్తు నామమునను మన దేవుని ఆత్మయందును మీరు కడుగబడి, పరిశుద్ధపరచబడినవారై నీతిమంతులుగా తీర్చబడితిరి" (1 కొరింథీయులకు 6:11).

## సిలువ యొక్క అవసరం

ఏ వ్యక్తి తన పాపానికి తానే వెల చెల్లించలేడు. పాపం అనంతుడైన దేవునికి వ్యతిరేకంగా ఉంటుంది, మరియు మానవాళికి చెల్లించడానికి అనంతమైన విలువ ఏమీ లేదు.

ఒక వ్యక్తి తన అవసరం గురించి ఏమీ చేయలేడు; అందువల్ల, రక్షణను పొందటానికి మానవాళికి ఎటువంటి ప్రయత్నము సరిపోదు (గలతీయులకు 3:21) మానవుడు తనకుతానే రక్షణ పొందటం సాధ్యమైతే, యేసు సిలువపై చనిపోవడం అవసరం లేదు (గలతీయులకు 2:21).

► దేవుడు క్షమించాలి అనుకొంటే, కేవలం సిలువ లేకుండా ఎందుకు క్షమించలేడు?

దేవుడు పరిశుద్ధుడు గనుక, ఆయన తన సత్యం మరియు న్యాయము ప్రకారమే తీర్పు చేయాలి (రోమ 2:5-6)

క్రీస్తు బలి జరగకపోతే, ఊహించుకోండి. ప్రాయశ్చిత్తం లేకుండా దేవుడు పాపాలను క్షమించినట్లయితే?

ప్రాయశ్చిత్తం లేకుండా దేవుడు పాపాన్ని క్షమించినట్లయితే,

- పాపం ముఖ్యం కాదని అనిపిస్తుంది.
- దేవుడు అన్యాయస్థుడు, అపవిత్రుడని కూడా అనిపిస్తుంది.
- దేవుని దృష్టిలో ఒక వ్యక్తి సరైన పని చేసిన దానికి మరియు తప్పు పని చేసే వ్యక్తికి మధ్య చాలా తక్కువ తేడా ఉన్నట్లు అనిపిస్తుంది.

క్షమాపణ ప్రాయశ్చిత్తం లేకుండా ఉంటే, దేవునిని న్యాయమైన మరియు పరిశుద్ధమైన దేవునిగా ఆరాధించలేము. ప్రాయశ్చిత్తము లేకుండా క్షమించడం చివరికి దేవుని గౌరవించుటకు బదులుగా అవమానపరుస్తాము.

కానీ , దేవుడు ప్రేమగలవాడు మరియు క్షమించాలని కోరుకుంటున్నాడు. మానవాళి శిక్షకు అర్హులే అయినప్పటికీ, మానవాళిని శాశ్వతంగా కోల్పోయిన పాపపుస్థితిలో వదిలేయడానికి ఆయన ఇష్టపడలేదు.

సిలువపై యేసు చేసిన త్యాగం అనంతమైన విలువతో కూడిన త్యాగాన్ని అందించింది. యేసు అర్హత (1) **పాపము చేయకపోవడం ద్వారా** (2 కొరింథీయులకు 5:21) (ఆయన పరిపూర్ణుడు గనుక తనకు రక్షణ అవసరము లేదు ), మరియు (2) ఆయన **దేవుడు మరియు మానవుడు**.

ప్రాయశ్చిత్తం క్షమాపణకు అవసరమైనదాన్ని అందిస్తుంది. ఇప్పుడు, దేవుడు తన వాగ్దానం పై నమ్మిక ఉంచువారిని క్షమించగలడు. సిలువపై చేసిన త్యాగాన్ని అర్థం చేసుకున్న ఎవరూ కూడా దేవుడు పాపాన్ని తమాషాగా లేదా మామూలుగా భావిస్తాడని నమ్మలేరు.

ప్రాయశ్చిత్తం దేవుడు తన వాగ్దానాన్ని విశ్వసించే పాపిని నీతిమంతుడిగా పరిగణించే మార్గాన్ని అందిస్తుంది, మరియు దేవుడు ఇంకా న్యాయంగా ఉండగలుగుతాడు. ప్రాయశ్చిత్తం ఎలా పనిచేస్తుందో రోమా 3:20-26 తార్కిక వివరణ ఇస్తుంది.

దేవుడు కలుగజేసిన రక్షణమార్గమే, ఖచ్చితమైనమార్గం అని బైబిలు చెబుతుంది. ఒక వ్యక్తి క్రీస్తుపై విశ్వాసం ద్వారా కృప చేత కలుగు రక్షణను తిరస్కరిస్తే, అతడు ఎన్నటికి రక్షింపబడడు (మార్కు 16:15-16, అపోస్తలులకార్యములు 4:12, హెబ్రీయులకు 2:3)

రక్షణ యొక్క సిద్ధాంతాన్ని కృపద్వారా మాత్రమే తెలుసుకోవడం, విశ్వాసంద్వారా మాత్రమే పొందడం చాలా ముఖ్యం. రక్షణ కృపవల్ల మాత్రమే, ఎందుకంటే దాన్ని సంపాదించడానికి లేదా అర్హత సాధించడానికి మనం ఏమీ చేయలేము. ఇది విశ్వాసంద్వారా మాత్రమే ఎందుకంటే దానిని పొందటానికి మనం ఏమీ చేయలేము. మనము దేవుని వాగ్దానాన్ని మాత్రమే నమ్మగలము.

## మొదటిది కృప

► మొదట ఏది జరుగుతుంది: దేవునికి మానవుని ప్రతిస్పందన లేదా మానవునిలో దేవుని పని?

దేవుని కృప పాపి హృదయంలోకి ప్రవేశించి, అతని పాపాలను ఒప్పింప చేస్తుంది మరియు క్షమాపణ కోరుకునేలా చేస్తుంది (తీతు 2:11, యోహాను 1:9, రోమా 1:20) దేవుని సహాయం లేకుండా పాపి తన పాపాలను విడిచిపెట్టుట సాధ్యము కాదు. విడిచిపెట్టడానికి శక్తిలేనివాడు (యోహాను 6:44) దేవుడు పాపికి, సువార్తకు ప్రతిస్పందించే సామర్థ్యాన్ని ఇస్తాడు. ఒక వ్యక్తి రక్షింపబడకపోతే, అది అతనికి కృప లేకపోవడం వల్ల కాదు; అయితే దేవుడు ఇచ్చిన కృపకు స్పందించలేక పోవడమే.

సర్వలోక పాపాల కొరకు యేసు మరణించాడు, మరియు ప్రతివ్యక్తి రక్షింపబడాలని దేవుడు కోరుకుంటున్నాడు (2 పేతురు 3:9, 1 యోహాను 2:2, 1 తిమోతి 4:10) దేవునికృప ప్రతివ్యక్తికి ప్రతిస్పందించే సామర్థ్యాన్ని ఇస్తుంది, కాని అతడు ఎవరిని బలవంతం చేయడు. అందుకే పశ్చాత్తాపం చెందడానికి మరియు విశ్వసించుటకు దేవుడు పాపిని పిలుస్తాడు (మార్కు 1:15)

## పశ్చాత్తాపం యొక్క నిర్వచనము

► పశ్చాత్తాపం అంటే ఏమిటి?

పశ్చాత్తాపం అంటే, ఒక పాపి తననుతాను దోషిగా మరియు శిక్షకు అర్హుడిగా గుర్తించుట మరియు అతడు తన పాపాలను విడిచిపెట్టడానికి సిద్ధపడుట.

యెషయాలోని ఈ వచనం పశ్చాత్తాపాన్ని వివరిస్తుంది:

> భక్తిహీనులు తమ మార్గమును విడువవలెను దుష్టులు తమ తలంపులను మానవలెను వారు యెహోవావైపు తిరిగినయెడల ఆయన వారియందు జాలిపడును వారు మన దేవునివైపు తిరిగినయెడల ఆయన బహుగా క్షమించును (యెషయా 55:7).

పశ్చాత్తాపం అంటే, దేవుడు తనను క్షమించే ముందు, పాపి తన జీవితాన్ని సరిచేసుకొని తననుతాను నీతిమంతునిగా చేసుకోవాలి అని కాదు. అది అసాధ్యం, ఎందుకంటే ఒక వ్యక్తి పాపానికి దాసుడుగా ఉన్నాడు మరియు తననుతాను విడిపించుకోలేడు; పాపి తన పాపములనుండి విమోచించడానికి దేవుడు సిద్ధంగా ఉన్నాడని గ్రహించాలి.

► రక్షణ కృప ద్వారానే లభిస్తుంది; కాబట్టి, రక్షణకు పశ్చాత్తాపం ఎందుకు అవసరం?

క్షమాపణకు విశ్వాసం మాత్రమే అవసరం, కాని క్రీస్తుపై నిజమైన విశ్వాసం ఒక వ్యక్తి తన పాపాలకు పశ్చాత్తాపం చెందుతాడు. క్రీస్తు వైపు తిరగడం (విశ్వాసం) మరియు పాపములను విడిచిపెట్టుట (పశ్చాత్తాపం) ఈ రెండు అదే సమయంలో జరుగుతాయి, కాని విశ్వాసం పాపానికి దూరంగా ఉండడాన్ని సాధ్యం చేస్తుంది. ఈ రక్షించే విశ్వాసం దేవుని వరం (ఎఫెస్సి 2:8-9). ఎందుకంటే పశ్చాత్తాపం లేకుండా రక్షణ ఉండదు. ఒక వ్యక్తి పశ్చాత్తాపం చెందడానికి ఇష్టపడకపోతే, అతడు పాపం నుండి రక్షింపబడడానికి ఇష్టపడడు.

ఒక వ్యక్తి పశ్చాత్తాపపడక పోతే, అతడు పాపం యొక్క చెడును, చెడుగా అంగీకరించడు. అతడు పాపం ఎందుకు విడిచిపెట్టాలో అతడు చూడకపోతే, తన పాపం నిజముగా చెడ్డదని అతడు చూడలేడు. తన పాపం చెడు అని అతడు చూడకపోతే, అతనికి క్షమాపణ ఎందుకు అవసరమో అతనికి నిజముగా అర్థం కాలేదు.

ఒక వ్యక్తి సాకు లేకుండా తననుతాను నిజముగా దోషిగా చూడకపోతే, అతడు శిక్షకు అర్హుడు, అతడు పశ్చాత్తాపపడలేదు. అతడు పాపి అని ఒప్పుకున్నా, పాపం కొనసాగించడానికి అనుకూలమైన మతాన్ని కోరుకుంటే, అతడు పశ్చాత్తాపపడలేదు ఎందుకంటే అతన్ని దోషిగా చేసిన పనిని కొనసాగించాలని కోరుకుంటున్నాడు.

## రక్షించే విశ్వాసము యొక్క నిర్వచనము

► ఒక వ్యక్తికి రక్షించే విశ్వాసం ఉంటే, అతడు ఏమి నమ్ముతున్నాడని అర్థం?

**(1) తనకుతాను నీతిమంతునిగా చేసికొనుటకు తాను ఏమీ చేయలేనని అతడు గ్రహిస్తాడు.**

> మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది మీవలన కలిగినది కాదు, దేవుని వరమే. అది క్రియలవలన కలిగినదికాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు (ఎఫెసీయులకు 2:8-9).

అతడు తాను ఏమీ చేయలేడు (క్రియలు) పాక్షికంగా కూడా రక్షింపబడటానికి అర్హుడు కానని అతడు గ్రహిస్తాడు.

**(2) తన పాప క్షమాపణకు క్రీస్తు బలి సమృద్ధిగా సరిపోతుందని అతడు నమ్ముతాడు.**

> ఆయనే మన పాపములకు శాంతికరమైయున్నాడు; మన పాపములకు మాత్రమేకాదు. సర్వలోకమునకును

శాంతికరమైయున్నాడు (1 యోహాను 2:2).

*శాంతికరము* అంటే మన క్షమాపణను సాధ్యం చేసే బలియాగము.

**(3) విశ్వాసం యొక్క స్థితిపై దేవుడు తనను క్షమించాడని అతడు నమ్ముతాడు.**

> మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును (1 యోహాను 1:9).

క్షమించబడుటకు ఇతర పరిస్థితులు కూడా ఉన్నాయని అతడు అనుకుంటే, కృపద్వారా పూర్తిగా కాకుండా క్రియలద్వారా కొంతవరకు రక్షింపబడాలని అతడు ఆశిస్తాడు.

## మారుమనస్సు

► ఒక విద్యార్థి, సమూహం కొరకు అపోస్తలుల కార్యములు 26:16-18 చదవాలి. పౌలు పరిచర్యలో ఈ వచనాలు ఏమి చెబుతున్నాయి?

ప్రజలను మారుమనస్సులోనికి నడిపించడం పౌలు యొక్క ప్రధాన పరిచర్య. 18వ వచనం మారుమనస్సుని వివరిస్తుంది. చీకటిలో నుండి వెలుగులోనికి మరియు సాతాను శక్తి నుండి దేవుని వైపుకు తిరగడం ఇందులో ముఖ్యమైనది. పరిశుద్ధపరచబడినవారు క్షమాపణపొందుట మరియు వారసత్వాన్ని పొందడం ఇందులో ఉన్నాయి. ఇది క్రీస్తుపై విశ్వాసం ద్వారా జరుగుతుంది.

> చిత్తశుద్ధితో ఉన్న పాస్టర్ "నిర్ణయాలతో" సంతృప్తి చెందడు, కాని క్రీస్తుతో తమ సంబంధాన్ని ఆసక్తిగా కొనసాగించే విశ్వాసులతో; దేవుని వాక్యానికి ఆకలితో ఉన్న విశ్వాసులు, క్రైస్తవ ప్రేమలో నడుచుకునేవారు, క్రీస్తు మరణం మరియు పునరుత్థానంపై విశ్వాసం ద్వారా నిరంతరం పంచుకునేవారు, మరియు ఆపకుండా ప్రార్థన చేసేవారు.
> (తిమోతి కీప్, "బైబిల్ ఎవాంజెలిజం మరియు మార్పిడి యొక్క సమగ్రత")

పాపి నుండి క్రైస్తవునిగా మారడం గొప్ప పరివర్తన. బైబిల్ దీనిని క్రొత్త జన్మ అని పిలుస్తుంది (2 కొరింథీయులకు 5:17). కాగా ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతనసృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్త వాయెను.

మారుమనస్సు పొందిన వ్యక్తి విగ్రహాలను మరియు దేవుని పట్ల పూర్తి విధేయతకు వ్యతిరేకంగా విభేదించే మతపరమైన ఆచారాలను వదిలివేస్తాడు (1 థెస్సలొనీక 1:9).

జీవిత మార్పు సాధారణంగా ఇతరులను ఆశ్చర్యపరుస్తుంది (1 పేతురు 4:3-4). ఒక వ్యక్తి ఎందుకు అంతగా మారుతాడో వారికి అర్థం కాదు. ఆ వ్యక్తి యొక్క సన్నిహితులు మరియు బంధువులు అతన్ని హింసించవచ్చు (మత్తయి 10:34-36).

మార్చబడిన వ్యక్తి ఇకపై ప్రపంచంలోని కోరికలు మరియు ప్రాధాన్యతలయందు ఆనందించడు. ఈ వ్యత్యాసం అతడు మారుమనస్సు పొందాడు అను సాక్ష్యాలలో ఒకటి (1 యోహాను 2:15). మారుమనస్సు పొందిన వ్యక్తి ఇతర విశ్వాసులను ప్రేమిస్తాడు మరియు వారితో సహవాసం కోరుకుంటాడు (1 యోహాను 3:14).

మారుమనస్సు పొందిన వ్యక్తి కోరికలు మారుతాయి. అతడు ఇంకా శోధనలను కలిగి ఉంటాడు, కాని అతడు పాపపు శోధనలను ఎదిరించగలడు ఎందుకంటే అతడు ఇకపై పాపపు కోరికల ద్వారా నియంత్రించబడడు. అతడు దేవుని కృపను అనుభవించినందున అతనికి దేవుని వాక్యముపై అమితమైన ఆశ ఉంటుంది (1 పేతురు 2:2-3).

మారుమనస్సు పొందిన వ్యక్తి దేవున్ని ప్రేమించాలి మరియు దేవుణ్ణి సంతోషపరచాలను కొంటాడు. అతడు దేవుని ఆజ్ఞలను కఠినమైన మరియు అసహ్యకరమైనదిగా పరిగణించడు (1 యోహాను 5:2-4).

మారుమనస్సు పొందిన వ్యక్తి దేవునితో వ్యక్తిగత సంబంధాన్ని కొనసాగిస్తాడు, ముఖ్యంగా ప్రార్థనలో ప్రతి విషయాన్ని దేవునికి తెలియజేస్తాడు (1 కొరింథీయులకు 1:2).

► మీ స్వంత మాటలలో, ఒక వ్యక్తి మారినప్పుడు సంభవించే పరివర్తన గురించి చెప్పండి.

## క్రొత్త జన్మ యొక్క లక్షణాలు

ఒక వ్యక్తి క్రొత్తగా జన్మించి నప్పుడు, అన్ని విషయాలు క్రొత్తగా మారుతాయని బైబిలు చెబుతోంది. క్రొత్త విషయాలలో ఈ క్రింది విధంగా ఉన్నాయి:

- క్రొత్త స్వభావం - దైవిక స్వభావం (2 పేతురు 1:4).
- క్రొత్త యజమాని - పరిశుద్ధాత్మ ద్వారా క్రీస్తు (మత్తయి 23:10, రోమా 8:14 ).
- దేవుని వాక్యాము కొరకు క్రొత్త ఆకలి (1 పేతురు 2:2).
- ప్రేమ యొక్క క్రొత్త వైఖరి (రోమా 5:5, 1 యోహాను 4:7-8).
- కుమారునిగా లేదా కుమార్తెగా దేవునితో క్రొత్త సంబంధం (యోహాను 1:12).
- పరిశుద్ధాత్మలో క్రొత్త సహాయకుడు (యోహాను 14:16, రోమా 8:26-27).
- మనం పాపంలో పడితే యేసుక్రీస్తులో క్రొత్త న్యాయవాది (1 యోహాను 2:1).

- నిత్యజీవానికి క్రొత్త మరియు సజీవ నిరీక్షణ (రోమా 8:12, 1 యోహాను 3:2).

## రక్షణ యొక్క వ్యక్తిగత నిశ్చయత

► ఒక వ్యక్తి తాను క్రైస్తవుడని భావించడానికి ఏ సరిగాని కారణాలు ఉండవచ్చు?

ఒక వ్యక్తి తాను క్రైస్తవుడని అనుకోవచ్చు ఎందుకంటే

- అతడు బాప్తిస్మం తీసుకున్నాడు.
- అతడు సంఘ సభ్యుడు.
- అతడు కొన్ని క్రైస్తవ సిద్ధాంతాలను నమ్ముచున్నాడు.
- అతడు కొన్ని మతపరమైన ఆచారాలను అనుసరించుచున్నాడు.
- అతడు సరైన క్రియల ప్రమాణాన్ని అనుసరించుచున్నాడు.
- అతడు అధ్యాత్మిక అనుభవాలు కలిగి ఉన్నాడు.
- అతడు విశ్వాసం యొక్క నిర్ణయం మరియు వృత్తిని ఎన్నుకున్నాడు.

బైబిల్ ప్రకారం, వీటిలో ఏదీ అతడు క్రైస్తవుడని నిశ్చయత ఇవ్వడానికి సరిపోదు.

మనం రక్షింపబడ్డామని ఖచ్చితంగా తెలుసుకోవచ్చని బైబిలు చెబుతుంది. దేవుడు మనలను అంగీకరించాడని మనకు విశ్వాసం ఉంటుంది. మనం భయంతో జీవించాల్సిన అవసరం లేదు, ఎందుకంటే మనం దేవుని దత్తపుత్రులమని దేవుని ఆత్మ మనకు నిశ్చయత ఇస్తున్నాడు (రోమా 8:15-16).

తీర్పు దినం గురించి మనం భయపడాల్సిన అవసరం లేదు (1 యోహాను 4:17). ఎందుకంటే ఈ నిశ్చయత చాలా సమగ్రమైనది. కొందరు పరలోకానికి ప్రవేశం పొందుతారని ఆశిస్తున్నారు, కానీ అది మనకు లభించే ఉత్తమమైన నిశ్చయత కాదు. దాని కంటే గొప్ప నిశ్చయత మనకు లభిస్తుంది. మానవాళి అందరికీ రక్షణ అందుబాటులో ఉందని భావించడం సరిపోదు. ఒక వ్యక్తి తన స్వంత రక్షణ గురించి తెలుసుకోవాలి.

► ఒక వ్యక్తి తాను రక్షింపబడ్డాడని ఎలా ఖచ్చితంగా తెలుసుకోగలడు?

కొంతమంది వారి భావాలపై ఆధారపడి ఉంటారు, కాని భావాలు మారిపోగలవు మరియు భావాలు తప్పుదారి పట్టించగలవు.

ఒక వ్యక్తి యొక్క మార్పు చెందినా జీవితం, సాక్ష్యం ఇస్తుంది, కానీ ఆ సాక్ష్యం కొన్ని సార్లు సరిపోదు. ఆ సాక్ష్యం అనేది ప్రారంభం నుంచి కనిపించదు. రక్షణ యొక్క ఫలితాలు కనిపించడానికి సమయం పడుతుంది. అందువల్ల, మారిన జీవితం మాత్రమే నిశ్చయతకి ఆధారం కాదు.

విశ్వాసి రక్షణకు లేఖనాధార మార్గాన్ని అనుసరించాడని తెలుసుకోవడం ద్వారా తన రక్షణకు ఖచ్చితంగా నిశ్చయత తెలుసుకోవచ్చు. ఒకరు నిజముగా పశ్చాత్తాపపడి బైబిల్ నిర్దేశించినట్లు విశ్వసిస్తే, దేవుడు తనను క్షమించాడని నమ్మడానికి అతనికి హక్కు ఉంటుంది. అతడు మారుమనస్సు పొందుతాడు మరియు దేవున్ని నమ్ముతాడు, దేవుని యొక్క పరిశుద్ధాత్మ అతడు దేవుని బిడ్డగా మారాడు అని సాక్ష్యమిస్తాడు, అదే రక్షణ నిశ్చయత.

ఒక వ్యక్తి నిజముగా పశ్చాత్తాపపడనప్పుడు తాను రక్షించబడ్డానని భావించడానికి ప్రయత్నిస్తే, అతడు గందరగోళానికి గురవుతాడు మరియు తననుతాను మోసం చేసుకోవచ్చు.

ఒక వ్యక్తి (1) నిజముగా పశ్చాత్తాపపడితే, (2) దేవుని వాగ్దానాన్ని గ్రంథంలో విశ్వసిస్తే, (3) ఆత్మ యొక్క సాక్ష్యాన్ని స్వీకరిస్తే, అతడు ఎప్పటికి మోసపోడు. ఈ నిశ్చయత దేవుని వాక్యంపై ఆధారపడింది, ఇది ఖచ్చితంగా నమ్మదగినది. దేవుడు ఎల్లప్పుడు తన వాగ్దానాలను నెరవేర్చువాడు.

## రక్షణకు సంబంధించిన 10 పదాలు

**సమాధనపరచుట**: ఈ పదం యొక్క అర్థము శత్రువులుగా ఉన్నవారు మళ్ళీ సమాధానమును పొందుట. రక్షణలో, మనము దేవునితో సమాధానము పొందియున్నము (2 కొరింథీయులకు 5:19, రోమా 5:1).[1]

**తుడిచివేయబడుట**: ఈ పదం యొక్క అర్థము వ్రాయబడిన వ్రాతను తుడిచివేయుట. రక్షణలో, మన పాపాల పత్రము తుడిచివేయబడి, తొలగించబడుతుంది (హెబ్రీయులకు 8:12).

**శాంతపరచుట**: ఈ పదం యొక్క అర్థము ఒకరి కోపాన్ని **మళ్ళించడానికి వాడే పదాన్ని** సూచిస్తుంది. రక్షణలో, యేసు బలి మనకు వ్యతిరేకంగా ఉన్న దేవుని కోపాన్ని దూరం చేస్తుంది (1 యోహాను 2:2).

**విమోచన**: ఈ పదం యొక్క అర్థము ఎవరైనా ఒకరిని ఒక శక్తి నుండి రక్షించుట. రక్షణలో, మనల్ని సాతాను మరియు పాపపు శక్తి నుండి బయటకు తీసుకొనివచ్చుట (లూకా 1:74, రోమా 6:6, 12-18).

[1] ఈ వచనాలు నీతిమంతత్వము మరియు సమాధానమును గూర్చి మాట్లాడుచున్నవి.

**వెలచెల్లించుట**: ఈ పదం యొక్క అర్థము ఎవరినైన విడిపించుటకై ధర చెల్లించబడును. రక్షణలో, యేసు మరణం వెల ద్వారా, మన పాపం యొక్క దాసత్వము మరియు శిక్ష నుండి విడుదల పొందాము (ఎఫెస్సి 1:7, తీతు 2:14).

**నీతిమంతులనుగా చేయుట**: ఈ పదానికి అర్థము ఎవరైనా నీతిమంతులుగా, లేదా నిర్దోషులుగా ప్రకటించబడుట. రక్షణలో, అపరాధి పాపిని, నీతిమంతులుగా పరిగణిస్తారు ఎందుకంటే యేసు అతని స్థానంలో బాధపడ్డాడు (2 కొరింథీయులకు 5:19, రోమా 5:1).

**పరిశుద్ధపరచుట**: ఈ పదానికి అర్థము ఎవరైనా పవిత్రులు అని అర్థం. రక్షణలో, పాపి దేవుని పరిశుద్ధ కుమారునిగా మార్చబడతాడు (1 కొరింథీయులకు 1:2, ఎఫెస్సి 1:1, కొలొస్సయులకు 1:1, ఫిలిప్పి 1:1).

**దత్తత**: ఈ పదం యొక్క అర్థము ఎవరైనా మరొకరికి చట్టబద్దమైన బిడ్డ అగుట. రక్షణలో మనం దేవుని పిల్లలు అవుతాం (యోహాను1:12, రోమా 8:15).

**పునర్జన్మ/ క్రొత్త జన్మ**: ఈ పదానికి అర్థము ఎవరైనా మళ్ళీ జీవితాన్ని ప్రారంభించుట. రక్షణలో విశ్వాసి క్రొత్త జీవితాన్ని ప్రారంభిస్తాడు (ఎఫెస్సి 2:1, యోహాను 7:38-39, గలతీయులకు 4:29, యోహాను 3:5).

**ముద్రించుట**: ఈ పదం యొక్క అర్థము ఎవరు యజమానుడుగా ఉన్నాడో చూపించడానికి ఏదో గుర్తు గుర్తించబడిందని అర్థం. రక్షణలో, మనలోని పరిశుద్ధాత్మ, మనలను దేవునికి చెందిన వ్యక్తిగా గుర్తిస్తాడు (ఎఫెస్సి 1:13).

**నివారించడానికి లోపం: పశ్చాత్తాపం లేని మతం**

విశ్వాసం ద్వారా కృప చేత రక్షణ అని విన్నప్పుడు తాను రక్షింపబడ్డానని సులభంగా భావించే ఒక రకమైన వ్యక్తి ఉన్నాడు. అతడు నిజంగా పశ్చాత్తాపపడలేదు ఎందుకంటే అతడు అది అవసరం లేదని. దేవుని తీర్పుకు అర్హుడైన పాపిగా తననుతాను ఎప్పుడూ చూడలేదు. కృప అంటే అతడు తన సొంత మార్గంలో వెళ్ళగలడని అతడు భావిస్తాడు. అతడు క్రైస్తవ మతం యొక్క సత్యాన్ని అంగీకరించినందున, అతడు క్రైస్తవుడని అనుకుంటాడు, అయినప్పటికీ అతనికి పరివర్తన లేదు. అతడు తన సొంత ఇష్టానికి ఎప్పుడూ లొంగిపోలేదు; బదులుగా, అతడు దేవుణ్ణి తన జీవితంలో ఒక భాగంగా అంగీకరించాడు మరియు ఇప్పటికీ తన ఇష్టానుసారంగా ఎక్కువగా జీవిస్తాడు. లేఖన వివరణ ప్రకారం, ఇది దేవునితో రక్షించే సంబంధానికి నాంది కాదు.

**పాఠం 2 అసైన్‌మెంట్‌లు**

(1) ఈ పాఠంలో రక్షణకు సంబంధించిన అంశాల కొరకు 10 పదాలను అధ్యయనము చేసాము. కొన్ని పేరాగ్రాఫ్లలో, దేవునితో మీ సంబంధంలో మీకు ఏవి చాలా ముఖ్యమైనవిగా ఉన్నాయో వివరించండి. మీరు మరింత లోతుగా ఆలోచించాల్సినవి ఏవైనా ఉన్నాయా?

(2) మీ దేశంలో మరియు ముఖ్యంగా మీ స్వంత ప్రాంతంలో కనిపించే క్రైస్తవ మతం యొక్క పద్ధతుల ఆధారంగా, క్రైస్తవుడిగా ఉండటానికి ప్రజలు ఏమి అనుకుంటున్నారు? 2-3 పేజీలలో, అనేక రకాల వ్యక్తులను వివరించండి మరియు ఒక క్రైస్తవుడు అనగానే వారు ఏమి చెబుతారు. వారి పశ్చాత్తాపం, రక్షించే విశ్వాసం లేదా ఇతర సిద్ధాంతాల గురించి వారి అభిప్రాయంలో ఏమి తప్పున్నాయను వివరించండి.

# పాఠం 3

# సువార్త యొక్క అత్యవసరత

## పరిచయం

► సువార్త వినకుండా ఒక వ్యక్తి రక్షించబడగలడా? సువార్త ప్రకటన అవసరమా?

ఇశ్రాయేలు ప్రజలతో లేదా మరియు సంఘముతో సంబంధం లేకుండా దేవుని కృప ద్వారా రక్షణ పొందినవారి ఉదాహరణలను లేఖనంలో మనం చూడగలము. మోషే జీవించడానికి ముందు మరియు బైబిల్ గ్రంథం యొక్క ఒక పేజీ కూడా రాయడానికి ముందే యోబు యథార్థవర్తనుడుగా ఉన్నాడు మరియు చెడుతనమును విసర్జించాడు. బిలాము దేవునితో సంబంధములో ఉన్నాడు మరియు కలల ద్వారా కాకుండా నేరుగా దేవుని నుండి సందేశాలను అందుకున్న దీర్ఘదర్శిగా పిలువబడ్డాడు. "ఖచ్చితంగా దేవుని భయం ఈ ప్రదేశంలో లేదు" అని అబ్రాహాము అనుకున్న తరువాత, అబీమెలెకు అబ్రాహాము కంటే నీతిమంతుడు అని చెప్పబడినది. రోమీయులకు 1:21-32లో అన్యజనులు దేవుని గురించి నేర్చుకోగలిగినప్పటికీ, వారు దేవుని గురించి నేర్చుకున్న వాటిని తిరస్కరిస్తారు, ఇది వారిని దుర్స్థితిలో ఉన్నారని వివరిస్తుంది; (కీర్తన 19 మరియు రోమా 10:18 చూడండి).

"యెహోవా మర్మము ఆయన యందు భయభక్తులుగల వారికి తెలిసియున్నది ఆయన తన నిబంధనను వారికి తెలియజేయును" (కీర్తన 25:14). నిబంధన అనేది మానవునితో దేవునికి సంబంధించిన నిబంధనలు. అందరూ పాపం చేసినందున, దీనికి కృప అవసరం. ఒక వ్యక్తి పూర్తిగా దేవుని పూజిస్తూ ఉంటే, దేవుడు అతనితో సంబంధం కలిగి ఉండి, అతడు తన యొద్దకు వచ్చు మార్గమును చూపును.

యేసు తప్ప వేరే నామము ద్వారా రక్షణ లేదని బైబిలు చెబుతోంది (అపొస్తలుల కార్యములు 4:12). అయితే, పాత నిబంధనలో రక్షింపబడిన ప్రజలకు యేసు పేరు తెలియదు. వారు దేవుడు వాగ్దానము చేసిన విమోచన మరియు క్షమాపణను నమ్మినవారు, అది యేసు ద్వారా అనుగ్రహించబడెను. అదేవిధంగా, ఇంకా యేసు యొక్క నామము విని ఉండకపోయిన వ్యక్తులు, రక్షణ కొరకు దేవుని యందు నమ్మిక ఉంచి అది యేసు ద్వారా అనుగ్రహించబడును అని ముందుగానే నమ్మిరి.

అందుచేత, రక్షణ వేరే నామము ద్వారా కలుగదు అంటే అర్థం ఏమిటి? రక్షణకు ప్రత్యామ్నాయ మార్గాలు ఏవి లేవని అర్థం. విమోచన యొక్క ఇతర ప్రణాళిక ద్వారా ఒక వ్యక్తి రక్షించబడలేడు. యేసు గురించి తెలిసిన వ్యక్తి యేసును

తిరస్కరించకూడదు అని కూడా దీని అర్థం, ఎందుకంటే యేసును తిరస్కరించడం అంటే రక్షణను తిరస్కరించడం లేదా రక్షణకు ఇతర మార్గాల కొరకు ఎదురు చూడటం లాంటిదే.

యేసు ఇలా చెప్పాడు, "ఎవరైనా తన చిత్తాన్ని చేస్తారో, ఆయన బోధను తెలుసుకుంటారు." ఇది ఒక వ్యక్తి నిజాయితీగా దేవుణ్ణి వేడుకొనుచున్న వ్యక్తికి ఇవ్వబడిన వాగ్దానము, అతడు ఏమి తెలుసుకోనవలేనో అతనికి దేవుడు చెబుతాడు. "నిజమైన వెలుగు ఉండెను; అది లోకములోనికి వచ్చుచు ప్రతి మనుష్యుని వెలిగించుచున్నది." (యోహాను 1:9). ఒక వ్యక్తి యేసును గురించి వినకపోయినా పరిశుద్ధాత్మ వారికి యేసు యొక్క వెలుగును బయలుపరచును.

మానవ సువార్తికుల నుండి సువార్త వినడానికి ముందే చాలా మందికి దర్శనాలు లేదా ఇతర ప్రత్యేక ప్రత్యక్షతల ద్వారా వారు దేవుని యొద్దకు వచ్చిరి. ఉదాహరణకు, ఆధునిక కాలంలో చాలా మంది ముస్లింలు దేవుని నుండి సందేశం అందుకున్న తరువాత మారుమనస్సు పొందిరి.

► సువార్తను నిజముగా అర్థం చేసుకోవడానికి ముందు దేవుని నుండి ప్రత్యేక సంభాషణను పొందిన ఒకరి గురించి మీరు విన్నారా?

కాబట్టి, మానవ సువార్తికుల ద్వారా సువార్త వినకుండా ఒక వ్యక్తి దేవుణ్ణి కనుగొని, రక్షింపబడటం సాధ్యమని మనం చూస్తాము. అయినప్పటికీ, ప్రతి ఒక్కరూ అత్యవసరంగా వినవలసిన సందేశం సువార్త అని బైబిల్ వివరిస్తుంది.

రోమా పత్రిక సువార్త యొక్క అత్యవసరతను వివరిస్తుంది. అపోస్తులుడైన పౌలు రోమీయులకు వ్రాసిన పత్రికలో "రక్షణ కలుగజేయుటకు అది దేవుని శక్తియై యున్నది అని చెప్పాడు (రోమా 1:16). సువార్తను వారి వద్దకు తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరికీ తాను రుణస్థుడనని చెప్పాడు (రోమా 1:14). అతడు మనము కేవలం దేవుని క్షమాపణ వాగ్దానమును నమ్మి నీతిమంతులమైతిమి అనే సత్యమును స్థాపించాడు (రోమా 3:26; రోమా 5:1).

> ఉత్తర భారతాన ఉన్న విస్తారమైన మైదానంలో, మిషనరీ ఎన్నడూ లేని వెయ్యి గ్రామాల పొగను నేను కొన్నిసార్లు ఉదయాన్నే చూశాను - క్రీస్తు లేకుండా, దేవుడు లేకుండా, మరియు ప్రపంచంలో నిరీక్షణ లేకుండా ఉన్న ప్రజలు ఉన్న గ్రామాలు ఎన్నో.
> (రాబర్ట్ మోఫాట్).

అప్పుడు, సువార్త యొక్క అత్యవసర భావన వస్తుంది. అతడు వారు ఎలా నమ్మారు అని చెప్పాడు, "వారు విశ్వసింపనివానికి ఎట్లు ప్రార్థన చేయుదురు? విననివానిని ఎట్లు విశ్వసించుదురు? ప్రకటించువాడు లేకుండ వారెట్లు విందురు?" (రోమా 10:14). "కాగా వినుట వలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును" (రోమా 10:17). వినేవారిలో విశ్వాసాన్ని కలిగించడానికి దేవుడు సువార్తను ఉపయోగిస్తాడు. సువార్త ప్రకటించడం పాపులను రక్షించే దేవుని సాధారణ పద్ధతి.

వర్తమానికుడు లేకుండా వారు రక్షణ పొందగలిగితే, ఒకవర్తమానికుడు ఎందుకు అంత ముఖ్యమైనవాడు?

## మిషనరీలు ఎందుకు అవసరం?

మిషనరీ స్టీవ్ హైట్ ఈ ప్రశ్నకు *మిషనరీలు ఎందుకు అవసరం?* ఇలా సమాధానం ఇచ్చారు:

> సాధారణ సమాధానం ఏమిటంటే, మనుష్యులు, వారు వెలుగును చూసినప్పుడు, దానిని తిరస్కరించారు. యేసు "నిజమైన వెలుగు ఉండెను; అది లోకములోనికి వచ్చుచు ప్రతి మనుష్యుని వెలిగించుచున్నది" అని యోహాను 1:9 మనకు తెలియజేస్తుంది. సృష్టి దేవుణ్ణి తెలియజేయుచున్నదని పౌలు ప్రకటించాడు (రోమా 1:19-20) మరియు మనుష్యులు "వారు దేవుని నెరిగియు ఆయనను దేవునిగా మహిమపరచలేదు " (రోమా 1:21). యోహాను ఈ విధమైన పరిస్థితిని అంచనా వేసాడు: "ఆ తీర్పు ఇదే; వెలుగు లోకములోనికి వచ్చెను గాని తమ క్రియలు చెడ్డవైనందున మనుష్యులు వెలుగును ప్రేమింపక చీకటినే ప్రేమించిరి" (3:19). మానవుని నశించిన హృదయం చీకటిని ఇష్టపడుతుంది. హృదయము యొక్క మోసం మరియు తీరని దుష్టత్వం కారణంగా (యిర్మీయా 17:9), మానవుని పాపపు హృదయం దేవుని నుండి దూరమైనది.
>
> అందుచేత, మిషనరీలు మళ్ళీ సువార్త వెలుగును తప్పక తీసుకొని వెళ్ళాలి! రెండవ సారి అవకాశాలు సువార్త వెలుగుతున్న మంటతో రాయబారులను దేవుడు పంపుచున్నాడు "వారు చీకటిలో నుండి వెలుగులోకి తిరిగిరి" అని ఉంటుంది (అపొస్తలుల కార్యములు 26:18).

యేసు శిష్యులను సువార్త ప్రకటించుటకు పంపినప్పుడు, ఒక పట్టణము వారి సందేశాన్ని ఒప్పుకోవడం లేదు అంటే, వారు పట్టణన్ని విడిచి వారి పాద ధూళిని అక్కడ దులపాలి అన్నారు. తీర్పు రోజు ధూళి వారికి వ్యతిరేకంగా సాక్ష్యంగా ఉంటుందని ఆయన అన్నారు. వారి పాదాల నుండి వచ్చిన దుమ్ము సువార్త ప్రకటించే దూత వారి పట్టణానికి వచ్చాడని రుజువు చేస్తుంది. సువార్తను తిరస్కరించేవారికి ఎప్పుడూ సువార్త వినని వారికంటే దారుణమైన తీర్పు ఉంటుంది. సొదొమ నుండి వచ్చిన ప్రజలకన్నా వారు తీవ్రంగా తీర్పు తీర్చబడతారని యేసు చెప్పాడు. సువార్త విన్నవారికి గొప్ప ప్రయోజనాన్ని ఇస్తుందని ఈ సంగతి మనకు చెబుతుంది (మార్కు 6:11).

కాపరి ఈరిక్ హిమెలిక్ ఈ వివరణతో (మిషనరీలు ఎందుకు అవసరం?) ప్రశ్నకు సమాధానమిచ్చారు:

> మనము మిషనరీలను పంపుతాము, ఎందుకంటే మిషనరీలను పంపుట ద్వారా సువార్త సందేశం వ్యక్తిగతంగా ఉత్తమంగా తెలియజేయబడుతుంది. సువార్త సత్యం దేవుని గురించి లేదా పరిశీలన చేయవలసిన మత విశ్వాసాలను గురించి వ్యక్తిత్వం లేని వాస్తవాల సమీక్ష కాదు; ఇది యేసుక్రీస్తు వ్యక్తిత్వము మూర్తీభవించింది.

మిషనరీలు క్రీస్తుకు రాయబారులు, ఆయన సందేశం, మరియు ఆయనతో సమాధానపరచు పరిచర్యకు రాయబారులు (2 కొరింథీయులకు 5:20).

మిషనరీలు అవసరం ఎందుకంటే సువార్త సందేశం యొక్క ప్రత్యక్ష, సంబంధ సంభాషణ లేకుండా, సువార్త ప్రభావితముగా ఉండదు. చాలా మంది కోల్పోతారు. మన నిష్క్రియాత్మకత కారణంగా ప్రజలు కోల్పోతున్నారని మనము నమ్మాలనుకోవడం లేదు, కానీ రోమా 10:13-15 స్పష్టంగా ఉంటుంది: "విననివానిని ఎట్లు విశ్వసించుదురు?" విచారకరమైన సత్యం, వారు వినలేరు. మిషనరీలను పంపడం మరియు వారికి మద్దతు ఇవ్వడం అత్యవసరం. దేవుడు మనలను పిలిచిన పనిని పూర్తి చేస్తాడని అనుకోవడం పరిష్కారం కాదు. దేవుడు మనకు గొప్ప ఆజ్ఞ ఇచ్చాడు; మరియు ఎవరికి ఎక్కువగా ఇవ్వబడుతుందో, వారి దగ్గర నుండి ఎక్కువ ఆశిస్తాడు. మనము దేవుని కృపకు ప్రతిస్పందనగా మనము మిషనరీలను పంపుతాము. మరియు దేవుడు తన గొప్ప హృదయము ద్వారా మన విశ్వాసమును బట్టి ప్రజలను తనవైపునకు ఆకర్షించుకొనును.

## సువార్త యొక్క అనుభవపూర్వక ఉపయోగం

సువార్త అనేది నశించిపోయిన వారిని రక్షించడానికి దేవుడు రూపొందించిన ప్రభావవంతమైన సాధనం. ఇది "రక్షించుటకు దేవుని శక్తియై ఉన్నది" (రోమా 1:16). ఈ ప్రశ్నను మళ్ళీ పరిశీలిద్దాం: సువార్త వినకుండా ఒక వ్యక్తి రక్షించబడగలిగితే, మనం మిషనరీలను ఎందుకు పంపాలి? ఇలాంటి కొన్ని ప్రశ్నలను పరిశీలిద్దాం. నా ప్రార్థనలు లేకుండా ఒక వ్యక్తి రక్షించబడగలిగితే, నేను అతని కొరకు ఎందుకు ప్రార్థించాలి? ఒక వ్యక్తి ఒకటి కంటే ఎక్కువసార్లు సువార్త వినకుండా రక్షించబడగలిగితే, మనం మరలా అతనికి ఎందుకు సువార్త చెప్పాలి? సంఘము లేకుండా ఒక వ్యక్తి రక్షించబడగలిగితే, మనకు సంఘములు ఎందుకు ఉండాలి? స్పష్టమైన సమాధానం, "అవును, అతన్ని రక్షించవచ్చు, కానీ దానికి చాలా తక్కువ అవకాశం ఉంటుంది." ప్రజలను రక్షించడానికి దేవుడు రూపొందించిన మార్గాలు ఇవి.

> 2011 నుండి ప్రపంచ జనాభా ఏడు బిలియన్లకు పైగా ఉంది. ప్రతి రోజు 153, 000 మందికి పైగా మరణిస్తున్నారు, కాని ప్రపంచ జనాభా ఇప్పటికీ ప్రతి రోజు 220, 000 పెరుగుతుంది. ప్రతి నిమిషం 100 మందికి పైగా మరణిస్తున్నారు. మీరు ఈ పాఠం చదవడం ప్రారంభించినప్పటి నుండి 1, 000 మందికి పైగా మరణించారు. చనిపోయే ముందు వారిలో ఎంతమంది సువార్త విన్నారు?

పాపులను దేవుని వద్దకు తీసుకురావడానికి పరిశుద్ధాత్మ ఉపయోగించే సాధనం దేవుని వాక్యం. దేవుని వాక్యము ద్వారా ప్రజలు తిరిగి జన్మించారని బైబిల్ కూడా చెబుతుంది (1 పేతురు 1:23, 25).

సువార్త వినడానికి ముందు రక్షింపబడిన వారు మిషనరీలకు దాదాపు ఎవరూ దొరకరు. సువార్త లేకుండా దేవుడు నిజాయితీగల వ్యక్తిని రక్షిస్తాడనే వాస్తవం ఆయన న్యాయాన్ని చూపిస్తుంది, కానీ ఆయన రూపొందించిన సాధారణ మార్గాలను మనం నిర్లక్ష్యం చేయడాన్ని ఇది సమర్థించదు. సాధారణంగా, సువార్త వినని వారు నశించిపోతారు. "నేను సువార్త ప్రకటించకపోతే నాకు శ్రమ" (1 కొరింథీయులకు 9:16).

► ఒక విద్యార్థి, సమూహం కొరకు మత్తయి 9:35-38 చదవాలి.

ప్రజల అవసరాల పట్ల యేసుకు బలమైన కనికరము ఉంటుంది. అతడు బోధించుటలో మరియు స్వస్థపరచుటలో రద్దీగా ఉన్నాడు.

ప్రజల అధ్యాత్మిక అవసరాల గురించి యేసు చాలా శ్రద్ధ వహించాడు. వారు రక్షింపబడి దేవుణ్ణి తెలుసుకోవాలని ఆయన కోరుకున్నారు. ఈ భాగములో, యేసు ప్రజల సమూహాలను చూశాడు మరియు వారి అధ్యాత్మిక అవసరాలకు బలమైన కనికరము కలిగి ఉన్నాడు. వారు కాపరి లేని గొర్రెలవలె ఉన్నారని ఆయన చూశాడు. ఆయన కోత విస్తారముగా ఉన్నది, కోతకు పనివారిని పంపుమని కోత యజమానుని వేడుకోనుడని చెప్పాడు.

యేసు తన శిష్యులకు ప్రార్థన చేయమని చెప్పాడు. దేవుడు పనివారిని పంటను కోయుటకు పంపమని ప్రార్థించమని చెప్పాడు.

► ప్రార్థనను ప్రార్థించమని యేసు శిష్యులకు ఎందుకు చెప్పాడు? మనం ప్రార్థించినా, ప్రార్థన చేయకపోయినా దేవుడు దీన్ని చేయాలనుకుంటున్నాడు, ఇది సరియైనదా?

దేవుడు పనివారిని పంపుతాడని మనం ప్రార్థించినప్పుడు, మనము దేవుని చిత్తానుసారముగా ప్రార్థిస్తున్నాము. ఈ కారణం చేత, దేవుడు మన ప్రార్థనకు సమాధానం ఇస్తాడని మనకు తెలుసు.

విశ్వాసులు ఈ ప్రార్థనను ప్రార్థించటానికి మరొక కారణం ఉంటుంది. యేసు తన కనికరమును, సువార్త ప్రకటించే మనస్సును శిష్యులు కలిగి ఉంటారని ఈ ప్రార్థన చేయమన్నాడు. వారు ఈ ప్రార్థనను తరచుగా ప్రార్థిస్తే, వారు పంటను గురించి గట్టిగా పట్టించుకోవడం ప్రారంభిస్తారు. వారు పనిలో పాల్గొనాలని మరియు ఇతరులను కూడా ఒప్పించాలని కోరుకుంటారు.

యేసు కోరుకొన్న వాటి విషయాల గురించి మనం పట్టించుకోవాలనుకోవాలి. శిష్యులు చేసిన ప్రార్థన మనము చేయాలి, తద్వారా మన మీద అదే ప్రభావము చూపును.

## ఒక మిషనరి యధార్థ సంఘటన

జైలులో బోధించడానికి మిషనరీల బృందం వెళ్ళింది. అక్కడ వేలాది మంది ఖైదీలు ఉన్నారు, వారిలో ఎక్కువ మంది హంతకులు మరియు ఉగ్రవాదులు ఉన్నారు. మిషనరీలు ఆరుబయట ఒక వేదికపై వారికి బోధించారు. వేదిక చుట్టూ, మిషనరీలను రక్షించడానికి తుపాకులతో కాపలాదారులను ఉంచారు. సువార్త ప్రసంగం ముగింపులో, ఖైదీలలో ఎవరైనా క్రొత్త నిబంధనను తీసుకొనుటకు ముందుకు రావాలనుకుంటున్నారా? అని బోధకుడు అడిగాడు. ముప్పై మంది ఖైదీలు ముందుకు వచ్చారు.

కొన్ని వారాల తరువాత మిషనరీలు మళ్ళీ అదే జైలును సందర్శించారు. వాక్య పరిచర్యకు ముందు, వార్డెన్ వారితో మాట్లాడుతూ, క్రొత్త నిబంధనలను తీసుకున్న ముప్పై మంది ఖైదీలను ఇతర ఖైదీలు చంపారు అని చెప్పాడు. మిషనరీలు మళ్ళీ సువార్త బోధించిన తరువాత చివరిలో వారు, మళ్ళీ, ఎవరికైన క్రొత్త నిబంధన కావాలా అని మరల పిలుపును ఇచ్చారు. ఇప్పుడు మూడువందల మంది ఖైదీలు ముందుకు వచ్చారు. సువార్తకు ప్రతిస్పందించినందుకు ముప్పై మంది చనిపోయారని వారికి తెలుసు, కాని సువార్త వారికి విలువైనది కనుక, వారు తమ ప్రాణాలను పణంగా పెట్టడానికి ఈ మూడువందల మంది సిద్ధంగా ఉన్నారు. వారు విన్న సందేశం విలువను వారు గ్రహించారు.

## పాఠం 3 అసైన్‌మెంట్‌లు

(1) ఈ రెండు ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి కొన్ని వాక్యాలను వ్రాయండి. సువార్తను ఎప్పుడూ వినని వ్యక్తికి రక్షణపొందడానికి ఏదైనా అవకాశం ఉందా? మనం మిషనరీలను, సువార్తికులను ఎందుకు పంపించాలి?

(2) యోనా గ్రంథము చదవండి. సువార్త ప్రకటించువారి యొక్క అత్యవసరతను గమనించండి. ఈ చరిత్రలో దేవుని ఆందోళన ఏమిటి? యోనా యొక్క ఆందోళనలు ఏమిటి? మీ పరిశీలనలలో మీరు గ్రహించిన వాటిని 1-2 పేజీలను వ్రాయండి.

# పాఠం 4

# సువార్త యొక్క ప్రాముఖ్యమైన అంశాలు

### తరగతి నాయకుడికి గమనిక

*ప్రతి అంశమునకు సంబంధించిన వచనాన్ని ఎవరైనా ఒకరు చదవండి, ఆపై ఎవరైనా మరొకరు అంశము యొక్క వివరణను చదవనివ్వండి. మరియు తరగతిలో ఆ ప్రశ్నను క్లుప్తంగా చర్చించండి.*

### సువార్త యొక్క ప్రాముఖ్యమైన అంశాలు

ఈ క్రింది అంశాలు సువార్తకు అవసరమైనవి. ఒక వ్యక్తిని వీటిని పూర్తిగా అర్థం చేసుకోకుండా రక్షించబడటం సాధ్యమే. ఏదేమైనా, ఈ అంశాలలో దేనినైనా నిరాకరించడము ద్వారా సువార్త యొక్క పునాదిని తొలగించే అవకాశము ఉన్నది. ఈ ముఖ్యమైన వాటిలో దేనినైనా తిరస్కరించే వ్యక్తి లేదా సంస్థ రక్షణకు సరిగాని మార్గాలను నమ్ముతూ మరొక సువార్త అభివృద్ధికి దోహదపడును.

## ఆధునిక సువార్తీకరణ లోపాలు

ఈ రోజులలో చాలా మంది సువార్తికులు ప్రతి వ్యక్తి పాపము విషయమై దోషి అని మరియు దేవుని తీర్పుకు అర్హుడని నొక్కి చెప్పడం ఇష్టం లేదు.

ప్రజలు చెడ్డవారు ప్రజలకు చెప్పడం ఇష్టం లేదు.

వారు వ్యతిరేక విషయాలకు బదులుగా సానుకూల విషయాల గురించి మాట్లాడాలనుకుంటున్నారు.

వారు శాశ్వతమైన వాటి కంటే రక్షణ యొక్క సంబంధించిన తక్షణ ప్రయోజనాలను అందించాలనుకుంటున్నారు, ఎందుకంటే వారు భూసంబంధమైన విషయాల గురించి ఆందోళన చెందుతున్న వ్యక్తులతో మాట్లాడుతున్నారు.

> మారుమనస్సు అనేది గత జీవితముతో వేరుగా ఉంటుంది, అది మరణ పరంగా చెప్పబడుతుంది. మనము క్రీస్తుతో సిలువ వేయబడ్డాము. అతని శిలువ ద్వారా, మనము భక్తిలేని ప్రపంచానికి, దాని దృక్పథానికి మరియు దాని ప్రమాణాలకు మరణించాము (ప్రపంచ సువార్త కోసం లాసాన్ కమిటీ, ది విల్లోబ్యాంక్ రిపోర్ట్).

దేవుని ధర్మశాస్త్రం ఒక చెడ్డ విషయం, రక్షణకు అది శత్రువు, క్రియల ద్వారా రక్షింపబడాలని కోరుకునే ప్రజలకు మాత్రమే ఇది ముఖ్యమని వారు సూచిస్తున్నారు. ధర్మశాస్త్రము మంచిది మరియు పరిశుద్ధమైనదని బైబిల్ చెబుతుంది (రోమా 7:12-14); దేవుణ్ణి సంతోషపెట్టాలనుకునే వ్యక్తి జీవితములో దేవుని సూచనలను అనుసరించడానికి ప్రయత్నిస్తాడు (కీర్తన 119:1-8).

దేవుని ప్రమాణం అసాధారనమైనది మరియు అసమంజసమైనది మీ పాపాలకు మీరు కారణం కాదని అది వారు సూచిస్తున్నారు.

సమస్య ఏమిటంటే, ఒక వ్యక్తి నిజముగా అపరాధి కాకపోతే, అతడు నిజముగా పశ్చాత్తాపపడలేడు. అతడు తప్పు చేయాలని ఎంచుకున్నాడని తెలియకపోతే అతడు చేసిన పనికి క్షమాపణ వేడుకోలేడు. ఒక వ్యక్తి క్షమాపణ కోరినప్పుడు తననుతాను పాపి అని నిజముగా నమ్మకపోతే, ఒప్పుకొనకపోతే, అతడు నిజముగా తన మానవ తప్పిదాలను దేవుని అంగీకరించమని అడుగుతున్నాడు.

వాస్తవం ఏమిటంటే పాపపు స్వభావంతో జన్మించినందుకు పాపులు ఖండించబడరు. వారు ఉద్దేశపూర్వక పాపాలకు మరియు దేవునికి వ్యతిరేకంగా తిరుగుబాటు యొక్క వైఖరికి ఖండించారు (యూదా 15).

చాలా మంది దేవుడు ప్రేమాస్వరూపి మరియు క్షమించేవాడు అని నమ్ముతారు, కానీ వారు ఒక నీతిగల న్యాయాధిపతి అని నమ్మరు. వారు మారుమనస్సు పొందక పోయినా దేవుని దగ్గరకు వెళ్ళినప్పుడు తప్పక క్షమిస్తాడు అని నమ్ముదురు. వారు విన్న ఈ అసంపూర్ణ సువార్త వారి పాపాలలో వారికి మరింత సౌకర్యంగా ఉండడానికి ద్రోహదపడును.

ఒక వ్యక్తి క్రైస్తవుడైతే అతనికి సంతోషకరమైన జీవితం ఉంటుందని చాలా మంది ఆధునిక సువార్తికులు నొక్కిచెప్పారు. పాపం సంతృప్తి చెందదని వారు చెప్తారు, కాని దేవుడు దానిని చేస్తాడు. ఒక వ్యక్తి ప్రేమ, శాంతి మరియు ఆనందాన్ని పొందుతారని వారు అంటున్నారు. ప్రతి వ్యక్తి జీవితానికి దేవునికి అద్భుతమైన ప్రణాళిక ఉందని, అది ఒక వ్యక్తి రక్షణలోనికి వస్తే ఆ ప్రణాళిక నెరవేరుతుందని వారు అంటున్నారు.

ఈ వాగ్దానాలను తప్పుగా అర్థం చేసుకోవచ్చు. దేవుడు ప్రేమను, శాంతిని ఇస్తాడు, కాని దేవుణ్ణి తిరస్కరించే వ్యక్తులతో ఈ విభేదాలు ఉంటాయి (మత్తయి 10:34-36). అతడు ఆనందాన్ని పాడుతాడు., కానీ అదే సమయంలో హింస ఉండవచ్చు (1 థెస్సలొనీక 1:6). అతడు ప్రతి వ్యక్తిని గూర్చి అద్భుతమైన ప్రణాళికను కలిగి ఉన్నాడు, కాని ఒక క్రైస్తవుడు కఠినమైన పరిస్థితులను మరియు విషాదాలను, శ్రమలను అనుభవించవచ్చు (2 కొరింథీయులకు 11:24-27). ఒక వ్యక్తి క్రైస్తవుడిగా మారాలని నిర్ణయించుకుంటే, అతని జీవిత పరిస్థితి బాగుంటుందని అతడు భావిస్తే, అతడు నిరాశ చెందవచ్చు. కొంతమంది వారు క్రైస్తవులు కాబట్టి తీవ్రంగా బాధపడుతున్నారు.

క్రైస్తవులుగా, మనం కఠినమైన పరిస్థితులను ఎదుర్కొన్నప్పటికీ, దేవునితో జీవితం అద్భుతమైనదని మనము అర్థం చేసుకున్నాము. దేవుని సేవ చేయడం అద్భుతమైన జీవితం అని మనం చెప్పగలం. అయినప్పటికీ, చాలా మంది సేవ చేయని వ్యక్తులకు అద్భుతమైన జీవితం అంటే ఏమిటో సరైన ఆలోచన లేదు. అద్భుతమైన జీవితాన్ని వివరించమని మీరు వారిని అడిగితే, వారు ఆరోగ్యం, డబ్బు, స్వేచ్ఛ, శాంతి మరియు ఇతర మంచి పరిస్థితుల గురించి మాట్లాడుతారు. హింసించబడిన, బాధపడుతున్న క్రైస్తవుడికి అద్భుతమైన జీవితం ఉందని వారు అర్థం చేసుకోలేరు. కాబట్టి, ఒక క్రైస్తవుడైతే అతనికి అద్భుతమైన జీవితం లభిస్తుందని మీరు ఒక పాపికి చెబితే, మీరు వాగ్దానం చేస్తున్నది ఆయనకు అర్థం కాలేదు.

సువార్త గురించి తప్పు అవగాహనతో మరో సమస్య ఉంటుంది. ఒక వ్యక్తి తననుతాను తీర్పుకు అర్హుడైన పాపిగా చూడకుండ సందేశాన్ని అంగీకరించవచ్చు. అతడు పాపం యొక్క తీవ్రతను చూడనందున, అతడు నిజముగా పశ్చాత్తాపపడడు. అతడు పాపం నుండి రక్షణ కొరకు కాదు, ఇతర ప్రయోజనాల కొరకు చూస్తున్నాడు. అతడు రక్షింపబడ్డాను అని అనుకుంటాడు కానీ అతడు రక్షింపబడలేదు.

అతని జీవితములో రక్షణ కొరకైన నిజమైన మేలులు పొందలేడు ఎందుకంటే అతడు రక్షంచబడలేదు, రక్షించబడినట్లు అతడు కొద్దిసేపు ప్రయత్నిస్తాడు, తరువాత నిరాశతో వదులుకుంటాడు.

సరిగాని సువార్త యొక్క చెత్త ఫలితం ఏమిటంటే, నిరాశ చెందిన వ్యక్తి భవిష్యత్తులో సువార్తకు ప్రతిస్పందించే అవకాశం తక్కువ.

సారాంశంలో, ఆశీర్వాదకరమైన జీవితం యొక్క సువార్తతో సమస్యలు

1. దేవుడు వాగ్దానం చేయని దాన్ని నేను వాగ్దానం చేస్తున్నాను.
2. నేను పాపిని తప్పుగా అర్థం చేసుకున్నాను.
3. ఒక వ్యక్తి నిజముగా మార్చబడకపోవచ్చు.
4. అతడు ఆశించిన ప్రయోజనాలను అతడు పొందడు.
5. అతని భవిష్యత్తులో సువార్తను అంగీకరించే అవకాశం తక్కువ.

► ఒక విద్యార్థి, సమూహం కొరకు అపొస్తలుల కార్యములు 14:21-23 చదవాలి. అపొస్తలులు క్రొత్తగా నమ్మిన వారికి ఏమి చెప్పారు?

క్రీస్తు నందు విశ్వాసమును బట్టి లోకము వారిని ద్వేశించును అని యేసు తన శిష్యులకు చెప్పాడు. చివరి వరకు వారు సహిస్తే తప్ప వారు రక్షింపబడరని ఆయన వారితో చెప్పాడు. సువార్త రచయితలలో ముగ్గురు ఈ పదాలను వ్రాసారు (మత్తయి 10:22, మార్కు 13:13, లూకా 21:17). అసలు అపొస్తలులలో దాదాపు అందరు క్రీస్తు కొరకు మరణించారు.

వారి విశ్వాసం కొరకు మిలియన్ల మంది క్రైస్తవులు చంపబడ్డారు. ఇది పురాతన సమస్య మాత్రమే కాదు. క్రైస్తవ అమరవీరులలో సగానికి పైగా 20 వ శతాబ్దంలో చంపబడ్డారు.

ఒక వ్యక్తి సులువైన జీవితంపొందడు అను వాగ్దానం లేకుండా, రక్షణ యొక్క వాగ్దానం కారణంగా మార్చబడితే, అతడు కఠినమైన జీవితం కారణంగా ప్రభువును వదులుకోడు. నిత్యమైన రక్షణ కొరకు పరీక్షలను భరించడానికి అతడు సిద్ధంగా ఉంటాడు. పరీక్షలు రక్షణలో అతనికి మరింత విలువైనవిగా అనిపిస్తాయి.

► క్రైస్తవులు ఎందుకు హింసను భరిస్తున్నారు?

## ప్రదర్శించు ప్రేమను

► ఒక విద్యార్థి, సమూహం కొరకు 2 తిమోతి 2:24-26 చదవాలి. ఈ వచనాలు సువార్తికుడి యొక్క విధానం గురించి మనకు ఏమి చెబుతుంది?

సువార్తికుడు తాను సువార్త ప్రకటించిన వ్యక్తులతో పోరాడుతున్నట్లు అనిపించకూడదు. సాతాను శత్రువు, మరియు పాపులు అతని బందీలు. మనం సత్యాన్ని సౌమ్యతతో వివరించాలి. మన ఉద్దేశ్యం వారికి సహాయం చేయడమే తప్ప, వాదనలో వారిని ఓడించడము కాదు. ఈ భాగములో ఉపయోగించిన పదాలలో సౌమ్యత, సాత్వీకము మరియు సహనం ఉన్నాయి.

► ఒక విద్యార్థి, సమూహం కొరకు తీతు 3:2-5 చదవాలి. సువార్తికుడి యొక్క ప్రవర్తన గురించి ఈ భాగం ఏమి చెబుతుంది?

దేవుని కృప లేకుండా మనం లోక ప్రజలలాగే ఉంటామని గుర్తుంచుకోవాలి. దేవుడు మన దగ్గరకు వచ్చాడు తీర్పుతో కాదు, కృప మరియు ప్రేమతో వచ్చాడు.

ఒక సువార్తికుడు పాపిపై కోపంగా అనిపించకూడదు, కానీ పాపం మరియు సాతానుపై కోపించాలి. అతడు పాపిపై కఠినంగా ఉండరాదు. అతడు వారి లోపాలను కనుగొన్నందుకు సంతోషంగా అనిపించకూడదు, కానీ వారి రక్షణకు సంబంధించినదిగా ఉండాలి.

దేవుడు వాగ్దానం చేయని విషయాలను వాగ్దానం చేయడం ద్వారా పాపికి ప్రేమ చూపించవద్దని మనము అధ్యయనము చేసాము. వారి నిత్య విధి కంటే వారి జీవిత సమస్యలు చాలా ముఖ్యమైనవిగా వ్యవహరించడం ద్వారా మనం కరుణ చూపించము.

మెస్సీయ హింసాత్మకమైన వ్యక్తి కాదని, సౌమ్యంగా ఉంటాడని, అప్పటికే పాపంతో గాయపడిన వ్యక్తిని చితకబాదలేడు అనే అంచనాను యేసు నెరవేర్చాడు (మత్తయి 12:19-20).

► మనం సువార్త ప్రకటించినప్పుడు దేవుని ప్రేమను ప్రదర్శించే కొన్ని మార్గాలు ఏమిటి?

## లేఖన ప్రకారమైన సువార్తీకరణ

సువార్త ప్రకటించడానికి బైబిల్ విధానం ఏమిటంటే, సువార్తను స్వీకరించడానికి ప్రజలను సిద్ధం చేయడానికి దేవుని ధర్మశాస్త్రాన్ని ఉపయోగించడం జరిగింది. ధర్మశాస్త్రము పాపులను దోషులుగా నిర్ధారిస్తుంది మరియు వారు క్షమించబడకపోతే వారు తీర్పు తీర్చబడతారని చూపిస్తుంది.

ప్రభువు రాక కొరకు సిద్ధం కావడానికి మరియు తీర్పు నుండి తప్పించుకోవడానికి ప్రజలు పశ్చాత్తాపపడాలని బాప్తీస్మమిచ్చు యోహాను బోధించాడు (మత్తయి 3:1-12).

యేసు తీర్పు మరియు నరకం గురించి చాలాసార్లు బోధించాడు. వారి పాపాలను ఒప్పుకోను వారికి ఆయన కృప చూపించాడు.

► ఒక విద్యార్థి, సమూహం కొరకు లూకా 7:36-50 చదవాలి. దేవుడు ఏ రకమైన వ్యక్తికి క్షమాపణ ఇస్తాడు?

వారి పాపముల నిమిత్తము పశ్చాత్తాపపడనీ వారికి పాప క్షమాపణ కలుగదని యేసు తన పరిచర్య అంతట చెప్పాడు.. అతడు తీర్పు గురించి ప్రజలను హెచ్చరించాడు. చాలా మంది ప్రజలు గోపురము కూలి చంపబడిన ఒక విపత్తు తరువాత, వారు పశ్చాత్తాపపడకపోతే వారంతా అలాగే నశిస్తారని యేసు జనసమూహానికి చెప్పాడు (లూకా 13:1-5).

సుంకరి మరియు పరిసయ్యుడు చేసిన వ్యతిరేక ప్రార్థనను ప్రభువు ప్రస్తావించాడు.. పన్ను వసూలు చేసిన వ్యక్తి, సుంకరి పాపము విషయమై పశ్చాతాపపడి క్షమాపణ అందుకున్నాడు. పరిసయ్యుడు తననుతాను సమర్థించుకోవడానికి ప్రయత్నించాడు. పరిసయ్యుడు తనకు క్షమాపణ అవసరమని నమ్మకపోవడంతో క్షమాపణ పొందలేకపోయాడు.

అపొస్తలుడైన పేతురు నిత్యజీవపు వాగ్దానాన్ని బోధించాడు మరియు పశ్చాత్తాపపడి క్షమాపణ పొందమని ప్రజలను పిలిచాడు (అపొస్తలుల కార్యములు 2:38, 3:19, 5:31).

స్తెఫెను , యూదా నాయకులకు బోధిస్తూ, కృపను గూర్చి కాదు గాని,  వారు దేవుని ప్రతిఘటిస్తున్నారు మరియు ధర్మశాస్త్రమును మీరుచున్నారని బోధించాడు (అపొస్తలుల కార్యములు 7:51-53).

దేవుడు పాపాన్ని క్షమించడు కాబట్టి ప్రజలు పశ్చాత్తాపపడాలని పౌలు బోధించాడు (అపొస్తలుల కార్యములు 17:30-31).

క్రైస్తవుడిగా ఉండడం వల్ల కలిగే ఆనందం మరియు ఆశీర్వాదం గురించి మాట్లాడటం తప్పు కాదు; కానీ బైబిల్లో సువార్తికుల యొక్క ప్రాథమిక పద్ధతి పాపం మరియు పశ్చాత్తాపం గురించి బోధించడం, తీర్పు నుండి రక్షణను అందించడం గురించి బోధించాలి.

► ఒక విద్యార్థి, సమూహం కొరకు 2 కొరింథీయులకు 5:11 చదవాలి. అపోస్తలుడు **ప్రేరణను గురించి ఏమని చెప్పాడు?**

► ఒక విద్యార్థి, సమూహం కొరకు అపోస్తలుల కార్యములు 24:25 చదవాలి. పౌలు ఫెలిక్స్ తో ఏమి మాట్లాడాడు? అది ఫెలిక్స్ ను ఎలా ప్రభావితము చేసింది?

**బైబిల్ సువార్తీకరణ యొక్క ఉదాహరణ**

రాజుని కలిసినప్పుడు కుమార్ సంఘానికి రమ్మని ఆహ్వాన పత్రమును ఇచ్చాడు.

రాజు: నాకు సంఘము అవసరం లేదు.

కుమార్: ప్రతి వ్యక్తి తన పాపాలకు తీర్పు తీర్చడానికి దేవుని ముందు నిలబడతాడని బైబిలు చెబుతోంది. దేవుడు మిమ్మల్ని ఇలాగే అంగీకరిస్తాడు అని మీరు అనుకుంటున్నారా?

రాజు: అవును, నేను అలా అనుకుంటున్నాను.

కుమార్: మీరు మంచి వ్యక్తినా?

రాజు: అవును, నేను మంచివ్యక్తినే.

కుమార్: చాలా మందితో పోలిస్తే మీరు మంచివారు కావచ్చు. బహుశా మీరు మీ స్నేహితులు మరియు కుటుంబ సభ్యులకు మంచివారు. కానీ , దేవుడు ఉపయోగించే ప్రమాణం మీకు తెలుసా? దేవుడు సరైన విధముగా తప్పును ఎలా తీర్పు తీర్చాడో బైబిల్ చెబుతుంది. ఉదాహరణకు, కొన్ని నియమాలను పది ఆజ్ఞలు అంటారు. మీకు పది ఆజ్ఞలు తెలుసా?

రాజు: వాటిలో కొన్నితెలుసు.

కుమార్: ఉదాహరణకు, “అబద్ద సాక్ష్యమివ్వవద్దు” అని ఒక ఆజ్ఞ చెబుతుంది. మీరు మీ జీవితంలో ఎప్పుడైనా సత్యం కాని విషయం చెప్పారా?

రాజు: వాస్తవానికి, ప్రతి ఒక్కరూ కొన్నిసార్లు అలా చేసారు.

కుమార్: అయితే అబద్ధం దేవుని ఆజ్ఞను ఉల్లంఘిస్తోంది. మరొకటి దొంగిలించకూడదు. మీరు ఎప్పుడైనా ఏదైనా దొంగిలించారా?

రాజు: చిన్న విషయాలు మాత్రమే, మరియు నేను వారి నుండి దొంగిలించడం ద్వారా ఎవరినీ బాధపెట్టలేదు.

కుమార్: కాని మనం ఏమి దొంగిలించవచ్చో నిర్ణయించుకోవడానికి దేవుడు మనలను వదిలిపెట్టడు. అతని ఆజ్ఞ ఏమిటంటే మనం దొంగిలించవద్దు. ఇంకొకటి ఏమిటంటే, మనం ఎప్పుడూ దేవుని పేరును వ్యర్థముగా ఉచ్చరించరాదు, భక్తి లేకుండా పేరు చెప్పడం లేదా శాప పదంగా ఉపయోగించడం వంటిదే.

*ప్రతి ఆజ్ఞను ఉపయోగించవచ్చు, కానీ అన్నీ ఒకే సంభాషణలో ఉపయోగించాల్సిన అవసరం లేదు. క్రింద ఉదాహరణలు ఉన్నాయి.*

- వ్యభిచారం చేయవద్దని దేవుడు మనకు చెప్తాడు, మరియు యేసు స్త్రీ పట్ల కామపు చూపు చూడడము అంటే మీ హృదయంలో వ్యభిచారం చేయడమే అని చెప్పాడు.
- చంపవద్దని దేవుడు చెప్పాడు, యేసు ఒకరిని ద్వేషించడం హృదయంలో హత్యకు సమానం అని చెప్పాడు.
- దేవుడు తన విశ్రాంతి దినమును పవిత్రంగా ఉంచమని చెబుతాడు. ప్రతి వారం మీరు ఎల్లప్పుడూ ప్రభువు విశ్రాంతి దినమును పవిత్రంగా ఆచరిస్తున్నారా?
- దేవుడు మనకు ఇతరమైన వాటిని ఆశించ వద్దు అన్నాడు, దేవునికి బదులుగా ఏ విషయాలు మనల్ని సంతోషపరుస్తాయని అనుకొంటున్నాము అదే ఆశించుట, ఇతరులు కలిగి ఉన్నదాన్ని మనకు కలిగి ఉండాలని కోరుకుంటాడు అదే ఆశించుట..
- దేవుని కంటే ఏదైనా మనకు ముఖ్యం కారాదు, దేవుడు తప్ప ఏ ఇతర దేవులు ఉండరాదు అని దేవుడు తెలియ జెప్పుచున్నాడు. మరియు దేవుని చెందవలసిన ఆరాధన మరియు విధేయత దేవునికే చెందాలి అని చెప్పుచున్నాడు.

[పాపి దోషి అని చూపించడానికి అనేక ఆజ్ఞలను ఉపయోగించిన తరువాత, మనము పాపులము అని నిర్ధారణకు వచ్చాము.]

కుమార్: ఈ రోజు దేవుడు మిమ్మల్ని తీర్పు తీర్చినట్లయితే, మీరు దేవుని ఎదుట మంచివాడని నిరూపించుకోనలేరు. దేవుని కోణములో మీరు దోషిగానే ఉంటారు. మీరు దేవుని తీర్పుకు భయపడనవసరం లేకుండా క్షమించబడాలని తెలుసుకోవాలనుకుంటున్నారా?

[అప్పుడు, సువార్తికుడు సువార్తను పంచుకోవచ్చు మరియు పాపిని పశ్చాతాప ప్రార్థనకు ఆహ్వానించవచ్చు.]

► ఇద్దరు విద్యార్థులు ఈ సంభాషణను ప్రదర్శించాలి, ఇందులో పది ఆజ్ఞలను ఉపయోగించి ఒకరు సువార్తను ప్రదర్శిస్తారు. సమూహం వారి ప్రకటన గురించి చర్చించవచ్చు. అప్పుడు విద్యార్థులు జంటలుగా విభజించి ఈ ప్రకటనను అభ్యసించాలి.

► సువార్త ప్రకటన విజయవంతమైందో, లేదో మీకు ఎలా తెలుసు?

ఒక వ్యక్తి పశ్చాత్తాపం చెందాలని మరియు మన సువార్త ప్రకటన తర్వాత రక్షింపబడాలని ముందుకు వస్తే ఎంచుకుంటే, అది విజయవంతమైందని మనకు తెలుసు. కానీ, అది విజయానికి కొలత మాత్రమే కాదు. వినేవారి హృదయంపై సత్యాన్ని కట్టుకోవలసిన బాధ్యత దేవుడే. మీరు వినేవారికి అర్థమయ్యే విధంగా సువార్తను ప్రకటించినట్లయితే, మీరు ఫలితాలను ఎప్పుడూ చూడకపోయినా మీరు ముఖ్యమైనదాన్ని అనగా చేయవలసిన కార్యమును చేస్తారు. ఒకవేళ అతనికి మీరు చెప్పేది అర్థమై మరియు అతనికి సహాయపడాలి అని అతనికి అనిపిస్తే మంచిది. ఒకవేళ అతడు కోపంగా లేదా అపహాస్యం చేసినట్లయితే, మీరు విఫలమయ్యారని కాదు, ప్రత్యేకించి అతడు సత్యం మీద కోపంగా ఉంటే. సువార్త సందేశం ద్వారా దేవుడు గౌరవించబడ్డాడు; మీరు దాన్ని ప్రకటన చేసినప్పుడు, మీరు ముఖ్యమైన వాటిలో విజయవంతమయ్యారు అని అర్థము.

### తరగతి నాయకుడికి గమనిక

*సువార్తను ప్రదర్శించడానికి ఇది సమర్థవంతమైన పద్ధతి. విద్యార్థులు దీనిని ఉపయోగించడం నేర్చుకోవడం ముఖ్యం. మీ తదుపరి తరగతి సెషన్లో, వారు ఈ పద్ధతిలో సువార్తను పంచుకోవడానికి ప్రయత్నించి నప్పుడు వారి అనుభవాల గురించి చెప్పడానికి వారికి సమయం ఇవ్వండి. వారు ఒకరినొకరు ప్రోత్సహించి, సలహా ఇవ్వనివ్వండి. సెషన్‌ను ఈ విధంగా గడపడం మరియు తదుపరి పాఠానికి వెళ్ళడానికి తదుపరి సమయం వరకు వేచి ఉండటం విలువైనదే కావచ్చు.*

### పాఠం 8 అసైన్‌మెంట్‌లు

ఈ పాఠంలో కుమార్ చేసిన విధంగా కనీసం ముగ్గురు వ్యక్తులకు సువార్తను అందించండి. ప్రతి సంభాషణను వివరించే పేరా వ్రాయండి. తదుపరి తరగతి సెషన్‌లో దాని గురించి చెప్పడానికి సిద్ధంగా ఉండండి.

# పాఠం 9

# సువార్త ప్రకటనలో “వంతెన”

## పరిచయం

*తరగతి నాయకుడికి గమనిక: ఈ సెషన్ ప్రారంభంలో, విద్యార్థులు మునుపటి పాఠంలో నేర్చుకున్న పద్ధతిలో సువార్తను పంచుకొన్న వారి అనుభవాలను చెప్పాలి. విద్యార్థులు ఒకరినొకరు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని గుర్తుంచుకోండి. సువార్తను పంచుకున్న ప్రతి విద్యార్థి వినేవారు సానుకూలముగా స్పందించక పోయినా ముఖ్యమైనదాన్ని వారు పంచుకోవాలి.*

*ఈ పాఠం కొరకు, తరగతికి రేఖాచిత్రాన్ని చూపించడానికి బోర్డు, వైట్‌బోర్డ్ లేదా పెద్ద కాగితం ఉండేలా చూసుకోండి.*

> మాతోకూడ మీకును సహవాసము కలుగునట్లు మనము చూచినదానిని వినినదానిని మీకును తెలియజేయుచున్నాము. మన సహవాసమైతే తండ్రితో కూడను ఆయన కుమారుడైన యేసుక్రీస్తుతోకూడ ఉన్నది (1 యోహాను 1:3).

► సువార్తను పంచుకోవడానికి అపొస్తలుడు ఏ కారణం చెప్పాడు?

దేవునిని తెలిసికోనడము మరియు రక్షింపబడటం అంటే ఏమిటో మనము అనుభవించాము, ఆయనతో సహవాస సంబంధాన్ని ప్రారంభించాము. దేవునితో సంబంధం ఉన్న ఇతరులతో కూడా మనము ప్రత్యేక సంబంధం కలిగి ఉంటాము. మనము సువార్త ఇతరులకు ప్రకటించి నప్పుడు, మనము దేవునితో మరియు తెలిసిన ఇతరులతో సహవాసములోనికి వస్తాము. ఆ సహవాసములోనికి ఇతరులను కూడా ఆహ్వానించాలి.

## సువార్త ప్రకటన

సువార్త యొక్క ఈ ప్రకటన సంక్షిప్తమైనది మరియు సులభముగా గుర్తుండేది. ఇది డ్రాయింగ్‌ను వేయడము ద్వారా, దానిని చెప్పడానికి ఎవరికైన సులభముగా గుర్తుంచుకుంటారు. ఇది రెండు నిమిషాల్లో ప్రదర్శించబడుతుంది లేదా వినేవారికి ఆసక్తి ఉంటే చేర్చించడానికి మరియు వివరించడానికి ఇంకొంత సమయము పట్టవచ్చు.

మీరు నైపుణ్యం కలిగిన కళాకారుడిగా ఉండవలసిన అవసరం లేదు. డ్రాయింగ్ సులభం, మరియు దాని సరళత, వినేవారికి గుర్తుంచుకోవడానికి సహాయపడుతుంది.

మనము ఇప్పుడు డ్రాయింగ్ యొక్క దశల ద్వారా వెళ్తాము, ప్రతి భాగాన్ని గీయడానికి వివరణాత్మక పదాలతో దానిని వివరించాలి.

*తరగతి నాయకుడికి గమనిక: విద్యార్థులు చూసేటప్పుడు ఆ డ్రాయింగ్ ను ప్రదర్శించండి.* ***ప్రకటించడానికి అదనపు వివరణలను జోడించకుండా ప్రయత్నించండి. ఇది చిన్నదిగా ఉండాలి, తద్వారా విద్యార్థులు సులభంగా నేర్చుకోవచ్చు.*** *డ్రాయింగ్ మొదటిసారి ప్రదర్శించడాన్ని చూసినప్పుడు విద్యార్థులు రాయడానికి ప్రయత్నించకూడదు, కేవలము జాగ్రత్తగా వినాలి.*

*రెండవ ప్రకటన కొరకు, తరగతి నాయకుడు తరగతి చూడటానికి తగినంత పెద్దదానిపై గీస్తున్నందున విద్యార్థులు డ్రాయింగ్ యొక్క ప్రతి దశను గీయాలి. ప్రకటనలో అదనపు వివరణలను జోడించకుండా ప్రయత్నించండి. రెండవ ప్రకటన తరువాత, తరగతి క్రింద ఇచ్చిన వివరణలను కవర్ చేయడానికి వెళ్ళాలి, ఆపై ప్రకటనను అభ్యసించడానికి తిరిగి ప్రయత్నము చేయండి.*

## డ్రాయింగ్ యొక్క ప్రతి భాగం వివరించుటలో ఏమి చెప్పాలి

**భాగము 1**

“దేవుడు ప్రతి వ్యక్తిని తనతో సహవాసంలో ఉండటానికి మరియు ఆశీర్వాదకరమైన జీవితాన్ని గడపడానికి సృష్టించాడు. దేవుడు సమస్యల మరియు బాధలతో నిండిన జీవితాన్ని రూపొందించలేదు. ”

["దేవుడు" అనే పదాన్ని వ్రాసి ఒక వ్యక్తిని గీయండి.]



**భాగము 2**

“పాపం వల్ల మానవుడు దేవుని నుండి వేరైపోయాడు. మొదటి ప్రజలు పాపం చేసారు, అప్పటినుండి ప్రతి వ్యక్తి దేవునికి వ్యతిరేకంగా పాపం చేస్తూనే ఉన్నాడు. ”

[విభజనను గీసి "పాపం" అనే పదాన్ని వ్రాయండి].




**భాగము 3**

"దేవుడు నీతిగల న్యాయాధిపతి, మరియు వారు కృప పొంది, దేవునితో తిరిగి సంబంధంలోకి రాకపోతే పాపులు ఏదో ఒక రోజు నిత్యనరకంలో వేయబడుదురు."

[బాణం గుర్తు మరియు నరకం (Hell) అనే పదము వైపు గీయండి.]




**భాగము 4**

"మనం చేయగలిగేది ఏదీ మమ్మల్ని తిరిగి దేవుని వద్దకు తీసుకురాదు లేదా కృపను సంపాదించలేము - మంచి పనులు, సంఘానికి వెళ్లడం, మతపరమైన ఆచారాలు, డబ్బు ఇవ్వడం....వీటి ద్వారా దేవుని యొద్దకు రాలేము"

[జాబితాలోని ప్రతి అంశంతో బాణాల గుర్తు గీయండి.]




**భాగము 5**

“దేవుడు మనము దేవుని యొద్దకు తిరిగి రావాలని ఒక మార్గాన్ని దేవుడే ఏర్పాటు చేయకపోతే మన పరిస్థితి నిస్సహాయముగా ఉండేది. మనము క్షమించబడటానికి దేవుని కుమారుడైన యేసు బలిగా సిలువపై మరణించాడు. మూడు రోజుల తరువాత, యేసు మృతులలోనుండి తిరిగి లేపబడ్డాడు.”

[సిలువను గీయండి.]




**భాగము 6**

“అయితే సిలువను గూర్చి తెలిస్తే సరిపోదు. ప్రతి వ్యక్తి వ్యక్తిగతంగా రక్షింపబడటానికి సిలువను ఎంపిక చేసుకోవాలి మరియు తిరిగి దేవుని యొద్దకు రావాలి. ఒక వ్యక్తి పశ్చాత్తాపం చెందాలి, అంటే పాపం విడిచిపెట్టడానికి సిద్ధంగా ఉన్నందున క్షమించబడును. పశ్చాత్తాపపడే వ్యక్తి ప్రార్థనలో దేవుణ్ణి అడగడం ద్వారా క్షమాపణ పొందవచ్చు.”

[బాణం గుర్తు గీయండి మరియు పశ్చాత్తాపం మరియు స్వీకరించండి అనే పదాలను వ్రాయండి.]




**భాగము 7**

"మీరు ఈ రేఖాచిత్రం ఎక్కడ ఉన్నారు ఆలోచించండి? మీరు మీ పాపముల విషయమై పశ్చాత్తాప పడినప్పుడు దేవుని క్షమాపణ పొందియున్నారా? మరియు దేవుని కొరకు నివసిస్తున్నారా? మీ జీవితంలో దేవునితో ఒక ప్రత్యేక సమయం ఉంటుంది; లేదా , మీరు ఇప్పటికీ మీ పాపంలోనే ఉంటూ దేవుని నుండి వేరుగా ఉన్నారా?"

[సమాధానం కొరకు వేచి ఉండండి. చాలా మంది ప్రజలు ఇప్పటికీ దేవుని నుండి వేరు చేయబడ్డారని అంగీకరిస్తారు.]

"మీరు ఈ తీర్మానము చేయడానికి సిద్ధంగా ఉన్నారా? - పశ్చాత్తాపం చెందడానికి, క్షమాపణ స్వీకరించడానికి మరియు దేవుని కొరకు జీవించడం ప్రారంభించడానికి సిద్ధముగా ఉన్నారా? ఇప్పుడే మీతో కలసి ప్రార్థన చేయడం ఆనందంగా ఉంది." అని ముందుకు వచ్చినవారితో చెప్పాలి.

[క్రింది పదాలతో సమానమైనదాన్ని ప్రార్థించండి:]

"ప్రభువా, నేను పాపిని మరియు నిత్యమైన శిక్షకు సరిపోయిన వాడనని తెలుసు. నేను నా పాపమును విడిచిపెట్టుటకు సిద్దంగా ఉన్నాను. నేను అర్హతలేని వాడను ఎందుకంటే, నన్ను క్షమించమని అడుగుతున్నాను, కానీ యేసు నా కొరకు చనిపోయారు, ఎందుకంటే నీవిచ్చిన రక్షణకై వందనాలు. ఈ సమయం నుండి, నేను మీ కొరకు జీవిస్తాను."

*తరగతి నాయకుడు ప్రకటనను ప్రదర్శించిన తరువాత, తరగతి ప్రకటన యొక్క భాగాలను గురించి ఈ క్రింది వివరణలను మరి ఒకసారి వివరించాలి.*

## వివరణలను

**భాగము 1**

ప్రకటన యొక్క ప్రారంభాన్ని వినేవారికి దీనిని వర్తింపజేయవచ్చు. “సమస్యలు మరియు బాధలతో నిండిన జీవితం”కు బదులుగా, సువార్తికుడు వినేవారి అనుభవానికి సంబంధించిన మరింత ఖచ్చితమైనదాన్ని పేర్కొనవచ్చు.

**భాగము 2**

వినేవాడు తాను వ్యక్తిగతంగా పాపానికి పాల్పడ్డాడని మరియు దేవుని నుండి వేరైపోయానని గ్రహించడం చాలా ముఖ్యం. అతడు ఆదాము చేసిన పాపం వల్ల కలిగే పరిస్థితిలో మాత్రమే కాదు, తన పాపము కూడా అందులో ఉన్నది.

**భాగము 3**

ఇది పాపి యొక్క పరిస్థితి యొక్క అత్యంత తీవ్రమైన అంశాన్ని చూపిస్తుంది.

**భాగము 4**

ఈ భాగం యొక్క ఉద్దేశ్యం వినేవారికి రక్షణకు సరిగాని విషయం మీద నమ్మకం ఉండకూడదని చూపించడం. ఈ భాగాన్ని వినేవారి అవసరాలకు అనుగుణంగా మార్చవచ్చు. వినేవారు విశ్వసించే విషయాలకు సువార్తికుడు పేరు పెట్టడానికి ప్రయత్నించాలి.

**భాగము 5**

ప్రాయశ్చిత్తాన్ని వివరించడానికి సరళమైన మార్గం ఏమిటంటే, “యేసు సిలువపై బలిగా చనిపోయాడు, తద్వారా మనం క్షమించబడతాము.” ఈ భాగం యొక్క ఉద్దేశ్యం, దేవుడు అందించిన రక్షణపై ఆధారపడాలని వినేవారికి గ్రహించడంలో సహాయపడాలి.

**భాగము 6**

సువార్తికుడు వినేవారిని ఒక నిర్ణయానికి నడిపించడానికి ప్రయత్నిస్తాడు. వినేవాడు తన స్వంత నిర్ణయం తీసుకోవడం ఆ నిర్ణయము యొక్క ప్రాముఖ్యతను గుర్తించాలి. అతను పశ్చాత్తాపం యొక్క సరైన నిర్వచనాన్ని తెలుసుకోవాలి, తద్వారా పశ్చాత్తాపం అనేది కేవలము విచారపడడం లేకపోతే క్షమించమని చెప్పడం కంటే ఎక్కువ అని అతను అర్థం చేసుకుంటాడు. క్షమాపణ కోసం దేవుడిని ప్రార్థించాలని అతను అర్థం చేసుకోవాలి.

**భాగము 7**

ఈ సమయంలో, సువార్తికుడు తనకు రక్షణ అవసరమని అంగీకరించడానికి వచ్చిన శ్రోతను పొందటానికి ప్రయత్నిస్తాడు. రక్షణ పొందని వ్యక్తి అతడు రక్షణ పొందలేదని గ్రహించడానికి ఈ ప్రకటన రూపొందించబడింది. ప్రశ్న జాగ్రత్తగా చెప్పబడింది. పాపంతో జీవించడం కొనసాగిస్తూ రోజు క్షమాపణ కోరాలని చాలా మంది అనుకుంటారు. వ్యక్తి రక్షించబడినప్పుడు మరియు క్రొత్త జీవితం ప్రారంభమైన ప్రత్యేక సమయం గురించి ప్రశ్న అడుగుతుంది. అతడు మారుమనస్సు అనుభవించకపోతే, అతడు తన పాపంతో దేవుని నుండి వేరు చేయబడ్డాడని అతడు గ్రహించాలి. అప్పుడు, సువార్తికుడు రక్షణకు అతనితో ప్రార్థన చేయమని చెబుతాడు.

వినేవారు తన పశ్చాత్తాపం యొక్క అవసరాన్ని అర్థం చేసుకోకపోతే లేదా పశ్చాత్తాపం చెందడానికి సిద్ధంగా లేకుంటే, సువార్తికుడు అతనిని ప్రార్థన చేయమని ఒత్తిడి చేయకూడదు. అతడు నిజముగా పశ్చాత్తాపం చెందకుండా మరియు మారుమనస్సు అనుభవించకుండా ప్రార్థిస్తే, అతనికి రక్షణకు సరిగాని నిశ్చయత ఉండవచ్చు లేదా మారుమనస్సు తను పొందలేదని నమ్ముతారు. ఎలాగైనా, అతడు తరువాత రక్షించబడే అవకాశం తక్కువగా ఉండవచ్చు.

డ్రాయింగ్ను త్వరగా ప్రదర్శించవచ్చు. మీకు సువార్తను పంచుకునే అవకాశం ఉంటే, మీరు అడగవచ్చు, "మీరు రక్షింపబడ్డారని ఖచ్చితంగా తెలుసుకోవటానికి మార్గం బైబిల్ చెప్పేదాన్ని వివరించే డ్రాయింగ్ మీకు చూపించడానికి నేను రెండు నిమిషాలు తీసుకొనవచ్చా, మీరు విన గలరా?" మీరు అతని సమయాన్ని ఎక్కువగా తీసుకోబోరని వ్యక్తికి ఇది తెలియజేస్తుంది. అతడు ఆసక్తి కలిగి ఉంటే మరియు దాని గురించి మాట్లాడాలనుకుంటే, మీరు ఎక్కువ సమయం తీసుకోవచ్చు.

సాధారణంగా, ప్రజలు డ్రాయింగ్ పట్ల ఆసక్తి చూపుతారు. తరచుగా ఒక వ్యక్తి సువార్తికుడు పూర్తయిన తర్వాత డ్రాయింగ్ తనతో ఉంచమని అడుగుతాడు.

**తరగతి నాయకుడికి గమనిక**

*ప్రకటనను మళ్ళీ చాలాసార్లు ప్రదర్శించండి. ప్రెజెంటేషన్‌లో అదనపు వ్యాఖ్యలు లేదా వివరణలను చేర్చడం మానుకోండి, ఎందుకంటే విద్యార్థులు చిన్నగా ఉంటే దాన్ని మరింత సులభంగా నేర్చుకుంటారు. అనేక ప్రకటనల తరువాత, వివిధ విద్యార్థులు సమూహానికి ప్రకటనను ప్రదర్శించే మలుపులు తీసుకోవచ్చు, అయితే సమూహంలోని సభ్యులు వివరాలను గుర్తుంచుకోవడానికి వారికి సహాయపడతారు. అప్పుడు, విద్యార్థులు జంటలుగా విభజించి, ప్రకటనను ఒకదానితో ఒకటి సాధన చేయవచ్చు.*

## పాఠం 9 అసైన్‌మెంట్‌లు

(1) వంతెన రేఖాచిత్రంతో సువార్తను కనీసం ముగ్గురు అవిశ్వాసులకు అందించండి. ప్రతి అనుభవాన్ని వివరించే పేరా వ్రాయండి మరియు దాని గురించి తదుపరి తరగతి సెషన్‌లో చెప్పడానికి సిద్ధంగా ఉండండి.

(2) తదుపరి పాఠం కొరకు, రోమా 1-3, రోమా 5, మరియు రోమా 10 అధ్యాయాలను చదవండి మరియు ధ్యానం చేయండి.

# పాఠం 10

# రోమాకు రహదారి

**తరగతి నాయకుడికి గమనిక**

*వంతెన రేఖాచిత్రాన్ని ఉపయోగించిన విద్యార్థులు, వారి సువార్త ప్రకటనలపై నివేదించండి.*

**రోమా లేఖన పరిచయం**

పౌలు రోమ్ పర్యటనకు ప్రణాళిక వేసుకున్నాడు. అతడు అక్కడ సువార్తను ప్రకటించాలని (రోమా 1:15), విశ్వాసులను బలోపేతం చేయాలని ఉద్దేశ్యముతో (రోమా 1:11-12), స్పెయిన్ మీదుగా ఒక మిషన్ యాత్రకు రోమా సంఘము యొక్క మద్దతు పొందాలని కోరుకున్నాడు (రోమా 15:24).

రోమీయులకు రాసిన లేఖనము యొక్క ఉద్దేశ్యం, పౌలు మరియు అతని రక్షణకు సంబంధించిన వేదాంత శాస్త్రాన్ని రోమా విశ్వాసులకు పరిచయం చేయడమే. ఈ లేఖనాలు రక్షణకు సంబంధించిన వేదాంతము వివరిస్తూ లోక వ్యాప్తంగా మిషనరీ పనిని వివరించింది.

పశ్చిమాన పురాతన రోమా కాలనీ మరియు ప్రపంచంలోని ఆ ప్రాంతంలో రోమా నాగరికతకు కేంద్రంగా ఉన్న స్పెయిన్ లోకి సువార్త యాత్ర ప్రయత్నాన్ని ప్రారంభించడానికి రోమ్ లోని సంఘాన్ని ఒక కేంద్రముగా ఉపయోగించాలని పౌలు ప్రణాళిక వేశాడు.

పౌలు రోమ్ పర్యటన అతడు అనుకున్న విధంగా జరగలేదు. అతన్ని యేరూసలెంలో అరెస్టు చేశారు. ఆయన తనకు న్యాయం జరగదని అనిపించింది, అతడు సీజరుకు విజ్ఞప్తి చేశాడు. ఒక ప్రమాదకరమైన ప్రయాణం తరువాత, ఓడ బ్రద్దలైపోయి, అతడు క్రీ.శ 60 లో ఖైదీగా రోమ్‌కు వచ్చాడు. అతడు నిర్బంధంలో ఉన్నప్పటికీ, అతడు సందర్శకులను స్వీకరించడానికి స్వేచ్ఛగా ఉన్నాడు; మరియు , ఆయన దగ్గరకు నగరమంతా చేరి రాగా వారికి పరిచర్య చేసాడు (అపొస్తలుల కార్యములు 28:30-31). ఈ సంఘటనలు, శ్రమలు "సువార్త యొక్క అభివృద్ధి" కొరకు పని చేస్తున్నాయని పౌలు చెప్పాడు (ఫిలిప్పీయులకు 1:12). సీజర్ ఇంటిలో కూడా కొందరు మారుమన్సు పొందారు. రెండేళ్ల తర్వాత ఆయన విడుదలయ్యారు. అతడు ఎప్పుడైనా స్పెయిన్ పర్యటన చేశాడా లేదా అనేది తెలియదు.

తన మిషనరీ యాత్రను ప్రారంభించటానికి సహాయం చేయమని పౌలు చేసిన అభ్యర్ధనకు ప్రతిస్పందనగా సహజంగా అనేక ప్రశ్నలు తలెత్తుతాయి. "మీరు ఎందుకు వెళ్ళాలి? " అని ఒకరు అడగవచ్చు. కాబట్టి , పౌలు సువార్త ప్రచారానికి తన అంకితభావాన్ని ప్రస్తావించడం ద్వారా లేఖనమును ప్రారంభించాడు (రోమా 1:1). తరువాత అన్యజనులకు అపొస్తలుడిగా తన ప్రత్యేక పిలుపు మరియు విజయాన్ని వివరించాడు (రోమా 15:15-20).

సాధ్యమయ్యే మరో ప్రశ్న ఏమిటంటే, "ప్రతి ఒక్కరూ సువార్తను ఎందుకు వినాలి? బహుశా ఈ సందేశం ప్రతిచోటా అవసరం లేదు." లోకవ్యాప్తంగా మానవాళికి సువార్త యొక్క సామర్థ్యాన్ని పౌలు వివరించాడు (రోమా 1:14-16, రోమా 10:12) మరియు మిషనరీ పని యొక్క అత్యవసరతను కూడా పౌలు వివరించాడు (రోమా 10:14-15). ఈ సందేశం ప్రపంచంలోని ప్రతి వ్యక్తికి వర్తిస్తుందని మరియు ప్రతి వ్యక్తి దానిని వినవలసిన అవసరం ఉందని అతడు చూపించాడు.

### నాటి నుండి నేటి వరకు రోమా పత్రిక

మిషనరీ పనికి ఒక ఆధారాన్ని అందించే దాని అసలు ఉద్దేశ్యాన్ని ఈ లేఖనం ఇప్పటికీ అందిస్తుంది. ప్రతి ఒక్కరూ సువార్త సారాంశాన్ని ఎందుకు వినాలి అని పౌలు వివరించినట్లుగా, సందేశం ఏమిటో మరియు ప్రజలను ఈ విధంగా మాత్రమే ఎందుకు రక్షించవచ్చో వివరించాడు. కొన్ని సాధారణ అభ్యంతరాలపై ఆయన స్పందించారు. అతడు బోధించిన సందేశం యొక్క ఈ వివరణ మరియు రక్షణ పుస్తకంలో ఎక్కువ భాగం తీసుకుంటుంది మరియు దాని నిర్మాణాన్ని అందిస్తుంది.

రోమా లేఖనంలో మనకు ఉన్నది రక్షణకు సంబంధించిన వేదాంతశాస్త్రం యొక్క వివరణ. ఉపదేశంలో సమర్థించబడిన రక్షణకు పౌలు యొక్క వేదాంతశాస్త్రం యూదులకు వ్యతిరేకంగా తక్షణము రక్షణను అందించింది; మరియు అది soteriology, రక్షణ శాస్త్రము (రక్షణ యొక్క సిద్ధాంతాలను) లో సరైన ఆధునిక లోపాలు సరిచేస్తుంది.

విలియం టిండాలే, రోమా పుస్తకానికి తన ముందుమాటలో వ్రాస్తూ, "క్రీస్తు సువార్త యొక్క మొత్తం అభ్యాసాన్ని ఈ లేఖనంలో క్లుప్తంగా గ్రహించడం మరియు పాత నిబంధనలన్నింటికీ ఒక పరిచయాన్ని సిద్ధం చేయడం పౌలు మనస్సులో ఉంటుంది" అని అన్నారు.[4]

చరిత్రలో, అతి ముఖ్యమైన సత్యాలను మరచిపోయినప్పుడు వాటిని పునరుద్ధరించడానికి దేవుడు రోమా లేఖనంలోని ఉపదేశాన్ని ఉపయోగించాడు.

[4] William Tyndale, “Prologue to Romans, ” ("ప్రోలాగ్ టు రోమన్స్, " ) *English New Testament*, 1534.

386 లో, అగస్టీన్ రోమా 13:13-14 చదివిన తరువాత తన పాప జీవితాన్ని విడిచిపెట్టడానికి కట్టుబడిఉన్నాడు.

1515 లో, మార్టిన్ లూథర్ రోమా 1:17 యొక్క అర్థాన్ని గ్రహించాడు. దేవుని తీర్పు నుండి తప్పించుకునేవాడు, విశ్వాసాన్ని కాపాడుకునేవాడు అని అతడు చూశాడు. అతడు చాలాకాలంగా కోరిన రక్షణకు నిశ్చయత ఇవ్వడానికి ఇది అతనికి ఆధారాన్ని ఇచ్చింది. విశ్వాసం మాత్రమే మనలను రక్షించగల మార్గం అనే అతని సందేశానికి ఇది ఆధారం అయ్యింది.

1738 లో, జాన్ వెస్లీ చాల సంవత్సరాల నుంచి కోరుకున్న వ్యక్తిగత రక్షణకు నిశ్చయతను చెప్పాడు. అతడు క్రైస్తవ మతాన్ని ఎలా అనుసరించాలో అధ్యయనము చేయడానికి క్రమం తప్పకుండా గుమిగూడిన ఇతర యువకులతో సమావేశంలో ఉన్నప్పుడు ఇది జరిగింది. రోమా పుస్తకానికి లూథర్ ముందుమాటను ఎవరో చదువుతున్నప్పుడు, వెస్లీ తన హృదయాన్ని "వింతగా వేడెక్కినట్లు" భావించాడు. "నేను ఒంటరిగా క్రీస్తు, నా రక్షణకు క్రీస్తును మాత్రమే చాలు అని నమ్ముచున్నాను: మరియు అతడు నా పాపములను దూరంగా చేసుకున్నామని ఒక నిశ్చయత నాకు ఇవ్వబడింది మరియు పాపం మరియు మరణం ధర్మశాస్త్రము నుండి నాకు రక్షణ కలిగింది."[5] ఈ ముగ్గురికీ, రోమా లేఖన యొక్క సందేశాన్ని అర్థం చేసుకోవడం ఉత్సాహపూరితమైన సువార్త ప్రచారానికి ప్రేరణ కలిగింది. రక్షణకు సంబంధించిన వేదాంత శాస్త్రాన్ని వివరించడం ద్వారా మిషన్లకు ఒక ఆధారాన్ని అందించే ఉద్దేశ్యాన్ని ఈ పుస్తకం ఇప్పటికీ నెరవేరుస్తుంది.

> ఈ లేఖనం యొక్క సాధారణ ఉద్దేశ్యం ఏమిటంటే, దేవుని శాశ్వతమైన, మార్చలేని ఉద్దేశ్యము లేదా ఆజ్ఞను ప్రచురించడం, అంటే, "నమ్మినవాడు రక్షింపబడతాడు: నమ్మనివాడు శిక్షించబడతాడు" (జాన్ వెస్లీ).

**మొత్తం రోమాలేఖన యొక్క వివరణ 1:16-18 లో ఉంటుంది.**

1-14 వ వచనాలలో ఉన్న ప్రతిదీ 15 వ వచనంలోని ప్రకటనకు దారితీస్తుంది , అక్కడ పౌలు ఇలా అన్నాడు, "నేను సువార్తను ప్రకటించడానికి సిద్ధంగా ఉన్నాను." వచనాలు 16-18 సంక్షిప్తంగా వివరించేందుకు సువార్త మరియు ఎందుకు అందరికి ఇది అవసరమో ఇది చెప్పబడినది. పాపులను విశ్వాసం ద్వారానీతిమతులుగా చేయబడుదురు అనేదే ఈ సందేశం. ప్రతి ఒక్కరికి ఈ సందేశం అవసరం, కారణం వారు దేవుని ఉగ్రత క్రింద ఉన్నారు.

[5] John Wesley, *The Works of John Wesley*, (Kansas City: Nazarene Publishing House, n.d.), 103.

**రోమా లేఖన యొక్క ప్రాథమిక ఉద్దేశ్యాన్ని చెప్పడానికి మరొక మార్గం ఏమిటంటే, సువార్త యొక్క వివరణ, ఎవరైతే రక్షింపబడతారో మరియు ఎవరు నమ్మకపోయినా వారు ఖండించబడతారని దేవుని ఆజ్ఞ ఆధారంగా చెప్పబడినది.**

రోమా లేఖన యొక్క క్లైమాక్స్ 10:13-15లో ఇలా వస్తుంది, ఇక్కడ సువార్త ప్రకటించువారు సువార్త తీసుకోవడం ఎందుకు అత్యవసరం అని పౌలు వివరించాడు. ప్రజలు నమ్మడం ద్వారా రక్షింపబడతారు, కాని వారు వినకపోతే వారు నమ్మలేరు.

### రోమా లేఖనం నుండి సువార్త ప్రకటన

రోమా పుస్తకం నుండి మాత్రమే వచనాలను ఉపయోగించి సువార్తను వివరించవచ్చు. సువార్త యొక్క ఈ ప్రకటనను కొన్నిసార్లు "రోమా రహదారి" అని పిలుస్తారు.

ప్రతి సూచనకు వివరణ యొక్క మొదటి వాక్యం గుర్తుంచుకోవలసిన ముఖ్యమైన వచనము.

**రోమా 3:23**

“అందరును పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు.”

**ప్రతి వ్యక్తి తప్పు అని తెలిసిన పనులు చేయడం ద్వారా పాపం చేసారు.**

ఈ వచనం ప్రజలకు ఉన్న నిజమైన సమస్యను చూపిస్తుంది. వారు దేవునికి విధేయత చూపలేదు; వారు ఉద్దేశపూర్వకంగా దేవునికి అవిధేయత చూపారు. ఏ వ్యక్తి మినహాయింపు కాదు. ఎల్లప్పుడూ సరైనది చేసిన ప్రాతిపదికన ఏ వ్యక్తిని దేవుడు అంగీకరించలేడు.

ఈ అంశానికి మరింత ప్రాధాన్యత ఇవ్వడానికి, మీరు 3:10 (“నీతిమంతుడు లేడు, ఒక్కడును లేడు”) మరియు 5:12 (“మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను”) ఉపయోగించవచ్చు.

**రోమా 6:23**

“పాపమువలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసునందు నిత్య జీవము.”

**పాపులు నిత్యమైన మరణాన్ని సంపాదించారు, కాని దేవుడు యేసు ద్వారా నిత్య జీవితాన్ని బహుమతిగా ఇస్తాడు.**

పాపం ఎందుకు అంత తీవ్రమైనదిగా ఉందో ఈ వచనం చూపిస్తుంది. పాపం కారణంగా, మరణశిక్ష ప్రతి వ్యక్తికి ఇవ్వబడుతుంది. ఇది నిత్యమైన మరణం, ప్రతి పాపి దేవుని తీర్పుకు అర్హుడే.

మనం సంపాదించిన మరణానికి భిన్నంగా, దేవుడు మనం సంపాదించని జీవితాన్ని బహుమతిగా ఇస్తాడు.

**రోమా 5:8**

"దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు; ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను."

**దేవుని బహుమతి మన కొరకు క్రీస్తు మరణం ద్వారా అందించబడింది.**

మనకు అర్హమైన తీర్పును మనకు ఇవ్వడానికి దేవుడు ఇష్టపడలేదు. ఎందుకంటే ఆయన మనలను ప్రేమించే, మనకు కృప ఇవ్వడానికి ఒక మార్గం సిద్ధపరిచాడు. మనలను క్షమించబడటానికి యేసు బలిగా మరణించాడు. రక్షణకు అర్హమైనదిగా మనం ఏదైనా చేస్తామని దేవుడు వేచి ఉండలేదు - అది "మనం పాపులుగా ఉన్నప్పుడు" మనకు ఆయనే సిద్ధపరిచాడు. రక్షణను మంచి వ్యక్తులకు కాదు, పాపులకు అనుగ్రహించబడినది.

**రోమా 10:9**

"మీరు ఒప్పుకుంటే... మరియు విశ్వసిస్తే... మీరు రక్షింపబడతారు."

**రక్షణకు ఉన్న ఏకైక అవసరం ఏమిటంటే, పాపి తాను పాపిని అని అంగీకరించడం మరియు యేసు మరణం మరియు పునరుత్థానం కారణంగా క్షమాపణ యొక్క దేవుని వాగ్దానాన్ని విశ్వసించడం.**

పశ్చాత్తాపం గురించి ఏమిటి? ఒక వ్యక్తి తాను తప్పు చేశానని అంగీకరించి, క్షమించబడాలని కోరుకుంటే, అతడు తన పాపాలను విడిచిపెట్టడానికి సిద్ధంగా ఉన్నాడని సూచిస్తుంది.

**రోమా 10:13**

"ప్రభువు నామమును బట్టి ప్రార్థనచేయు వాడెవడోవాడు రక్షింపబడును."

**రక్షణ ప్రతి వ్యక్తికి సంబంధించినది. ఎవరికి మినహాయింపులేదు. ఇతర అర్హతలు లేవు.**

**రోమా 5:1**

"విశ్వాసమూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి, మన ప్రభువైన యేసుక్రీస్తుద్వారా దేవునితో సమాధానము కలిగియుందము."

**దేవుని వాగ్దానాన్ని నమ్మడం ద్వారా మనలను దేవుని స్నేహితునిగా చేస్తుంది, ఇకపై దోషులుగా పరిగణించబడము.**

దేవునితో సమాధానము కలిగి మనము ఇకపై ఆయనకు శత్రువులుగా ఉండము; మనము సమాధాన పడ్డాము. మనలను దేవుని నుండి వేరు చేసిన పాపం మార్గం నుండి ప్రత్యేకించబడితిమి. నీతిమంతులుగా చేయబడుట అంటే దోషిగా పరిగణించబడకపోవుట. విశ్వాసం ద్వారా నీతిమంతులుగా చేయబడుట అంటే, మన క్షమాపణకు అవసరమని దేవుని వాగ్దానాన్ని విశ్వసించడం.

**రోమా 8:1**

"కాబట్టి యిప్పుడు క్రీస్తుయేసునందున్నవారికి ఏ శిక్షావిధియు లేదు."

**మనము క్రీస్తుతో అనుసంధానించబడినందున, మనం చేసిన పాపాలకు ఇకపై ఖండించబడము.**

క్రీస్తు పాపము చేయని జీవితాన్ని గడిపాడు మరియు ఆయన సిలువలో మరణించి న్యాయం యొక్క అవసరాన్ని నెరవేర్చాడు. విశ్వాసం ద్వారా మనం ఆయనతో గుర్తించబడితిమి మరియు తండ్రి అయిన దేవుడు మనలను అంగీకరించాడు. మనం ఎన్నడూ పాపం చేయనట్లు దేవుడు మనలను చూస్తాడు.

**ముగింపు**

దేవుడిని ప్రార్థించడం, తాను పాపిని అని ఒప్పుకోవడం మరియు యేసు బలి మరణం మరియు పునరుత్థానం ఆధారంగా క్షమాపణ కోరడం ద్వారా పాపిని రక్షించబడవచ్చు అనే సత్యమును వివరించు.

## నేర్చుకొనుటకు మరియు అభ్యాసం కొరకు

ఈ పద్ధతిని నేర్చుకోవడానికి మరియు ఆచరించడానికి ఉత్తమ మార్గం ఏమిటంటే, రోమా లేఖనలో ఉపయోగించాల్సిన ప్రతి వాక్యాన్ని మొదట గుర్తించు లేదా ఆ వచనము క్రింద గీత గీయడము ద్వారా గుర్తించడం. దాని ఉపయోగం యొక్క క్రమాన్ని చూపించే ప్రతి దాని పక్కన ఒక సంఖ్యను ఉంచండి. ఉదాహరణకు: మొదట ఉపయోగించాల్సిన వచనం పక్కన, సంఖ్య 1 అని వ్రాయండి.

సువార్త ప్రకటించుటను సాధన చేయండి. ప్రతి వచనం చదివిడానికి సరియైన వివరణ ఇవ్వండి. ప్రతి వచనం తరువాత మొదటి వాక్యంలో ఉన్న భావనలను చేర్చాలని నిర్ధారించుకోండి. ఏ వివరణ అవసరమో, ఇతర వాక్యాలు ఉపయోగకరంగా ఉంటే వాటిని ఉపయోగించండి. ఈ పాఠంలో అందించబడిన ఖచ్చితమైన పదాలను అలాగే ఉపయోగించడం అవసరం లేదు.

బైబిల్ తప్ప మరేమీ చూడకుండా మీరు దీన్ని వచ్చే వరకు సాధన చేయండి.

*తరగతి నాయకుడికి గమనిక: ఇద్దరు లేదా ముగ్గురు విద్యార్థులు సమూహము కొరకు రోమా రహదారి వాడకాన్ని ప్రదర్శించాలి. ప్రకటనను మెరుగుపరచగల మార్గాలను సమూహంతో చర్చించాలి. అప్పుడు, విద్యార్థులు సాధన కొరకు జతలుగా విభజించాలి. ప్రతి విద్యార్థి వేర్వేరు శ్రోతలకు రెండుసార్లు ప్రకటన చేయాలి.*

### పాఠం 10 అసైన్‌మెంట్‌లు

(1) రోమా రహదారిని ఉపయోగించి, కనీసం ముగ్గురికి సువార్త ప్రకటించండి. ప్రతి సంభాషణ గురించి ఒక పేరా వ్రాయండి మరియు మీరు తదుపరి తరగతి సెషన్‌కు వచ్చినప్పుడు దాని గురించి చెప్పడానికి సిద్ధంగా ఉండండి.

(2) రోమా రహదారి యొక్క లేఖనలోని రిఫరెన్స్‌లను (మీ బైబిల్‌ను మాత్రమే ఉపయోగించి) జ్ఞాపకశక్తి నుండి వ్రాయడానికి సిద్ధంగా ఉండండి మరియు తరువాత తరగతి సెషన్ ప్రారంభంలో ప్రతి ఒక్కరికీ కనీసం ఒక వాక్య వివరణ ఇవ్వండి.

(3) తదుపరి పాఠం సువార్త బోధ గురించి. ఈ పాఠం కొరకు, మీరు బోధించిన సువార్త సందేశము యొక్క అవలోకనము లేదా సారాంశాన్ని వ్రాయండి, మీరు విన్నది లేదా మీరు అభివృద్ధి చేయాలనుకుంటున్నది. తదుపరి తరగతి సెషన్‌కు మీతో తీసుకురండి.

**పరీక్ష**

రోమా రహదారి సువార్త ప్రకటనలో ఉపయోగించిన లేఖనాల కొరకు సూచనలు వ్రాయండి. సూచన క్రింద వివరణ యొక్క కనీసం ఒక వాక్యాన్ని వ్రాయండి. వచనాలను వ్రాయవద్దు.

(1) రోమా _______

(2) రోమా _______

(3) రోమా _______

(4) రోమా _______

(5) రోమా _______

(6) రోమా _______

(7) రోమా _______

# పాఠం 11

# సువార్త బోధ

## పరిచయం

► ఒక విద్యార్థి సమూహము కొరకు 1 కొరింథీయులకు 1:17-25 చదవాలి. నశించిపోయిన వారిని రక్షించడానికి దేవుని పద్ధతి ఏమిటి?

యూదులు తమ దేశాన్ని విడిపించుకొనుటకు అధికారం కొరకు చూస్తున్నారు. అది పనిచేస్తుందని నిరూపించడానికి శక్తి సాధనాలతో కూడిన శక్తివంతమైన సందేశాన్ని వారు కోరుకున్నారు.

అన్యజనులు జీవితాన్ని అర్థం చేసుకోవడానికి మరియు ప్రపంచంలో విజయం సాధించడానికి జ్ఞానం కోరుకున్నారు. వారు కోరుకున్నది ఎలా పొందవచ్చో అని వివరించే సందేశాన్ని వారు కోరుకున్నారు.

సిలువ అనగా అప్పగించుకోనుట మరియు త్యాగమును సూచిస్తుంది. శక్తికోరుకున్న యూదులకు, ఇది బలహీనతగా కనిపించింది. లోకసంబంధమైన జ్ఞానం కోరుకున్న అన్యజనులకు, ఇది అవివేకము వంటిదిగా కనిపించింది. వాస్తవానికి, క్రీస్తు మరణంలో దేవునిశక్తి మరియు దేవునిజ్ఞానం ప్రదర్శించబడ్డాయి. సిలువ దేవుని బలహీనత మరియు అజ్ఞానము లాగా ఉంటుంది, కాని ఇది మనుష్యుల ఉత్తమ ప్రయత్నాల కంటే గొప్పది.

సువార్త సందేశం మానవుల యొక్క సహజమైన, పాపపు కోరికలకు వ్యతిరేకంగా ఉంటుంది. ఇది పశ్చాత్తాపపడుటకు మరియు దేవునికి లోబడుటకు పిలుస్తుంది. ఇది ఒక అవివేక సందేశంగా అనిపిస్తుంది, ఎందుకంటే ప్రజలు తమకు కావలసినదాన్ని ఎలా పొందాలో వినాలని కోరుకుంటారు.

ప్రజలను రక్షించడానికి దేవుడు సువార్తను ఉపయోగించుకున్నాడు. అతడు విశ్వాసులకు సువార్తను సంభాషించే పనిని ఇచ్చాడు. బోధ అనేపదం సమూహముతో మాట్లాడే వ్యక్తిని మాత్రమే సూచించదు, కానీ సువార్తను వివిధ రూపాల్లో బోధ చేయడాన్ని సూచిస్తుంది. ఈ భాగం యొక్క వాదన దేవుడు కేవలం బహిరంగ బోధనే ఇష్టపడతాడని కాదు. అతి ప్రధాన విషయం ఏమిటంటే, సువార్త దేవుని పద్ధతి.

► సిలువను ప్రకటించడం, విశ్వాసములేనివారికి అవివేకమని చెప్పినప్పుడు ఈ వాక్యభాగముయొక్క అర్థము ఏమిటి?

## సువార్త ప్రకటనను నిర్వచించండి

దేవుని వాక్యాన్ని ప్రకటన చేసే వివిధ పద్ధతులను సూచించడానికి *బోధ* అనే పదాన్ని విస్తృత అర్థంలో ఉపయోగించవచ్చు. ఏదేమైనా, ఈ పాఠంలో, మనము *బోధ* అనే పదాన్ని దాని సాధారణ అర్థంలో ఉపయోగిస్తాము: దేవుని వాక్యాన్ని మాట్లాడే వ్యక్తి, ప్రజల సమావేశానికి దానిని వివరించడాన్ని ప్రకటన అని అంటాము.

సువార్తను ప్రజల సమావేశానికి వివరించడాన్ని సువార్త ప్రకటించడం అని అంటాము. ఇది కేవలం ఏదైనా అంశం లేదా గ్రంథంలోని భాగము యొక్క ప్రకటన కాదు. ఇది సువార్త యొక్క ప్రకటన.

సువార్త బోధకుడు సాధారణంగా తనవర్తమానము వినువారిని సందేశానికి తక్షణ ప్రతిస్పందన కొరకు ఒప్పించటానికి ప్రయత్నిస్తాడు, వారు వెంటనే మార్చబడతారు. ఆ నిర్ణయానికి వారిని పిలవడానికి సందేశం రూపొందించబడింది.

సువార్త సందేశంలోని సమాచారం జాగ్రత్తగా ఎంపిక చేయబడింది. సందేశం యొక్క ఉద్దేశ్యం ప్రధానంగా విద్య కాదు. మారుమనస్సు నిర్ణయం కొరకు వినువారికి అవసరమైన సమాచారాన్ని అందించడానికి బోధకుడు ప్రయత్నిస్తాడు. ఈ సమాచారంలో ప్రాథమికమైన సువార్త, వినేవారు ఎలా స్పందించాలి మరియు నిర్ణయం వల్ల కలిగే పరిణామాలు చక్కగా ఉంటాయి.

సంఘ భవనంలో, సంఘ సమాజం వంటి నిశ్శబ్దమైన, క్రమమైన వాతావరణములో లేదా మరేదైనా ప్రయోజనం కొరకు గుమిగూడిన ప్రజల సమూహానికి ఈ బోధ అందించవచ్చు. ప్రేక్షకులు సందేశానికి స్నేహపూర్వకంగా లోబడవచ్చు లేదా వారు లోబడకపోవచ్చు.

► సువార్త ప్రకటనను గూర్చి మీరు చూసిన వివిధ ప్రదేశాలను తెలియజేయండి?

## సువార్త బోధకు మార్గదర్శకాలు

సంఘములో బోధించడానికి మరియు వేరే రకమైన సమూహానికి బోధించడానికి మధ్య తేడాలు ఉన్నందున, మనము మొదట సంఘములో సువార్త బోధకు సంబంధించే మార్గదర్శకాలను చూద్దాము. ఈ పాఠంలో మరో విభాగంలో, మనము బహిరంగ ప్రకటనకు సంబంధించే మరికొన్ని మార్గదర్శకాలు చూద్దాము.

**(1) ఒకలేఖన భాగాన్ని వివరించుట.**

దేవుని వాక్యం శక్తివంతమైనది, కాబట్టి బోధకుడు దానిని ఉపయోగించాల్సిన అవసరం ఉంటుంది. భాగము పొడవుగా ఉండాల్సిన అవసరం లేదు, లేదా బోధకుడు దాని వివరాలను వివరిస్తూ ఎక్కువ సమయం గడపాలి. అతడు సువార్త

సందేశానికి మద్దతు ఇచ్చే లేఖనాలను ఉపయోగించాలి. ఆయన తన అతి ముఖ్యమైన ప్రకటన గ్రంథం మీద ఆధారపడి ఉన్నాయని నిర్ధారించుకోవాలి, కాబట్టి దానికి దేవుని వాక్య శక్తి ఉపయోగించబడుతుంది. అతడు ఒక వచనం యొక్క భాగాన్ని దాని సందర్భంలో ఉన్న అర్థానికి భిన్నమైన అర్థంతో ఉపయోగించకూడదు.

**(2) *పశ్చాత్తాపం* మరియు *విశ్వాసం* అనే పదాలను అతడు నిర్వచించాలి.**

ఈ పదాల అర్థం గురించి వినువారికి తప్పుఆలోచనలు ఉండవచ్చు. పశ్చాత్తాపం అంటే మీ జీవితాన్ని మీరు సరిచేసుకోవడము ద్వారా దేవుడు మిమ్మల్ని అంగీకరిస్తాడు అని వారు అనుకోవచ్చు. పశ్చాత్తాపం అంటే మీ పాపాన్ని క్షమించటం అంటే మీరు దాని నుండి విడుదల పొందటానికి సిద్ధంగా ఉన్నారని వారికి తెలియజేయాలి.

విశ్వాసం అంటే ఒక మతాన్ని విశ్వసించడం లేదా మతపరమైన ఆచారాలను పాటించడం అని వినువారు అనుకోవచ్చు. రక్షణకు క్రీస్తు ప్రాయశ్చిత్తంపై మీ నమ్మకాన్ని పూర్తిగా ఉంచడమే విశ్వాసము అని వారికి తెలియజేయాలి, విశ్వాసాన్ని కాపాడుకొనుట అని వారు తెలుసుకోవాలి.

**(3) మారుమనస్సు పొందిన క్షణంలో ఒక వ్యక్తి క్రైస్తవుడు అవుతాడని దానిని నొక్కి చెప్పండి.**

క్రైస్తవుడిగా ఉండడం అంటే ఏమిటి మరియు ఒక వ్యక్తి క్రైస్తవుడు ఎలా అవుతాడనే దాని గురించి చాలా మందికి సరిగాని ఆలోచనలు ఉన్నాయి. బోధకుడు, వారు మరింత క్రైస్తవమతములోకి రావాలని లేదా తన సంఘములో సభ్యులుగా ఉండాలని కోరుకొంటున్నాడని, వారు కఠినమైన జీవితాన్ని గడపాలని ఆయన కోరుకుంటున్నారని వారు అనుకోవచ్చు. మారుమనస్సులో ఒక పాపి పశ్చాత్తాపపడతాడు, పాప క్షమాపణ పొందుతాడు మరియు దేవునితో వ్యక్తిగత సంబంధాన్ని ప్రారంభిస్తాడు ఇది అసలైన మారుమనస్సు.

**(4)** క్రైస్తవులుగా చెప్పుకోవటానికి ప్రజలు కలిగి ఉన్న **సరిగాని కారణాలను విభేధించండి.**

కొన్ని సమాజాలలో, చాలా మంది ప్రజలు తాము క్రైస్తవులు అని అనుకుంటారు. వారు సంఘములో ఉన్నారు, మంచి పనులు చేస్తారు, కొన్ని విషయాలు నమ్ముతారు లేదా కొంత అధ్యాత్మిక అనుభవం కలిగి ఉన్నారు కాబట్టి వారు క్రైస్తవులు అని వారు అనుకోవచ్చు. మారుమనస్సుకి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, వారికి దేవునితో సంబంధము గల జీవితాన్ని మరియు పశ్చాత్తాపం తరువాత విధేయతను వివరించండి.

**(5) సంఘము వెలుపల ఉన్న వ్యక్తులు మిమల్ని అర్థం చేసుకున్నారు అని నిర్ధారించుకోండి**

బయటి వ్యక్తులకు, మత ప్రజలకు మాత్రమే తెలిసిన పదాలను ఉపయోగించవద్దు. బయటి వారికి అర్థం కాని మతపరమైన ఆచారాలను ప్రసంగములో సూచించవద్దు.

► మీ సంఘములో ఉపయోగించే పదాలు మీ పరిసరాల్లో ప్రజలు అర్థం చేసుకోలేని కొన్ని పదాలను సూచించండి?

**(6) క్షమాపణ, దేవునితో సంబంధం మరియు నిత్య జీవమును తెలియజేయండి.**

ఇవి అనగా (పై చెప్పబడిన విషయాలు) అనేవి రక్షణ పొందడం వాళ్ళ కలిగే ప్రయోజనాలు. పాపులపై వచ్చే తీర్పు మరియు నిత్యమైన శిక్షను వివరించడం ద్వారా పాపి పరిస్థితి యొక్క తీవ్రతను చూపించండి.

**(7) సువార్తలో వాగ్దానం చేయబడని, మంచి ప్రయోజనాలను ఆశీర్వాదాలను చెప్పకండి.**

రక్షణ యొక్క ప్రతిపాదనలో దేవుడు లేదా సంఘము నుండి లభించే భౌతిక ప్రయోజనాలు, భూసంబంధమైన శ్రేయస్సు, అనారోగ్యం నయం చేయడం లేదా జీవిత పరిస్థితుల యొక్క ఇతర రకాల మెరుగుదలలు ఉన్నాయని ప్రజలు అనుకుంటే, వారు నిజముగా పశ్చాత్తాపపడకుండా ఈ ప్రయోజనాలను అంగీకరించడానికి ప్రయత్నించవచ్చు.

దేవుడు ఒక వ్యక్తి యొక్క జీవితంపై నియంత్రణ కలిగి ఉన్నప్పుడు, వారికి సమస్యలు ఉన్నప్పటికీ వారిని తప్పక నడిపిస్తాడు, ఆశీర్వదిస్తాడు, మరియు సహాయము చేస్తాడు అని వివరించగలరు. అయితే, మనము వారు క్రైస్తవులుగా మారితే వారి సమస్యలు పరిష్కరించబడతాయి అని నొక్కి చెప్పకూడదు. కొంతమందికి, క్రైస్తవులు అయినందున హింస కారణంగా జీవితం మరింత కష్టము కావచ్చు.

**(8) స్థానిక సంఘ సభ్యత్వంను మరియు మారుమనస్సు పొందడంను అనుబంధించవద్దు.**

ఒక వ్యక్తి నిజముగా మారుమనస్సు పొందిన వెంటనే సంఘము సభ్యత్వం అందుబాటులో ఉండాలి, కాని మారుమనస్సు పొందిన తరువాత సభ్యత్వ నిబంధనలు వివరించాల్సిన అవసరం ఉంటుంది. ఒక వ్యక్తి తన పాపాలను పశ్చాత్తాపం చెందడానికి ఒప్పించేటప్పుడు సంఘము సభ్యత్వ అవసరాల గురించి మాట్లాడకండి. దేవునిని కలుసుకోవడానికి వినువారిని తీసుకురావడంపై సువార్తికుడు దృష్టిపెట్టాలి.

► రక్షణకు అవసరం లేని, మీ సంఘ సభ్యత్వ సంగతులు ఏమి ఉన్నాయి?

**(9) పరిపక్వతతో వచ్చే సంగతులను మారుమనస్సు పొందవలిసిన వారికి అప్పుడే చెప్పకండి.**

అతనికి అర్థమైన పాపాల నుండి పశ్చాత్తాపం చెందడానికి వినేవారిని పిలవండి. అతడు కొంతకాలంగా క్రైస్తవుడిగా జీవించేంత వరకు అతనికి అర్థం కాని జీవిత వివరాల గురించి నియమాల గురించి అతనికి చెప్పవద్దు. పశ్చాత్తాపం మరియు విశ్వాసానికి వారిని పిలవడము కష్టతరమైనదే. ఒక వ్యక్తి సువార్తను తిరస్కరించేలా చేసే ఇబ్బందికరమైన సంగతులను వివరించవద్దు.

**(10) మీరు వారు ఏమి చేయాలనుకుంటున్నారో వివరించండి.**

అతడు ప్రార్థన చేయాలని మరియు క్షమించమని దేవుణ్ణి అడగాలని, వినేవారికి తెలుసు అని మీరు అనుకోకండి. ముందుకు వచ్చి మోకరించడం అతనికి తెలుసు అని అనుకోకండి. మీరు వినువారిని ప్రతిస్పందించమని ఆహ్వానించినప్పుడు, వారు ఏమి చేయాలనుకుంటున్నారో ఖచ్చితంగా వివరించండి. సంఘ వాతావరణంలో బలహీనమైన వ్యక్తికి సాధ్యమైనంత సులభతరం చేయడం ఎలాగో పరిశీలించండి.

## ప్రభువును వెదికేవారితో ప్రార్థన

అనేక కారణాల వల్ల ప్రజలు వేదిక వద్ద ప్రార్థన చేయటానికి గుమిగూడవచ్చు. కొన్నిసార్లు ఒక కాపరి వివిధ రకాల అవసరాల గురించి ప్రార్థన చేయమని ప్రజలను ఆహ్వానిస్తాడు. ఇక్కడ జాబితా చేయబడిన మార్గదర్శకాలు వేదిక వద్ద ప్రార్థన చేసే అన్ని సందర్భాలకు తప్పని సరిగా వర్తించవు. ఈ మార్గదర్శకాలు సువార్త సందేశము తర్వాత ఆహ్వానానికి ప్రతిస్పందించే వారితో ప్రార్థన చేయడానికి వర్తిస్తాయి.

రక్షణ కొరకు ప్రార్థిస్తున్న ప్రజలకు సహాయం చేయడానికి సంఘములోని కొంతమందికి శిక్షణ ఇవ్వాలని కాపరి నిర్ధారించుకోవాలి. అతడు సువార్త ఆహ్వానం ఇచ్చినప్పుడు సహాయం చేయడానికి ఈ వ్యక్తులను సిద్ధముగా ఉండాలి.

కొన్నిసార్లు ప్రజలతో ప్రార్థన చేయడంలో సహాయం చేయాలనుకునే వ్యక్తి సహాయానికి బదులుగా ఒక అవరోధంగా ఉంటుంది. కాపరి వేదిక వద్ద వారి సమస్యల కొరకు చూడాలి మరియు సహాయం చేయడానికి సిద్ధంగా ఉండాలి. తెలివిలేని ప్రవర్తన లేదా సరిగాని సలహాలతో ఒక వ్యక్తి వేదిక వద్ద ప్రార్థన సమయానికి ఆటంకం కలిగిస్తుంటే, కాపరి సమస్యను సరిదిద్దడానికి అవసరమైనది చేయాలి.

ఒక వ్యక్తి పశ్చాత్తాపం, విశ్వాసము మరియు మారుమనస్సుని వెంటనే అనుభవించగలడని మనము నమ్ముతున్నాము. ఆ నమ్మకం ప్రభువును వెదికేవారితో ప్రార్థన కొరకు మా విధానాలకు మార్గనిర్దేశం ఇస్తుంది.

## ప్రభువును వెదికేవారితో ప్రార్థన చేయడానికి మార్గదర్శకాలు

**(1) ప్రార్థన చేస్తు ప్రభువును వెదికే ప్రతి వాడికి కనీసం ఒక పరిణతి చెందిన విశ్వాసి సహాయం చేయాలి.**

ఒంటరిగా ప్రార్థన చేయటానికి ప్రభువును వెదికేవాడిని వదిలివేయవద్దు మరియు సహాయం చేయకుండా వేదిక వద్ద వదిలివేయకండి. ప్రభువును వెదికేవాడు ఖచ్చితమైన తీర్మానానికి రావాలని మనము కోరుకుంటున్నాము.

**(2) ప్రభువును వెదికేవాడు దేనికొరకు ప్రార్థిస్తున్నాడో తెలుసుకోండి.**

అతడు రక్షణ కొరకు ప్రార్థిస్తున్నాడని అనుకోకండి. సువార్త సందేశము తర్వాత కూడా ప్రజలు వివిధ కారణాల వల్ల వేదిక వద్దకు వస్తారు. ప్రార్థన చేస్తున్న ప్రభువును వెదికేవాడికి అంతరాయం కలిగించడం అవసరం లేదు; కానీ ఏదో ఒక సమయంలో, అతనికి సహాయం చేస్తున్న విశ్వాసి, "దేవుడు మీ కొరకు ఏమి చేయాలనుకుంటున్నాడు?" అని అడిగి, అప్పుడు విశ్వాసి తనతో ఏమైనా అవసరాల గురించి అతనితో ప్రార్థించవచ్చు.

**(3) పూర్తి పశ్చాత్తాపం పొందడానికి ప్రభువును వెదికేవాడిని ప్రోత్సహించండి.**

"మీరు పాపం గురించి పశ్చాత్తాప పడటానికి సిద్ధంగా ఉన్నారా, దేవుడు మిమ్మల్ని పాపం నుండి విడిపించనివ్వండి" అని అడగండి. తన పశ్చాత్తాపం దేవునికి చెప్పమని ప్రోత్సహించండి. అతడు తన పాపాలను కాపరి లేదా మరే వ్యక్తితోనైనా ఒప్పుకోవలసిన అవసరం లేదు, ఆ వ్యక్తులపై వ్యతిరేకంగా నిర్దిష్ట అతిక్రమణలు చేసియుంటే తప్ప తప్ప.

**(4) దేవుడు క్షమించాడని ప్రభువును వెదికేవాడికి నిశ్చయత ఇవ్వండి.**

క్షమించమని దేవుణ్ణి అడగమని మరియు క్షమించమని దేవుని వాగ్దానాన్ని విశ్వసించమని అతనికి చెప్పండి. అతడు సందేహంతో పోరాడుతున్నట్లు అనిపిస్తే, అతనికి ఒక లేఖనాను సారమైన వాగ్దానం చూపించు. (1 యోహాను 1:9, యోహాను 3:16, రోమా 5:8).

ప్రభువును వెదికేవాడు తన సొంత మాటలతోనే ప్రార్థన చేయలేకపోతే, సహాయకుడు ప్రార్థనతో అతనికి సహాయం చేయగలడు. ఇది ఈ ప్రార్థన లాంటిది కావచ్చు:

"ప్రభువా, నేను పాపిని అని మరియు నిత్యమైన శిక్షకు అర్హుడని నాకు తెలుసు. నా పాపాలను క్షమించండి మరియు వాటిని విడిచిపెట్టడానికి నేను సిద్ధంగా ఉన్నాను. నన్ను క్షమించమని నేను మిమ్మల్ని అడుగుతున్నాను - నేను అర్హుడైనందువల్ల కాదు, యేసు నాకొరకు మరణించినందు వల్ల రక్షణ ఇచ్చినందుకు వందనాలు. ఈ సమయం నుండి, నేను మీ కొరకు జీవిస్తాను."

సాధారణంగా, ప్రభువును వెదికేవాడికి ఖచ్చితమైన విజయపొందడానికి ప్రార్థన కష్టమైతే, అతడు విడిచిపెట్టడానికి ఇష్టపడని పాపం ఏదో ఉంటుంది. అతడు నిజముగా పశ్చాత్తాపపడే వరకు క్షమాపణ కొరకు విశ్వాసం ఉంచలేదు.

**(5) సాక్ష్యం చెప్పమని మారుమనస్సు పొందినవానిని అడగండి.**

ప్రభువును వెదికేవాడు విజయం సాధించినట్లు అనిపిస్తే, "దేవుడు మీ కొరకు ఏమి చేసాడు?" అని ఎవరైనా అతనిని అడగాలి. ఖచ్చితమైన సాక్ష్యము చెప్పడానికి అతన్ని ప్రోత్సహించండి. అతడు సమాజం ఎదుట చెప్పవచ్చు, కానీ అతడు మొదట అతనితో ఎవరు ప్రార్థించారో వారి ముందు చెప్పాలి.

**(6) రక్షణను గురించి ముద్రించిన ఒక పత్రిక ఇవ్వండి.**

మారుమనస్సు తనతో తీసుకెళ్లడానికి రక్షణను గురించి ముద్రించిన ఒక పత్రిక ఇవ్వాలి. ఇది రక్షణను స్పష్టముగా వివరించేదిగా ఉండాలి. తనకు ఏమి జరిగిందో అర్థం చేసుకోవడానికి అతనికి సహాయపడుతుంది మరియు ఇతరులకు వివరించడానికి కూడా సహాయపడుతుంది.

**(7) శిష్యత్వానికి మొదటి అడుగు ఏమిటో చెప్పండి.**

శిష్యత్వానికి మొదటి అడుగు సాధారణంగా కాపరి లేదా పరిణతి చెందిన విశ్వాసితో సమావేశం కావాలి. తనకు ఏమి జరిగిందో మారుమనస్సు అర్థం చేసుకున్నట్లు నిర్ధారించుకోవాలి. ఆ తరువాత, అతడు ఒక చిన్న సమూహంలో చేరవచ్చు లేదా క్రమం తప్పకుండా ఎవరితోనైనా ఒక విశ్వాస సామూహముతో కలవవచ్చు.

ఎవరైనా అతని కుటుంబాన్ని కూడా సందర్శించాలి, మారుమనస్సు గురించి వారికి తెలుసని నిర్ధారించుకోండి మరియు వారిని సంఘానికి ఆహ్వానించాలి. వారితో సువార్తను పంచుకునే అవకాశం ఉండవచ్చు.

► ప్రభువును వెదికేవారితో ప్రార్థన చేసినందుకు మీ సంఘము వద్ద ఉన్న పద్ధతులు ఎలా ఉన్నాయి? పైన జాబితాలో ఉన్నవాటిని జోడించడానికి మీరు ఏమి చేయాలి?

## బహిరంగముగా ప్రకటించడము

సంఘానికి రాని ప్రజలను చేరుకోవడం కొరకు బయట బోధించాలి. ఇలా చెయ్యడం కొంచం కష్టంగా ఉండొచ్చు ఎందుకంటే వినేవారు వేరే వాటిని ఆశించి, వేరే ప్రయోజనం కొరకు అక్కడ ఉన్నారు మరియు వారు శ్రద్ధ చూపకపోవచ్చు. అక్కడ శబ్దం మరియు సరియైన క్రమము ఉండకపోవచ్చు. ఒక సంఘములో ఉన్నట్లుగా ఒక సమాజం సృష్టించిన ఆరాధన వాతావరణం అక్కడ ఉండదు.

బహిరంగ బోధకుని కొరకు ఒక స్పష్టమైన అవసరత ఉంటుంది, అతడు ప్రజలు వినడానికి శక్తివంతమైన తగినంత పెద్దస్వరం కలిగి ఉండాలి, లేదా అతడు ఒక ఎలక్ట్రానిక్ మధ్యమము(ఆంప్లిఫైయర్) ఉపయోగించాలి.

బయట బోధించడానికి మొదటి సవాలు, ప్రజల దృష్టిని ఆకర్షించడం. ఈ ప్రాంత ప్రజలు వినాలనుకుంటున్నారా లేదా అని త్వరగా నిర్ణయానికి రావాలి. కొందరు కొన్ని నిమిషాలు వింటారు. చాలామంది ఆసక్తి కలిగి ఉన్నారో లేదో నిర్ణయించే ముందు ఒక వాక్యం లేదా రెండు వాక్యాలు మాత్రమే వింటారు.

బోధకుడు తప్పనిసరిగా చిన్న వాక్యాలను ఉపయోగించాలి, మరియు ప్రతి వాక్యం తప్పక విలువైన ప్రకటనతో కూడినదిగా ఉండాలి. ప్రతి వాక్యం కొంతమంది వినే మొదటి వాక్యం అని ఆయన గుర్తుంచుకోవాలి. ప్రతి వాక్యంతో ఒక అంశము చెప్పడము వినేవారి దృష్టిని ఆకర్షించడంలో సహాయపడుతుంది. ఒక సమూహాన్ని వినడానికి అతడు తన వైపు ఆకర్షించినట్లైతే, అతడు దృష్టాంతాలను చెప్పగలడు మరియు పాయింట్లను మరింత సమగ్రంగా వివరించగలడు.

వీలైతే, బోధకుడు తనతో విశ్వాసుల సమూహాన్ని తీసుకొని వెళ్ళాలి. ప్రయాణిస్తున్న వ్యక్తులు ఇతరులు వినడం చూస్తే, వారు ఆగి వినే అవకాశం ఉంటుంది. బోధకు ముందు సంగీతాన్ని అందించగల సంగీతకారులు ఉంటే, అది సాధారణంగా జనాన్ని ఆకర్షించడానికి సహాయపడుతుంది.

బోధకుడు శ్రోతలను ముందుకు వచ్చి రక్షణ కొరకు ప్రార్థించమని ఆహ్వానించాలి.

సహాయకులు ఆ ప్రాంత ప్రజలకు ముందుగా ముద్రించిన సమాచారాన్ని పంపిణీ చేయాలి.

► మీ పరిసరాల్లో బహిరంగంగ ప్రబోధించడానికి ఏవేవి అవసరమో గుర్తించండి ?

**తరగతి నాయకుడికి గమనిక**

*ప్రతి విద్యార్థి ఇప్పుడు తనతో తెచ్చిన సువార్త సందేశము చూడాలి. సువార్త ప్రచారానికి 10 మార్గదర్శకాలను ఇది ఎలా వర్తిస్తోందో ఆయన పరిశీలించాలి. దాన్ని ఎలా సవరించాలో ఆయన ఆలోచన చేయాలి.*

*ప్రతి విద్యార్థి సందేశము గురించి చర్చించడానికి తరగతిలో సమయం ఉండకపోవచ్చు, కాని వారు ఉదాహరణలు ఇవ్వడానికి సందేశమును సిద్ధం చేయాలి.*

*తదుపరి తరగతి సెషన్ పాఠాన్ని కవర్ చేయకూడదు. విద్యార్థులు తమ సువార్త ఉపన్యాసాలను సమర్పించి, ఆపై చర్చించాలి. వారు ఉపన్యాసాలను పూర్తిగా బోధించాల్సిన అవసరం లేదు, కానీ వాటిని 5-7 నిమిషాల క్లుప్త ప్రసంగాన్ని చెప్పనివ్వండి. ప్రసంగసాధన సెషన్ తర్వాత తదుపరి క్రమపరచిన సెషన్ పాఠం 12 ను ఉపయోగించాలి.*

## పాఠం 11 అసైన్‌మెంట్‌లు

ఈ పాఠం యొక్క మార్గదర్శకాలను అనుసరించే సువార్త సందేశము అభివృద్ధి చేయండి. సందేశము పూర్తిగా వ్రాయవలసిన అవసరం లేదు, కానీ ప్రధాన అంశాలు వ్రాయబడాలి. చర్చ కొరకు తదుపరి తరగతి సెషన్‌కు తీసుకురండి.

# పాఠం 12

# తెరువబడిన ద్వారములు

## పరిచయం

► మనం పాపుల కొరకు ప్రార్థించాలా? పాపుల కొరకు ప్రార్థించమని బైబిల్లో ఎక్కడ చెప్పబడింది?

పాపుల మారుమనస్సు కొరకు మనం ప్రార్థించమని నేరుగా చెప్పే ఒక వచనం బైబిల్లో కనుగొనడం అంత సులభం కాదు. సువార్త ప్రభావవంతముగా వ్యాపించాలి అనే విషయము కొరకు మనం ప్రార్థించాలని చెప్పే అనేక వచనాలు బైబిల్లో మనకు ఉన్నాయి (2 థెస్సలొనీక 3:1, ఎఫెసీయులకు 6:19, కొలొస్సయులకు 4:4, అపొస్తలుల కార్యములు 4:29).

సువార్త విజయవంతం కావాలని ప్రార్థించడంతో పాటు, పాపుల మారుమనస్సు కొరకు ప్రార్థించాలని మనకు తెలుసు. ప్రతి ఒక్కరి కొరకు ప్రార్థించమని మనకు బైబిల్లో చెప్పబడింది, ఇందులో పాపుల మార్పు కొరకు ప్రార్థించుట అందులో ఒక భాగమై ఉన్నది. (1 తిమోతి 2:1). ప్రజలను పశ్చాత్తాపము లోనికి తీసుకురావడానికి ప్రయత్నించమని మనకు చెప్పబడింది (2 తిమోతి 2:25), మరియు ఆ పనిలో దేవుని సహాయం కొరకు ప్రార్థించడం సముచితం, తప్పక ప్రార్థించాలి.

## సువార్తీకరణలో మొదటి తరము

సంఘము ఉత్తమ స్థితిలో ఉన్నప్పుడు, సువార్త ప్రకటన ఆకస్మికంగా మరియు సహజంగా జరుగుతుంది. అపొస్తలుల కార్యముల పుస్తకంలో వివరించిన సంఘము యొక్క మొదటి తరంలో, అందరూ ఆనందంగా సువార్తను వ్యాప్తి చేసినట్లు తెలుస్తోంది.

► ఒక విద్యార్థి, సమూహం కొరకు అపొస్తలుల కార్యములు 2:46-47 చదవాలి.

సంఘము యొక్క సహవాసము చాలా బలంగా మరియు సజీవంగా ఉన్నది, అది సహజంగానే ఇతరులను ఆకర్షించింది. ఒక సంఘము క్రొత్త వ్యక్తులను ఆకర్షించకపోతే, దాని సహవాసము అంత బలంగా లేదని ఇది మనకు చెబుతుంది.

► ఒక విద్యార్థి, సమూహం కొరకు అపొస్తలుల కార్యములు 5:42 చదవాలి.

అపొస్తలులు మరియు ఇతరులు ప్రతిచోట మరియు అన్ని సమయాలలో సువార్తకు అవకాశాలను కనుగొన్నారు, సువార్తను ప్రకటించారు. కొన్ని సంఘములు సువార్త ప్రకటన చేయలేదు మరియు ఎలా ప్రారంభించాలో వారికి తెలియదు. సువార్త కొరకు అవకాశాలను ఎలా కనుగొనాలో వారికి తెలియదు.

► ఒక విద్యార్థి, సమూహం కొరకు అపొస్తలుల కార్యములు 8:1-4 చదవాలి.

హింస కారణంగా, చాలా మంది క్రైస్తవులు ఇతర ప్రదేశాలలో నివసించడానికి యెరూషలేమును విడిచిపెట్టారు. వారు వెళ్ళిన ప్రదేశాలన్నిటిలో వారు సువార్తను పంచుకున్నారు. వారికి, సువార్తను పంచుకోవడం క్రైస్తవ జీవితంలో ఒక భాగమైనది.

## సంఘములను గురించి వాదనలు

రక్షణ పొందని వ్యక్తుల సమక్షంలో మీరు ఇతర సంఘముల గురించి వాదనలకు దూరంగా ఉండాలి. మీరు సువార్తను పంచుకున్నప్పుడు ఇతర సంఘములను విమర్శించకుండా ఉండటానికి ప్రయత్నించండి. రక్షణ పొందని వారికి మతపరమైన వాదనలలో సరైన నిర్ణయాలకు రావడానికి అధ్యాత్మిక వివేచన ఉండదు. తాము క్రైస్తవ మతాన్ని విశ్వసించకపోవటానికి, సంఘముల మధ్య విభేదాలు అని ప్రపంచంలోని చాలా మంది ప్రజలు అంటున్నారు.

సిద్ధాంతపరమైన తేడాల గురించి ఎవరైనా చెప్పమని పట్టుబడుతుంటే, లేఖన సంబంధమైన సమాధానాలు ఇవ్వండి, కాని అతన్ని సువార్త యొక్క అంశములోనికి తిరిగి తీసుకురావడానికి ప్రయత్నించండి. అలాంటి వారికి మీరు ఇలా చెప్పవచ్చు, "అలాంటి ప్రశ్నలు ముఖ్యమైనవి, కాని అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే, రక్షింపబడటం మరియు దేవునితో సంబంధం కలిగి ఉండటం." వారు మీకు తెలిసిన క్రైస్తవుని గురించి, బంధువు లేదా కాపరి గురించి మీకు చెబితే, ఆ వ్యక్తి సిద్ధాంతం గురించి విమర్శనాత్మక విషయాలు చెప్పకుండా ఉండటానికి ప్రయత్నించండి.

మీ సంఘము మరొకదానికి భిన్నంగా ఎందుకు ఉందో మీరు వివరించాల్సి వస్తే, “ఒక వ్యక్తి పాపం గురించి పశ్చాత్తాపపడటం, పాపాలు క్షమించబడటం మరియు దేవునికి విధేయతతో జీవించడం చాలా ముఖ్యం. మా సంఘము ఈ పై ప్రాధాన్యతను నొక్కి చెబుతుంది, కాబట్టి మనము వేరే వాటిని నొక్కి చెప్పే సంఘముల నుండి భిన్నంగా ఉన్నాము. ” అని చెప్పాలి.

## కఠినమైన ప్రశ్నలు

కొంతమంది క్రైస్తవులు సువార్త ప్రకటించడానికి భయపడతారు ఎందుకంటే వారు కఠినమైన ప్రశ్నలకు భయపడతారు. నేర్చుకోని కొనసాగడం మంచిది, కాని వాస్తవం ఏమిటంటే చాలా మంది క్రైస్తవులకు కఠినమైన ప్రశ్నలన్నింటికీ ఎలా సమాధానం చెప్పాలో తెలియదు. మీరు అన్ని సమాధానాలు తెలుసుకోవలసిన అవసరం లేదు.

మీరు సమాధానం చెప్పలేని ప్రశ్నను ఎవరైనా అడిగితే, మీరు ఇలా చెప్పవచ్చు: “ఆ ప్రశ్నకు ఉత్తమ సమాధానం నాకు తెలియదు. మా సంఘములో ఎవరినైన సహాయము తీసుకొని చెప్పగలను అని చెప్పండి. కానీ, నేను బైబిలును నమ్ముతున్నాను, మరియు చాలా ముఖ్యమైన విషయం ఏమిటంటే దేవుణ్ణి తెలుసుకోవడం మరియు రక్షింపబడటం. మీరు ఎలా రక్షించబడతారో అది మాత్రము నాకు తెలుసు" అని చెప్పండి.

“నేను బైబిలును నమ్మను” లేదా “నేను దేవుణ్ణి నమ్మను” అని ఒక వ్యక్తి చెబితే, మీరు ఆ సంభాషణను కొనసాగించడానికి రెండు వేర్వేరు పద్ధతులు ఉన్నాయి. మీరు అతని అభిప్రాయానికి కారణాలను అడగవచ్చు మరియు అతనికి కొన్ని ఆధారాలు ఇవ్వడానికి ప్రయత్నించవచ్చు. మరొక పద్ధతి ఏమిటంటే, “మీరు బహుశా దీని గురించి ఆలోచించి, తార్కిక నిర్ణయానికి రావడానికి ప్రయత్నించారు. కానీ , మీరు బైబిలును నమ్మకపోయినా, తెలివైన వ్యక్తిగా మీరు బైబిల్ యొక్క ప్రాథమిక సందేశాన్ని తెలుసుకోవాలనుకుంటున్నారు. అది ఏమిటో నేను మీకు చూపించగలనా?” ఇలా చేయడం ద్వారా మీరు వాదించకుండా వారితో సువార్తను పంచుకోవచ్చు. దేవుడు తరువాత అతనిని ప్రభావితం చేయడానికి సువార్త సందేశాన్ని చెప్పవచ్చు.

మీరు సువార్త ప్రకటించినప్పుడు, మీరు వాదించాలనుకునే వారిని కలవవచ్చు. మీరు అతనితో ఎక్కువ సమయం వృధా చేయకుండా ఉండాలి. మీరు అన్ని సరైన విషయాలు చెప్పినా, అతడు బహుశా సత్యాన్ని అంగీకరించడు. సువార్త యొక్క ప్రాథమికాలను పంచుకోవడానికి ప్రయత్నించండి, ఆపై అతనిని విడిచి ముందుకు సాగండి తరువాత మరొకరితో మాట్లాడండి.

## సువార్తను కాపాడుట

► ఒక విద్యార్థి, సమూహం కొరకు తీతు 1:9-11 చదవాలి. సువార్తను మనం కాపాడుకోవటానికి ఈ భాగం ఏయే కారణాలు చెబుతోంది?

కాపరి అభివృద్ధి చేయవలసిన సామర్థ్యాలలో ఒకటి ఏంటంటే, ప్రపంచంలోని తత్వాలకు వ్యతిరేకంగా క్రైస్తవ సత్యాన్ని రక్షించే సామర్థ్యమును అభివృద్ధి చేయాలి. ఇది వివిధ సంఘముల సిద్ధాంతాల గురించి వాదనల గురించి కాదు, సువార్తకు వ్యతిరేకంగా ప్రపంచం యొక్క ప్రతిఘటన.

మనం సత్యాన్ని రక్షించడానికి కారణం వాదించే వ్యక్తిని ఒప్పించడమే కాదు, అతనిచే ప్రభావితమైన వారికి సహాయం చేయడం కూడా. చాలా మంది ప్రజలు ఏమి నమ్ముతారో ఇంకా నిర్ణయించుకోలేదు. వారు క్రైస్తవ సత్యాన్ని సమర్థించడాన్ని తప్పక వినాలి.

చాలామంది క్రైస్తవులు ఈ రకమైన వాదన చేయడానికి పూర్తిగా సిద్ధంగా లేరు. ప్రతి క్రైస్తవుడు తనకు సాధ్యమైనంత వరకు నేర్చుకోవాలి, కాని కొందరు ముఖ్యంగా వరమునుబట్టి ఆ పనికి సిద్ధమవుతారు.

వాదన సమయంలో, మీ ఉద్దేశ్యాన్ని చూపించడం చాలా ముఖ్యం. మీరు వాదనలో గెలవడానికి ప్రయత్నించడం లేదు. మీరు ఆ వ్యక్తితో వ్యక్తిగత శత్రువుగా పోరాడటం లేదు. మీరు వ్యక్తులపట్ల శ్రద్ధ వహిస్తున్నందున సత్యం మీకు ముఖ్యమని మీరు చూపించాలి. అతడు సువార్తను నమ్మకపోతే, అతని ఆత్మ నశించిపోతుంది. అందుకే మీరు అతని మనస్సు మార్చుకోవాలనుకుంటున్నారు. "మీరు దేవుణ్ణి తెలుసుకొని రక్షింపబడాలని నేను కోరుకుంటున్నాను, మరియు మిమ్మల్ని దేవుని దగ్గరకు రానివ్వని ఏదో ఒక కారణమును గూర్చిమీరు నమ్ముతారని నేను భయపడుతున్నాను" అని మీరు చెప్పవచ్చు.

### అవకాశాలను సంపాదించే నైపుణ్యాన్ని అభివృద్ధి చేయడం

సువార్తను పంచుకోవడానికి ఒక సువార్తికుడు ఒక ప్రత్యేక అవకాశాన్ని కనుగొన్న సమయాలు మనకు బైబిల్లో కొన్ని లేఖన భాగాలు ఉన్నాయి.

► ఒక విద్యార్థి, సమూహం కొరకు అపొస్తలుల కార్యములు 8:26-39 చదవాలి. సమూహము కొరకు ఈ సంభవమును క్లుప్తంగా వివరిచమని మరొక విద్యార్థిని అడగవచ్చు. ఈ సంఘటనలో దేవుని ఆత్మ ఎలా చురుకుగా ఉన్నాడు? ఫిలిప్పు సువార్త కొరకు ఒక అవకాశాన్ని ఎలా గుర్తించాడు?

సువార్త కొరకు ఒక అవకాశం గుర్తించడం ఒక సువార్త ప్రచారకుడు మరొక ఉదాహరణ యేసు.

► ఒక విద్యార్థి, సమూహం కొరకు యోహాను 4:7-14 చదవాలి. ఈ సంభవమును సంగ్రహంగా చెప్పడానికి మరొక విద్యార్థిని అడగవచ్చు.

యేసు మరియు సమరయ స్త్రీ మధ్య జరిగిన ఈ సంభాషణలో జాతి వివాదం, మత వివాదం మరియు జీవిత దినచర్యలు అనే అనేక అంశాలు ఉన్నాయి. యేసు ఆ అంశాలపై ఎక్కువ సమయం గడపలేదు, కానీ సంభాషణను స్త్రీ అధ్యాత్మిక అవసరం అనే అంశానికి మార్గనిర్దేశం చేశాడు.

సువార్త ప్రకటన ఎలా చెప్పాలో మీరు నేర్చుకున్నప్పుడు, మీరు దానిని ప్రజలతో పంచుకునే అవకాశాల కొరకు ఎదురు చూస్తారు. అప్పుడప్పుడు, ఎవరైనా సువార్తను వినమని అడగవచ్చు, కాని అవకాశాలు సాధారణంగా అంత స్పష్టంగా కనిపించవు, కాని వాటిని మనమే అందిపుచ్చుకోవాలి.

కొంతమంది క్రైస్తవులు సువార్తను పంచుకోవడం కష్టమని భావిస్తారు ఎందుకంటే ప్రజలు దీనిని వినడానికి ఆసక్తి చూపరు. సువార్త గురించి సంభాషణ ప్రారంభించడం కష్టమని వారు భావిస్తున్నారు.

సువార్త ప్రజలకు ఉన్న అనేక ఆందోళనలతో ముడిబడి ఉంటుంది. అందువల్ల, సువార్తను చెప్పడానికి సంభాషణలోనికి ప్రవేశపెట్టడం కష్టంకాదు.

ఈ పాఠంలో, సువార్త పట్ల ప్రజలు ఆసక్తి కనబరచడానికి గల కారణాల గురించి మనం తరువాత మాట్లాడుతాము.

## భిన్నమైన ఉద్దేశాలు

రక్షణ ప్రతిపాదనకు ప్రతిస్పందించడానికి ప్రజలకు వివిధ రకాల ఉద్దేశాలు ఉన్నాయి. కొన్నిసార్లు సరికాని ఉద్దేశ్యాలు ఉన్నాయి, కానీ చాలాసార్లు సరైన ఉద్దేశాలు ఉన్నాయి.

► సువార్తను అంగీకరించడానికి మీ ఉద్దేశము ఏమిటి? చాలామంది విద్యార్థులు మారుమనస్సుకి వారి స్వంత కారణాలను వివరించనివ్వండి.

ప్రజలు రక్షణను కోరుకునే వివిధ ఉద్దేశాలు ఇక్కడ ఉన్నాయి.

- పరలోకానికి వెళ్ళడానికి, నరకాన్ని తప్పించుకొనుట కొరకు (లేదా తీర్పు భయం)
- జీవితంలో నెరవేర్పు మరియు జీవిత ఉద్దేశ్యం కొరకు
- భద్రత, మనశ్శాంతి, భయం నుండి స్వేచ్ఛ పొందడం కొరకు
- క్షమాపణ పొందుట, అపరాధం నుండి విడుదలపొందుట కొరకు (స్పష్టమైన మనస్సాక్షి)
- అధ్యాత్మికగా శుభ్రంగా మరియు సంపూర్ణంగా ఉండుట కొరకు
- దేవునితో సహవాసము కలిగి ఉండటానికి (దేవుణ్ణి తెలుసుకోవటానికి)
- క్రైస్తవులతో సహవాసము కలిగి ఉండటానికి

- అధ్యాత్మిక కోరికల సంతృప్తి కొరకు(నిజమైన ఆనందం)
- పాపం నుండి విడుదల పొందడం కొరకు
- సత్యం తెలుసుకోవటానికి

ఇవి దేవునితో నేరుగా సంధి చేయబడుటకు ప్రత్యక్ష ప్రయోజనాలు. అవి నిత్యమైన విలువలతో విభేదించే లోకసంబంధమైన ఆందోళనలు కావు. ఒక వ్యక్తి దేవుని నుండి వేరు చేయబడితే ఈ విషయాలు అతనికి అర్థముకావు.

► ఈ జాబితాను చూడండి మరియు మీకు ఏవి ముఖ్యమో పరిశీలించండి. మీరు మారుమనస్సుకు ముందు ఏవి మిమ్మల్ని ఆకర్షించాయి? మారుమనస్సు తర్వాత మీకు ఏవి ముఖ్యమైనవి?

రక్షింపబడని వ్యక్తి తన సంభాషణలో రక్షణ యొక్క ఈ ప్రయోజనాల్లో ఒకదాని అవసరం ఉందని భావిస్తాడు. సువార్తను పంచుకోవటానికి సువార్తికుడు తన విధానాన్ని ఉపయోగించి సువార్త చెప్పండి, “ప్రజలకు _______ లేకపోవడము వలన వారు దేవుని నుండి వేరు చేయబడ్డారు. దేవునితో తిరిగి ఎలా సంబంధాలు పెట్టుకోవాలో బైబిలు చెబుతుంది. ”

క్రైస్తవునిగా మారే ఏ వ్యక్తికైనా మనం భూసంబంధమైన ఆనందాన్ని వాగ్దానం చేయకూడదని నిర్ధారించుకోవడం చాలా ముఖ్యం. ఆ కారణంను బట్టి ఒక వ్యక్తి క్రైస్తవుడు కావడానికి నిర్ణయించుకొంటే ఆవ్యక్తి బహుశా నిజముగా పాపం, మారుమనస్సు మరియు, రక్షణ యొక్క ప్రయోజనాలు పొందలేడు. భూసంబంధమైన ఆనందాన్ని మనం వాగ్దానం చేయకూడదనే మరో కారణం ఏమిటంటే, క్రైస్తవునికి మంచి పరిస్థితులను బైబిల్ వాగ్దానం చేయలేదు; బదులుగా, కొన్ని సార్లు హింసించబడవచ్చు(2 తిమోతి 3:12).

ఒక వ్యక్తి క్రైస్తవుడిగా మారడానికి అతి ముఖ్యమైన కారణం ఏమిటంటే, అతడు తన అపరాధభావాన్ని మరియు రాబోయే తీర్పును గ్రహించాలి. పై జాబితాలోని ఇతర విషయాలు ఒక వ్యక్తి తాను దేవుని నుండి వేరు చేయబడ్డానని గ్రహించడంలో సహాయపడతాయి.

### సంభాషణలో అవకాశాలను గుర్తించడం ప్రాముఖ్యం

► మీరు సువార్త పంచుకోవడానికి ఎలాంటి ప్రారంభ అవకాశం పొందడానికి ప్రయత్నిస్తారు?

► మీలో ఎవరికైనా సువార్తను పంచుకునే అవకాశం లభించడం కష్టంగా అనిపించిందా? కారణం ఏమిటని మీరు అనుకుంటున్నారు?

కొన్నిసార్లు అవకాశాలు సులభంగా వస్తాయి. ఆ సందర్భాలలో, మీరు సువార్తను వివరించడం ప్రారంభించవచ్చు. మీరు వారికి గ్రంథ వాక్యాలను చూపించాలనుకుంటే, “క్రైస్తవునిగా ఎలా మారాలి అనే దాని గురించి బైబిలు ఏమి చెబుతుందో

మీకు చూపించడానికి నేను కొన్ని నిమిషాలు తీసుకొనవచ్చా?" అని మీరు అడగవచ్చు. మీరు వంతెన డ్రాయింగ్‌ను చూపించాలనుకుంటే, "మీరు రక్షింపబడ్డారని ఖచ్చితంగా తెలుసుకోవటానికి బైబిల్ చెప్పేదాన్ని వివరించే డ్రాయింగ్‌ను చూపించడానికి నేను రెండు నిమిషాలు తీసుకొనవచ్చా?" అని అడగాలి.

విభిన్న అంశాలపై సంభాషణల్లో ప్రారంభ అవకాశాలు కనిపిస్తాయి. ఇక్కడ వివరించిన ఏదైనా సంభాషణ ప్రారంభించి నప్పుడు వంతెన డ్రాయింగ్ యొక్క ప్రకటన నుండి గాని లేదా రోమా రహదారి వంటి రోమా పత్రిక నుండి సువార్త ప్రకటన కొరకు ఉపయోగించవచ్చు.

► ప్రజలు తమ జీవితంలోని కఠినమైన పరిస్థితుల గురించి ఫిర్యాదు చేయడం మీలో ఎంతమంది విన్నారు?

కొన్నిసార్లు ప్రజలు తమ జీవితంలోని కఠినమైన పరిస్థితులను గురించి ఫిర్యాదు చేస్తారు. "జీవితం ఎందుకు కష్టమైంది?" అని అడగండి. వారు ప్రతిస్పందించిన తర్వాత, "జీవితం ఎందుకు కష్టపడుతుందో వివరించే డ్రాయింగ్‌ను నేను మీకు చూపించవచ్చా?" అని అడగండి. దేవుడు మనతో సంబంధాలు పెట్టుకోవాలని ఉద్దేశించాడని మరియు జీవితం ఇప్పుడు ఉన్నట్లుగా కష్టాలు ఉండాలని దేవుడు అనుకోలేదని చెప్పడం ద్వారా ప్రారంభించండి. ప్రపంచం పాపం వలన దెబ్బతింది. డ్రాయింగ్‌ను చూపించడానికి ప్రయత్నించండి.

రోమా రహదారి వంటి రోమా పత్రిక నుండి నేరుగా ప్రకటనను ఉపయోగించడానికి, మీరు ఇలా చెప్పవచ్చు, "ప్రతి ఒక్కరూ పాపం చేసినందున జీవితం కష్టమైనదని బైబిల్ వివరిస్తుంది. పాపం ప్రపంచానికి శాపం తెచ్చింది. " రోమా రహదారి అనే పాఠం గుండా సువార్తను కొనసాగండి.

ఒక వ్యక్తి ఇతర మతానికి సంబంధించిన వాడు అనిపిస్తే, అతని అతి ముఖ్యమైన నమ్మకం ఏమిటని మీరు అతనిని అడగవచ్చు, లేదా "అతడు పరలోకానికి వెళ్తాడని ఒక వ్యక్తి తెలుసుకోగల మార్గం ఏమిటి?" అని మీరు అతనిని అడగవచ్చు. అతని సమాధానం విన్న తరువాత, "ఒక వ్యక్తి పరలోకానికి ఎలా వెళ్ళగలడు అనే దాని గురించి బైబిలు చెప్పేదాన్ని వివరించే డ్రాయింగ్, మీకు చూపించడానికి నేను రెండు నిమిషాలు సమయము తీసుకొన వచ్చా?" అని అడగండి.

► ప్రపంచంలోని చెడిపోయిన స్థితి లేదా జాతీయ సమస్యల గురించి ప్రజలు మాట్లాడటం మీరు విన్నారా? సువార్తను పంచుకునే అవకాశంగా మీరు దాని నుండి ఎలా ఉపయోగిస్తారు?

ఒక వ్యక్తి జాతీయ సమస్యలు, లోక ఆకలి లేదా పేదరికం లేదా యుద్ధ ప్రమాదం గురించి మాట్లాడుతుంటే, "ప్రపంచం ఎందుకు ఇలా ఉందో వివరించే కొన్ని లేఖనాలను నేను మీకు చూపించగలనా?" అని అడగండి.

పాపులు దేవుని నుండి వేరు చేయబడినందున లోక పరిస్థితి ఇలా ఉందని చూపించు. రక్షణ, అన్ని సమస్యలను తక్షణమే పరిష్కారమని సూచించవద్దు, కాని వ్యక్తిగత రక్షణ దేవుని పరిష్కారానికి నాంది అని చూపించు. ఏదో ఒకరోజు క్రొత్త ఆకాశం మరియు క్రొత్త భూమి ఉంటుంది మరియు ఇప్పుడు దేవునితో సమాధానపడిన వారికి ఆ సమస్యలు ఉండవు అని వివరించు.

**ప్రారంభ ప్రశ్నలను సువార్త ప్రకటించుటకు ఉపయోగించు.**

సంభాషణను ప్రారంభించడానికి ప్రశ్నలు ఉపయోగపడతాయి, ఆపై ఆ సంభాషణ సువార్తను అందించడానికి అవకాశము ఉంటుంది.

“మీరు క్రైస్తవులా?” అని అడగడం చాలా సులభమైన ప్రశ్న. చాలా మంది ప్రజలు ఆ ప్రశ్నకు కోపం తెచ్చుకోరు. “లేదు” అని వ్యక్తి సమాధానము చెబితే, “ఒక వ్యక్తి క్రైస్తవుడు ఎలా అవుతాడనే దాని గురించి బైబిలు ఏమి చెబుతుందో నేను మీకు చెప్పగలనా?” అని అడగవచ్చు.

“అవును, నేను క్రైస్తవుడిని” అని ఆ వ్యక్తి చెబితే, “ఇది అద్భుతమైనది. మీరు క్రైస్తవునిగా ఎలా మారారు? ”అని అడగాలి, ఒకవేళ తప్పు సమాధానం చెబితే లేదా వ్యక్తి గందరగోళంగా అనిపిస్తే, ఒక వ్యక్తి క్రైస్తవుడు ఎలా అవుతాడనే దాని గురించి బైబిలు ఏమి చెబుతుందో వివరించడానికి మీరు ప్రయత్నించవచ్చు.

పై విభాగంలోని ప్రశ్నలను సంభాషణ సమయంలో ఇతర ప్రారంభ ప్రశ్నలుగా ఉపయోగించవచ్చు. క్రింద మరికొన్ని ప్రశ్నలు ఉన్నాయి.

"జీవితం యొక్క ఉద్దేశ్యం ఏమిటని మీరు అనుకుంటున్నారు?" అని వ్యక్తి తన అభిప్రాయాన్ని తెలియజేయనివ్వండి. అతని సమాధానాలలో మంచి దానితో ఏకీభవించండి. అప్పుడు చెప్పండి, “మన ఉద్దేశ్యంలో ముఖ్యమైన భాగం దేవుణ్ణి తెలుసుకోవడం. ఆయనతో సంబంధం కలిగి జీవించడానికి మనకు రూపకల్పన చేశాడు. దేవునితో ఎలా సంబంధాలు పెట్టుకోవాలో బైబిలు ఏమి చెబుతుందో నేను మీకు చూపించగలనా? ”అని వారితో సంభాషించాలి.

"ఆనందించడానికి మార్గము ఏమిటని మీరు అనుకుంటున్నారు?" అని వారిని అడిగినప్పుడు, వారు ఏది సూచించినా, మీరు ఇలా చెప్పండి, “ చాలామంది చాలా కాలం సంతోషంగా ఉన్నట్లు అనిపించదు. ఆనందం దేవుని నుండి వస్తుందని బైబిలు చెబుతుంది (కీర్తన 16:11). ఒక వ్యక్తి దేవునితో సంబంధంలోకి ఎలా రాగలడో వివరించే డ్రాయింగ్‌ను నేను మీకు చూపించగలనా? ” అని వారితో సంభాషణ కొనసాగించండి.

“మీరు మరణం తరువాత జీవితాన్ని నమ్ముతున్నారా? ఇది ఏంటి అని మీరు అనుకుంటున్నారు? అని అడిగి ” అప్పుడు, “ప్రతి వ్యక్తి పరలోకానికి లేదా నరకానికి వెళ్తాడని బైబిలు చెబుతుంది. పరలోకానికి ఎలా వెళ్ళాలో బైబిలు ఏమి చెబుతుందో నేను మీకు చూపించగలనా?” అని వారికి వివరించండి.

"బైబిల్ యొక్క ప్రాథమిక సందేశం ఏమిటని మీరు అనుకుంటున్నారు?" ఇది 9 వ పాఠం నుండి డ్రాయింగ్ చూపించడానికి మీకు అవకాశాన్ని కలిగిస్తుంది.

► వీటిలో ఒకదానికి సమానమైన పద్ధతిని ఎవరైనా ఇప్పటికే ఉపయోగించారా?అయితే ఇది ఎలా పని చేసింది?

ఈ పాఠంలో వివరించిన ప్రతి పద్ధతి ప్రతి తరగతి సభ్యుడుకి సులభముగా ఉండదు. ప్రతి సంస్కృతిలో ఒక పద్ధతి సముచితం కాకపోవచ్చు. వేరు వేరు సంస్కృతిలో వేరు వేరు పద్ధతులు ఉపయోగించడానికి ప్రయత్నించాలి.

పాఠం యొక్క ఉద్దేశ్యం ఏమిటంటే విద్యార్థి తన సొంత విధానాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ఒక మార్గాన్ని కనుగొనడంలో సహాయపడటం.

**తరగతి నాయకుడికి గమనిక**

*తదుపరి పాఠంలో సువార్త పత్రాలను పంపిణీ చేయడానికి ఆజ్ఞలు ఉన్నాయి. పంపిణీ కొరకు వాటిని ఎక్కడ పొందాలో విద్యార్థులు తెలుసుకోవాలి. వీలైతే, తదుపరి తరగతి సెషన్‌కు వాటిని సరఫరా చేయడానికి తీసుకురండి.*

**పాఠం 12 అసైన్‌మెంట్‌లు**

మీరు ఈ వారం సువార్తను పంచుకోవడం కొనసాగిస్తున్నప్పుడు, ఈ ప్రారంభ ప్రశ్నలలో కొన్నింటిని ప్రయత్నించండి లేదా కొన్ని ప్రశ్నలు మీ స్వంతంగా అభివృద్ధి చేసుకోండి. అవి ఎలా పని చేస్తాయో గమనించండి మరియు వాటి వివరణ గురించి ఒక పేరా వ్రాయండి. తదుపరి తరగతి సెషన్‌లో మీ అనుభవం గురించి చెప్పడానికి సిద్ధంగా ఉండండి.

# పాఠం 13

# సువార్తీకరణ పద్ధతులను స్వీకరించడం

## పరిచయం

► క్రొత్త నిబంధన కాలానికి సువార్త పని, ఇప్పుడు సువార్త పని భిన్నంగా ఉందని మీరు ఎలా అనుకుంటున్నారు?

► మీ దేశంలో సువార్త, మొదటి మిషనరీలు వచ్చిన కాలానికి, ఇప్పటికి భిన్నంగా ఉందని మీరు ఎలా అనుకుంటున్నారు?

## చరిత్రలో సువార్తీకరణ: జాన్ వైక్లిఫ్ మరియు జాన్ వెస్లీ యొక్క ఉదాహరణలు

జాన్ వైక్లిఫ్ ఇంగ్లాండ్‌లో కాపరి. అతడు క్రీ.శ 1324-1384 కాలములో జీవించాడు. ఆ సమయంలో, ఆ ప్రజల భాషలో బైబిల్ అందుబాటులో లేదు. రోమన్ క్యాథలిక్ సంఘము వారికి నేర్పించిన దానిపై ప్రజలు ఆధారపడవలసి వచ్చింది. చాలా మందికి సువార్త తెలియదు. చాలామంది క్యాథలిక్ యాజకులకు కూడా బైబిల్ బాగా తెలియదు. మతాచార్యులు మతపరమైన ఆచారాలు చేస్తూ, డబ్బు అడుగుతూ, దేశంలో పర్యటించారు. చాలా సంఘములను సువార్త ప్రకటించని ప్రీస్టులు నియంత్రించారు. వైక్లిఫ్ మరియు అతని సహాయకులు బైబిలును ఆంగ్లంలోకి అనువదించారు. ముద్రణయంత్రం ద్వారా ముద్రణ అప్పుడు అందుబాటులో లేదు, కాబట్టి వారు గ్రంథాన్ని చేతితో కాపీ చేశారు. వారు జంటగా ప్రయాణించి, ప్రతిచోటా సమూహాలకు బైబిల్ నేర్పించారు. ప్రజలను వీరు డబ్బు అడగకపోవడంతో వీరిని "పేద ప్రీస్టులు" అని పిలిచారు.

సువార్త ప్రచారానికి సంబంధించిన పద్ధతులు సమాజంలోని పరిస్థితులకు అనుగుణంగా ఉండాలి. వైక్లిఫ్ మరియు అతని సహాయకులు సువార్త ప్రకటన యొక్క ప్రాథమిక భాగాన్ని బోధించారు; వారు బైబిల్ సందేశాన్ని నేరుగా ప్రజలలోకి తీసుకువెళ్లారు.



జాన్ వెస్లీ క్రీ.శ 1703-1791[6] కాలములో ఇంగ్లాండ్‌లో నివసించాడు. ఆ సమయంలో, ఆంగ్లికన్ సంఘము ధనవంతుల సంఘముగా మారింది.

---

[6] Image: "John Wesley preaching on his fathers grave", by Currier & Ives, retrieved from the Library of Congress Prints and Photographs Division, https://www.loc.gov/pictures/item/2002707689/, "no known restrictions."

వారు ఆచారబద్ధంగా ఉన్నారు మరియు స్పష్టమైన సువార్తను బోధించలేదు. దేశంలోని చాలా మంది పేద ప్రజలు సంఘములలో చేర్చుకొనబడలేదు మరియు వారికి సువార్త ప్రకటించబడలేదు. వెస్లీ ఒక ఆంగ్లికన్ ప్రీస్టు, కానీ అతడు ప్రజలకు సువార్తను ప్రకటించాలనుకున్నాడు. ఒక ఉదయం, అతడు చాలా మంది బొగ్గు గనులలో పని చేసే వారు మార్గంలో ప్రయాణిస్తున్న ఒక ప్రదేశానికి వెళ్ళాడు. అతడు వారికీ బోధించాడు, మరియు చాలామంది సువార్తను విన్నారు. ఆ తరువాత, అతడు తన జీవితాంతం దాదాపు ప్రతిరోజు బయట సువార్తను బోధించాడు. ఆయన పరిచర్య ద్వారా వేలమంది మారుమనస్సు పొందిరి.

► మీ ప్రాంతానికి సువార్తను తెచ్చిన మొదటి వ్యక్తిగా ఏ మిషనరీ మీ జ్ఞాపకంలో ఉన్నాడు?

**సువార్త ప్రకటించు పద్ధతులను స్వీకరించాల్సిన అవసరత.**

2003 లో, ఒక వ్యక్తి తన కుటుంబంతో లండన్లో ప్రయాణిస్తున్నాడు మరియు విశ్రాంతి తీసుకోవడానికి ఒక పార్కు వద్ద ఆగాడు. పార్కులోని ఒక చిన్న కొండపై ఒక మహిళ నిలబడి ఉండడాన్ని అతడు గమనించాడు. ఆమె చేతులలో బైబిల్ ఉంది మరియు ఆమె మాట్లాడుతోంది. అతడు దగ్గరికి వెళ్ళాడు మరియు ఆమె మతపరమైన సంగతి ఏదో మాట్లాడుచున్నది అని వినగలిగాడు. ఆమెకు సమీపంలో ఒక స్నేహితుడు నిలబడి ఉన్నట్లు అతడు గమనించాడు, అందువల్ల అతడు ఏమి జరుగుతుందో స్నేహితుడిని అడిగాడు. ఆ మిత్రుడు ఇలా అన్నాడు, “మేము వెస్లీ మాదిరిగానే బయట బోధించే సంప్రదాయాన్ని కొనసాగించే సమూహంలో ఒక భాగం. అప్పుడప్పుడు, మేము బోధించడానికి బహిరంగ ప్రదేశానికి వెళ్తాము. ” అని అన్నాడు. ఏదేమైనా, ఆ స్త్రీ కొద్ది మంది ప్రయాణిస్తున్న ప్రదేశంలో నిలబడి ఉందని, ఆమె చెప్పుచున్నది గాని ఎవరు వినడము లేదు. బయట నడిచి వెళ్ళే వ్యక్తుల దృష్టిని ఆకర్షించడానికి ఆమె శైలి ప్రభావవంతంగా లేదని ఆ మనుష్యుడు గమనించాడు. ఆమె సంప్రదాయాన్ని కొనసాగించడానికి ప్రయత్నిస్తోంది, కాని మొదట ఈ పద్ధతిని సమర్ధవంతంగా చేసిన ఆ ప్రభావము, వారి ఉద్దేశ్యము ఇప్పుడు లేదు.

పద్ధతులు తప్పనిసరిగా, పరిస్థితులకు అనుగుణంగా ఉండాలి. కొన్నిసార్లు ప్రజలు సువార్త ప్రకటన చేయడానికి ఒకే ఒక మార్గం ఉందని అనుకుంటారు, మరియు వారు ఇకపై ప్రభావవంతం కాని పద్ధతిని కొనసాగిస్తారు. కొన్నిసార్లు ప్రజలు ఒకే చోట ప్రభావవంతంగా ఉండే పద్ధతి మిగతా అన్నిచోట్లా ప్రభావవంతంగా ఉంటుందని అనుకుంటారు, కాని అది సత్యం కాదు. అది ప్రభావవంతముగా ఉండదు.

చాలా చోట్ల సంఘము ఇంటి నుండి ఇంటికి వెళ్లి, ఇంటింటి సువార్త ద్వారా వారు ఇంకా కలవని వ్యక్తుల తలుపులు తట్టడం ద్వారా సువార్త ప్రకటించింది. ఆ పద్ధతి అనేక మంది మారుమనస్సుకు దారితీసింది, కానీ ఇది ప్రతి ప్రదేశంలో అది ప్రభావవంతంగా ఉండదు.

కొన్ని సంఘములు బస్సులను కొనుగోలు చేసాయి, మరియు ప్రజలను సంఘానికి తీసుకురావడానికి ఆ బస్సులను ఉపయోగించాయి. ఆదివారం ఉదయం, వారు ప్రజలను చుట్టుముట్టే పరిసరాల్లో బస్సును నడుపుతారు. చాలా మంది ప్రజలు "బస్సు పరిచర్య" ద్వారా మార్చబడ్డారు, కాని ఆ పద్ధతి ప్రతి ప్రదేశంలో పనిచేయదు.

ఆదివారం సంఘము భవనానికి వచ్చే జనసమూహానికి సువార్త ప్రకటించడం ద్వారా చాలా సంఘములు సువార్త ప్రకటించాయి. వారు ప్రజలను వేదిక వద్ద మోకరిల్లడానికి ముందుకు రమ్మని ఆహ్వానిస్తారు మరియు రక్షింపబడాలని ప్రార్థిస్తారు. ఈ పద్ధతి ద్వారా వేలాది మంది మార్చబడ్డారు, కాని చాలా మంది రక్షణ లేనివారు సంఘానికి రారు. సంభాషణ ద్వారా ఎవరైనా వారితో వ్యక్తిగతంగా సువార్తను పంచుకుంటే తప్ప చాలా మంది సువార్తను వినలేరు.

అపొస్తలుడైన పౌలు సువార్త పద్ధతులను అనుసరించుటలో చక్కని మాదిరి. అతడు యూదుడు, యూదుల ప్రార్థనా మందిరాలలో మాట్లాడగలడు ఎందుకంటే అతడు అర్హతగల యూదా రబ్బీ, మరియు యేసు మెస్సీయ అని వారికి వివరించాడు. తాత్విక ఆలోచనలను ఆలోచించడానికి ప్రజలు గుమిగూడిన ప్రదేశాలలో కూడా ఆయన మాట్లాడారు. కొన్నిసార్లు అతడు మార్కెట్ ప్రదేశాల్లో మాట్లాడాడు. తరచుగా, అతడు ఇళ్లలోని సమూహాలతో మాట్లాడాడు.

## సువార్తను ప్రకటించుటకు కొన్ని ఆధునిక పద్ధతులు

సువార్త గురించి సంభాషణను ప్రారంభించడానికి ప్రజలు అనేక రకాలుగా ఉపయోగిస్తారు. కొన్ని సంఘములు ప్రజల దగ్గరికి వెళ్లి ప్రశ్నలను అడుగుతారు. వారు సమాజమంతా వెళ్లి ఇలాంటి ప్రశ్నలు అడుగుతారు: "సంఘము సమాజంలో ఏమి చేయాలని మీరు అనుకుంటున్నారు? క్రైస్తవ మతం యొక్క అతి ముఖ్యమైన నమ్మకం ఏమిటి? క్రైస్తవుడు అంటే ఏమిటో మీరు ఎలా వివరిస్తారు? ఒక వ్యక్తి క్రైస్తవుడు ఎలా అవుతాడు? " ఒక వ్యక్తి అభిప్రాయాన్ని ఓపికగా విన్న తరువాత, ఒక క్రైస్తవుడు ఇలా అడగవచ్చు, "ఒక వ్యక్తి క్రైస్తవుడని బైబిలు ఎలా చెబుతుంది, మనము నమ్ముతున్నామని నేను మీకు చెప్పగలనా?" అని వారికి జవాబు ఇవ్వాలి.

కొన్నిసార్లు బహిరంగ ప్రదేశంలో సువార్తికులు సువార్తను వివరించే చిత్రం లేదా రేఖాచిత్రాన్ని చిత్రించడం ద్వారా ప్రజల దృష్టిని ఆకర్షిస్తారు. మరికొందరు రంగులతో డ్రాయింగ్‌లు వేస్తారు. కొంతమంది సువార్తికులు సువార్త చెప్పేటప్పుడు రంగురంగుల చిత్రాలను బోర్డు మీద ఉంచుతారు.[7]

---

[7] ఈ పద్ధతి యొక్క ఉదాహరణల కోసం, ఓపెన్ ఎయిర్ క్యాంపెయినర్స్ వెబ్‌సైట్‌లను చూడండి: http://www.oacgb.org.uk/ మరియు http: // www.oacusa.org/.

కొన్ని సంఘములు తమ సమాజంలోని ప్రజలకు అవసరమైన ఆచరణాత్మక అంశంపై ఒక సెమినార్‌ను జరిగిస్తారు. అలాంటి కొన్ని అంశాలు వివాహం, పిల్లల పెంపకం, వ్యాపార సూత్రాలు, ఆరోగ్య సూత్రాలు లేదా ఒకరకమైన పని కొరకు శిక్షణ కావచ్చు. సమాజం యొక్క అవసరాలను తీర్చినప్పుడు సంఘము ఏదో ఒక మంచి వారికి చేస్తుంది. రోజువారీ జీవితానికి బైబిల్ సత్యం ఎలా వర్తిస్తుందో చూపించే బాధ్యత సంఘానికి ఉంటుంది. సెమినార్లు సువార్తను నేరుగా ప్రదర్శించకపోవచ్చు, కానీ అది బైబిల్ సత్యాన్ని బోధిస్తుంది మరియు సంఘానికి మరియు పొరుగువారికి మధ్య సంబంధాన్ని అభివృద్ధి చేస్తుంది.

కొన్ని సంఘములు చాలా మంది ప్రయాణిస్తున్న బహిరంగ ప్రదేశంలో తాత్కాలిక ప్రార్థన కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. వారు "ప్రార్థన కేంద్రం" అని ఒక బోర్డును ఉంచుదురు మరియు ప్రయాణిస్తున్న వారితో ప్రార్థన చేయమంటారా అని అడుగుతారు, "నేను ప్రార్థించమని మీరు కోరుకుంటున్న అవసరం మీకు ఏదైనా ఉందా?" వారు అవసరాల విషయమై శ్రద్ధ చూపుతారు మరియు వారితో వాదనలు ప్రారంభించరాదు. తరచుగా, వారితో సువార్తను పంచుకునే అవకాశం ఉంటుంది.[8] సువార్త పద్ధతి యొక్క అత్యంత ప్రాధమిక అంశం ఏమిటంటే, సువార్తను వినవలసిన వ్యక్తులకు సువార్తను స్పష్టంగా చెప్పాలి. దేవుడు అతనికి శక్తిని ఇస్తాడు ఎందుకంటే వాక్యము మరియు పరిశుద్ధాత్మ విన్నవారిని దోషిగా చూపిస్తుంది, సువార్తను స్పష్టంగా మరియు ప్రత్యక్షంగా తెలియజేస్తే సువార్త పద్ధతి ప్రభావవంతంగా ఉంటుంది.

ప్రతి ప్రదేశంలో మరియు ప్రతిసారీ సంఘానికి ఉన్న సవాలు, ప్రజల దృష్టిని ఆకర్షించడానికి మరియు సమాజమంతా సువార్తను తెలియజేయడానికి ఒక మార్గాన్ని కనుగొనడం.

► మీ నగరంలోని సంఘములు ప్రజల దృష్టిని ఆకర్షించే కొన్ని మార్గాలు ఏమిటి? ఆ పద్ధతులు నిజముగా సువార్తను తెలియజేస్తాయా?

## స్నేహితులకు సువార్త ప్రకటించుట

సువార్త యొక్క అత్యంత ప్రభావవంతమైన కార్యం ఒక వ్యక్తి తనకు తెలిసిన మరియు తనను విశ్వసించిన స్నేహితునికి సువార్తను నేరుగా వివరించుట.

ఒక క్రైస్తవుడు, స్నేహితులు మరియు పరిచయస్తులకు సాక్ష్యమిచ్చేటప్పుడు చాలా ప్రభావవంతంగా ఉండాలి, ఎందుకంటే వారు అతని జీవిత మాదిరిని చూశారు. అతని మాదిరి మంచిదైతే, వారు అతని సాక్ష్యాలను గౌరవించే

[8] చిత్రాలు మరియు సమాచారం కోసం, ఈ క్రింది వెబ్‌సైట్‌లను చూడండి: https://prayerstations.org/ మరియు https://www.prayerstand.com/

అవకాశం ఉంటుంది. ఒక క్రైస్తవుడు తన విశ్వాసాన్ని చూపించడం చాలా ముఖ్యం, తద్వారా అతడు క్రైస్తవుడని ప్రజలకు ఎల్లప్పుడూ తెలుసుకొంటారు. అతడు బైబిల్ చదవడం లేదా ప్రార్థన చేయడం చూసి ప్రజలు సిగ్గుపడకూడదు, అవమానించకూడదు. అతన్ని తెలిసిన వ్యక్తులు అతడు క్రైస్తవుడని తెలుసుకున్నప్పుడు ఆశ్చర్యపోనవసరం లేదు. అది అతని అలవాటు అని చెప్పగలగాలి.

ఒక క్రైస్తవుడిని పాఠశాలలో లేదా పనిచేసే స్థలములో ఒక మాదిరిగా గౌరవించవచ్చు, క్రైస్తవ మతాన్ని ఇష్టపడని వ్యక్తులు కూడా అతని క్రియలలో మరియు వైఖరిలో స్థిరంగా ఉంటే అతన్ని హింసించే వ్యక్తులు కూడా అతని మాదిరిని గౌరవిస్తారు. అతని జీవితాన్నిచూచి కొంతమంది ప్రార్థన మరియు సలహా కొరకు అతని వద్దకు తప్పక వస్తారు.

### వ్యక్తిగతంగా సువార్త చెప్పుట

కొంతమంది ఒక వ్యక్తికి సాక్ష్యమిచ్చే ముందు కొంతకాలం అతనిని తెలుసుకోవాలి అని అనుకుంటారు. వారు దేవుని గురించి ఒకరితో మాట్లాడే ముందు వారి స్నేహితుడిగా మారడానికి ప్రయత్నిస్తారు. ఒక వ్యక్తి స్నేహితుడి మాట వినడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. ఏదేమైనా, ఒక వ్యక్తిపై చిత్తశుద్ధి మరియు ఆసక్తిని వెంటనే చూపించడం సాధ్యపడుతుంది. మనం కలిసిన వ్యక్తులతో సువార్తను ఎలా పంచుకోవాలో నేర్చుకోకపోతే, ప్రభావవంతంగా ఉండటానికి చాలా అవకాశాలను కోల్పోతాము. “తెరువబడిన ద్వారముల” గురించి మునుపటి పాఠం సువార్త కొరకు సంభాషణలను ప్రారంభించే పద్ధతులను తెలియజేస్తుంది.

ఒక వ్యక్తి ఇలా అన్నాడు, "నేను ఎవరితోనైనా కొన్ని నిమిషాలు ఒంటరిగా ఉన్నప్పుడు, నేను దానిని దేవుడు ఏర్పాటు చేసిన సమావేశంగా భావిస్తాను." సువార్తను ప్రకటించుట కొరకు దేవుడు తనకువ్యక్తిగత అవకాశము ఇస్తాడని తాను నమ్ముతున్నానని ఆయన అర్థం.

### కరపత్రిక సువార్త పరిచర్య

అపొస్తలుడైన పౌలు చేయలేని వేరే పద్దతి సువార్తను వ్యాప్తి చేయడానికి మీరు ఏదైనా చేయవచ్చు.

మనము అనేక శతాబ్దాలుగా సంఘము చేయలేని ఒక పద్ధతి సువార్త వ్యాప్తికి ఉపయోగించవచ్చు. అచ్చు యంత్రాలపై ముద్రించిన సువార్త సందేశము.

► ముద్రణయంత్రము లేకముందు పరిచర్య ఎలా ఉండేదని మీరు అనుకుంటున్నారు?

ముద్రణకు ముందు కాలంలో పరిచర్యను ఊహించుకోవడానికి ప్రయత్నించండి. ఒక పుస్తకం యొక్క ప్రతి కాపీ చేయడానికి విద్యావంతుడైన వ్యక్తికి పని దినాలు కావాలి ఎందుకంటే అది చేతితో వ్రాయవలసి ఉంటుంది. పుస్తకాలు

ఇప్పుడు ఖరీదైనవి అని మీరు అనుకోవచ్చు, కాని ఒక నైపుణ్యం కలిగిన నిపుణుడిని పది రోజుల పని కొరకు నియమించుకోవడానికి మీరు చెల్లించే అదే ధరను పుస్తకానికి చెల్లించాలని ఊహించుకోండి.

దాదాపు ఆనాడు ఎవరికీ వారి స్వంత బైబిల్ కాపీ లేదు. కాపరి కూడా మొత్తం బైబిల్ కలిగి ఉండకపోవచ్చు. ఇంట్లో బైబిలు చదివే అవకాశం మీకు లేకపోతే ఎలా ఉంటుంది ఊహించుకోండి.

ఆనాడు పాస్టర్లకు శిక్షణ ఎక్కువగా మాట్లాడటం ద్వారా జరిగింది, మరియు వారు విన్నదాన్ని గుర్తుంచుకోవడానికి ప్రయత్నించాలి. ఇతర ప్రదేశాలకు ముద్రిత పుస్తకాలను పంపే మార్గం లేదు. ముద్రణ లేకుండా, పెద్ద మొత్తంలో ఏమీ వ్రాసి పంపిణీ చేయలేము.

► సువార్త వ్యాప్తికి ముద్రణలో సహాయపడే కొన్ని మార్గాలు ఏమిటి?

కరపత్రికలు చిన్న ముద్రిత వ్యాసాలు, వాటిలో సాధారణంగా సువార్తను ముద్రించి ఉంటాయి. క్రైస్తవులు వాటిని వారు ఎదుర్కొనే ప్రజలకు ఇవ్వగలరు. బహిరంగ ప్రదేశంలో కూడా వాటిని పెద్ద సంఖ్యలో ఇవ్వవచ్చు. ప్రజలు వాటిని చదివే ప్రదేశాలలో వాటిని ఉంచవచ్చు.

ఒక వ్యక్తి పరిచయము లేని వ్యక్తికి చాల సేపు సువార్త ప్రకటించకపోతే, కరపత్రిక ఇవ్వడం మంచి మార్గం.

ఒక కరపత్రిక రంగురంగులగా ఉండాలి మరియు ఆసక్తికరమైన శీర్షికతో ఉండాలి. వీధిలో లేదా మరేదైనా బహిరంగ ప్రదేశంలో ప్రజలకు కరపత్రికలు పంపిణీ చేసేటప్పుడు, వారిని చిరునవ్వుతో పలకరించండి. “హలో, ఇది మీకోరకే?” అని మీరు అనవచ్చు. అది ఏమిటో చూడటానికి వారికి ఆసక్తి కలిగిస్తుంది.

మీరు ఇచ్చే కరపత్రికపై చాలా మందికి ఆసక్తి లేదని అనిపించవచ్చు. చాలా మంది వాటిని చదవకుండా విసిరివేయవచ్చు. అయితే, మంచి ఫలితాలు కూడా ఉన్నాయి. ఒక కరపత్రిక యొక్క సందేశం కారణంగా ప్రజలు మార్చబడ్డారు. సాధారణంగా మీరు ఇచ్చిన కరపత్రికల ఫలితాలు మీకు తెలియవు.

### అనుదిన అవసరాలను తీర్చడం

కొన్నిసార్లు ప్రజలు జీవితంలో కొంత అనుదిన అవసరం గురించి ఆందోళన చెందుతారు. వారు తగినంత ఆహారం లేదా తగినంత ఆశ్రయం లేదా వైద్య సంరక్షణ లేకుండా ఉన్నారు. వారి అధ్యాత్మిక అవసరం కంటే ఆ అవసరాలు చాలా అత్యవసరం అని వారు భావిస్తారు. సంఘము సువార్తను పంచుకునే మార్గంగా అనుదిన అవసరాలకు ప్రతిస్పందించగలదు. సంభవించే సమస్య ఏమిటంటే, సంఘము యొక్క దృష్టి అధ్యాత్మిక అవసరాలకు బదులుగా

భూసంబంధమైన అవసరాలపై కేంద్రీకృతమవుతుంది, రక్షణ పొందని వ్యక్తుల దృష్టి కేవలను భూసంబంధమైన వాటిపైన మాత్రమే ఉంటుంది.

సంఘము అనుదిన అవసరాలకు స్పందించాలి కాని అధ్యాత్మిక ప్రాధాన్యతను నొక్కి చెప్పే కొన్ని పద్ధతులను పాటించాలి.

1. వారి అవసరాలను తీర్చినప్పుడు దేవుని ప్రేమను పంచుకుంటున్నారని వారికీ వివరించాలి.
2. వారు సంఘానికి భిన్నమైన సంస్థగా మారకుండా , విశ్వాస కుటుంబంగా కలిసి పనిచేయాలి.
3. ప్రజలు ఒకరినొకరు చూసుకునే సంఘము యొక్క సహవాసములోనికి కట్టుబడి ఉండటానికి వారు ప్రజలను ఆహ్వానించాలి.

భారతదేశం, ఉగాండా మరియు ఇతర దేశాలలో మిషనరీలు మారుమనస్సు కొరకు డబ్బు, కరువు సహాయము, విద్యా ప్రయోజనాలు మరియు వైద్య సేవలను ఇవ్వడం ద్వారా లేదా వారి ద్వారా ఇతర రకాల సహాయము చేయుట ద్వారా సువార్త ప్రకటించారు.
(జె. హెర్బర్ట్ కేన్, “ది వర్క్ ఎవాంజెలిజం”).

4. వారు సువార్తను పంచుకోవాలి, నిత్యజీవము మరియు ఆశీర్వాదాలు దేవుణ్ణి తెలుసుకోవడం ద్వారా వస్తాయని బోధించాలి.

అనేక పరిచర్య శాఖలు భౌతిక అవసరాలకు స్పందించే కార్యక్రమాలను చేస్తుంటాయి. వారు తమ వనరులు ఉన్నంతవరకు సమాజ అవసరాలకు సేవలు చేస్తారు. వారి లక్ష్యం సువార్తను పంచుకునే అవకాశాలను సృష్టించడం. ఆచరణాత్మక మార్గాల్లో ప్రజలకు సహాయం చేయడం స్నేహితులను చేస్తుంది మరియు సువార్త కొరకు దృష్టిని ఆకర్షిస్తుందని వారు భావిస్తారు. మొదట ఒక కార్యక్రమము, తరువాత ప్రజలతో సంబంధం, తరువాత ప్రజలకు సువార్త.

సహాయం యొక్క కార్యక్రమాలు తప్పు కావడానికి చాలా మార్గాలు ఉన్నాయి. సహాయం ఇచ్చేవారు / సహాయము పుచ్చుకోనేవారు తప్ప మరే సంబంధాన్ని సృష్టించలేరు. కొన్నిసార్లు అవి సువార్తకు ఇవ్వబడిన వాటి నుండి వేరుగా కనిపిస్తుంది, మరియు ప్రజలు సువార్త పట్ల ఆసక్తి లేకుండా సహాయం మాత్రమే పొందుటకు ఇష్టపడుదురు. కార్యక్రమంలో పనిచేసే సువార్తను ప్రకటించకుండా సహాయం అందించడం లో నిమగ్నమై ఉంటారు.

ఫార్ములా సువార్త చుట్టూ తిరగాలి. సంఘము అందరితో మొదటి పరిచయంగా సువార్తను నొక్కి చెప్పాలి.

ఒక సంఘము ప్రపంచానికి సువార్తను ప్రకటించినప్పుడు, సంఘములో క్రొత్త జీవితం యొక్క వర్ణనను చేర్చడానికి వారు నమ్మకంగా ఉండాలి. రక్షణ అనేది ఒక వ్యక్తి, వ్యక్తిగత నిర్ణయం మాత్రమే కాదు, అది ఒక వ్యక్తిని వింతైన, క్రొత్త జీవితంలో

ఒంటరిగా వదిలివేస్తుంది. సువార్తను అందించే విశ్వాస సమాజానికి ఆకర్షితులైతే తప్ప పాపులు సాధారణంగా సువార్తను అంగీకరించరు.

యేసు మరియు అపొస్తలుల పరిచర్యలో, సువార్త దేవుని రాజ్యం యొక్క "శుభవార్త" అని మనం చూస్తాము. పాపి క్షమించబడును మరియు దేవునితో సంబంధంలోకి వస్తాడు అనే సందేశం ఇది. అతడు పాపం యొక్క శక్తి నుండి విడుదల పొందును మరియు క్రొత్త వ్యక్తిగా మార్పు చెందును. అతడు విశ్వాస కుటుంబంలోకి ప్రవేశిస్తాడు, అక్కడ అతని అధ్యాత్మిక సోదరులు మరియు సోదరీమణులు అతన్ని ప్రోత్సహిస్తారు మరియు అతని అవసరాలకు సహాయం చేస్తారు.

సంఘము సువార్తను ప్రకటించడానికి దాని ప్రాథమిక లక్ష్యాన్ని చూడాలి. సంఘము నిరంతరం సువార్తపని చేయాలి. ఆత్మల రక్షణకు కృషి చేయడం సంఘము గురి అని అందరూ తెలుసుకోవాలి. అప్పుడు, సంఘము సరైన వ్యక్తులను ఆకర్షిస్తుంది. ఇది సువార్త పట్ల ఆసక్తి ఉన్న వ్యక్తులను ఆకర్షిస్తుంది. ఈ వ్యక్తులు సంఘముతో సంబంధంలోకి వస్తారు, కాబట్టి సువార్త పరిచర్య ఒక సంబంధాన్ని సృష్టిస్తుంది.

అప్పుడు, సంఘముతో సంబంధం ఉన్న ప్రజలకు సంఘము సహాయపడుతుంది. బహుశా ఆ ప్రజలందరూ ఇంకా రక్షింపబడలేదు, కాని వారు సంబంధంలో ఉన్నారు మరియు సంఘము యొక్క సువార్త పరిచర్య ద్వారా ఆకర్షితులయ్యారు.

కాబట్టి, సూత్రము ఏమిటంటే మొదట సువార్త, తరువాత సంబంధం, తరువాత సహాయం (ఇది ప్రోగ్రామ్ కాదు). సంఘము సహాయం కొరకు కార్యక్రమాలను అందించే సంస్థ మాత్రమే కాదు. బదులుగా, సంఘము అనేది వారితో సంబంధం ఉన్న వ్యక్తులకు సహాయపడే వ్యక్తుల సమూహం. వారు కార్యక్రమాలను ప్రారంభిస్తే, ప్రజలు దేవునితో సంబంధం లేకుండా కార్యక్రమాల కొరకు మాత్రమే వస్తారు.

### పాఠం 13 అసైన్‌మెంట్‌లు

(1) మీ ప్రాంతంలోని సంఘములు ఉపయోగిస్తున్న సువార్త ప్రచారానికి సంబంధించిన పద్ధతులను గమనించండి. సంఘము వెలుపల ప్రజల దృష్టిని ఆకర్షించడంలో పద్ధతులు విజయవంతమవుతాయా? వారికి సువార్తను స్పష్టంగా తెలియజేస్తారా? మీ పరిశీలనలపై 2-3 పేజీలు వ్రాయండి.

(2) కనీసం 100 కరపత్రికలను పంపిణీ చేయండి. మీ అనుభవాన్ని వివరిస్తూ కొన్ని వాక్యాలు వ్రాయండి.

# పాఠం 14

# పిల్లల పరిచర్య

## పరిచయం

► ఒక విద్యార్థి, సమూహం కొరకు మత్తయి 18:2-6, 10-14 చదవాలి. ఈ వచనాలలో మనం చూసే హెచ్చరికలు ఏమిటి? పిల్లలలో దేవుడు చూసే ప్రాముఖ్యతను మీరు ఎలా వివరిస్తారు?

కొన్నిసార్లు పిల్లలు తరువాత తరం, సంఘము యొక్క భవిష్యత్తు మరియు భవిష్యత్ నాయకులు కాబట్టి పిల్లలు ముఖ్యమని ప్రజలు చెబుతారు. అన్నీ నిజమే; కానీ మొదట, పిల్లలు ముఖ్యం ఎందుకంటే వారు ప్రజలు. పిల్లలు తరువాత పెద్దలు, నిత్యమైన ఆత్మలు మరియు తెలియని సామర్థ్యం ఉన్నవారని కొన్నిసార్లు పెద్దలు మరచిపోయినట్లు అనిపిస్తుంది.

> ఒక ప్రయాణికుడు ఒక చిన్న గ్రామంలో ఆగిపోయాడు. అతను వీధి పక్కన కూర్చొని ఉన్న ఒక వృద్ధుడిని చూసి, "నేను ఈ గ్రామం గురించి ఇంతకు ముందెన్నడూ వినలేదు. గొప్ప మనుష్యులు ఎవరైనా ఇక్కడ జన్మించారా? " అని అడిగాడు, అప్పుడు వృద్ధుడు, "లేదు, పిల్లలు మాత్రమే జన్మించారు " అన్నాడు.

## పిల్లలకు పరిచర్య కొరకు దేవుని ఆజ్ఞ

దేవుడు ప్రాచీన ఇశ్రాయేలు ప్రజలకు ఒక నిబంధన ఇచ్చాడు. వారిని ఆశీర్వదించి, శ్రద్ధ వహిస్తానని వాగ్దానం చేశాడు. అతడు వారికి పాటించాల్సిన ఆజ్ఞలు ఇచ్చాడు.

ఈ నిబంధన తరతరాలకు ఉండాలని దేవుడు కోరుకున్నాడు. ఆయన వారితో, "నేడు నేను నీకాజ్ఞాపించు ఈ మాటలు నీ హృదయములో ఉండవలెను. నీవు నీ కుమారులకు వాటిని అభ్యసింపజేసి" (ద్వితీయోపదేశకాండము 6:7) అని చెప్పాడు.

దేవుని చిత్తాన్ని అనుసరించడానికి పిల్లలను పెంచడం నిబంధనకు ముఖ్యమైనది, ఎందుకంటే దేవుని ఎక్కువ ఆశీర్వాదాలు షరతులతో కూడినవి, మరియు ఆయనపై ఆధారపడటం ప్రజల నిరంతర విధేయత. తరువాత తరం దేవునికి విధేయత చూపించకపోతే, వారు ఆయనతో సంబంధం యొక్క ప్రయోజనాలను కోల్పోతారు. అంటే పిల్లలకు జాగ్రత్తగా బోధించడం అవసరం.

► ఇశ్రాయేలీయులు తమ పిల్లలు దేవుణ్ణి అనుసరించే నిర్ణయం తీసుకుంటారని నిర్ధారించుకోవడానికి ఏమి చేయగలరని మీరు అనుకుంటున్నారు?

వారి పిల్లలకు శిక్షణ ఇవ్వడానికి దేవుడు వారికి కొన్ని ఆజ్ఞలు ఇచ్చాడు.

> నీవు నీ యింట కూర్చుండునప్పుడు త్రోవను నడుచునప్పుడు పండుకొనునప్పుడు లేచునప్పుడు వాటిని గూర్చి మాటలాడుచు వాటిని మీ పిల్లలకు నేర్పి నీ యింటి ద్వారబంధముల మీదను నీ గవునుల మీదను వాటిని వ్రాయవలెను (ద్వితీయోపదేశకాండము 11:19-20).

దేవుడు ఏ విషయం చెప్పాడు? వారు అప్పుడప్పుడు మాత్రమే కాకుండా, శ్రద్ధగా, నిరంతరం మరియు స్థిరంగా వారి పిల్లలకు బోధించాలి. వారు కనిపించే ప్రదేశాలలో దేవుని ధర్మశాస్త్రం యొక్క గుర్తులు కలిగి ఉండాలి. వారు ప్రతిచోటా లేఖనాలను చూడవలసి ఉంటుంది. వారు దేవుని ఆజ్ఞలను మరచిపోరాదు లేదా విస్మరించరాదు.

స్థిరమైన బోధ అంటే వారికి దేవుని ధర్మశాస్త్రానికి విరుద్ధమైన అలంకరణలు లేదా వినోదాలు లేదా ప్రవర్తనలు ఉండరాదు.

కాబట్టి, ఈ వచనాలు తమ పిల్లలకు దేవుని విలువలను నిరంతరం మరియు స్థిరంగా నేర్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని మరియు దీనికి విరుద్ధంగా చేసే బోధలు మరియు ఉదాహరణల నుండి వారిని కాపాడాలని నొక్కి చెబుతున్నాయి.

► ఈ ఆజ్ఞ తల్లిదండ్రులకు ఇవ్వబడ్డాయి. సంఘము యొక్క పరిచర్యకు మనం ఏ కార్యక్రమాలు చేయాలి?

మొదట, పిల్లల శిక్షణ తల్లిదండ్రుల బాధ్యత అని మనకు తెలుసు. సంఘము తల్లిదండ్రులకు, తమ పిల్లలకు ఎలా నేర్పించాలో తల్లిదండ్రులకు బోధించాలి. తల్లిదండ్రులు దీన్ని చేయలేరు గనుక పిల్లలకు సంఘము నుండి మాత్రమే అధ్యాత్మిక బోధ చేయాలని మనము ఎప్పుడూ అనుకోకూడదు.

రెండవది, సంఘము వారి కుటుంబ నేపథ్యములో వీలైనంత వరకు పిల్లలకు సేవ చేయాలి. తల్లిదండ్రులకు సహాయం చేయడం ద్వారా పిల్లలకు సహాయం చేయండి. సువార్త ప్రకటన చేసేటప్పుడు, సంఘము కుటుంబాలకు, కుటుంబాలను ఆకర్షించడానికి సంఘము ప్రయత్నించాలి.

కాని కొంతమంది పిల్లలు క్రైస్తవేతర గృహాలకు చెందినవారు సంఘానికి వచ్చి రక్షించబడుదురు. అలా జరిగినప్పుడు, సంఘము ఆ కుటుంబానికి సేవ చేయడానికి ప్రయత్నించాలి. తల్లిదండ్రులు స్పందించకపోతే, సంఘము ఆ పిల్లలకు అధ్యాత్మిక కుటుంబంగా ఉండాలి. సంఘములోని సభ్యులు అధ్యాత్మిక సంరక్షణ చూపించే పాత బంధువులా ఉండాలి.

**పిల్లలకు పరిచర్య చేయగల స్థానిక సంఘ సామర్థ్యం యొక్క నాణ్యతను విమర్శించడం.**

► ఒక ఖచ్చితమైన సంఘములో పిల్లల పరిచర్య యొక్క విజయాన్ని మీరు ఎలా అంచనా వేయగలరు?

క్రింది విషయాలు నిజం అయినప్పటికీ, మీ పిల్లల పరిచర్య విజయవంతమని అనుకోవలసిన అవసరం లేదు:

- మీ ఉపాధ్యాయులకు గొప్ప సామర్థ్యాలు ఉన్నాయి.
- పిల్లలు, ఉపాధ్యాయుల సంఖ్య పెరుగుతోంది.
- పిల్లలు బైబిల్ సమాచారాన్ని నేర్చుకుంటున్నారు.
- ఉపాధ్యాయులు అధిక-నాణ్యతగల మాధ్యమాలను ఉపయోగిస్తారు.
- పిల్లలు పరిచర్యలో ఆనందిస్తారు.

పిల్లల పరిచర్య విజయవంతం కావాలంటే, దానికి ఈ లక్షణాలు ఉండాలి. పిల్లల పరిచర్యలో ఈ లక్షణాలు లోపిస్తే, అది సమస్యలను ఎదుర్కొంటుంది. ఏదేమైనప్పటికీ, కొన్నిసార్లు ఒక పరిచర్యలో కొన్నిలేదా అన్ని లక్షణాలు ఉన్న కూడా ఆ పరిచర్య విఫలమవుతుంది.

మీ పరిచర్య పిల్లలకు విజయవంతమైతే...

- పిల్లలు మారుమనస్సు పొందుదురు మరియు రక్షణకు నిశ్చయత కలిగి ఉంటారు.
- పిల్లలు క్రమంగా అధ్యాత్మికగా పరిపక్వం చెందుతున్నారు.
- పిల్లలు పెద్దయ్యాక వారు క్రైస్తవ లేఖనాలను అనుసరిస్తారు.

మీ పరిచర్య పిల్లలకు విజయవంతం కాక పోతే...

- వారు క్రైస్తవులు కాలేరు.
- లోకమును మాదిరిగా ఎంచుకొంటారు.
- వారు పెద్దయ్యాక అపవిత్రమైన వినోదం మరియు లోక సంబంధాలను అనుసరిస్తారు.
- తన జీవితం కొరకు దేవుని చిత్తాన్ని తిరస్కరిస్తారు మరియు వ్యక్తిగత ఆశయాలను, ఆశలను అనుసరిస్తారు.

**దేవుని సత్యానికి సరిపోయేలా జీవితాన్ని రూపొందించడం శిష్యత్వపు పని. ఒక వ్యక్తిని యేసు కొరకు పరిణితి చెందిన అనుచరుడిగా అభివృద్ధి చేయడం శిష్యత్వపు పని. మారుమనస్సు పొందిన క్షణములో ఒక వ్యక్తి యొక్క ఆలోచనా విధానాలు, వైఖరులు, ఊహలు మరియు జీవనశైలి అంతటా దేవుని సత్యాన్ని దానంతటత అదే ఏకీకృతం చేయదు. సత్యం యొక్క ఏకీకరణకు సమయం పడుతుంది. అదే శిష్యత్వములో నిజమైన పని.**

## పిల్లలకు పరిచర్య చేయుటయే మొదటి అవసరత

► పిల్లలకు పరిచర్య చేయడానికి మీకు అవసరమైన మొదటి విషయం ఏమిటి?

పిల్లల కొరకు పరిచర్యలో పాల్గొనేవారి సమూహాన్ని త్వరగా సమకూర్చబడుతుంది, ఇందులో పిల్లలు మరియు పాల్గొన్న పెద్దలు ఉంటారు. ఆ సమూహంలో సహజ నాయకులు ఉన్నారు, వారు అధికారిక స్థానాల్లో లేనప్పటికీ, వారి వ్యక్తిత్వాల ద్వారా ఇతరులను ప్రభావితం చేసే వ్యక్తులు. పెద్దలలో మరియు పిల్లలలో సహజ నాయకులు కూడా ఉన్నారు.

పరిచర్యకు మొదటి అవసరం సానుకూల అధ్యాత్మిక వాతావరణం ఉన్న క్రైస్తవ వాతావరణం ఉండాలి. అక్కడ మీరు పరిపక్వత లేని క్రైస్తవులను మానసికంగా, శారీరకంగా, అధ్యాత్మికగా మరియు సామాజికంగా పెంచుకోవచ్చు.

అంటే పెద్దలు అధ్యాత్మిక మాదిరిలు ఉండాలి. మీరు పిల్లల పరిచర్య కొరకు అధ్యాత్మికమైన తీవ్రత లేని క్రైస్తవులను ఉపయోగించరాదు. మీ సందేశాన్ని తిరస్కరించడానికి ఇతరులను తీవ్రంగా ప్రభావితం చేసే పిల్లలను ఈ పరిచర్యలో మీరు చేర్చలేరు.

పిల్లలకు మీ పరిచర్య ఇప్పటికే విఫలమైతే...

- పెద్దలు ఎవరైతే ఈ పరిచర్యలో సహాయ **పడుతున్నారో వారు** కొన్ని ప్రత్యేక సామర్థ్యం లేదా ఇతర కారణాలచే అక్కడ ఉంటున్నారు. కానీ వారు పిల్లలకి ఒక ఆత్మీయుడిగా/ఆత్మీయరాలిగా ఒక ఉదాహరణగా ఉండలేకపోతున్నారు.
- అధ్యాత్మిక విషయాలపై ఆసక్తి లేని పిల్లలు సమూహం యొక్క సంభాషణ మరియు సామాజిక పరస్పర క్రియలను ఆధిపత్యం చేస్తారు.
- అన్ని అధ్యాత్మిక కార్యకలాపాలను పిల్లలు పెద్దగా పాల్గొనకుండా పెద్దలు మాత్రమే నడిపిస్తారు.
- కొద్దిమంది పిల్లలు మాత్రమే సహకరించాలని మరియు అధ్యాత్మిక ఆసక్తిని చూపించాలని కోరుకుంటారు, మరియు వారిని చాలా మంది సామాజికంగా అంగీకరించరు.

పిల్లల సమూహాన్ని చూడండి మరియు ఈ ప్రశ్నలను మీరే అడగండి. ఒక క్రొత్త బాలుడు మా పరిచర్యకు రావడం ప్రారంభిస్తే, సమూహంలోని ఏ పిల్లలను అతడు ఎక్కువగా అనుసరిస్తాడు? ఒక క్రొత్త అమ్మాయి నమోదు చేయబడితే, ఆమె ఎవరిని అనుసరిస్తుంది? ఆ ప్రభావాలు మంచివిగా ఉన్నాయా లేదా చెడ్డవిగా ఉన్నాయా?

పరిచర్య యొక్క మొదటి అవసరం సానుకూల క్రైస్తవ వాతావరణం. ఈ మొదటి అవసరాన్ని బట్టి పిల్లల పరిచర్యను ప్రారంభించాలి. పరిచర్య ఇప్పటికే ఆలాంటి వాతావరణము కోల్పోయినట్లయితే, మరలా అది ఏదో ఒక క్రొత్త ప్రారంభం చేయాలి, లేదా అది సరైన ప్రయోజనాన్ని సాధించదు.

## సంభాషణ జీవితానికి సూత్రము

సంబంధాల ద్వారా దేవుని జ్ఞానము వస్తుంది.

దేవుని యాకోబుతో మాట్లాడినపుడు, దేవుడు తననుతాను బయలుపరచుకొన్నాడు. "నేను సర్వలోకము యొక్క దేవుడను" లేదా "నేను ప్రపంచాన్ని సృష్టించిన దేవుడను" అని అతడు అనలేదు; ఆ ప్రకటనలు సత్యం అయినప్పటికీ. అతడు, "నీ తండ్రియైన అబ్రాహాము దేవుడను ఇస్సాకు దేవుడైన యెహోవాను" (ఆదికాండము 28:13) అని చెపుతాడు. దేవుడు ప్రజల ద్వారా బయలుపరచుకుంటాడు.

అబ్రాహాము విశ్వాసము గల మానవుడుగా మారిపోయాడు మరియు ఇతరలు అబ్రాహామును చూచి దేవుని యందు విశ్వసముంచారు. అతని సేవకుడు ఎలీయెజరు “నా యజమానుడగు అబ్రాహాము దేవుడవైన యెహోవా” అని ప్రార్థించాడు (ఆదికాండము 24:12).

ఈ దేవుడు మీ దేవుడు కాబట్టి ఆయన గురించి బాగా తెలుసుకొనినా వ్యక్తులు ఉండాలి.

కొన్నిసార్లు మనం శిష్యత్వము అంటే ప్రజలకు తెలుసుకోవలసినది మరియు వారు ఏమి చేయాలో చెప్పడం అని అనుకుంటాము, అది కాదు. మొదట, వారు అనుసరించాలనుకునే జీవితాన్ని మీరు వారికి చూపించాలి. వారు మీలాగే జీవించాలనుకుంటే, వారు దీన్ని ఎలా చేయాలో అప్పుడు మీ ఆజ్ఞలను వారు వింటారు.

శిష్యత్వం అనేది జీవితం యొక్క సంభాషణ. ఒక జీవనశైలి, దాని ఉద్దేశ్యాలు మరియు ప్రధాన విలువలతో, శిష్యుడి నుండి శిష్యుడికి బదిలీ అందించబడుతుంది.

**జీవిత బదిలీ సూత్రం ప్రకారం, ఒక ఉపాధ్యాయుడు తన జీవనశైలిని, దాని ఉద్దేశ్యాలు మరియు ప్రధానమైన విలువలను విద్యార్థిలో అమర్చినప్పుడు, ప్రభావవంతమైన శిష్యత్వం ఏర్పడుతుంది.**

మొదటి శతాబ్దపు యూదా రబ్బీలు శిష్యత్వము అంటే జీవిత బదిలీ అని అర్థం చేసుకున్నారు. ఒక యువకుడు రబ్బీ శిష్యుడిగా ఉండాలని కోరుకున్నప్పుడు, అతన్ని అంగీకరించమని రబ్బీని అడుగుతాడు. అంగీకరించినట్లయితే, అతడు రబ్బీ జీవితాన్ని అనుసరించడానికి ప్రారంభిస్తాడు. అతడు తన బోధను నేర్చుకోవడమే కాదు, జీవితానికి సంబంధించిన విధానాన్ని కూడా నేర్చుకుంటాడు.

యేసు శిష్యులుగా ఉండమని అడగని మనుష్యులను ఎన్నుకోవడం ద్వారా యేసు ఆ కాలపు కట్టుబాటు నుండి తప్పుకున్నాడు. అయినప్పటికీ, అతను జీవిత అనుభవాలను బదిలీ చేయడానికి ఇతరులతో జీవితాన్ని పంచుకునే శిష్యరికం ఆచారాన్ని అనుసరించాడు.

యేసు మరణం మరియు పునరుత్థానం తరువాత, అతని శిష్యులలో కొంతమందిని బందీ చేసి, అతన్ని దోషిగా తేల్చిన అదే కోర్టు ముందుకు వారిని తీసుకువెళ్లారు. యేసు చనిపోయి నప్పటి నుండి వారి సమస్యలు ముగిశాయని సన్ హేద్రిన్ మహాసభవారు బహుశా అనుకున్నారు. యేసు అనుచరులను భయపెట్టడానికి మరియు వారిని నిశ్శబ్దం చేయడానికి కొన్ని బెదిరింపులు సరిపోతాయని వారు భావించారు. వారు శిష్యులను పరిశీలించినప్పుడు, వారు ఉన్నత విద్యావంతులు కాదని, కోర్టు సభ్యులకన్నా తక్కువ విద్యావంతులు అని వారు చూడగలిగారు. కానీ, వారు యేసుతో ఉన్నారని సన్ హేద్రిన్ గమనించినట్లు లేఖనము చెబుతుంది (అపొస్తలుల కార్యములు 4:13). యేసు తన జీవితాన్ని వారిపై ముద్ర వేసాడు.

ఆ శిష్యులలో వారు యేసులో ఏమి చూశారు? అది అతని ప్రవర్తన శైలి లేదా మాట్లాడే శైలి? బహుశా; వారి వాటికంటే ఎక్కువే చూసారు. దైవిక పిలుపులో నుండి వచ్చిన ధైర్యాన్ని వారు చూశారు. వారు ఏ త్యాగానికైనా సరిపోయే సత్యానికి స్థిరమైన నిబద్ధతను చూశారు. వారు అధికారం పట్ల గౌరవం చూశారు. కాని వారు రాజీపడేతత్వమును మరియు కపటత్వాన్ని తిరస్కరించే క్రీస్తును చూసారు. ఆ అవినీతి రాజకీయ నాయకులు, మరియు మత కపటవాదుల వారి సమస్యలు ఇప్పుడే మొదలయ్యాయని గ్రహించిన వారి హృదయాలు కదిలి ఉండాలి. శిష్యులలో యేసు తన ప్రభావాన్ని ఎక్కువ చేసాడు, మరియు శాశ్వతం చేశాడు.

డాక్టర్ పౌలు బ్రాండ్ తన యువ వైద్య విద్యార్థులను భారతదేశంలోని ఒక ఆసుపత్రిలో రోగులను పరీక్షించడం మరియు రోగ నిర్ధారణ చేయడం వంటివి గమనిస్తున్నాడు. వారిలో ఒక వైద్య విద్యార్థి రోగితో సున్నితంగా వ్యవహరించడాన్ని అతడు చూస్తుండగా, వైద్య విద్యార్థి ముఖంపైకి వచ్చిన ఒక ఖచ్చితమైన వ్యక్తీకరణను చూసి అతడు ఆశ్చర్యపోయాడు.

ఈ వ్యక్తీకరణ ఇంగ్లాండ్‌లో డాక్టర్ బ్రాండ్‌కు శిక్షణ ఇచ్చిన సర్జన్ డాక్టర్ పిల్చర్ ముఖంతో సరిగ్గా సరిపోతుంది, అలాగే ఉంటుంది. డాక్టర్ పిల్చర్ భారతదేశానికి ఎన్నడూ రాలేదని తనకు తెలుసు, మరియు వైద్య విద్యార్థి అతనిని ఎలా అనుకరించగలదో అతనికి అర్థం కాలేదని డాక్టర్ బ్రాండ్ వైద్య విద్యార్థులకు వివరించాడు. చివరగా, వైద్య విద్యార్థులలో ఒకరు, "మనకు డాక్టర్ పిల్చర్గారి ఎవరో తెలియదు, కానీ డాక్టర్ బ్రాండ్ మనకు తెలుసు, అది అతడు ధరించిన మీ వ్యక్తీకరణ" అని చెప్పాడు.[9]

మీరు బోధించడానికి ప్రయత్నించి నప్పుడు మీరు బోధించేది చాల మంది మీద చాలా ప్రభావం చూపుతుంది. మీరు ఏదైనా నేర్పడానికి ప్రయత్నించి నప్పుడు మీరు ఎక్కువగా పదేపదే బోధిస్తారు. ఎవరో చెప్పినట్లుగా, మీరు చెప్పేదాని ద్వారా మీరు కొంచెం బోధిస్తారు, మీరు చేసే పనుల ద్వారా ఎక్కువగా బోధిస్తారు, మరియు చాలా వరకు మీరు ఏమి చేస్తారు అదే అనేకుల మీద ప్రభావము చూపును."

మీ మాదిరి జీవితము యొక్క శక్తి గురించి జాగ్రత్త వహించండి. మీరు ఎల్లప్పుడూ బోధిస్తున్నారు. మీరు మీ జీవనశైలి ద్వారా ఎక్కువగా శిష్యులకు బోధిస్తారు.

మీ సమస్యలకు మీరు స్పందించే విధానం ద్వారా అతని సమస్యలకు ఎలా స్పందించాలో మీరు అతనికి చూపిస్తారు. అది అసలైన మాదిరి.

పిల్లలకు సహాయం చేయడానికి దయ, మర్యాద మరియు సహనం ముఖ్యమైనవి. కొంతమంది ఇతరులతో పోలిస్తే పిల్లలతో దయగా, మర్యాద పూర్వకంగా, ఓపికగా ఉండగలుగుతారు.

మీరు ఒక వ్యక్తి యెడల పూర్తి శ్రద్ధ వహిస్తే మీరు అతన్ని విలువైనవానిగా చూపిస్తారు. మీరు అతనితో మాట్లాడేటప్పుడు తొందరపడకండి. మీ బాడీ లాంగ్వేజ్ ఏమి చెబుతుందో దానిని దృష్టిలో ఉంచుకోండి, మీరు దూరంగా ఉండటం , మీ తదుపరి పనిలో నిమగ్నమవ్వడం, అతడు మాట్లాడుతున్నప్పుడు ఏదైనా పని చేయడం లేదా మీ దృష్టిని వేరొకరి వైపుకు మరల్చడానికి ప్రయత్నించండి.

మంచిగా వినే అలవాట్లను పాటించండి. మంచిగా వినే గుర్తులలో ఒకటి కంటితో చూడడం, ఏకాగ్రత కలిగి ఉండడం, పరధ్యానాన్ని విస్మరించడం మరియు ప్రసంగీకుని యొక్క హాస్యం లేదా ఇతర భావోద్వేగాలకు ప్రతిస్పందించడం మంచి అలవాటు.

---

[9] Paul Brand and Philip Yancey*, In His Image.* (Grand Rapids: Zondervan, 1984), 18-19

మీరు నిజముగా రద్దీగా ఉండి మరియు వినలేక పోతే, మీరు దానిని వివరించవచ్చు. మీరు సాధారణంగా బోధించే వారికి ప్రత్యేకమైన శ్రద్ధ ఇస్తే వారు బాధపడరు. సాధారణంగా మీరు "ఏదో ఒక ప్రాముఖ్యమైనపని చేయవలసి ఉంటుంది" అని అనుకుంటూ, వారికి సమయం కేటాయించటానికి చాలా బిజీగా అనిపిస్తే, మీరు ఆగి మీ అసలు పని లేమితో గ్రహించాలి.

► మీ జీవితములో పిల్లల ప్రాముఖ్యత ఏమిటి? వారు ముఖ్యమైనవారు అని మీరు వారికి చూపించగల కొన్ని మార్గాలు ఏమిటి? మీరు మార్చవలసిన కొన్ని అలవాట్లు ఏవైనా ఉన్నాయా?

మన సామర్ధ్యాల కన్నా దేవునికి మన లభ్యత చాలా ముఖ్యం. మన సామర్ధ్యాల కన్నా దేవునికి మన లభ్యత అవసరం. దేవుడు తన పిలుపును నెరవేర్చడానికి అవసరమైన సామర్ధ్యాలను తరువాత ఇస్తాడు.

యువకులు చాలా విషయాలలో అస్థిరంగా ఉంటారు. ఒక రోజు నుండి మరో రోజు వరకు వారు అధ్యాత్మిక స్థితి నుండి తిరుగుబాటు స్థితికి, ఉదార స్వభావము నుండి స్వార్ధ స్వభావానికి లేదా పరిణతి చెందిన స్థితి నుండి పిల్లతనంలోనికి వరకు మారవచ్చు. వారు కపటంగా ఉండటం వల్ల కాదు. వారు ఇంకా అభివృద్ధి చెందుచూ ఉన్నారు, మరియు వారి వ్యక్తిత్వం ఇంకా స్థిరంగా లేదు.

> ఒక వ్యక్తికి ఇకపై యువకుల పట్ల సానుభూతి లేనప్పుడు, భూమిపై అతని ఉపయోగం ముగిసింది
> (జార్జ్ మెక్‌డొనాల్డ్).

యువకులు అస్థిరంగా ఉన్నారు, కానీ వారు మీ పర్యవేక్షనలో స్థిరంగా ఉండాలి. వారు చక్కగా లేని రోజులలో వారు ఎప్పటికీ విలువైనవారు కాదని మీరు వారికి చెబితే, మీరు వారిని గురించి వారి నిరీక్షణను తగ్గిస్తారు. వారు ఏమి చేయబోతున్నారో వారికి ఇంకా తెలియదు మరియు మీ పర్యవేక్షణ వారు ఎలా అవుతారో దానిని ప్రభావితం చేస్తుంది.

వారి జీవితం కొరకు దేవుని ప్రత్యేక ప్రణాళిక గురించి వారితో చాలా మాట్లాడండి. దేవుడు ప్రతి ఒక్కరికి ప్రత్యేక సామర్ధ్యాలను ఇచ్చాడని వారికి చెప్పండి. దేవుని చిత్తాన్ని కనుగొనుటను గురించి వారితో మాట్లాడండి.

నాయకత్వ సామర్ధ్యం ఉన్న యువకుడికి చాలా ఆలోచనలు ఉండవచ్చుకానీ చెడు వాటిని తొలగించడానికి కష్టపడతారు. మంచి మరియు చెడు ఆలోచనల మధ్య వ్యత్యాసాన్ని చెప్పగల సామర్ధ్యం పరిపక్వతకు సూచిక. అతనికి జ్ఞానాన్ని పొందడంలో సహాయపడండి, కానీ అతని ఆలోచనలను నిరుత్సాహపరచవద్దు

అన్నింటికంటే మించి, ప్రతి వ్యక్తికి దేవుడు అంతిమ ప్రణాళికను కలిగి ఉన్నాడని గుర్తుంచుకోండి మరియు అంతిమ ప్రణాళికను తీసుకురావడానికి కృషిచేస్తోంది. వివేచన కొరకు ప్రార్థించండి, తద్వారా మీరు విద్యార్థి కొరకు దేవుని అభివృద్ధి ప్రణాళికతో పని చేయవచ్చు. విద్యార్థి జీవితంలో కృప మరియు దేవుని అనుగ్రహము యొక్క అద్భుతాల కొరకు ప్రార్థించండి, అది అతన్ని సరైన పద్ధతిలో మారుస్తుంది.

## బోధనా పద్ధతులను మెరుగుపరచుకోనుట

► మంచి బోధనా శైలి యొక్క కొన్ని లక్షణాలు ఏమిటి? ఎవరైనా బోధించడం మీరు చూసినప్పుడు, అతడు మంచి బోధకుడు అని మీకు ఎలా తెలుసు?

బోధనా శైలిపై ఉపాధ్యాయుడికి నియంత్రణ ఉంటుంది. శైలి యొక్క అనేక అంశాలు ఉపాధ్యాయుడు జాగ్రత్తగా ప్లాన్ చేయాలి.

### (1) బోధనా స్థాయి

ప్రజలు ఇరుకైన మెడతో పొడవాటి కుండీలలా ఉన్నారు. మీరు ఆ కుండీలలో ఏదైనా చాలా త్వరగా పోస్తే, కొందరి లోపలికి అది వెళ్ళదు. మీరు సమాచారాన్ని చాలా త్వరగా నేర్పిస్తే, వారు దానిని నేర్చుకోనలేరు. ఒక వ్యక్తి క్రొత్త సమాచారాన్ని నేర్చుకున్నప్పుడు, అతడు దానిని తనకు ఇప్పటికే తెలిసిన దానితో కనెక్ట్ చేయాలి. ఈ సమాచారం తన జీవితానికి ఎలా వర్తిస్తుందో కూడా అతడు ఆలోచించాలి. అందువల్ల, ఒక వ్యక్తి సమాచారాన్ని నేర్చుకోగల వేగానికి పరిమితులు ఉన్నాయి.

వారు మరచిపోయే అనేక అంశాలను కవర్ చేయడం కంటే మరపురాని విధంగా ఒక అంశమును నేర్పించడం మంచిది. వారు ఎటువంటి ప్రాముఖ్యత లేని సమాచారాన్ని వినడం కంటే ఒక ప్రధాన భావనను నిజముగా ఎలా ఉపయోగించాలో నేర్చుకోవడం వారికి మంచిది.

### (2) సమూహము చర్చ

చాలా మందికి నేర్చుకునేటప్పుడు ఇతరులతో కొంత చర్చ అవసరం. వారు ప్రశ్నలు అడగగలగాలి మరియు వారి స్వంత మాటలలో ఒక భావనను పునరావృతం చేయాలి. ఉపాధ్యాయుల బోధనా శైలి శ్రోతల నుండి పరస్పర చర్యను అనుమతించకపోతే, వారు అంతగా నేర్చుకోరు.

"ఇది ఎందుకు ముఖ్యం...?" వంటి ప్రశ్నతో మీరు అంశమును పరిచయం చేయవచ్చు. లేదా "మీకు తెలిసిన అతి ముఖ్యమైన విషయం ఏమిటి...?" అని ప్రశ్నించి పరిచయ చర్చకు ఎక్కువ సమయం కేటాయించవద్దు, కానీ వారికి ఆసక్తి కలిగించడానికి దాన్ని ఉపయోగించండి.

కొంత సమాచారాన్ని చెప్పిన తరువాత, మీరు ఒక ప్రశ్నను అడగవచ్చు, అది వారి స్వంత మార్గాన్ని భావనను వివరించేలా చేస్తుంది. ఉదాహరణకు, "కథలోని వ్యక్తి చేసిన తప్పు ఏమిటి...?" లేదా "మనకు అది ఎందుకు ముఖ్యం...?" అవును లేదా కాదు అని క్లుప్త సమాధానమిచ్చే ప్రశ్నలకు బదులుగా వివరణతో సమాధానం ఇవ్వవలసిన

ప్రశ్నలను అడగండి. ప్రశ్నలు చాలా తేలికగా ఉండాలి, వాటిలో ఎక్కువ భాగం పిల్లల నుండి మంచి సమాధానాలు వస్తాయి. వారి సమాధానాలు సాధారణంగా తప్పు అయితే వారు ఆసక్తిని చూపరు.

- వ్యక్తిగతంగా ఏదైనా తప్పక పంచుకోవాలని విద్యార్థిపై ఒత్తిడి చేయవద్దు. బదులుగా, అతడు వ్యక్తిగతంగా పంచుకోవడానికి సంకోచించని వాతావరణాన్ని సృష్టించడానికి ప్రయత్నించండి.
- నిర్దిష్ట వ్యక్తులు ప్రత్యేకంగా మాట్లాడకుండా నిరోధించండి. మీరు నిశ్శబ్దముగా ఉండే సభ్యుడికి ఒక ప్రశ్నను అడగవచ్చు: " నవీన్ మీరు ఏమనుకుంటున్నారు?" "మీలో మిగిలినవారు ఏమనుకుంటున్నారు " అడగడం ద్వారా ఇతరులను కూడా పాల్గొనేవిదంగా ప్రోత్సహించవచ్చు.
- సమూహాన్ని విస్మరిస్తూ తరగతిలోని వ్యక్తులు వారికి వారే స్వంత చర్చలు జరపడానికి అనుమతించవద్దు.
- మాట్లాడుతున్న పిల్లవాడిని కూడా అడ్డుకోవడానికి ఎవరినీ అనుమతించవద్దు.
- ప్రతి వ్యాఖ్యను విమర్శించే ముందు ఏదో ఒక విధంగా మంచిదే అని ధృవీకరించడానికి ప్రయత్నించండి. దీనికి దిద్దుబాటు అవసరమైతే, దాన్ని విస్తరించడం ద్వారా సరిదిద్దడానికి ప్రయత్నించండి.

**(3) వారికి సరిపోయేదిగా ఉండాలి**

"ఈ విషయము ఎందుకు ముఖ్యమైనది?" అని ప్రతిసారి మిమల్ని మీరు ప్రశ్నించుకోవాలి. మీకు తెలియకపోతే వారికి కూడా తెలియదు. వాటిలో ఏ తేడా ఉండాలి? అప్పుడు వారిలో ఏమి మార్పు ఉంటుంది? వారు వారి జీవితాలకు చేయవలసిన ఖచ్చితమైన అనువర్తనాలు ఇందులో ఉన్నాయా? మీరు దేని గురించి ఆలోచించలేకపోతే, వారు కూడా ఆలోచించలేరు.

అంశము తమకు సంబంధించినదని వారు చూస్తే, వారు దానిని బాగా వింటారు. తరగతిని నియంత్రించడానికి, క్రమశిక్షణను కొనసాగించడం కంటే ఆసక్తికరంగా చేయడానికి ఎక్కువ దృష్టి పెట్టండి.

**(4) ప్రాముఖ్యత**

మీరు బోధిస్తున్న సత్యము యొక్క ఫలితాలను చూపించు. ప్రజలు దానిని తెలుసుకున్నప్పుడు మరియు దానిని అనుసరిస్తే ఏమి జరుగుతుంది? ప్రజలు ఈ సత్యాన్ని తిరస్కరించినప్పుడు ఏమి జరుగుతుంది?

గొప్ప ఉదాహరణలతో వారిని ప్రేరేపించండి. చిన్న సమస్యలపై ఎక్కువ సమయం గడపడం మానుకోండి. మీరు పంచుకుంటున్న సత్యంతో జీవించిన ఇతరుల గురించి వారికి జరిగిన సంభవాలు చెప్పండి. వారు మీ పాఠ ప్రణాళిక గుర్తుంచుకోరు, కానీ వారు మీరు చెప్పిన సంభవాలు గుర్తుంచుకుంటారు.

వారికి వీరుల గురించి చెప్పండి. వారు ప్రజలను ఆరాధించడానికి మరియు అనుకరించడానికి చూస్తున్నారు. విశ్వాస వీరుల గురించి చెప్పండి - గొప్ప అద్భుతాలను చూసిన వారికే కాదు, దేవుని శక్తితో గొప్ప పనులను సాధించిన వారిని గురించి చెప్పండి. సువార్తను వ్యాప్తి చేయడానికి మరియు శిష్యులను చేయటానికి సంఘము యొక్క లక్ష్యం ప్రపంచంలోనే గొప్ప సవాలు మరియు నెరవేర్చిన పని అని వారికి సహాయపడండి.

**(5) దృశ్యరూపాలు**

వీలైతే , కథలు చెప్పేటప్పుడు రంగురంగుల చిత్రాలను ఉపయోగించండి. భావనలను బోధించేటప్పుడు, బోర్డులో ప్రధాన పదాలు మరియు ప్రకటనలను వ్రాయండి. వారు చూస్తూ విన్నట్లయితే వారు వాటిని బాగా గుర్తుంచుకుంటారు.

**(6) అభినయం**

అభినయం చేయడం ద్వారా ప్రజలు నేర్చుకుంటారు. పిల్లలు ఏదో తయారు చేయడం ద్వారా లేదా కథను నటించి చూపడం ద్వారా నేర్చుకోవచ్చు. గురువు చెప్పినట్లుగా బైబిల్ కథను నటించడంలో కూడా వారిని నడిపించవచ్చు. దీనికి సమయం పడుతుంది, కాబట్టి మీరు ప్రతిసారీ మొత్తం కథ కొరకు అభినయం తీసుకోలేకపోవచ్చు, కానీ మీరు ప్రతిసారీ కొంత అభినయాన్ని తీసుకునే మార్గాల కొరకు వెతకాలి.

► కొంతమంది సభ్యులు వారు సమర్పించిన ఇటీవలి పాఠాలు లేదా ఉపన్యాసాల గురించి మాట్లాడవచ్చు మరియు వారు శైలి యొక్క ఈ అంశాలను ఎలా బాగా ఉపయోగించుకోవాలో వివరించవచ్చు. ఈ అంశాలను అన్వయించడానికి వారు ఇప్పటికే ఏమి చేస్తున్నారో కొందరు వివరించవచ్చు.

**పిల్లలకు సువార్త ప్రకటించు విధానం: పదాలు లేని పుస్తకం**

పదాలు లేని పుస్తకం యొక్క ప్రతి పేజీ వేరే రంగు మరియు సువార్తలో కొంత భాగాన్ని సూచిస్తుంది.

ప్రతి పేజీతో వెళ్ళే సందేశం యొక్క సారాంశం క్రింద ఉంటుంది. మీరు పదాలు లేని పుస్తకాన్ని ఉపయోగించినప్పుడు, మీరు మరింత వివరణను ఇవ్వాలి మరియు పిల్లలను మాట్లాడనివ్వండి మరియు ప్రశ్నలను కూడా అడగనివండి.[10]

---

[10] మీరు వర్డ్లెస్ పుస్తకాన్ని ఉపయోగించినప్పుడు ఏమి చెప్పాలో ఇతర సమాచారం కోసం, ఈ వెబ్‌సైట్‌లను సందర్శించండి:
http://berean.org/bibleteacher/wb.html
http://www.abcjesuslovesme.com/ideas1/bible/bible-themes/1150-wordless-book.
వర్డ్లెస్ బుక్ లేదా ఇలాంటి వస్తువులను ఎలా తయారు చేయాలో సమాచారం కోసం, ఈ లింక్‌ను చూడండి:
http://www.teenmissions.org/resources/wordless-book-bracelet/.

గమనిక: కొంతమంది బంగారు పేజీని మొదట, తరువాత నల్లగా ఉంచుదురు మరియు క్రింద ఇవ్వబడిన అదే క్రమంలో రంగువ కాగితాలను కలిగిఉండండి.

**నలుపు:** నలుపు మనము చేసిన పాపాలను, మనం చేసిన చెడు పనులను గుర్తు చేస్తుంది. అందరూ పాపం చేశారని బైబిలు చెబుతోంది. పాపం కారణంగా, మనము దేవునికి దూరంగా ఉన్నాము. (ఈ సమయంలో, అతడు పిల్లవాడిని తాను పాపి అని అంగీకరించమని మీరు అడగాలి.)

**ఎరుపు:** శుభవార్త ఏమిటంటే, దేవుని కుమారుడైన యేసు మనకొరకు చనిపోయాడు కాబట్టి మనం క్షమించబడతాము. ఎరుపు యేసు రక్తాన్ని సూచిస్తుంది. యేసు చనిపోయారు, కాని ఆయన మరణము నుండి లేచి మనకు పరలోకం ఇవ్వగలరు.

**తెలుపు:** దేవుడు మనలను క్షమించినప్పుడు ఆయన మన హృదయమును శుభ్రంగా చేస్తాడు. మనం చేసిన పాపాలన్నిటినీ ఆయన తీసివేస్తాడు. మీరు క్షమించమని దేవుడిని ప్రార్థించవచ్చు మరియు అడగవచ్చు. మీ పాపాలను క్షమించమని అడిగి ఉంటే దేవుడు మిమ్మల్ని క్షమించటానికి సిద్ధంగా ఉన్నాడు.

**బంగారం:** బంగారం పరలోకాన్ని సూచిస్తుంది, దేవుడు మన కొరకు సిద్ధం చేస్తున్న ప్రదేశం పరలోకము. ఇక్కడ మన జీవితం ముగించబడినప్పుడు, మనం దేవునితో పరలోకంలో జీవిస్తాము, అక్కడ ఎప్పుడూ దుఃఖం, నొప్పి లేదా చెడు ఉండదు.

**ఆకుపచ్చ:** మీరు క్షమించబడినప్పుడు, మీరు దేవుని బిడ్డగా మార్పు చెందుదురు. మీరు దేవునితో సంబంధం కలిగి ఉండి అందులో అభివృద్ధి చెందుదురు. ఆకుపచ్చ అభివృద్ధి చెందుటను సూచిస్తుంది. మీరు దేవుని గురించి మరింత నేర్చుకుంటారు మరియు మీరు ఎలా జీవించాలని ఆయన కోరుకుంటారు. మీరు మీ బైబిల్ను ప్రతి రోజు చదవాలి, ప్రతిరోజు ప్రార్థించాలి మరియు దేవునికి దగ్గరగా ఎలా జీవించాలో తెలిసిన ఇతరుల ద్వారా వినండి.

**పాఠం 14 అసైన్‌మెంట్‌లు**

(1) "సంభాషణ జీవితానికి సూత్రము" పేరుతో ఉన్న ఈ పాఠంలోని విషయాలను మళ్ళీ చూడండి. పిల్లలతో మీ పరస్పర చర్యను పరిగణించండి, బోధలోనే కాదు, ఎప్పుడైనా మీరు వారిని ప్రశించవచ్చు. మీలో మీరు ఏమి మార్చుకోవాలి? అని మీ గురించి బాగా తెలిసిన వారితో సంభాషించండి. అతనికి (లేదా ఆమె) విషయాన్ని చూపించండి మరియు మీ పరిశీలనను గురించి వివరించండి. వారి నిజాయితీ అభిప్రాయం అడగండి. మీరు ఈ నియామకాన్ని చేశారని మీరు చెప్పాలి, కానీ మీ పరిశీలన యొక్క వివరాలను వారికి వివరించాలో లేదా వివరించకూడదో అని మీరు నిర్ణయించుకోవచ్చు.

(2) పిల్లలకు పాఠం లేదా సందేశము సిద్ధం చేయండి. ప్రసంగ శైలి లోని ఆరు అంశాలను ఉపయోగించడానికి జాగ్రత్తగా డిజైన్ చేయండి. మీరు దీన్ని ఎలా రూపొందించారో వివరించడానికి సిద్ధంగా ఉండండి.

(3) మాటలు లేని పుస్తకాన్ని కొనడానికి లేదా తయారు చేయడానికి ఒక మార్గాన్ని కనుగొనండి. దానిని వివరించడం ఎలానో నేర్చుకోండి మరియు కనీసం ముగ్గురు వ్యక్తులకు దానిని అందించండి. ప్రతి అనుభవాన్ని వివరించే ఒక పేరా వ్రాయండి.

# పాఠం 15

# సంఘము యొక్క రూపకల్పన

## పరిచయం

ఈరిక్ తన సంఘము యొక్క ప్రారంభ సంవత్సరాల గురించి మాట్లాడటానికి ఇష్టపడుచున్నాడు. "మనము ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తూ ఒక పార్కులో సంఘ సమావేశమును ప్రారంభించాము. చలి కాలములో, మనము ఒక పాత బస్సులో కూడుకున్నాము. ఆ సమయములో మనకు బాత్‌రూమ్‌లు లేవు. తరువాత , మనము కొంతకాలం వ్యాయామశాలలో కూడుకున్నాము, తరువాత పాత సంఘ భవనంను అద్దెకు తీసుకున్నాము."

ఈరిక్ సంఘము ఆ సంవత్సరాల్లో సంఖ్య పెరిగింది. ఆ సంఘక్రమానికి కట్టుబడి ఉన్న ప్రజలు భవనం పట్ల ఆకర్షితులుకాలేదు. వారు ప్రజల సమూహాన్నిబట్టి ఆకర్షించబడ్డారు.

ఈ పాఠంలో, సంఘమును ఎలా డిజైన్ చేయాలో మాట్లాడేటప్పుడు, మనము ఒక భవనం గురించి మాట్లాడటం లేదు. చాలా గొప్ప సంఘములు క్లిష్ట పరిస్థితులలో ఎలా ప్రారంభించబడ్డాయో ఎన్నో సాక్ష్యాలు ఉన్నాయి.

కొన్ని సంఘములు ప్రజలను ఆకర్షించలేవని, ఎందుకంటే వారి భవనం తగినంతగా లేదు. సత్యం ఏమిటంటే, భవనం కంటే ముఖ్యమైనవి ఆత్మసంబంధమైనవి వారికి లేవు.

## సంఘ ఆహ్వానం యొక్క అర్థం

ప్రతిచోటా క్రైస్తవులు తమ సంఘములను సందర్శించడానికి ప్రజలను ఆహ్వానిస్తారు. సందర్శకులు సంఘమును ఇష్టపడాలని మరియు రావడం కొనసాగించాలని వారు ఆశిస్తున్నారు. సందర్శకులు సువార్తకు ప్రతిస్పందిస్తారని వారు ఆశిస్తున్నారు.

► మీరు ఒకరిని సంఘానికి ఆహ్వానించినప్పుడు, ఆ ఆహ్వానం అర్థం ఏమిటి? మీరు వారికి ఎలాంటి ఆహ్వానమును అందిస్తున్నారు?

మతపరమైన వ్యాయామాలలో పాల్గొనమని వారిని అడగడం లేదు, అది ఒక అవసరాన్ని తీర్చగలదు లేదా విధిని నెరవేరుస్తుంది. విశ్వాసం లేని వ్యక్తికి మతపరమైన ఆచారాలు పాటించడం ప్రభావవంతంగా ఉంటుందని మనము నమ్మము.

వారు మారుమనస్సు పొందనప్పుడు వారు దేవుని ఆరాధనను అర్థం చేసుకుంటారని మనము ఆశించము.

వారు ప్రజల స్నేహాన్ని ఇష్టపడతారని మరియు మళ్ళీ వారితో ఉండాలని మనము ఆశిస్తున్నాము.

వారు సువార్తకు ప్రతిస్పందిస్తారని మనము ఆశిస్తున్నాము.

కొన్ని సంఘములు తమ కార్యక్రమాన్ని అధ్యాత్మిక ఆసక్తిలేని వ్యక్తులకు ఆకర్షణీయంగా మార్చడానికి ప్రయత్నిస్తాయి. ప్రజలు ఈ కార్యక్రమాన్ని ఆనందిస్తే, వారు హాజరవుతారని వారు ఆశిస్తున్నారు. సమస్య ఏమిటంటే, వినోదం విజయవంతమైతే, అది సరైన అధ్యాత్మికత లేని వ్యక్తుల సమూహాన్ని ఆకర్షిస్తుంది. ఈ సమాజం మిశ్రమ సమూహంగా మారుతుంది, ఇందులో ఆరాధన పట్ల ఆసక్తి లేని, కానీ వినోదాన్ని ఆస్వాదించే చాలామంది ఉన్నారు. ఆరాధన నాయకులు మరియు సంగీతకారులు, ప్రకటనకారులు ఎక్కువ అవుతారు. చివరికి, ఆరాధనపై ఆసక్తి లేని ఆరాధన నాయకులు అభివృద్ధి చెందుతారు. ఆరాధన పాడైంది.

► ఈ ప్రశ్నను మళ్ళీ పరిశీలించండి. మీరు ఒకరిని సంఘానికి ఆహ్వానించినప్పుడు, మీరు ఏమి అందిస్తున్నారు? మీరు ఎలాంటిది అందిచాలి?

ఒక వ్యక్తి మారుమనస్సు పొందినప్పుడు జరిగే గొప్ప మార్పు గురించి ఆలోచించండి. అతడు తన పూర్వ మతాన్ని విడిచిపెట్టాడు, అ మార్పు అతనిని కుటుంబం మరియు స్నేహితుల నుండి కూడా వేరు చేస్తుంది. అతడు పాపం గురించి పశ్చాత్తాప పడుతున్నాడు, అంటే అతడు ఆనందించగలడని అనుకున్న చాలా విషయాలను వదిలివేయవచ్చు. అతడు తన జీవిత నియంత్రణను దేవునికి అప్పగిస్తాడు.

మారుమనస్సులో జరిగే గొప్ప మార్పు కారణంగా, ఒక వ్యక్తి సాధారణంగా తాను వదిలి వెళ్ళే సంఘం మరియు అతడు ప్రవేశించే సంఘం గురించి ఆలోచించకుండా మారుమనస్సుని అంగీకరించడు. ఒక వ్యక్తి క్రైస్తవుని సాక్ష్యము ద్వారా ఆకర్షితుడైతే, క్రైస్తవుడు ప్రాతినిధ్యం వహిస్తున్న విశ్వాసి సంఘాన్ని చూడాలనుకుంటున్నాడు. విశ్వాసము నిజముగా ఎలా జీవించిందో చూడాలని అతడు కోరుకుంటాడు. అతడు వింటున్న సువార్త సందేశం ఇప్పటికే మారుమనస్సు పొందినట్లయితే అతడు ప్రవేశించాలనుకొన్న విశ్వాస సమాజాన్ని సృష్టించాడని అతడు ఊహిస్తాడు. అప్పుడు అతడు ఇలా అడుగుతాడు' ఈ సందేశం ద్వారా మరియు ప్రత్యక్ష నమ్మకం వ్యక్తుల సమూహం ఎక్కడ? నేను ఆ సమూహములో ఉండటం ఎలా ఉంటుంది? అని అడుగుతాడు'

యేసు "రాజ్య సువార్తను" బోధించాడు మరియు పరలోకరాజ్యం గురించి తరచుగా మాట్లాడాడు. దేవుని రాజ్యం తమ వద్దకు వచ్చిందని ఆయన చెప్పాడు (లూకా 10:9). దేవుని రాజ్యంలోకి ప్రవేశించిన ప్రజలు దేవుని పాలనను

అంగీకరించారు, ఆయన ద్వారా జీవించారు, అపోస్తులులకార్యములు కలిసి జీవితాన్ని పంచుకున్నారు. దేవుని పట్ల వారికున్న విధేయత వారిని విశ్వాస సమాజంగా మార్చింది.

సువార్త సృష్టించిన విశ్వాస సమాజాన్ని ప్రజలు చూడవలసిన అవసరం ఉన్నందున, వ్యక్తులను ఒప్పించే నాయకులు మాత్రమే సువార్త ప్రకటించలేరు. అంటే స్థానిక సంఘము అవసరం. స్థానిక సంఘము విశ్వాస సమాజంగా ఆకర్షణీయమైనదిగా ఉండాలి.

> మరణం మరియు పాతాళము యొక్క అన్ని శక్తులపై సవాలు చేస్తూ మరియు విజయం సాధించే సంఘము యొక్క నిర్మాణాన్ని యేసు తన శిష్యులలో నిర్మించాడు. ఇది ఆవగింజ లాగా చిన్నదిగా ప్రారంభమైంది, కానీ అది పరిమాణం మరియు బలం పెద్దగా పెరుగుతుంది...
> (రాబర్ట్ కోల్మన్, ది మాస్టర్స్ ప్లాన్).

► విశ్వాస సమాజములోనికి చేరే ముందు ఒక వ్యక్తి ఏమి చూడాలనుకుంటున్నారు?

సంఘానికి దేవుడు రూపొందించిన స్వభావం ఉంటుంది మరియు దేవుడు ఇచ్చిన పరిచర్య ఉంటుంది. ప్రతి స్థానిక సంఘము దేవుని ప్రమాణం ప్రకారం ఉత్తమంగా ఉండాలి. ప్రజలను ఆకర్షించడానికి మనము సంఘముని భిన్నమైనదిగా మార్చకూడదు. సంఘమును విభిన్నమైనదిగా చూపించడానికి మనం ప్రయత్నించకూడదు.

దేవుడు ఇచ్చిన ఉద్దేశ్యాన్ని ఒక సంఘము నెరవేర్చినట్లయితే, అది సరైన వ్యక్తులను ఆకర్షిస్తుంది మరియు సమర్పణ గల సమూహాన్ని నిర్మిస్తుంది.

## ఆకర్షణీయమైన స్థానిక సంఘము యొక్క లక్షణాలు

**(1) సభ్యులు దేవునితో తమ సంబంధం నిజమైనదని మరియు సంతృప్తికరంగా ఉందని చూపిస్తారు**. రక్షింపబడని వ్యక్తికి దేవునితో సంబంధం లేదు. దేవునితో జీవితం ఎలా ఉంటుందో చూసినప్పుడు, అతడు ఒక అవసరాన్ని అనుభవిస్తాడు. దేవునిని తెలుసుకున్న ఆనందానికి సాక్ష్యమివ్వడం ద్వారా మరియు సమర్పణతో జీవించడం ద్వారా సభ్యులు దీనిని చూపిస్తారు. ఒక సభ్యుడు సంఘములో లేనప్పుడు పాపంతో జీవిస్తుంటే, అతడు దేవునితో సంతృప్తి చెందలేదని చూపిస్తాడు.

**(2) సంఘము సిద్ధాంతాలను నిజముగాను మరియు దేవునితో ఉన్న సంబంధానికి రుజువులుగాను చూపిస్తుంది.** మనము సిద్ధాంతాన్ని బోధిస్తాము ఎందుకంటే ఇది సత్యం, కానీ అది సత్యము మాత్రమే కాదు జీవితం. సిద్ధాంతం అంటే మనం తెలుసుకోవలసిన విషయం ఎందుకంటే మనం దేవునితో జీవించాలనుకుంటున్నాము. వివాహం నిబంధనలతో సంబంధం ఉన్నట్లే, దేవునితో మన సంబంధానికి సమర్పణ యొక్క నిబంధనలు ఉన్నాయి. మనము సంబంధంలో ఎలా జీవిస్తున్నామో సిద్ధాంతం వివరిస్తుంది.

**(3) సంఘము దేవుణ్ణి ఆరాధించే ఆనందాన్ని ప్రదర్శిస్తుంది.** ఆరాధన యొక్క ఆనందం, వినోదం యొక్క ఆనందం వలె ఉండదు. నిజమైన దేవున్ని ఆరాధించని వ్యక్తులు ఆయనను ఆరాధించడం వల్ల కలిగే ఆనందాన్ని అనుభవించరు. మనము ఆరాధన కొరకు రూపొందించబడ్డాము; అందువల్ల, సంతోషకరమైన ఆరాధనను చూసే ఒక రక్షింపబడని వ్యక్తి తన అవసరాన్ని అనుభవిస్తాడు.

**(4) సంఘము సభ్యులు నిత్య దృక్పథంతో జీవితానికి ఉద్దేశ్యాన్ని చూపుతారు.** క్రైస్తవులు తమ జీవితం ముఖ్యమైనదా అని ఆశ్చర్యపోనవసరం లేదు. క్రైస్తవులకు జీవితంలో కష్ట సమయాల్లో ఓదార్పు మరియు ధైర్యం ఉంటుంది. రక్షింపబడని ప్రజలు జీవితానికి సంతృప్తికరమైన ఉద్దేశ్యాన్ని కనుగొనటానికి కష్టపడతారు మరియు మరణం మరియు నిత్యత్వాన్ని ఎలా ఎదుర్కోవాలో వారికి తెలియదు.

**(5) సంఘము స్వార్థపరమైన వాటికి బదులుగా సంబంధాల ప్రాధాన్యతను చూపిస్తుంది.** సంఘము తన సంస్థను నిర్మించాలనే ఉద్దేశ్యంతో దాని సమాజానికి సువార్త ప్రకటించదు లేదా పట్టించుకోదు. లోకములోని ప్రజలు సంబంధాలను నిర్లక్ష్యం చేస్తారు లేదా స్వార్థ లక్ష్యాల కొరకు సంబంధాలను ఉపయోగిస్తారు.

**(6) సంఘము యొక్క సందేశం లోతైన అధ్యాత్మిక అవసరాలను సంతృప్తిపరుస్తుంది.** రక్షింపబడని వ్యక్తికి అధ్యాత్మిక ఆకలి ఉంటుంది, అది ప్రపంచం అందించే దేని ద్వారా నైన సంతృప్తిపరచదు. సంఘము యొక్క బోధ మరియు ప్రకటన మరియు సలహా ప్రజల నిజమైన అవసరాలకు సరిపోవాలి.

**(7) సంఘము దాని సభ్యులను ప్రేమించే మరియు శ్రద్ధ వహించే విశ్వాస కుటుంబం.** ఇతర రకాల సమూహాలు వారి సభ్యుల యొక్క కొన్ని అవసరాలకు సహాయపడవచ్చు, కాని క్రైస్తవులు మాత్రమే నిజమైన క్రైస్తవ సహవాసం కలిగి ఉంటారు.

► సంఘము ఈ లక్షణాలను చూపించగల కొన్ని ఖచ్చితమైన మార్గాలు ఏమిటి? సరైన ప్రాధాన్యతలను బాగా చూపించడానికి సంఘము ప్రారంభించాల్సిన కొన్ని విషయాలు ఏమిటి?

### సువార్త ప్రకటించుట కొరకు సంఘ సిద్ధపాటు

సంఘము దాని కార్యక్రమాలు మరియు సువార్త ప్రకటన మరియు శిష్యత్వ లక్ష్యాన్ని నెరవేర్చడంలో సహాయపడుతుందని నిర్ధారించుకోవాలి. సంఘము చేసే ప్రతిదీ ఆ ప్రాధాన్యతకు అనుగుణంగా ఉండాలి.

**సందర్శకులను ఆహ్వానించుట**

సందర్శకులను స్వాగతించడానికి మరియు వారికి ఆదరణకరంగా ఉండటానికి సంఘము సిద్ధంగా ఉండాలి. కొంతమందికి సంఘములోని ఆచారాలు తెలియవు. వారు ఒక సంఘముని సందర్శించి నప్పుడు, వారు ఏమి కోరుకోవాలో తెలియదు. వారి నుండి సంఘము ఏమి ఆశించబడుతుందో వారికి తెలియదు. వారు సంఘానికి వచ్చిన మొదటి కొద్ది నిమిషాల్లోనే, వారు వచ్చినందుకు వారు సంతోషిస్తారు లేదా వారు రాకూడదని కోరుకుంటారు. సందర్శకులను స్వాగతించడానికి ప్రజలు సిద్ధంగా ఉండటానికి సంఘము కొందరిని ఏర్పాట్లు చేయాలి.

సంఘము ఎప్పుడూ పేదరికం కారణంగా ప్రజలను నిరాకరించకూడదు. సంఘములో ప్రజలు ధరించే దుస్తులను బట్టి పేదలను మినహాయించకూడదు.

తల్లిదండ్రులు లేకుండా వచ్చే పిల్లలకు పరిచర్య చేయడానికి సంఘము సిద్ధంగా ఉండాలి. సంఘానికి వచ్చే పిల్లలకు బోధించడానికి ప్రజలను నియమించి శిక్షణ ఇవ్వాలి.

సందర్శకుడిని ఒక చిన్న సమూహము సమావేశానికి లేదా ఇంటిలో జరిగే సమావేశానికి హాజరు కావాలని ఆహ్వానించాలి, అక్కడ అతడు అనేక విషయాలు నేర్చుకోవచ్చు మరియు ప్రశ్నలు అడగవచ్చు.

**వెలుపల లోకములో ఉన్నవారిని సువార్త ద్వారా చేరుట**

సంఘము యొక్క మొదటి బాధ్యత సమాజంలోని సమర్పణ గల సభ్యులను జాగ్రత్తగా చూసుకోవడం. ఏదేమైనా, సంఘము ఎల్లప్పుడూ పొరుగువారిని సువార్త ద్వారా చేరుకోవాలి. సంఘానికి వెలుపల ఉన్నవారు సంఘము యొక్క పనిని చూస్తున్నారని మరియు సువార్తను వింటున్నారని నిర్ధారించుకునే కార్యకలాపాలు సంఘములో ఉండాలి. ఈ కార్యకలాపాలు కొన్ని ఆకస్మికంగా జరగవచ్చు. నాయకులు ఇతరులు వాటిని నిర్వహించడానికి అవసరం. ఈ కార్యకలాపాలకు నమ్మకమైన సామర్థ్యాలున్న సభ్యులను ఆహ్వానించి వారికి శిక్షణ ఇవ్వాలి.

సంఘము పరిసరాల్లోని అవసరాలకు స్పందించే మార్గాలను కనుగొనాలి. దేవుని ప్రేమను చూపించడం మరియు బైబిల్ సూత్రాలను ప్రదర్శించడం ఎల్లప్పుడూ ప్రాధాన్యతగా ఉండాలి.

**చిన్న సమూహముల మధ్య పరిచర్య**

ఒక వ్యక్తి రక్షింపబడినప్పుడు అతన్ని ఆరాధన సేవకు మాత్రమే ఆహ్వానించకూడదు. వెంటనే శిష్యత్వ శిక్షణలోకి ఆయనను ఆహ్వానించాల్సిన అవసరం ఉంటుంది. ఇది పాస్టర్ గారి యొక్క వ్యక్తిగత సందర్శనలతో ప్రారంభమవుతుంది. వారానికి కలిసే ఒక చిన్న సమూహంలోకి అతన్ని ఆహ్వానించవచ్చు.

ఆరోగ్యకరమైన సంఘము సాధారణంగా అధ్యాత్మిక జీవితాన్ని కొనసాగించే చిన్న చిన్న సమూహాలను కలిగి ఉంటుంది. ఈ సమూహాలు ఇంటిలో సంఘములు, ఆదివారం పాఠశాల తరగతులు లేదా ఇతర రకాల సమూహాలు కావచ్చు. అధ్యాత్మిక జవాబుదారీతనం మరియు జీవిత మార్పు సాధారణంగా చిన్న సమూహాలలో జరుగుతాయి. ఈ ప్రయోజనాలను సాధించగల సామర్థ్యము, చిన్న సమూహాలకు శక్తి ఉన్నదని సంఘము నాయకులు నిర్ధారించుకోవాలి. సంఘములో ఉన్న నిర్మాణాలు అధ్యాత్మిక జీవితాన్ని ప్రారంభించకపోతే, తప్పక మార్పులు అవసరం.

**కనిపించే సంఘసభ్యత్వం**

సంఘానికి కట్టుబడి ఉండాలనుకునే వ్యక్తులు, సమర్పణ అంటే ఏమిటో ప్రత్యేకంగా తెలుసుకోవాలి. కొన్ని సంఘములు సభ్యత్వము లేదని పేర్కొన్నాయి, కాని ప్రతి సంఘానికి దాని ప్రజలు ఎవరో తెలుసుకోవడానికి ఒక మార్గం ఉంటుంది. సంఘమును ఏర్పాటు చేసే వ్యక్తులు ఎవరో అందరూ తెలుసుకోవాలి.

సభ్యత్వానికి ఏ తీర్మానాలు అవసరమో అందరూ తెలుసుకోవాలి. సభ్యత్వం పొందడానికి ప్రక్రియ యొక్క అవసరాలు మరియు వివరణ ముద్రించబడాలి అవి సభ్యులకు అందించబడాలి.

మారుమనస్సు పొందిన వ్యక్తి సంఘానికి కట్టుబడి ఉండడానికి సిద్ధంగా ఉండి వెంటనే సంఘానికి సహాయం చేయగలగాలి. అతనికి స్థానం లేదా నాయకత్వ బాధ్యతలు ఇవ్వాలి అని కాదు. అతడు సంఘములో భాగమని తెలుసుకోవడం అతనికి ముఖ్యం.

**క్రొత్తగా మారుమనస్సు పొందినవారి యెడల శీఘ్ర ప్రతిస్పందన**

శిష్యత్వం మారుమనస్సుతో ప్రారంభమవుతుంది. క్రొత్తగా మారుమనస్సు పొందినవారికి అనేక అత్యవసర అవసరాలు ఉంటాయి. అతడు ఇప్పుడే ప్రారంభమైన దేవునితో సంబంధాన్ని కొనసాగించడానికి, అతడు ప్రార్థన మరియు బైబిల్ ఎలా చదవాలో తెలుసుకోవాలి. అతడు తన పాత స్నేహితులను విడిచి పెడతాడు ఎందుకంటే అతనికి క్రొత్త స్నేహితులు సంఘంలో కూడా అవసరం. అనేకమైన జీవనశైలి సమస్యలలో అతనికి మార్గదర్శకత్వం, నడిపింపు అవసరం.

సంఘము క్రొత్తగా మారుమనస్సు పొందినవారికి శిష్యత్వాన్ని వెంటనే ప్రారంభించాలి. *వెంటనే అంటే* తరువాత ఆదివారం కాదు. అతడు రక్షింపబడాలని ప్రార్థించి తల ఎత్తిన వెంటనే. కనీసం మొదటి వారమైనా క్రొత్తగా నమ్మిన వారితో రోజువారీ పరిచయం కొరకు ఎవరైనా బాధ్యత తీసుకోవాలి. అతడు స్థానిక సంఘములో అనేక ఇతర క్రైస్తవులను కలవాలి. తనకు జరుగుతున్న మార్పులను చర్చించడానికి మరియు ప్రశ్నలు అడగడానికి అతనికి అవకాశాలు ఉండాలి.

మారుమనస్సు పొందినవారిని ఒక చిన్న సమూహంలో చేరమని ఆహ్వానించాలి, అక్కడ అతడు ప్రశ్నలు అడగవచ్చు మరియు ప్రోత్సాహాన్ని పొందవచ్చు. వీలైతే, అతడు హాజరయ్యే మొదటి సమావేశానికి ముందు రోజుల్లో అతడు సమూహములోని అనేకమందికి పరిచయం చేయాలి. అనేక మంది సభ్యులు అతని పరిచయాన్ని పొందడానికి మరియు సమూహానికి స్వాగతం పలకడానికి ముందుగానే అతనికి ఫోన్ కాల్ చేయవచ్చు. ఇది సమాజంలో ఉన్న అతని భావనను నిర్మించడం ప్రారంభిస్తుంది.

క్రొత్తగా నమ్మినవారు దాని తదుపరి సమావేశంలో సమూహంలో చేరాలి. పాఠాలను ఒకరి తరువాత ఒకరు కవర్ చేయాలి, తద్వారా సభ్యుడిని ఎప్పుడైనా ఆ సమూహములో చేర్చవచ్చు. ఈ విధంగా క్రొత్తగా నమ్మిన వారు సమూహము యొక్క మద్దత్తును పొందుతారు. సభ్యులు అన్ని పాఠాలు పూర్తి చేసినప్పుడు ఒక్కొక్కటిగా కోర్సు నుండి గ్రాడ్యుయేట్ చేస్తారు.

**అవసరాలపై శ్రద్ధ**

సంఘము ప్రజల ఆర్థిక అవసరాలను పట్టించుకోవాలి. సంఘము నాయకుల పరిపాలన లేకుండా ఒకరికొకరు సహాయపడటం ద్వారా చాలా అవసరాలను తీర్చాలి. చాలా మంది సభ్యులు ఇతరులకు సహాయం చేయాల్సిన బాధ్యత భావించకపోతే, వారు ఇంకా పరిణతి చెందిన సంఘమును ఏర్పాటు చేయలేదు.

సంఘములో పరిచారకులు ఉండాలి, అది అవసరాలను గమనించేలా చేస్తుంది. అపోస్తలుల కార్యములలో ఆదిమ సంఘము ఈ ప్రయోజనం కొరకు మొదటి పరిచారకులను నియమించింది.

సువార్త ప్రకటన కొరకు అవసరమయ్యే వాటిని జాగ్రత్త గుర్తించాలి. అప్పుడు సంఘము ఒకరినొకరు చూసుకునే విశ్వాస కుటుంబం అని ప్రజలు చూడగలరు.

**పాఠం 15 అసైన్‌మెంట్‌లు**

ఈ పాఠంలో వివరించిన అన్ని పనులను చేసే సంఘమును ఊహించుకోండి. ఒక వ్యక్తి సంఘాన్ని సందర్శించి, మారుమనస్సు పొంది, మరియు సంఘము యొక్క సమర్పణ కలిగిన సభ్యునిగా ఎలా మారాడో ఊహించి అతనిని గురించి వ్రాయండి. ఇవన్నీ ఎలా జరుగుతాయో దానిని వివరించండి.

# పాఠం 16

# నిజమైన శిష్యులు

## యేసును అనుసరించుట

► యేసు శిష్యుడిగా ఉండడం అంటే ఏమిటి?

కొంతమంది క్రైస్తవున్ని ఒక మంచి వ్యక్తి అని అనుకుంటారు. మరికొందరు క్రైస్తవుడిగా ఉండడం అంటే కొన్ని విషయాలను నమ్మినవాడు అని అనుకుంటారు. ఈ వ్యక్తులలో చాలామందికి, వారి నమ్మకాలు వారి జీవితంలో పెద్దగా మార్పు తీసికొనిరావు.

మరికొందరు సత్యానికి దగ్గరగా ఉంటారు. ఒక వ్యక్తి క్రైస్తవుడైనప్పుడు, మారుమనస్సు పొందిన సమయం ఉండాలి అని వారికి తెలుసు. ఒక వ్యక్తి క్షమించబడ్డాడని నమ్మిన క్షణంలో ఇది జరిగిందని వారు నమ్ముతారు. మారుమనస్సు పొందిన తరువాత వారు ఏమి చేసినా నిజమైన మారుమనస్సు పొందిన వ్యక్తికి పరలోకం యొక్క నిశ్చయత ఉందని చాలామంది నమ్ముతారు.

మారుమనస్సు వాస్తమైనదిగా ఉండాలి అనేది సత్యం. విశ్వాసానికి ప్రతిస్పందనగా క్షమాపణ కృప ద్వారా ఇవ్వబడుతుంది అనేది సత్యం. ఒక క్రైస్తవుడు దేవునికి విధేయతతో జీవిస్తున్నాడన్నది సత్యం. కానీ, అతడు యేసు శిష్యుడు అని దాని అర్థం కాదు.

విశ్వాసం ఉంచిన క్షణములో క్రైస్తవుడుగా మారుట మాత్రమే ప్రమాణంగా ఉన్నప్పుడు ఏమి జరుగుతుందో మనం చూడవచ్చు - ఇది యాంటినోమియ ఇజానికి దారితీస్తుంది, అంటే దేవుని ఆజ్ఞలు ఒక క్రైస్తవునిపై కట్టుబడి చేయవు అని దాని అర్థము. ఉచితమైన కృపకు బదులుగా, అది పాపాన్ని సమర్థించే ఊహాత్మక కృపగా మారుతుంది, ఇది చాలా ప్రమాదము.

ఊహాత్మక కృపను ప్రకటన చేసే సంఘములలో, సంఘానికి హాజరయ్యే సభ్యులు చాలా మంది ఉంటారు కాని వారు బహిరంగ పాపంతో జీవిస్తారు. వారి కాపరి మరియు ఇతర నాయకులు సమాజం కంటే మెరుగ్గా జీవిస్తారు, కానీ వారిలో కూడా పాపపు అలవాట్లు ఉండవచ్చు. మనము కృప ద్వారా రక్షింపబడినందున దేవునికి పూర్తి విధేయతతో జీవించాల్సిన అవసరం లేదని వారు అంటున్నారు. వారు యేసు చర్చకు ఇచ్చిన ఆజ్ఞను కోల్పోయారు, అది క్రీస్తు

ఆజ్ఞలలో ప్రజలను విధేయతకు తీసుకురావడం. సంఘము యొక్క ప్రత్యేక పని ఏమిటంటే పాపులను దేవుని పరిశుద్ధ ఆరాధకులుగా మార్చడం, మరియు సంఘము ఉనికిలో ఉండటానికి ఇంతకంటే మంచి కారణం మరొకటి లేదు.

దేవునికి విధేయత చూపించాల్సిన అవసరాన్ని కొనసాగించే సంఘములలో కొంతమంది వ్యక్తులు అవిధేయత లోపంలో ఉన్నారు. వారు తమ జీవితాన్ని సరైనదని నమ్ముచునే, తమ అవసరాలకు అనుగుణంగా మార్చుకొన్నారు, కాని వారికి క్రీస్తులాంటి ఆత్మ లేదు. వారు కఠినమైన మరియు క్షమించరానివారుగా జీవిస్తున్నారు. వారు వినయపూర్వకమైన మరియు కృపగల క్షమాపణ ఇతరుల యెడల చూపలేరు. వారు త్వరగా ఇతరులను తీర్పు తీర్చువారుగా ఉందురు. వారికి కొద్దిమందిపై మాత్రమే నమ్మకం ఉంటుంది. వారు తమ సొంత నీతిని ఎప్పుడూ పరీక్షించుకోరు. వారి యొద్ద ప్రతి సమస్య కొరకు ఒకే సమాధానం ఉంటుంది, మరియు వాటిని విభేదిస్తున్న వారిని వారు గౌరవించరు. తప్పిపోయినవారిని తిరిగి తెచ్చేందుకు వారికి ఎటువంటి ఉత్సాహం ఉండదు, కానీ వారి అభిప్రాయాలను సమర్థించుకోవటానికి గొప్ప ఉత్సాహం ఉంటుంది. వారు తమలో తాము సంతృప్తి చెందుదురు, మరియు వారు తమను మార్చుకోడానికి ప్రణాళిక చేయరు.

ఈ వ్యక్తులు నిజంగా యేసును తెలుసుకున్నారా మరియు ఆయనలాగా వుండాలనుకుంటున్నారా?

క్రైస్తవుడిగా ఉండడం అంటే యేసు శిష్యుడిగా ఉండడం.

శిష్యుడిగా ఉండడం అంటే ఏమిటి? క్రీస్తుకు విధేయత చూపించాలా? ఖచ్చితంగా విధేయత చూపించాలి అని అర్థం మాత్రమే కాదు. ఆయన ఇచ్చిన గొప్ప ఆజ్ఞ, సర్వలోకానికి వెళ్ళి, సువార్త ప్రకటించి, వారిని శిష్యులనుగా చేసి కీస్తు బోధకు లోబడులాగున వారికి బోధించుడి " అన్నారు యేసు ఆజ్ఞలను పాటించడం మాత్రమే శిష్యుడిగా ఉండటము అని కాదు.

యూదుల రబ్బీల శిష్యులు వారితో జీవితాన్ని పంచుకొంటారు, వారి బోధ మాత్రమే కాదు, వారి జీవనశైలిని నేర్చుకున్నారు. వారు వారి వైఖరులు మరియు ప్రాధాన్యతలను కూడా నేర్చుకున్నారు.

యేసు శిష్యులు అని చేసినప్పుడు "వచ్చి నన్ను వెంబడించండి, " అని చెప్పినడానికి సరియైన అర్థం. అతడు ఇప్పటికీ శిష్యులను సువార్త ద్వారా పిలుస్తున్నాడు.

ఒకరు శిష్యుడు ఎలా అవుతారు?

> ఇంతకు ముందు ప్రపంచాన్ని పాలించిన విగ్రహం మన ప్రపంచం మధ్యలో నుండి తొలగించి, సింహాసనాన్ని ఆక్రమించాలని యేసుక్రీస్తు పట్టుబడుతున్నాడు. ఇది విధేయత యొక్క సమూలమైన మార్పు, ఇది మార్పు లేదా కనీసం దాని యొక్క ప్రారంభం. క్రీస్తు తన సరైన స్థానాన్ని, సింహాసనమును పొందిన తర్వాత, మిగతావన్నీ మారడం ప్రారంభిస్తాయి (ప్రపంచ సువార్త కోసం లాసాన్ కమిటీ, ది విల్లోబ్యాంక్ నివేదిక).

మొదట, మీరు ఆయనను నమ్మాలి - మీరు అతనిని నమ్మకపోతే తప్ప ఆయనను అనుసరించడానికి సాధ్యము కాదు.

మీరు వెళ్లే పద్ధతిను మార్చుకోవాలి. యేసు అనుచరుడిగా ఎవరూ ప్రారంభించరు - మన స్వంత మార్గంలో వెళ్ళడం ప్రారంభిస్తాము. మీ స్వంత మార్గానికి బదులుగా యేసును అనుసరించాలని మీరు నిర్ణయించుకోవాలి. అంటే మీ స్వంత మార్గంలో ఏదో లోపం ఉందని మీరు గమనిస్తున్నారు. శిష్యత్వం పశ్చాత్తాపంతో మొదలవుతుంది - మీ పాపాలు క్షమించకుండా మీరు ఆయనను అనుసరించలేరు. మీ పాపాలను విడిచిపెట్టడానికి మీరు ఇష్టపడకపోతే, మీరు ఇప్పటికీ మీ స్వంత మార్గంలోనే ఉన్నారు.

ఆయన క్షమాపణ మరియు ఆయనతో మీకున్న సంబంధము మీ అనుభవము కావాలి. మీరు ఆయనను ఎక్కువగా తెలుసుకోవాలి ఆయన వలే మారాలి.

► ఒక విద్యార్థి, సమూహం కొరకు మత్తయి 16:21-25 చదవాలి.

ఆయన శిష్యులతో ఈ సంభాషణలో, యేసు తన మరణాన్ని గురించి వివరించాడు. యేసు మాటలకు పేతురు దిగ్భ్రాంతి చెందాడు. బాధలను, మరణాన్ని యేసుకు తగినట్లుగా పేతురు చూడలేదు. పేతురు యేసుతో వాదించడానికి ప్రయత్నించాడు. మరణమును తిరస్కరించుటకు యేసును ప్రోత్సహించాడు.

యేసు పేతురును మందలించాడు మరియు దేవుని విషయాలు తనకు అర్థం కాలేదని చెప్పాడు. యేసు తనకు శిష్యుడుగ ఉండాలనుకొన్నవాడు తనను తాను ఉపేక్షించుకొని తన సిలువ నెత్తుకొని తనను అనుసరించాలని చెప్పాడు. దీని అర్థం మరణాన్ని స్వయంగా అంగీకరించడం. ఈ మందలింపు సహజమైన మానవ ధోరణులకు స్వీయ-సంతృప్తి, స్వీయ-అతిశయం మరియు స్వీయ-రక్షణకు వ్యతిరేకంగా ఉంటుంది - నిజమైన శిష్యత్వానికి ప్రతిఘటించే విషయాలు ఇవి.

► మానవ స్వభావం సహజంగా శిష్యత్వానికి ఎందుకు వ్యతిరేకతను కలిగి ఉంటుంది?

శిష్యులు బాధలను, మరణాన్ని తమకు తగినట్లుగా చూడలేదు. అతనిని అనుసరించడం అంటే ఏమిటో వారికి ఇంకా పూర్తిగా అర్థం కాలేదు. క్షమించబడటానికి మీకు ఏమీ ఖర్చుకాదు, కాని క్రీస్తును అనుసరించడానికి మీకు ప్రతిదీ ఖర్చవుతుంది, తప్పక వెల చెల్లించాలి. అతనిని అనుసరించడం వల్ల హృదయ పరిశోధన, వినయం మరియు మార్పు తప్పక వస్తాయి.

► “ క్రీస్తును అనుసరించడానికి మీకు ప్రతిదీ ఖర్చవుతుంది" అనే సత్యమును వివరించండి.

దేవునితో నిత్యజీవము కొరకు ఒక రకమైన మరణాన్ని స్వీకరించడమే "సిలువను చేపట్టడం". ఇది స్వీయ మరణం, మీ స్వంత సార్వభౌమత్వానికి మరణించడం. ఇది బాహ్య సమర్పణ మాత్రమే కాదు, కానీ అది గుండె లోతు గుండా వెళుతుంది, ఇది అంతరంగ సమర్పణ. ఇది ఒక వినయం, ఇది ఆయన రాజ్యములోనికి ప్రవేశించడానికి అవసరమైన వినయం.

ఆ మొదటి శిష్యుల మాదిరిగానే, ఈ రోజు కూడా చాలా మందికి శిష్యుడు అంటే ఏమిటో అర్థం కాలేదు. పశ్చాత్తాపపడని వారికి సంఘములు కృపను అందిస్తాయి. అది సరైన రహదారిపై మారుమనస్సును ప్రారంభించదు లేదా రాబోయే వాటిని ఎదుర్కొనుటకు అది సిద్ధం చేయదు. ఇది నిజమైన క్రైస్తవ జీవితానికి చాలా భిన్నంగా ఉంటుంది, ఇది సరియైన రహదారి కాదు.

డైట్రిచ్ బోన్‌హోఫర్ ఒక జర్మన్ కాపరి, అతన్ని అడాల్ఫ్ హిట్లర్ సమయములో ఉరితీశారు. ఈ పంక్తులను తన "*ది కాస్ట్ ఆఫ్ డిసైపుల్షిప్" "శిష్యత్వపు వెల" అనే* పుస్తకంలో రాశారు.

> పొలములో దాచబడిన సంపద ఖరీదైన కృప; దాని కొరకు ఒక మానవుడు సంతోషంగా వెళ్లి తన వద్ద ఉన్నవన్నీ అమ్ముతాడు. వ్యాపారి తన వస్తువులన్నింటినీ అమ్మే ఖరీదైన ముత్యమును కొనుగోలు చేస్తాడు. ఇది క్రీస్తు రాజ్య పాలన, తనను ఆటంకపరిచే వాటి నిమిత్తమై ఆటంకముగా ఉన్న కంటిని తీసివేస్తాడు; ఇది యేసుక్రీస్తు పిలుపు, శిష్యుడు తన వలలను విడిచిపెట్టి అతనిని అనుసరిస్తాడు. అలాంటి కృప ఖరీదైనది ఎందుకంటే అది మనలను అనుసరించమని పిలుస్తుంది.

అతనిని అనుసరించడం అతనిలాగా మారడం. ఆయన స్వయంగా పూర్తిగా ఆయనకు అప్పగించి, స్వయానికి మరణించడం. ఇది కొన్ని చెడు పనులు చేయడం మానేయడం మాత్రమే కాదు, యేసును చేర్చుకోనందు వలన వాటిని విడిచిపెట్టడం. యేసు తన పవిత్రత, కరుణ, దయ మరియు క్షమాపణలో ఏమి చేయాలో మనము ప్రయత్నిస్తాము.

మన హృదయం వ్యతిరేకించేటప్పుడు మనం సరైనది చేయము. మన హృదయాలు ఆయన లాగా ఉండాలని మనము కోరుకుంటున్నాము. అతడు ఎవరినీ ద్వేషించలేదు. ఆయనను శత్రువులు అని ఎంచుకున్న వ్యక్తులు ఉన్నారు, కాని అతడు ఎవరికి శత్రువు కాదు. సిలువపై కూడా ఆయన క్షమించినవాడు.

అతని నిజమైన అనుచరులు ద్వేషపూరితమైన వారు కాదు. వారు తమకు చెడు చేసేవారికి మంచి చేస్తారు. వారు వారిని ఆశీర్వదిస్తారు మరియు ఎప్పుడూ శపించరు. వారు క్షమించడాన్ని పరిమితం చేయరు, అపరిమితముగా క్షమిస్తారు. వారు తమ వ్యక్తిగత హక్కులను వదులుకున్నారు మరియు బదులుగా సేవ చేస్తారు.

ఈ సొంతానికి లొంగిపోకుండా జీవించడానికి స్థలం లేదు. తన ఆత్మను కాపాడుకోవడానికి ప్రయత్నించేవాడు దాన్ని కోల్పోతాడు – దానిని త్యాగము చేసేవాడు దాన్ని రక్షించుకొంటాడు.

► శిష్యత్వానికి వారిని సిద్ధం చేసే విధంగా ప్రజలను రక్షణలోనికి ఎలా పిలుస్తాము?

## అధ్యాత్మిక నిర్మాణం

అధ్యాత్మిక పరిపక్వతకు విశ్వాసిని తీసుకువచ్చే అధ్యాత్మిక నిర్మాణం యొక్క విధానము ఉంటుంది.[11]

ఒక విశ్వాసి తన జీవితమంతా పరిపక్వం చెందడం కొనసాగించాలి, కాని అతడు చేరుకోగల పరిపక్వత స్థాయిని అధ్యాత్మిక యుక్తవయస్సు అని పిలుస్తారు. అపొస్తలుడైన పౌలు విశ్వాసులు ఇకపై పిల్లలు గా ఉండక ఒక స్థాయికి చేరుకోగలరని చెప్పారు (ఎఫెస్సి 4:14).

అధ్యాత్మిక నిర్మాణం పాక్షికంగా నేర్చుకోవడం ద్వారా సాధించబడుతుంది. అందువల్ల అపొస్తలుడైన పౌలు అపరిపక్వత యొక్క లక్షణం ఏమిటంటే వారు నవీన సిద్ధాంతానికి సిద్ధంగా లేరు (1 కొరింథీయులకు 3:1-2, హెబ్రీయులకు 5:12-14). విశ్వాసులు సిద్ధాంతంలో స్థిరపడటం పరిపక్వత యొక్క లక్షణం అని ఆయన అన్నారు. అభ్యాసం అధ్యాత్మిక నిర్మాణంలో భాగం కాబట్టి, బోధ అనేది శిష్యత్వపు పనిలో భాగం.

అధ్యాత్మిక నిర్మాణం కేవలం నేర్చుకోవడం ద్వారా మాత్రమే సాధించబడదు.

అధ్యాత్మిక పరిపక్వత క్రైస్తవ ఐక్యత, దేవుని కుమారుని గురించి జ్ఞానం కలిగి ఉండటం మరియు క్రీస్తులాగా మారడం అని అపొస్తలుడు చెప్పాడు (ఎఫెస్సి 4:13). ఈ పరిపక్వత జ్ఞానమునకు మించినది మరియు జ్ఞానం నుండి మాత్రమే రాదు.

► ఒక విద్యార్థి, సమూహం కొరకు 2 పేతురు 1:2-11 చదవాలి.

ఈ భాగం అధ్యాత్మిక అభివృద్ధి గురించి వ్రాయబడినది. ఈ భాగము యొక్క ముఖ్య అంశాలను గమనించండి.

**3 వ వచనం:** దేవుడు మనకు దైవభక్తి కలిగి ఉండటానికి అవసరమైన ప్రతిదాన్ని అనుగ్రహించాడు మరియు క్రైస్తవ లక్షణాలు కలిగి ఉండడానికి మనలను పిలిచాడు.

---

[11] "అధ్యాత్మిక నిర్మాణం అనేది ఇతరుల కొరకు యేసుక్రీస్తు ప్రతిరూపానికి అనుగుణంగా మార్చగల కృపగల ప్రక్రియ." ఎం. రాబర్ట్ ముల్హోలాండ్ జూనియర్, ఆహ్వానం నుండి ఒక జర్నీ నుండి తీసుకోబడిన నిర్వచనం. (డౌనర్స్ గ్రోవ్: ఇంటర్‌వర్సిటీ ప్రెస్), 12

**4 వ వచనం**: పాపము నుండి మనలను విడిపించే కృపను, మార్పును తెచ్చే వాగ్దానాన్ని దేవుడు ఇచ్చాడు మరియు దేవుని పరిశుద్ధ స్వభావాన్ని మనకు ఇస్తాడు.

**5-7 వ వచనాలు**: విశ్వాసాన్ని కాపాడటంతో మనం ఆగిపోకూడదు, కానీ క్రైస్తవ లక్షణాలను పెంపొందించుకుంటాము.

**8 వ వచనం**: ఈ లక్షణాలు మనకు అధ్యాత్మిక ఫలాలను కలిగిస్తాయి.

**9 వ వచనం**: ఈ లక్షణాలను అభివృద్ధి చేయని వ్యక్తి పాపం నుండి విడుదల పొందిన సంగతిలో కొనసాగడం లేదు, మరియు అతడు ఎక్కడికి వెళ్తున్నాడో చూడలేని గుడ్డివాడుగా ఉన్నాడు.

**10-11 వచనాలు**: క్రైస్తవ లక్షణాలను పెంపొందించడానికి కృషి చేయకుండా, రక్షణ నిశ్చయత కలిగి ఉన్నామని భావించకండి. అవి మిమ్మల్ని రక్షణలో స్థిరపరుస్తాయి మరియు గొప్ప విజయంతో నిత్య దేవుని రాజ్యంలోకి తీసుకువస్తాయి.

ఈ ఉపదేశంలోని రెండవ అధ్యాయం అధ్యాత్మిక అభివృద్ధిని తిరస్కరించిన వ్యక్తుల గురించి మాట్లాడుతుంది. వారు కేవలం క్రైస్తవ మతం పేరును మాత్రమే కోరుకుంటారు. వారు అధ్యాత్మికగా ముందుకు సాగడానికి నిరాకరించినందున, వారు పాపాన్ని సమర్థిస్తారు. వారి ప్రవర్తనకు మద్దతుగా వారు సరిగాని సిద్ధాంతాలలో జీవిస్తూ, వాటిని అభివృద్ధి చేస్తారు. వారి సరిగాని సిద్ధాంతం కొత్తగా మారుమనస్సు పొందిన ప్రజలను పాపం యొక్క శక్తికి తిరిగి రావడానికి అనుమతించడం ద్వారా వారు ఎన్నడూ రక్షించగలిగే కృపను అనుభవించకపోయిన దానికంటే అధ్వాన్నంగా చేస్తుంది (2 పేతురు 2:18-22).

ఈ ఉపదేశం ఒక హెచ్చరికతో ముగుస్తుంది. మనము తప్పు సిద్ధాంతం ద్వారా పాపంలోకి పడిపోయే అవకాశము ఉన్నది. దానికి బదులుగా కృపలో ఎదుగుటకు దృష్టి పెడుదాము (2 పేతురు 3:17-18).

యేసు తన గొప్ప ఆజ్ఞలో, ప్రజలను తనకు విధేయులనుగా చేయడమే శిష్యత్వము యొక్క ప్రధానమైన పని. సహజంగానే, నేర్చుకుంటున్న వ్యక్తి తాను నేర్చుకున్న సత్యాన్ని పాటించాలి; లేకపోతే, అతడు ముందుకు సాగడం కష్టం. జ్ఞానం యొక్క ఉద్దేశ్యం ఏమిటంటే, దేవుణ్ణి ఎలా సంతోషపెట్టాలో అతనికి చూపించడం మరియు అతని జీవితం యొక్క అభివృద్ధికి మార్గనిర్దేశం చేయడం. ఒక వ్యక్తి నేర్చుకోవడం కొనసాగిస్తున్నా, పాటించడం కొనసాగించకపోతే, అతడు శిష్యుడు కాదు. సంఘములలో చాలా మంది మతపరమైన జ్ఞానం ఉన్నవారు ఉన్నారు, కానీ పరిణతి చెందిన విశ్వాసి జీవితాన్ని ప్రదర్శించరు.

► ఒక విద్యార్థి, సమూహం కొరకు ఫిలిప్పీయులకు 1:9-11 చదవాలి.

ఫిలిప్పీయులకు సంఘము విశ్వాసుల యొక్క అద్భుతమైన సమూహం, మరియు పౌలు వారికి రాసిన లేఖన ఆనందకరమైన వాతావరణాన్ని కలిగి ఉంటుంది.

ఈ వచనాలలో, ఫిలిప్పీయులకు అధ్యాత్మిక వృద్ధిని పౌలు వివరించాడు. జ్ఞానం ముఖ్యమైనది, ఎందుకంటే ఇది జ్ఞానం, వివేచన, ప్రేమ మరియు ప్రవర్తనను కలిగిఉంటుంది.

పౌలు వారి ప్రేమ అభివృద్ధి చెందాలని మరియు వారి ప్రేమ సరైన వివేచనలో ప్రదర్శించబడాలని ప్రార్థించాడు, కాబట్టి వారు ఉత్తమమైన వైఖరులు మరియు ప్రవర్తనలను కోరుకొనవచ్చు. యేసు తిరిగి వచ్చినప్పుడు ఈ జీవితం దేవుని ముందు నిర్దోషమైనదిగా, వారి జీవితాలు దేవుని మహిమపరిచే అధ్యాత్మిక ఫలాలతో నిండి ఉండాలని ప్రార్థించాడు.

► మనం అధ్యయనము చేసిన దాని ఆధారంగా, యేసు శిష్యుడు అంటే ఏమిటి?

యేసు శిష్యుడు తాను నేర్చుకున్న సత్యానికి విధేయతతో జీవిస్తున్న విశ్వాసి, దేవుని చిత్తాన్ని బాగా అర్థం చేసుకోవాలని తీవ్రంగా కోరుకుంటాడు మరియు క్రైస్తవ స్వభావం మరియు ప్రవర్తనను అభివృద్ధి చేయటానికి దేవుని శక్తిపై ఆధారపడి ఉంటాడు.

► ఇప్పుడు మనము అధ్యాత్మిక నిర్మాణాన్ని అర్థం చేసుకున్నాము, ఇతరులను శిష్యులుగా తర్ఫీదు చేయగల వ్యక్తిని మీరు ఎలా వర్ణిస్తారు?

అతడు బైబిల్ యొక్క సత్యాన్ని బోధిస్తాడు. అతడు యేసు విధేయతకు ఒక ఉదాహరణ. ఇతరులను నేర్చుకోవటానికి, పాటించటానికి మరియు వారిలో దేవుని పనిని జరగాలని ఇతరులను ప్రోత్సహిస్తాడు.

### కృప యొక్క ప్రభావము

మునుపటి భాగంలో మనము 2 పేతురు 1:2-11 అధ్యయనము చేసాము. ఆ భాగములో, దేవుని కృప పాపసంబంధమైన కోరికల శక్తి నుండి మనలను విడిపిస్తుంది మరియు మనకు ఒక పరిశుద్ధ స్వభావం ఇచ్చే వాగ్దానం చేసింది. ఆ జ్ఞానం మన అధ్యాత్మిక వృద్ధికి మార్గనిర్దేశం చేస్తుంది.

కొంతమంది దేవునికి అవిధేయత లేకుండా జీవించడం అసాధ్యమని నమ్ముతారు. ఒక వ్యక్తికి పరిశుద్ధ హృదయం ఉండటం అసాధ్యమని వారు నమ్ముతారు. ఈ ఆలోచనలు శిష్యత్వంపై వారి అవగాహనను ప్రభావితం చేస్తాయి, ఇలాంటి వారు సరియైన శిష్యులుగా ఉండలేరు.

శిష్యత్వం అంటే క్రీస్తు ఆజ్ఞలను నేర్చుకోవడం మరియు పాటించడం. పూర్తి విధేయత సాధ్యమని మనము నమ్మకపోతే, అధ్యాత్మిక పరిస్థితిని అంచనా వేయడానికి వేరే మార్గం కనుగొంటాము.

నెరవేర్చే కృప లేకుండా ఎవరూ దేవుని ఆజ్ఞలను నెరవేర్చలేరని జాన్ వెస్లీ నమ్మాడు, కాని కృపను ప్రారంభించడం ప్రతి వ్యక్తికి అందించబడుతుందని అతడు నమ్మాడు. ప్రతి పాపి తన స్వభావం ద్వారా కాకుండా, నెరవేర్చే కృప ద్వారా, సువార్త ప్రతిపాదనకు ప్రతిస్పందించే సామర్థ్యం ఉందని వెస్లీ నమ్మాడు. ప్రతి క్రైస్తవునికి, దేవునికి పూర్తి విధేయతతో జీవించడానికి కృప లభిస్తుందని కూడా అతడు నమ్మాడు.

వెస్లియన్ వేదాంతశాస్త్రం నుండి "వాగ్దానము సూత్రము" అని పిలువబడే ఒక వ్యాఖ్యాన (హెర్మెనిటికల్) సూత్రం నుండి వచ్చింది. దేవుడు యే అదేశాలనైతే ఇస్తాడో వాటిని నెరవేర్చుటకు శక్తిని కూడా ఇస్తాడు అని వేస్లియన్ సభ్యులు నమ్ముదురు. దీనర్థం గ్రంథంలోని ప్రతి ఆజ్ఞను కృప యొక్క వాగ్దానంగా చూడవచ్చు.

### వాగ్దానము సూత్రము

ఈ సూత్రం గురించి వెస్లీ యొక్క వివరణ క్రింది పేరాలో చూద్దాము.[12]

> ఒక సాధారణ అభ్యంతరం ఏమిటంటే, దేవుని వాక్యంలో క్రైస్తవ పరిపూర్ణతను గూర్చి వాగ్దానం లేదు. అయితే మనమందరం మన దేవుడైన యెహోవాను మన హృదయంతో ప్రేమిస్తామనే స్పష్టమైన వాగ్దానం ఉంటుంది. “నీవు బ్రదుకుటకై నీ పూర్ణ హృదయముతోను నీ పూర్ణాత్మ తోను, నీ దేవుడైన యెహోవాను ప్రేమించునట్లు నీ దేవుడైన యెహోవా తనకు లోబడుటకు నీ హృదయమునకును నీ సంతతివారి హృదయమునకును సున్నతి చేయును” (ద్వితీ 30:6). మీ దేవుడైన ప్రభువును మీ పూర్ణహృదయముతో, పూర్ణాత్మతో, పూర్ణమనస్సుతో ప్రేమింపవలెనను అనే ఆజ్ఞను మత్తయి 22:37 లో చూడవచ్చును. **అది సాధ్యం కాకపోతే, యేసు మనకు సూచనలు ఇచ్చేవాడు కాదు. ఫలితంగా, ఈ ఆజ్ఞను పాటించడం ద్వారా క్రైస్తవులు మన పూర్ణహృదయంతో దేవుణ్ణి ప్రేమించగలరని దేవుడు వాగ్దానం చేస్తాడు.**
>
> మరియు మొత్తం సువార్త యుగంలో పాలించే ఆ అపరిమిత వాగ్దానం, “నేను వారి మనస్సులలో నా ఆజ్ఞలను ఉంచుదును, మరియు వాటిని వారి హృదయాల్లో వ్రాస్తాను” **అన్ని ఆజ్ఞలు వాగ్దానాలుగా మార్చబడును**; "క్రీస్తుయేసునకు ఉన్న ఈ మనస్సు మీలో ఉండనివ్వండి." **ఈ ఆజ్ఞ వాగ్దానముతో సమానం, మరియు ఆయన**

---

[12] Adapted from John Wesley, “Christian Perfection, ” from *A Timeless Faith: John Wesley for the 21st Century*. Edited by Stephen Gibson. (Nappanee: Evangel, 2006).

**మనలో ఏమి కోరుకుంటున్నారో ఆయన మనలో పని చేస్తాడని ఆశించటానికి కారణం ఇస్తుంది.**

పరిశుద్ధుడైన పేతురుకు ఇచ్చిన దేవుని ఆజ్ఞ, "మిమ్మును పిలిచిన వాడు పరిశుద్ధుడైయున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తనయందు మీ సంభాషణ యందు పరిశుద్ధులైయుండుడి" **దీనికి అర్థము మనం ఇష్టమైతే మనం పరిశుద్ధంగా ఉంటాము అనే వాగ్దానమును సూచిస్తుంది**. దేవుడు వైపు నుంచి ఏ లోపము ఉండదు. పరిశుద్ధతకై ఆయన మనలను పిలిచి ఉండగా ఆయన నిస్సందేహంగా దానిని జరిగించుటకు సమర్థుడు మనలో పరిశుద్ధతను అనుగ్రహించువాడు. ఆయన తన నిస్సహాయ ప్రజలను అపహాస్యం చేయలేడు, ఆయన ఇవ్వదలచుకోనిన వాటిని స్వీకరించమని ఎప్పుడూ చెప్పాడు. ఆయన మనలను పరిశుద్ధంగా ఉండుటకు పిలుస్తారనేది కాదనలేని సత్యం; అందువల్ల, మనం పరలోక పిలుపుకు అవిధేయత చూపకపోతే ఆయన ఆ పరిశుద్ధతను తప్పక ఇస్తాడు.

"మనము శరీరంలో ఉండగానే పాపం నుండి మనలను రక్షించును అనేది వాగ్దానం?" నిస్సందేహంగా ఆయన రక్షిస్తాడు. **దేవుని ప్రతి ఆజ్ఞ లో వాగ్దానము ఊహాజనితం కాదు**, "నీవు నీ దేవుడైన యెహోవాను పూర్ణ హృదయముతో ప్రేమింపవలెను; నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణవివేకముతోను ప్రేమించవలెను" (మత్తయి 22:37). అనేది కూడా వాగ్దానమే.

దేవుని స్వభావం గురించి మన దృక్పథం ఆధారంగా దేవుని కృప గురించి మనం ఆశించాలి. దేవుడు ఆజ్ఞాపించినవి నిజాయితిగా ఉంటాయి మరియు వేరే మార్గం ద్వారా నెరవేర్చలేము కాబట్టి, దేవుడు ఆజ్ఞాపించినది చేయుటకు శక్తిని ఇస్తుందని మనము ఆశిస్తున్నాము.

మనము అన్ని లేఖనములను తీవ్రంగా పరిగణించవచ్చు. బైబిల్ వాక్యముల యొక్క సాధారణ అర్థాన్ని మనం ఎప్పుడూ వక్రీకరించకూడదు. వాగ్దాన సూత్రం దేవునికి గౌరవం ఇస్తుంది, ఎందుకంటే దేవుడు తన పరిశుద్ధతను విశ్వాసిలో పనిచేయడానికి దేవునికి శక్తి మరియు సుముఖత ఉందని అది తెలియజేస్తుంది. బైబిల్ గ్రంథం యొక్క హెచ్చరికలు, వాగ్దానాలు మరియు ప్రార్థనలను విస్మరించకూడదు. మంచి వేదాంతశాస్త్రం గ్రంథాన్ని ఉపయోగించే విధానం ద్వారా ఉత్తమంగా అది నిరూపించబడింది.

## పరిశుద్ధంగా జీవించడం సాధ్యమేనా?

> ఆయన ఔదార్యం ఆయన న్యాయానికి సమానం అయితే, ఆయన కృప యొక్క వాగ్దానాలు అతని న్యాయం యొక్క అవసరాలకు ఎంతగానో సరిపోగలవు. స్వీకరించినంత ఎక్కువ ఇవ్వడంలో ఆయన ఆనందిస్తే, ఆయన వాగ్దానాలు ఆయన అవసరాల భాషతో సమానంగా ఉండాలి (చార్లెస్ ఫిన్నీ, సిస్టమాటిక్ థియాలజీ).

> ఆత్మ శరీరంలో ఉన్నప్పుడు సర్వశక్తిమంతుడు దానిని ఎందుకు పవిత్రం చేయలేడు? మీరు ఈ ఇంట్లో (వాస్తవ భౌతిక భవనంలో వలె) అలాగే బయట బహిరంగ ప్రదేశంలో (చెట్టు కింద లేదా నడకలో వలె) ఉన్నప్పుడు ఆయన మిమ్మల్ని పవిత్రం చేయలేదా? ఇటుక లేదా రాతి గోడలు అతన్ని నిరోధించగలవా? (స్పష్టంగా కాదు) శరీరం మరియు రక్తం యొక్క ఈ గోడలు (మనం సజీవంగా ఉన్నప్పుడు మన శరీరంలో ఉన్నట్లుగా) మిమ్మల్ని పూర్తిగా పవిత్రం చేయకుండా ఒక్క క్షణం కూడా అతన్ని నిరోధించలేవు. శరీరంలోని అన్ని పాపాల నుండి (శరీరంలో అంటే మనం మన జీవితాన్ని గడుపుతున్నప్పుడు) ఆయన మిమ్మల్ని శరీరం నుండి సులభంగా రక్షించగలడు. "కానీ ఆయన మనము శరీరం లో ఉన్నప్పుడు పాపం నుండి మనలను రక్షంచగల వాగ్దానం ఉందా?" నిస్సందేహంగా ఉంటుంది. దేవుని ప్రతి ఆజ్ఞలో ఒక వాగ్దానముగా సూచించబడింది, "నీ దేవుడైన యెహోవాను నీ పూర్ణ హృదయంతో, నీ పూర్ణ ఆత్మతో, నీ పూర్ణ మనస్సుతో ప్రేమించాలి" (మత్తయి 22:37). దీనికి మరియు ప్రతి ఇతర ఆజ్ఞ జతచేయబడినది, చనిపోయినవారికి కాదు, జీవించి ఉన్నవారికి ఈ వాగ్దానము ఉన్నది. మన జీవితంలోని అన్ని రోజులు "ఆయన ముందు పవిత్రతతో నడవాలి" (లూకా 1:73-75) అని పైన చెప్పిన మాటలలో వ్యక్తీకరించబడింది.[13]

చాలా మంది క్రైస్తవులుగా చాలా సంవత్సరాల అనుభవము చెప్పుకుంటారు కాని శోధనలపై విజయం సాధించరు. వారు జ్ఞానంలో మరియు పరిచర్య నైపుణ్యాలలో పెరుగుతారు కాని అది చాలా ముఖ్యమైన విషయం కాదు.

విశ్వాసికి దేవుని ప్రమాణం ఏమిటంటే, పాపానికి వ్యతిరేకంగా విజయం మరియు పరిశుద్ధ హృదయం ఉందని బైబిల్ స్పష్టంగా బోధిస్తుంది (తీతు 2:11-12, అపో 15:9, 1 యోహాను 3:2-10, 1 యోహాను 5:1-4). ఒక విశ్వాసి తాను దేవుడు అతడు దేవుడు తననుంచి ఏమి కోరుకుంటున్నాడో చేయలేకపోతున్నాడు అని గ్రహించినట్లయితే, అతడు వెంటనే మరియు దేవుని ఆత్మ యొక్క పరివర్తన మరియు సాధికారిక పని కొరకు తీవ్రంగా ప్రయత్నించాలి.

---

[13] Adapted from John Wesley, "Christian Perfection, " from *A Timeless Faith: John Wesley for the 21st Century.* Edited by Stephen Gibson. (Nappanee: Evangel, 2006).

శిష్యత్వ పరిచర్యలో ఉన్న వ్యక్తి ప్రాధాన్యతలను స్పష్టంగా గ్రహించాలి. పాపంపై విజయం మొదటి ప్రాధాన్యత. ఒక వ్యక్తి పాపంలో పడిపోతుంటే, నిజమైన శిష్యుడు అతన్ని పశ్చాత్తాపం మరియు విజయము వైపునకు నడిపించాలి.

## పాఠం 16 అసైన్‌మెంట్‌లు

క్రింది ప్రతి ప్రశ్న గురించి కొన్ని పేరాలు వ్రాయండి:

- యేసు శిష్యుడు కావాలనుకుంటే ఒక వ్యక్తి ఏమి ఆశించాలి?
- అధ్యాత్మిక ఎదుగుదల గురించి పేతురు చెప్పిన ముఖ్యమైన సత్యాన్ని మీరు ఎలా వివరిస్తారు?
- "వాగ్దాన సూత్రము" అంటే ఏమిటి?

జవాబులన్ని సుమారు 2 పేజీలలో ఉండాలి.

# పాఠం 17

# అధ్యాత్మిక పరిపక్వత వైపు

## సంఘము యొక్క బోధనా పరిచర్య

మారుమనస్సు వద్ద పరివర్తన జరుగుతుంది. మారుమనస్సు క్రొత్త కోరికలు మరియు క్రొత్త ప్రాధాన్యతలను కలిగి ఉంటుంది - మార్పు చాలా గొప్పది, బైబిల్ అతన్ని "క్రొత్త సృష్టి" గా అభివర్ణిస్తుంది (2 కొరింథీయులకు 5:17).

కానీ, కొన్ని విషయాలు నేర్చుకొనుటకు సమయం పడుతుంది. మారుమనస్సు తన జీవితంలోని అన్ని భాగాలకు క్రైస్తవ సూత్రాలను ఎలా అన్వయించుకోవాలో వెంటనే నేర్చుకోలేదు. ముందు అతడు సూత్రాలను నేర్చుకోవాలి, తరువాత వాటిని తన మార్గాలకు అన్వయించుకొంటాడు.

ఇందులో వ్యక్తిగత అధ్యాత్మిక పరిపక్వత యొక్క ప్రక్రియ కూడా ఉంటుంది. క్రొత్తగా మారుమనస్సు పొందినవ్యక్తి "క్రీస్తులో శిశువే."

► ఒక విద్యార్థి, సమూహం కొరకు 1 కొరింథీయులకు 3:1-2 చదవాలి. ఈ వచనాల ప్రకారం, క్రొత్తగా మారుమనస్సు పొందిన వ్యక్తి యొక్క విలక్షణత ఏమిటి?

► ఒక విద్యార్థి, సమూహం కొరకు హెబ్రీయులకు 5:13-14 చదవాలి. ఈ వచనాలలో పాలు అంటే ఏమిటి ? మాంసము అంటే ఏమిటి? అధ్యాత్మిక పరిపక్వత యొక్క లక్షణం ఏమిటి?

ప్రారంభ ఈ కోర్సులో, యేసు సంఘము ఇచ్చిన గొప్ప ఆజ్ఞను చూశాము. దాన్ని మళ్ళీ చూద్దాం.

► ఒక విద్యార్థి, సమూహం కొరకు మత్తయి 28:18-20 చదవాలి. ఈ భాగములో, సువార్త ప్రచారానికి మించి యేసు ఏ బాధ్యత ఇచ్చాడు?

గొప్ప ఆజ్ఞ ఇచ్చే ముందు, పరలోకమందును మరియు భూమిమీదను నాకు సర్వాధికారము ఇవ్వబడినది అని యేసు చెప్పాడు. ఈ బాధ్యతను సంఘమునకు ఇచ్చినందున ప్రజలను తన అధికారంనకు విధేయత చూపుటకు నడిపించాలి.

సువార్త ప్రకటించడము మాత్రమే కాదు, తాను ఆజ్ఞాపించినవ దానిని వారికి బోధించమని శిష్యులకు చెప్పారు. సువార్త అనేది పని యొక్క మొదటి భాగం మాత్రమే. యేసు ఆజ్ఞలన్నింటికీ కట్టుబడి ఉండాలని బోధించడం శిష్యత్వ ప్రక్రియ. శిష్యత్వంలో విఫలం కావడం సువార్త ప్రకటనలో విఫలమైనంత తీవ్రమైనది.

సంఘము యొక్క బోధనా పరిచర్య మారుమనస్సు పొందినవారిని అధ్యాత్మిక పరిపక్వతలోనికి తీసుకొని వచ్చేది.

విశ్వాసులను పెంపొందించుకునే ఉద్దేశ్యంతో దేవుడు తన ప్రజలకు ప్రత్యేకమైన పరిచర్యను అప్పగించాడు, తద్వారా వారు పసిపిల్లలుగా ఉండరని ఎఫెస్సి లేఖనలో మనకు చెప్పబడింది (ఎఫెసీయులకు 4:11-14). ఈ బోధన ఫలితము ద్వారా వారు అధ్యాత్మిక యుక్తవయస్సు చేరుకున్న ఫలితంగా సిద్ధాంత స్థిరత్వం కలిగి ఉందురు.

ఒక కాపరి శిష్యులను తయారు చేయుట ముఖ్య బాధ్యతగా వహిస్తాడు. పౌలు తిమోతితో ఇలా అన్నాడు, "చదువుటయందును, హెచ్చరించుటయందును, బోధించుటయందును జాగ్రత్తగా ఉండుము" (1 తిమోతి 4:13). అతడు ప్రధానంగా తిమోతి వ్యక్తిగత అధ్యయనము గురించి ప్రస్తావించలేదు; అతడు పరిచర్య గురించి మాట్లాడుతున్నాడు. తిమోతి పరిచర్య ఏమిటంటే, గ్రంథాన్ని చదవడం మరియు వివరించడం, అధ్యాత్మిక పద్ధతిని చూపడం మరియు క్రైస్తవ సిద్ధాంతాన్ని బోధించడం. బోధించడం కాపరి యొక్క అర్హతలలో ఒకటి (1 తిమోతి 3:2).

నేర్చుకొనుట అధ్యాత్మిక నిర్మాణంలో భాగం కాబట్టి, బోధ అనేది శిష్యత్వపు పనిలో భాగం. సంఘములో ఉపాధ్యాయులు ముఖ్యమైనవారు, మరియు ఉపాధ్యాయులు అభివృద్ధి చెందడానికి సంఘము ఎల్లప్పుడూ కృషి చేయాలి.

" నీవు అనేక సాక్షులయెదుట నావలన వినిన సంగతులను ఇతరులకును బోధించుటకు సామర్థ్యముగల నమ్మకమైన మనుష్యులకు అప్పగింపుము" (2 తిమోతి 2:2). అనుభవజ్ఞుడైన సువార్తికుడు మరియు కాపరి నుండి యవ్వన పరిచారకుని వరకు ఈ సూచనను పౌలు తిమోతికి ఇచ్చాడు. బోధించడం ద్వారా మాత్రమే విశ్వాసం కొనసాగుతుందని పౌలు నమ్మలేదు. వ్యక్తులు ప్రత్యేక ప్రయత్నంతో శిక్షణ పొందాలి మరియు ఇతరులకు శిక్షణ ఇవ్వడానికి సిద్ధంగా ఉండాలి.

> యేసు ప్రణాళిక యొక్క ప్రారంభ లక్ష్యం ఏమిటంటే, ఆయన తండ్రి వద్దకు తిరిగి వెళ్ళిన తర్వాత తన జీవితానికి సాక్ష్యమిచ్చే మరియు తన పనిని కొనసాగించగల పురుషులను శిష్యులనుగా చేర్చుకోవడం (రాబర్ట్ కోల్మన్, ది మాస్టర్స్ ప్లాన్).

సమాజమంతటికీ బోధించడం ద్వారా అలాంటి శిక్షణ సాధించకపోతే, ఈ "నమ్మకమైన పురుషులు" వ్యక్తిగతంగా లేదా చిన్న సమూహాలలో శిక్షణ పొందవలసి ఉంటుంది.

బోధించడానికి చాలా బోధ ఉంటుంది. ఏ కాపరికి ఇవన్నీ చేయడానికి సమయం ఉంటుంది, ప్రత్యేకించి అందరూ ఒకే సమయంలో ఒకే బోధకు సిద్ధంగా ఉండరు కాబట్టి? కానీ ఎఫెసీయులకు 4:11, "అతడు ఒక కాపరిని ఇచ్చాడు" (అంటే ఒక వ్యక్తి మాత్రమే మరియు ఒక పాత్ర మాత్రమే) అని చెప్పలేదు. బదులుగా, వివిధ పాత్రలు మరియు వాటిని పూరించడానికి చాలా మంది ఉన్నారు. దేవుడు ఉపాధ్యాయులను అనుగ్రహించాడు, వారికి బోధనా సామర్థ్యాన్ని ఇస్తాడు మరియు సంఘము ద్వారా బోధనా పరిచర్య కొరకు వారిని సిద్ధం చేస్తాడు.

## క్రైస్తవ సమాజము మరియు అధ్యాత్మిక జవాబుదారీతనం

నిజమైన శిష్యత్వం అంటే సమాచారము బోధించుట కంటే ఎక్కువైనది; ఇది విలువలు, ప్రాధాన్యతలు, వైఖరులు మరియు జీవనశైలిని రూపుదిద్దడము ఇందులో భాగము. ఈ ప్రక్రియ అధ్యాత్మిక జవాబుదారీతనం ఉన్న క్రైస్తవ సమాజంలో మాత్రమే జరుగుతుంది.

ఆదాము ఒంటరిగా ఉండకూడదని దేవుని మాటతో మొదలుపెట్టి, ప్రజలు సమాజంలో జీవించాలని దేవుడు ఉద్దేశించినట్లు మనం గ్రంథం అంతటా చూశాము (ఆదికాండము 2:18).

సమాజంలోని కొన్ని ప్రయోజనాలు ప్రసంగి 4:9-10లో వివరించబడ్డాయి.

> ఇద్దరి కష్టముచేత ఉభయులకు మంచిఫలముకలుగును గనుక ఒంటిగాడైయుండుటకంటె ఇద్దరు కూడి యుండుట మేలు. వారు పడిపోయినను ఒకడు తనతోడివానిని లేవనెత్తును; అయితే ఒంటరిగాడు పడిపోయినయెడల వానికి శ్రమయే కలుగును, వాని లేవనెత్తువాడు లేక పోవును.

ఇశ్రాయేలీయులు యాజక రాజ్యముగాను పరిశుద్ధమైన జనముగా ఉండాలని (నిర్గమకాండము 19:6). దేవుడు మోషేకు చెప్పాడు. వారసత్వాన్ని కుటుంబాల ద్వారా ఇవ్వవలసి ఉంటుంది, దీనిని "గొప్ప ఆజ్ఞ" అని పిలుస్తారు (ద్వితీయోపదేశకాండము 6:4-9).

పరిశుద్ధాత్మ క్రొత్త నిబంధన రచయితలను సంఘానికి సూచించడానికి క్రొత్త నిబంధనలోని పదాలను ఉపయోగించమని ప్రేరేపించాడు (1 పేతురు 2:9).

దేవుడు ఎల్లప్పుడూ తనతో సంబంధం ఉన్న వ్యక్తులు, ఒకరితో ఒకరు సంబంధం కలిగి ఉండాలని కోరుకొంటున్నాడు. దేవునితో మనకున్న సంబంధం మనల్ని విశ్వాస సమాజంగా ఏర్పరుస్తుంది. దేవునితో మన సంబంధం సమర్పణకు పిలుపునిచ్చినట్లే, దేవుని ప్రజలతో మన సంబంధం సమర్పణ కొరకు పిలుస్తుంది. ఒక వ్యక్తి దేవుని ప్రజలతో సంబంధం కలిగి ఉండకుండా, తాను దేవునితో సరైన సంబంధంలో ఉండగలనని అనుకోవడం తప్పుది.

సంఘము సభ్యుల మధ్య సంబంధాన్ని వివరించడానికి పౌలు శరీరము అనే రూపకాన్ని ఉపయోగించాడు (1 కొరింథీయులకు 12). శరీరం నుండి స్వతంత్రంగా ఉండటానికి ప్రయత్నిస్తే ఏ సభ్యుడు సరిగా పనిచేయలేరు. సభ్యులు సహకరించాలి మరియు ఒకరినొకరు చూసుకోవాలి, లేదా శరీరం సరియైన రీతిగా పని చేయదు. ఒక సభ్యుడికి హాని జరిగితే, అందరు బాధపడతారు. ఒక సభ్యుడి క్రియలు మొత్తం శరీరాన్ని ప్రభావితం చేస్తాయి. అక్రమ సంబంధంలో మానవుని యొక్క పరిస్థితిని పరిష్కరించి నప్పుడు పౌలు ఈ విషయం గురించి మాట్లాడాడు, అయినప్పటికీ పౌలు రొట్టె

యొక్క రూపకాన్ని ఉపయోగించాడు. " పులిసిన పిండి కొంచెమైనను ముద్దంతయు పులియజేయునని మీరెరుగరా?" (1 కొరింథీయులకు 5:6). మనల్ని మనం క్రైస్తవ సమాజంలో కీలక భాగాలుగా ఎంచుకోవాలి.

సమాజ భావన లేకుండా క్రొత్త నిబంధన ఆజ్ఞలను పాటించలేము. దేవుని ఆజ్ఞలను నెరవేర్చడానికి, క్రైస్తవులు ఒకరికొకరు సమర్పణతో జీవించాలి. క్రైస్తవ సమాజం అధ్యాత్మిక జవాబుదారీతనానికి దారితీస్తుందని దీని అర్థం.

క్రైస్తవ సమాజం అధ్యాత్మిక జవాబుదారీతనంతో అనుసంధానించబడిన అనేక ప్రదేశాలను మనం బైబిల్లో కనుగొన్నాము.

> మీపైని నాయకులుగా ఉన్నవారు లెక్క ఒప్పచెప్పవలసినవారివలె మీ ఆత్మలను కాయుచున్నారు; వారు దుఃఖముతో ఆ పని చేసిన యెడల మీకు నిష్ప్రయోజనము గనుక దుఃఖముతో కాక, ఆనందముతో చేయునట్లు వారి మాట విని, వారికి లోబడియుండుడి (హెబ్రీయులకు 13:17).

ఈ వచనం విశ్వాసులకు, అధ్యాత్మిక అధికారం ఉన్నవారికి లోబడమని చెబుతుంది. ఈ ఆజ్ఞ అధ్యాత్మిక నాయకులకు గొప్ప బాధ్యత ఇస్తుంది. వారి బాధ్యత కేవలం అధికారం ద్వారా నడిపించడమే కాదు, వారి సంరక్షణలో ఉన్న ఆత్మలను జాగ్రత్తగా చూడటం. అలా చేయడానికి, వారు వ్యక్తిగత అధ్యాత్మిక పద్ధతిని ఇవ్వడానికి వారు ప్రజలతో బాగా పరిచయం కలిగి ఉండాలి మరియు అలాంటి పద్ధతిని సాధ్యం చేసే వారి ప్రజలతో వారు సరియైన సంబంధాన్ని కలిగి ఉండాలి.

క్రైస్తవ సమాజం మరియు అధ్యాత్మిక జవాబుదారీతనం కూడా ఈ భాగంలో వివరించబడ్డాయి:

► ఒక విద్యార్థి, సమూహం కొరకు హెబ్రీయులకు 10:24-26 చదవాలి. ఈ భాగములో ఏమి ఆదేశించబడింది?

ఇతర క్రైస్తవుల అవసరాలను తెలుసుకోవాలని మరియు సరైనది చేయమని వారిని ప్రోత్సహించమని ఇక్కడ మనకు ఆజ్ఞాపించబడింది.

► ఈ బాధ్యతను నెరవేర్చడానికి విశ్వాసుల మధ్య అవసరమైన సంబంధాన్ని వివరించండి.

ఇతరులతో సరైన సంబంధం లేకపోతే మన ప్రోత్సాహం ప్రభావవంతం కాదు. మనం వారిని బాగా తెలుసుకోవాలి మరియు ప్రేమ మరియు శ్రద్ధ చూపించాలి. లేకపోతే, వారు వ్యక్త సలహాలతో మనస్తాపం చెందుతారు.

> సహోదరులారా, జీవముగల దేవుని విడిచిపోవునట్టి విశ్వాసములేని దుష్టహృదయము మీలో ఎవనియందైనను ఒకవేళ ఉండునేమో అని జాగ్రత్తగా చూచుకొనుడి. నేడు మీరాయన శబ్దమును వినినయెడల, కోపము పుట్టించి నప్పటివలె మీ హృదయములను కఠినపరచుకొనకుడని ఆయన చెప్పెను గనుక, పాపమువలన కలుగు భ్రమచేత మీలో ఎవడును కఠినపరచబడకుండునట్లు—నేడు అనబడు

సమయముండగానే, ప్రతిదినమును ఒకనికొకడు బుద్ధిచెప్పుకొనుడి (హెబ్రీయులకు 3:12-15).

మనము ఒకరినొకరు జవాబుదారీగా ఉండుటకు పిలువబడ్డాము. "ఈ చెప్పుకొనుడి" ఆరాధన సేవ కోసం ఆదివారం సమావేశమయ్యే విశ్వాసులలో సాధ్యమయ్యే దానికంటే ఎక్కువగా ఉండాలి. ఎందుకంటే "ప్రతిరోజు" "చెప్పుకొనుడి" అని మనకు ఆజ్ఞాపించబడింది. దీనికి వ్యక్తిగత లేదా చిన్న సమూహము ప్రాతిపదికన సహవాసము అవసరం. ఈ రకమైన సహవాసము కేవలం కలిసి తినడం లేదా సందర్శించడం కాదు, కానీ అధ్యాత్మిక ప్రయోజనం ఉంటుంది. ఈ ప్రయోజనం నెరవేర్చడానికి, సంభాషణలతో మరియు చిన్న సమూహము సమావేశాలను ఉద్దేశపూర్వకంగా ప్రణాళిక చేయాలి.

మనం ఒకరికొకరు ప్రయోజనం పొందే విధానం సామెతలు 27:17 లో వివరించబడింది:

ఇనుము చేత ఇనుము పదునగును, అట్లు ఒకడు తన చెలికానికి వివేకము పుట్టించును.

ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం మరియు ప్రోత్సాహంతో ప్రయోజనం పొందడానికి ముందు ఒక వ్యక్తి మరొకరి కంటే గొప్పగా ఉండవలసిన అవసరం లేదు. నిజానికి, వినయంగా ఇచ్చిన ఆధ్యాత్మిక దిశను అంగీకరించే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

మీ పాపములను ఒకనితోనొకడు ఒప్పుకొనుడి; మీరు స్వస్థతపొందునట్లు ఒకనికొరకు ఒకడు ప్రార్థనచేయుడి. నీతిమంతుని విజ్ఞాపన మనఃపూర్వకమైనదై బహు బలముగలదై యుండును (యాకోబు 5:16).

వ్యక్తిగత తప్పులను అంగీకరించడం సాధారణంగా పెద్ద సమూహాలలో జరగదు; అందువల్ల, ఈ ఆదేశం సంఘము సేవలలో సులభంగా అమలు చేయబడదు. ఆదేశానికి కారణాన్ని సందర్భం చూపిస్తుంది: తప్పు చేసిన వారిని పునరుద్ధరించవచ్చు.

ఒకని భారముల నొకడు భరించి, యీలాగు క్రీస్తు నియమమును పూర్తిగా నెరవేర్చుడి (గలతీయులకు 6:2).

తరచుగా ఒక క్రైస్తవుడు తాను ఏమి అనుభవిస్తున్నాడో ఎవరూ పట్టించుకోరని భావిస్తాడు. తోటి క్రైస్తవులు అతడు బాధపడుతున్నదానిని నిజంగా అర్థం చేసుకోగలిగితే పట్టించుకుంటారు, కానీ సాధారణంగా వారు అతనిని దగ్గరగా తెలియనందున అతడు ఏంతో బాధపడుతున్నాడో అర్థం చేసుకోలేరు. మరొకరి భారాలను మనము ఎలా భరించగలం, ఆ భారాలు ఏమిటో మనకు నిజంగా తెలియకపోతే?

సంఘ ప్రారంభ రోజుల్లో, విశ్వాసుల మధ్య సన్నిహిత సంబంధం ఆదర్శంగా ఉండేది.

వారేకమనస్కులై ప్రతిదినము దేవాలయములో తప్పక కూడుకొనుచు ఇంటింట రొట్టె విరుచుచు, దేవుని స్తుతించుచు, ప్రజలందరివలన దయపొందినవారై. (అపొస్తలుల కార్యములు 2:46).

జాన్ వెస్లీ మాట్లాడుతూ, ఒంటరిగా క్రైస్తవుడిగా ఉండటం లాంటిది ఏదీ లేదులేదని అన్నారు.

► వెస్లీ తన ప్రకటన ద్వారా ఏమి అర్థం చేసుకున్నాడు?

ఆరోగ్యకరమైన క్రైస్తవ సమాజంలో అధ్యాత్మిక జవాబుదారీతనం ఏర్పడుతుంది.

అధ్యాత్మిక జవాబుదారీతనం కలిగి ఉండటం అంటే, మన అధ్యాత్మిక స్థితిని, అధ్యాత్మిక విభాగాలలో మన విజయం లేదా వైఫల్యాన్ని మరియు అభివృద్ధికి మన తీర్మానాలును నివేదించే వ్యక్తి లేదా సమూహంతో సంబంధాన్ని ఏర్పరచుకోవడం.

అధ్యాత్మిక జవాబుదారీతనం లేకుండా మనము గ్రంథంలోని అన్ని ఆజ్ఞలను నెరవేర్చలేము, మరియు దేవుడు మనకు కృప ఇవ్వడానికి రూపొందించిన మార్గాలను విస్మరిస్తాము.

## అధ్యాత్మిక పరిపక్వత యొక్క లక్షణాలు

అధ్యాత్మికంగా పరిణతి చెందడం అంటే ఏమిటి? పరిణతి చెందిన క్రైస్తవుడిని మీరు ఎలా వర్ణిస్తారు?

పరిపక్వతకు సమయం పడుతుంది కాబట్టి, ఇది వయస్సుతో వస్తుంది (తీతు 2:1-5). సహజంగానే, కొంతమంది అధ్యాత్మికగా పరిపక్వం చెందకుండా వృద్ధాప్యం పొందుతారు మరియు మరి కొందరు అసాధారణ పరిపక్వతను ప్రదర్శించే యువకులు కూడా ఉన్నారు.

పరిపక్వత యొక్క చాలా లక్షణాలు ఒక ఖచ్చితమైన సమయంలో పూర్తిగా సాధించబడవు, కానీ క్రమంగా పరిపక్వతను పొందగలము. అధ్యాత్మిక అనుభవం లేదా జీవితంలో ఒక అనుభవం కారణంగా కొన్ని సమయాల్లో అవి అకస్మాత్తుగా వృద్ధిచెందుతాయి. ఒక వ్యక్తి తన జీవితమంతా అభివృద్ధి చెందడం కొనసాగించినప్పటికీ, అతడు చేరుకోగల స్థాయి ఒకటి ఉంటుంది, దానిని అధ్యాత్మిక పరిపక్వత అని పిలుస్తారు.

అధ్యాత్మిక పరిపక్వత యొక్క లక్షణాలు అనేక లేఖనాలలో వివరించబడ్డాయి.

► సమూహానికి వివిధ విద్యార్థులు ఈ భాగాలను చదవాలి: ఎఫెసీయులకు 4:11-14, హెబ్రీయులకు 5:12-6:1, 1 కొరింథీయులకు 3:1-2, మరియు 1 యోహాను 2:12-14.

అధ్యాత్మిక పరిపక్వతకు చిహ్నాలుగా ఉన్న లక్షణాల క్రింది జాబితాలో ఉన్నాయి. ఇది పూర్తి జాబితా కాదు, మరియు జాబితాలోని కొన్ని అంశాలు ఇతర అంశాల నుండి పూర్తిగా వేరు చేయబడవు.

పరిణతి చెందిన క్రైస్తవుడు ఈ లక్షణాలన్నింటినీ పూర్తిగా ప్రదర్శించకపోవచ్చు, కానీ అవి క్రమ క్రమముగా అభివృధి చెందును. అతడు తన కొన్ని లోపాలను గ్రహించలేకపోవచ్చు, కానీ తన హృదయంలో పరిశుద్ధాత్మ యొక్క నిరంతర పనికి అతడు తప్పక ప్రతిస్పందిస్తాడు.

## అధ్యాత్మిక పరిపక్వత యొక్క పది లక్షణాలు

### (1) ఉద్దేశ్యాలు, వైఖరులు మరియు క్రియలలో క్రీస్తును పోలి ఉండుట

క్రీస్తును పోలి ఉండుట, క్రీస్తును తెలుసుకొనే అభిరుచి నుండి వస్తుంది. ఆయనతో అధ్యాత్మిక అనుభవము ద్వారా, ఆయన మరణం మరియు పునరుత్థానంలో పాలివారమగుట ద్వారా కలుగుతుంది (ఫిలిప్పీయులకు 3:10). ఇందులో ఆయన శ్రమలలో హింసలో పాలు పంచుకోవడము ఒక భాగము. ఇలా క్రీస్తును ప్రేమించే వ్యక్తి ఆయనలాగా రూపాంతరం చెందుతాడు.

క్రీస్తు ఉండాలనే కోరిక, ఆయన పైనున్న ప్రేమను బట్టి ఉంటుంది, మరియు స్వార్థం లేదా అహంకారం ద్వారా కలుగదు. ఒక క్రైస్తవుడు క్రీస్తులాగా ఉండాలని కోరుకుంటాడు మరియు అతడు చెప్పిన లేదా చేసిన పనిలో తాను క్రీస్తు లాగా లేడని తెలుసుకున్నప్పుడల్లా విచారంగా ఉంటుంది.

### (2) దేవునితో సన్నిహిత సంబంధం

ఒక వ్యక్తి దేవునితో తన సంబంధంలో దగ్గరవ్వాలి. దేవునితో మంచి సంబంధానికి గుర్తులు దేవుని సన్నిధిని అనుభవించడం, దేవుని వాక్యంపై ప్రేమ మరియు ప్రార్థనలో గడిపిన సమయం దేవునికి దగ్గర చేస్తుంది.

### (3) ఆత్మ ఫలము యొక్క ప్రదర్శన

విశ్వాసి జీవితంలో పరిశుద్ధాత్మ ఫలాలను ఇస్తాడు, ఇందులో ప్రేమ, సంతోషం, సహనం మరియు ఆత్మ నియంత్రణ ఉన్నాయి. పరిశుద్ధాత్మ తన స్వభావంతో పనిచేయడానికి అనుమతించినందున ఒక నమ్మినవాడు మరింత కృపతో మరియు సున్నితంగా ఉంటాడు.

### (4) బాహ్య మరియు అంతరంగ పాపంపై విజయం

శోధనలపై విజయం కొరకు దేవునిపై ఎలా ఆధారపడాలో నమ్మినవాడు నేర్చుకుంటాడు. అతడు దేవుని పరిశుద్ధతకు దగ్గర అవుతాడు కాబట్టి ఆయనకు పరిశుద్ధ హృదయం ఉంటుంది. అతడు విజయంతో స్థిరంగా జీవించడానికి సహాయపడే అలవాట్లు మరియు క్రమశిక్షణలను అభివృద్ధి చేసుకొంటాడు.

అతడు ఒక శోధనకు లోనవుతుంటే, అతడు దానిని దేవునితో ఒప్పుకుంటాడు మరియు క్షమాపణ మరియు బలం కొరకు ప్రార్థిస్తాడు. అతడు తన వైఫల్యాలను తన కొరకు ప్రార్థించే సన్నిహిత క్రైస్తవ మిత్రులతో పంచుకోవాలి (యాకోబు 5:16).

**(5) అధ్యాత్మిక క్రమశిక్షణ స్థాపించుకొంటాడు**

అధ్యాత్మిక క్రమశిక్షణ దేవునితో మన సంబంధానికి మొదటి ప్రాధాన్యతనిచ్చే మార్గాలు. స్థిరంగా ప్రార్థన చేయని, బైబిల్ చదవని, సంఘానికి హాజరుకాని వ్యక్తి పరిణతి చెందిన క్రైస్తవుడు కాడు.

**(6) అభివృద్ధి చెందిన క్రైస్తవ స్వభావము**

ఒక క్రైస్తవుడు తన జీవితాన్ని నిజాయితీ, విశ్వసనీయత మరియు నమ్మకమైన పని, క్రైస్తవ సూత్రాలపై నేర్చుకుంటాడు.

**(7) స్థిరమైన క్రైస్తవ జీవితం**

ఒక విశ్వాసి క్రైస్తవ సూత్రాలను జీవితానికి అన్వయించుకొనుట నేర్చుకుంటాడు. పరిణతి చెందిన క్రైస్తవుడు తన ప్రవర్తన మరియు వైఖరిలో క్రైస్తవుడిలా కనిపించాలని కోరుకుంటాడు. అతడు చెప్పే లేదా చేసేది తన హృదయంలోని ప్రేమకు అనుగుణంగా లేదని అతడు గ్రహించినప్పుడు, అతడు మార్చుకొనుటకు దేవుని బలం మీద ఆధారపడును.

**(8) ఆరోగ్యకరమైన సంబంధాలు**

పరిణతి చెందిన క్రైస్తవుడు ఇతర క్రైస్తవులతో లోతైన స్నేహాన్ని పెంచుకుంటాడు. అతడు నిజాయితీ, సహనం మరియు క్షమాపణ చూపించడం ద్వారా సంబంధాలను కొనసాగిస్తాడు. అతడు దీనుడై మరియు తన తప్పులను అంగీకరిస్తాడు. అతడు ఒక పరిస్థితిని తప్పు విధముగా అర్థం చేసుకొన్నప్పుడు, అతడు వెంటనే దానిని అంగీకరించి, ఇతర వ్యక్తులను గురించి సరైన అభిప్రాయం కలిగి ఉంటాడు.

**(9) వ్యక్తిగత పరిచర్య**

ఒక విశ్వాసి తన అధ్యాత్మిక వరములను గుర్తించాలి. ఇతరులకు దీవెనగా ఉండటానికి సంఘములో తన స్థానాన్ని కనుగొనాలి. ఒక విశ్వాసి క్రైస్తవ జీవితంలో ఇతరులను సువార్త మరియు శిష్యులకు సహాయం చేయడం ద్వారా సంఘములో సేవ చేయవచ్చు.

**(10) కఠినమైన పరిస్థితుల మధ్య ఓర్పు**

కీడు జరిగినప్పుడు నమ్మినవాడు దేవుణ్ణి విశ్వసించడం నేర్చుకోవాలి. అతడు క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు దేవునిపై ఆధారపడాలి. పరిణతి చెందిన విశ్వాసి ఏదో ఎందుకు జరుగుతుందో అర్థం కాకపోయినప్పుడు విశ్వాసం కోల్పోకూడదు.

**ముగింపు**

అధ్యాత్మిక పరిపక్వత యొక్క లక్షణాలు సహజ ప్రతిభపై ఆధారపడి ఉండవు.

అధ్యాత్మిక పరిపక్వత యొక్క లక్షణాలు పరిచర్య నైపుణ్యాలకు సమానం కాదు.

అధ్యాత్మిక పరిపక్వత యొక్క లక్షణాలు గలవారు నాయకత్వ సామర్థ్యంతో కలిసి ఉండరు. ఒక నాయకుడు అధ్యాత్మికగా పరిణతి చెందినట్లయితే మంచిది, కానీ కొన్నిసార్లు ఒక వ్యక్తి తన సామర్థ్యాల వల్ల నాయకుడవుతాడు, అతడు ఇంకా అధ్యాత్మికముగా పరిణతి చెందలేదు. కొన్నిసార్లు ఒక వ్యక్తి అధ్యాత్మికగా పరిణతి చెందుతాడు, కాని నాయకత్వ సామర్థ్యం ఉండదు.

కొందరి వ్యక్తిత్వాలలో సహజంగా మరింత ఓపికగా మరియు కృపగా కనిపిస్తారు. వ్యక్తిత్వం యొక్క సహజ లక్షణాలు అధ్యాత్మిక పరిపక్వతకు సమానం కాదు. దేవుడు మన వ్యక్తిత్వాల ద్వారా పనిచేస్తాడు మరియు మన ధోరణులకు సమతుల్యతను తీసుకురావడానికి సహాయం చేస్తాడు. మనము ఒక ఖచ్చితమైన వ్యక్తిని విశ్లేషించినట్లయితే, అతని సహజ వ్యక్తిత్వం మరియు అధ్యాత్మిక అభివృద్ధి లక్షణాల మధ్య మనం ఖచ్చితంగా గుర్తించలేము.

ఆరోగ్య సమస్యలు ఒక వ్యక్తి యొక్క వివేచన మరియు ప్రతిక్రియలను కూడా ప్రభావితం చేస్తాయి. మనము ఇతరులను త్వరగా తీర్పు తీర్చకూడదు.

**పాఠం 17 అసైన్మెంట్లు**

(1) అధ్యాత్మిక పరిపక్వత యొక్క 10 లక్షణాల ద్వారా మిమ్మల్ని మీరు పరిశీలించుకొండి. వీటిలో మీకు ఏది ఎక్కువగా లేదని ప్రార్థనాపూర్వకంగా పరిగణించండి. ప్రార్థన, అధ్యయనము, ఇతరుల సలహాలు మరియు దేవుని సహాయంపై ఆధారపడటం ద్వారా వాటిలో ఉద్దేశపూర్వకంగా ఎలా అభివృద్ధి చెందాలో ప్రణాళిక వేసుకోండి.

(2) బోధ మరియు అధ్యాత్మిక జవాబుదారీతనం కొరకు సంఘము తన బాధ్యతను ఉద్దేశపూర్వకంగా ఎలా నెరవేరుస్తుంది? సంఘము కొరకు కార్యాచరణ ప్రణాళికను వివరిస్తూ రెండు పేజీలు వ్రాయండి.

# పాఠం 18

# చిన్న సమూహాల నమూనా

## తరగతి నాయకుడికి గమనిక

*ఈ పాఠం ఇతర మాదిరి తరగతి సెషన్‌గా ఏర్పాటు చేయబడలేదు. మీరు దాని ద్వారా బోధించవచ్చు మరియు అనేక అంశాలను చర్చించవచ్చు. ఈ పాఠాన్ని పూర్తి చేయడానికి రెండు షెడ్యూల్ తరగతి సెషన్లు పట్టే అవకాశం ఉంది.*

*వారి భవిష్యత్తు క్రియలను ప్రత్యేకంగా చర్చించడానికి తరగతి సమయం తీసుకోవాలి. సువార్తీకరణ మరియు శిష్యత్వపు తరగతులతో వారు తమ స్థానిక సంఘములకు ఎలా సహాయపడతారో వారు కలిసి ప్రణాళిక వేసుకోవాలి.*

## శిష్యత్వపు శిక్షణ కొరకు చిన్న సమూహాల అమూల్యత

చిన్న సమూహాల పరిచర్య లోకవ్యాప్తంగా అనేక పద్ధతులలో ఉన్నాది. వివిధ రకాలైన చిన్న సమూహాలు ఉన్నాయి, ఇవి వివిధ ప్రయోజనాల కొరకు రూపొందించబడ్డాయి. చిన్న సమూహాలు అధ్యయనము, అధ్యాత్మిక జవాబుదారీతనం, పరిచర్య, ప్రార్థన లేదా ప్రత్యేక కార్యక్రమాల కొరకు కలుసుకోవచ్చు.

కొన్ని సంఘములు ఇళ్లలో కలిసే సమూహాలుగా విభజించబడ్డాయి. ఆ సమూహాలు చిన్న సంఘముల వలె పనిచేస్తాయి. క్రొత్త నిబంధన యొక్క సంఘములు ఈ విధంగానే పనిచేసాయి.

ఎదుగుతున్న, సమర్థవంతమైన సంఘములు సాధారణంగా ఈ రకమైన చిన్న సమూహము వ్యవస్థను కలిగి ఉంటాయి.

ఈ విభాగంలో, శిష్యత్వము కొరకు చిన్న సమూహాల ప్రభావం గురించి మాట్లాడుకొందాము.

## ది వెస్లియస్ మోడల్

జాన్ వెస్లీ (గ్రేట్ బ్రిటన్, 18 వ శతాబ్దం) చిన్న సమూహాలను నిర్వహించిన మొదటి వ్యక్తి కాదు, కానీ అతడు చాలా ప్రభావవంతమైన చిన్న సమూహాల వ్యవస్థను అభివృద్ధి చేశాడు.

సమాజాలు, తరగతులు మరియు బృందాలు అని పిలువబడే వివిధ పరిమాణాల సమూహాలతో వెస్లీ శిష్యత్వపు వ్యవస్థను అభివృద్ధి చేశాడు.[14]

వెస్లీ యొక్క పద్ధతులు ప్రారంభంలో పూర్తి వ్యవస్థ కాదు, కానీ అవసరాలను తీర్చడానికి క్రమంగా అభివృద్ధి చేయబడ్డాయి. చాలామంది వెస్లీ యొక్క అనుచరులు ప్రోత్సాహం, సలహా మరియు ప్రార్థన కొరకు అడిగారు. చాలా మంది ఉన్నందున, ప్రతి గురువారం వారిని కలవడానికి ఆయన ఏర్పాట్లు చేశాడు.

వెస్లీ మరియు అతని బోధకులు సువార్తను తీసుకున్న ప్రతి ప్రదేశంలో, వారు క్రమం తప్పకుండా కలుసుకునే సమూహాలుగా మారుమనస్సు కార్యక్రమములను నిర్వహించారు. సమూహాలు పెద్దవిగా ఉన్నందున, చాలామంది వ్యక్తిగత అధ్యాత్మిక అవసరాల గురించి చెప్పలేకపోయారు మరియు వారికి అవసరమైన శ్రద్ధను పొందలేకపోయారు. తరగతులు అని పిలువబడే చిన్న సమూహాలు ఏర్పడ్డాయి, ఇక్కడ నాయకులు సభ్యులను ప్రోత్సహించడానికి మరియు మార్గనిర్దేశం చేయడానికి కాపరులుగా పనిచేశారు. ఎవరైనా సభ్యుడు బహిరంగ పాపంలో కొనసాగి మరియు మార్పుచెందడానికి ఇష్టపడని సభ్యుడైతే సభ్యత్వం నుండి తొలగించబడతారు మరియు సమావేశానికి రావడానికి అనుమతించబడరు.

పెద్ద తరగతుల కంటే చిన్న సమూహాలు ఏర్పడ్డాయి కాబట్టి సభ్యులు తమ అధ్యాత్మిక అవసరాలను పంచుకుంటారు మరియు ఒకరికొకరు అధ్యాత్మిక జవాబుదారీతనం అందించగలరు. చిన్న సమూహాలను బ్యాండ్లు అని పిలిచారు. ఈ సమావేశాలలో నాయకుడు తన అధ్యాత్మిక స్థితిని వివరిస్తాడు, తరువాత వారి పరిస్థితి, పాపాలు మరియు శోధనలకు సంబంధించిన ప్రశ్నలను అడుగుతాడు. ఈ సమూహాలలో, సభ్యులు అందరూ ఒకే లింగానికి చెందినవారు.

వెస్లీ యొక్క విజయం ప్రఖ్యాత జార్జ్ వైట్ఫీల్డ్ ఈ ప్రకటన చేయడానికి కారణమైంది: "నా సోదరుడు వెస్లీ తెలివిగా వ్యవహరించాడు - తన పరిచర్యలోరక్షింపబడిన ఆత్మలను అతడు ఒక తరగతిలో చేరాడు, తద్వారా అతని శ్రమ ఫలాలను సంరక్షించాడు. ఇది నేను నిర్లక్ష్యం చేశాను మరియు నా ప్రజలు ఇసుక రాశి వలే, ఉన్నారు. " వెస్లీ యొక్క పద్ధతులను అమెరికన్ మెథడిస్ట్ సంఘములు ప్రారంభ సంవత్సరాల్లో కొనసాగించారు , కానీ వెస్లీ శిష్యత్వపు సూత్రాలు మరియు సిద్ధాంతాలను ఈ రెండింటిని ఆధునిక మెథడిజమ్ వారు నిర్లక్ష్యం చేశారు.

---

[14] See “A Plain Account of the People Called Methodists, ” in *The Works of John Wesley*, Volume VIII (Grand Rapids: Zondervan), 249-258.

## సంఘమునికి అత్యవసరమైన వాటిని అర్థం చేసుకోనుట

మొట్టమొదటి సంఘము భవనం సుమారు AD 250 లో నిర్మించబడినట్లుగా కనుగొనబడినది. మొదటి రెండు శతాబ్దాలుగా, సంఘము తనను తాను భవనంగా లేదా సంస్థగా కాకుండా ప్రజలుగా గుర్తించింది. సంఘము క్రైస్తవుల సమూహాలతో కూడి ఉంటుంది, ఇవి కలిసి ఆరాధించడం, సువార్త ప్రకటించడం మరియు బైబిలును పాటించడంవారులో నిమగ్నమై ఉన్నారు.

ప్రతి విజయవంతమైన సంఘ నిర్మాణం యొక్క ప్రాథమిక భవనం ప్రజల చిన్న సమూహాలు. ఒక చిన్న సమూహము శిష్యత్వ కార్యక్రమం ఏదో ఒక రోజు వాడుకలో లేని క్రొత్త సంస్థ కాదు. ఇది కొన్ని చోట్ల పనిచేయగల క్రొత్త పద్ధతి కాదు, మరికొన్నింటిలో ఉన్నది కాదు. బదులుగా, చిన్న సమూహాలు సంఘము యొక్క ప్రాథమిక భవనము. ఏదైనా స్థానిక సంఘము ఎదుర్కొంటున్న సవాళ్లను ఎదుర్కోవటానికి చిన్న సమూహాలలో పరిచర్య వివిధ మార్గాల్లో చేయవచ్చు.

సంఘము దాని ప్రజలను క్రమం తప్పకుండా సవరించి, మొత్తం సమాజం లేదా ఆదివారం పాఠశాలల కంటే వ్యక్తిగతంగా శిక్షణ ఇస్తే తప్ప దాని ప్రయోజనం చేకూరదు.

### ఒక హెచ్చరిక

సమూహాలు తమ సభ్యుల వలె ఆధ్యాత్మికంగా మాత్రమే ఉంటాయి.వారు దేవుణ్ణి సంతోషపెట్టడం, నమ్మకంగా జీవించడం మరియు సంఘము యొక్క లక్ష్యాన్ని నెరవేర్చడం వంటి ప్రాధాన్యత కలిగిన శిష్యులు కాకపోతే , సమూహం తప్పుగా ప్రవర్తించడానికి అనేక అవకాశాలు ఉన్నాయి.

## అధ్యాత్మిక జవాబుదారీతనం అవసరం

అధ్యాత్మిక జవాబుదారీతనం కలిగి ఉండటం అంటే, మీ అధ్యాత్మిక స్థితిని, అధ్యాత్మిక విభాగాలలో మీ విజయం లేదా వైఫల్యాన్ని మరియు అభివృద్ధి కొరకు మీ తీర్మానాలను మీరు నివేదించే వ్యక్తి లేదా సమూహంతో సంబంధాన్ని ఏర్పరచుకోవడం. మీరు తప్పుది చేస్తున్నారని వారు అనుకున్నప్పుడు వారు మీకు చెప్తారు. మీరు మీ తీర్మానాలను వారికి చెప్పండి మరియు మీరు మీ తీర్మానాలను కొనసాగిస్తున్నారా అని వారు మిమ్మల్ని అడుగుతారు.

ఆరోగ్యకరమైన క్రైస్తవ సమాజంలో అధ్యాత్మిక జవాబుదారీతనం కొరకు బైబిల్ ఆధారం మునుపటి విభాగంలో మరింత సమగ్రంగా వివరించబడింది. అధ్యాత్మిక జవాబుదారీతనం లేకుండా , మనము లేఖనలలోని అన్ని ఆజ్ఞలను నెరవేర్చము; మరియు మనకు కృప ఇవ్వడానికి దేవుడు రూపొందించిన మార్గాలను మనము విస్మరిస్తాము.

మీ పాపములను ఒకనితోనొకడు ఒప్పుకొనుడి; మీరు స్వస్థతపొందునట్లు ఒకనికొరకు ఒకడు ప్రార్థనచేయుడి. నీతిమంతుని విజ్ఞాపన మనఃపూర్వకమైనదై బహు బలముగలదై యుండును (యాకోబు 5:16).

ఒక వ్యక్తి సులభతరం చేసే సంబంధంలో ఉంటే తప్ప వ్యక్తిగత తప్పులను అంగీకరించడు. ఆయన తన తప్పిదాల కొరకు ప్రార్థన చేసే వ్యక్తికి ఒప్పుకోకపోతే, ఆ అవసరాలను తీర్చడానికి దేవుడు రూపొందించిన మార్గాలను అతడు నిర్లక్ష్యం చేస్తున్నాడు..

ఒకని భారముల నొకడు భరించి, యీలాగు క్రీస్తు నియమమును పూర్తిగా నెరవేర్చుడి (గలతీయులకు 6:2).

ఒక వ్యక్తి మనకు బాగా తెలియకపోతే, అతని అత్యంత తీవ్రమైన భారాలు ఏమిటో మనకు తెలియవు. ఈ లేఖన ఆజ్ఞను సాధ్యం చేసే సంబంధంలో ఉండకుండా మనం నెరవేర్చలేము.

ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచింతము (హెబ్రీయులకు 10:24).

ప్రోత్సాహం మరియు మందలింపులు అవసరమో చూడటానికి మనం ప్రేమ ఉద్దేశ్యంతో ఒకరినొకరు దగ్గరగా పరిశీలించాలి. ప్రోత్సాహకాలు నిస్సారంగా ఉంటాయి మరియు అవతలి వ్యక్తితో మనకు ప్రత్యేక సంబంధం ఉంటే తప్ప మందలింపులు నిరోధించబడతాయి.

ఈ క్రింది ప్రశ్నలు ఒక వ్యక్తి తన జీవితంలో అధ్యాత్మిక జవాబుదారీతనం స్థాపించబడిందో లేదో నిర్ణయించడంలో సహాయపడతాయి.

- నా అత్యంత తీవ్రమైన భారాలను భరించడానికి ఎవరైనా నాకు సహాయం చేస్తున్నారా?
- నా తప్పులను నేను ఎవరితోనైనా అంగీకరిస్తున్నానా?
- నేను అతని భారాల విషయమై ఒకరికి సహాయం చేస్తున్నానా మరియు?
- నా ప్రస్తుత అధ్యాత్మిక స్థితికి ఎవరైనా ప్రతిస్పందిస్తున్నారని నాకు ఏ సంబంధాలు?
- నేనెవరిపైనా ఆధారపడని క్షణాలు వస్తాయా?
- నేను ఎవ్వరూ లేనప్పుడు, నా పరిస్థితి ఎవరికీ తెలియదని నేను సంతోషిస్తున్న సమయాలు ఉన్నాయా?
- నా ప్రార్థన సమయం లేదా బైబిలు అధ్యాయన సమయాన్ని వివరించడానికి నేను సిగ్గుపడే సమయాలు ఉన్నాయా?

చాలా సంఘములు అధ్యాత్మిక జవాబుదారీతనంపై తమ బాధ్యతను నెరవేర్చవు. వారు దానిని నెరవేర్చడానికి ఒక వ్యవస్థను ఏర్పాటు చేస్తే తప్ప. చాలా మందికి, ఇది చిన్న సమూహాల వ్యవస్థకు సంబంధించినది అని భావిస్తారు.

## చిన్న సమూహపు నాయకుడి అర్హతలు

యేసు శిష్యత్వానికి ప్రాధాన్యతనిచ్చాడు. ఆయన ప్రారంభం నుండి పరిచర్య కొరకు, సంఘానికి మార్గనిర్దేశం చేసే బాధ్యతను స్వీకరించే కొద్దిమంది మనుష్యులను ఎన్నుకొన్నాడు. అతడు తన జీవితం మొత్తాన్ని ఖర్చు చేయలేదు, ఆయనను అనుసరించిన వేలాది మందికి బోధించే సమయానికి బదులుగా, పన్నెండు మందికి శిక్షణ ఇవ్వడానికి తరచుగా సమయం తీసుకొన్నాడు. ఆయన తర్ఫీదు చేసిన వారి ద్వారా తన పరిచర్యను విస్తరింపజేసాడు.

శిష్యత్వం చేసే వ్యక్తికి ఈ క్రింది లక్షణాలు ఉండాలి. అతడు ప్రతి నాణ్యతలో రాణించకపోవచ్చు, కానీ అవన్నీ మెరుగుపరచడానికి ప్రయత్నించాలి. అతడు ఆ లక్షణాలలో ఏదైనా లేనట్లయితే, అతడు చాలా తక్కువ ప్రభావంతో ఉంటాడు. ఈ లక్షణాలు లేని వ్యక్తి ఇప్పటికీ తన ఉదాహరణతో మాత్రమే ప్రజలకు సహాయం చేయగలడు. ఆ లక్షణాలను చూద్దాం.

> ఆయన జనసమూహానికి సహాయం చేయగలిగినది చేసినప్పటికీ, చివరికి ప్రజలను రక్షించగలిగేలా, ఆయన ప్రధానంగా ప్రజలందరినీ కాకుండా కొంతమంది పురుషులను తర్ఫీదు చేయాల్సి వచ్చింది. ఇది ఆయన వ్యూహం యొక్క మేధావితనము
> (రాబర్ట్ కోల్మన్, ది మాస్టర్స్ ప్లాన్).

### (1) అధ్యాత్మిక పరిపక్వత గలవాడు

అతడు మునుపటి విభాగంలో వివరించిన అధ్యాత్మిక పరిపక్వత యొక్క లక్షణాలను కలిగి ఉండాలి. అతడు అధ్యాత్మికగా పరిణతి చెందకపోతే, అతడు మంచి ఉదాహరణను చూపలేదు మరియు అతనికి అవసరమైన అనుభవం ఉండదు.

### (2) అందుబాటులో ఉండువాడు

అతని కార్యాక్రమాలు ఇప్పటికే చాలా రద్దీగా ఉంటే మరియు మిగతా వాటిని సరిగ్గా నిర్వహించలేకపోతే, అతడు చిన్న సమూహము పరిచర్యకు అందుబాటులో ఉండలేడు. అతడు దానికి ప్రాధాన్యతనివ్వాలి.

### (3) ఆధారపడదగినవాడు

అతడు తన తీర్మానాలును నెరవేర్చిన వ్యక్తి అయి ఉండాలి. అతడు నియామకాలను కొనసాగించగలగాలి. "ఇతరుల తీర్మానాలకు పునరావృతం చేయటానికి, వారు తమ తీర్మానాలకు సమాధానం చెప్పేందుకు అతడు గుర్తుంచుకోవాలి."

**(4) నమ్మకమైన వాడు**

అతడు ఒక సమూహాన్ని ఎలా నడిపించాలో నేర్చుకోగలడని అతడు నమ్మాలి. అతడు సామర్థ్యం కలిగి ఉన్నాడు కాని నమ్మకపోతే, అతనికి మొదట కొన్ని మార్గదర్శక అనుభవాలు అవసరం, అది అతని విశ్వాసాన్ని పెంచుతుంది.

**(5) సమస్యను పరిష్కరించ సామర్ధ్యము గలవాడు**

ప్రజలు అంగీకరించనప్పుడు మరియు సమస్యలను కలిగించినప్పుడు అతడు సరైన వైఖరిని ఉంచగలగాలి. ఇతరుల మధ్య విభేదాలను పరిష్కరించడంలో అతడు సహాయం చేయగలగాలి.

**(6) బోధింప సమర్ధుడు**

అతని వివరణలను ప్రజలు అర్థం చేసుకుంటున్నారా? నాయకుడు ప్రజలను కలవరపెట్టని వ్యక్తి అయి ఉండాలి.

**(7) దేవుని వాక్యాము కొరకు ఆకలిగలవాడు**

అతడు దేవుని వాక్యాన్ని ఆస్వాదించాలి, కాబట్టి ఇతరులను కూడా ఆస్వాదించమని ఆహ్వానించగలడు. అతడు దేవునితో తన సంబంధంలో బైబిలును ముఖ్యమైనదిగా చేసుకోవాలి.

**(8) దేవునిపై ఆధారపడువాడు**

అధ్యాత్మిక ఫలితాలు పరిశుద్ధాత్మ పని ద్వారా మాత్రమే జరుగుతాయని ఆయన గ్రహించాలి. అతడు పరిశుద్ధాత్మతో సహకరించడానికి సిద్ధంగా ఉండాలి. అతడు దేవుని అభిషేకం మీద ఆధారపడి ఉండాలి. తన సామర్థ్యం వల్లనే తన వివరణలు విజయవంతమవుతాయనే నమ్మకం ఆయనకు ఉండకూడదు.

**(9) సేవించుటకు సిద్ధముగా ఉండువాడు**

అతడు ఇతరులకు సేవ చేసేటప్పుడు విలువైన పని చేస్తున్నాడని భావించే వ్యక్తి అయి ఉండాలి. అతడు తన కొరకు సేవ చేయాలనుకునే వ్యక్తి కాకూడదు. అతడు తన ప్రతిభను ప్రదర్శించే ఉద్దేశ్యంతో పరిచర్య కొరకు వెతకకూడదు. అతడు అవసరాలకు ప్రతిస్పందించాలి మరియు స్వచ్ఛందంగా సిద్ధంగా ఉండాలి.

**(10) అధ్యాత్మిక అధికారము క్రింద ఉండువాడు**

అతడు ఒకరికి అధ్యాత్మిక జవాబుదారీగా ఉండాలి. అతడు అధ్యాత్మిక నాయకుల ఆజ్ఞలను పాటించాలి.

**(11) సంఘమునకు విశ్వాసపాత్రుడు**

సమూహము నాయకుడు స్థానిక సంఘము యొక్క సమర్పణ గల సభ్యుడిగా ఉండాలి. శిష్యత్వ పరిచర్య ప్రజలు సంఘాన్ని మెచ్చుకోవటానికి మరియు దానికి మరింత కట్టుబడి ఉండటానికి కారణమవుతుంది.

**(12) సఫలత ఆశించేవాడు**

విజయవంతం కావడానికి అతనికి ఉత్సాహం ఉంటే, అతడు త్వరగా వదులుకోడు. అతడు పరిస్థితులకు అనుగుణంగా ఉంటాడు. అతడు మరింత ప్రభావవంతంగా ఉండటానికి సమాచారం కొరకు చూస్తాడు. సమస్యలు లేదా అవకాశాలు ఉన్నప్పుడు ఆయన చొరవ తీసుకుంటారు. అతనికి శక్తి మరియు ఉత్సాహం ఉంటుంది.

**(13) సిద్ధాంతపరంగా ఖచ్చితమైనవాడు**

ఆయనకు బైబిల్, సువార్తీకరణ సిద్ధాంతానికి మంచి పునాది ఉండాలి.

**(14) పరిచర్య కొరకు శిక్షణ ఇచ్చువాడు**

ఒకసంస్థలో పరిచర్య శిక్షణ అవసరం లేదు. పరిచర్య ఎలా జరుగుతుందో నమ్మినవాడు చూసేటప్పుడు శిక్షణ, పరిశీలనతో మొదలవుతుంది. పాల్గొనడంతో శిక్షణ పెరుగుతుంది, ఎందుకంటే అతనికి ఎదుగుచుండగా బాధ్యతలు ఇస్తారు. మంచి గ్రంథాలను చదవడం మరియు అధ్యయనము చేయడం చాలా ముఖ్యం.

## శిష్యత్వశిక్షణా కార్యక్రమాన్ని అభివృద్ధి చేయడం

శిష్యత్వం జరగడానికి ఉత్తమ మార్గం స్థానిక సంఘము, శిష్యత్వం యొక్క బాధ్యత మరియు ప్రాధాన్యతను అర్థం చేసుకుని, ఐక్యతతో పనిచేయాలి.

అందువల్ల, ఈ ఆజ్ఞలు ఒక సంఘము యొక్క నాయకులకు మరియు సమర్పణ గల సభ్యులకు ఉద్దేశించబడతాయి.

శిష్యత్వంలో మెరుగ్గా చేయాల్సిన అవసరం ఉందని ఒక సంఘము గ్రహించినట్లయితే, వారు మొదట శిష్యత్వం గురించి ఈ కోర్సులోని లేఖనాలను మరియు అంశాలను అధ్యయనము చేయాలి. నాయకులు లేఖనాలను బోధించాలి. సంఘము యొక్క సమర్పణ గల సభ్యులందరూ వీలైతే పాల్గొనాలి, కాబట్టి వారు తమ భారమును పంచుకోవచ్చు.

అభివృద్ధి యొక్క రెండవ భాగం సంఘము ఇప్పటికే ఏమి చేస్తుందో గమనించాలి. చాలా సంఘములలో కొన్ని చిన్నసమూహాలు ఇప్పటికే పనిచేస్తున్నాయి, అవి ఉద్దేశపూర్వకంగా చిన్న సమూహము కార్యక్రమాన్ని ప్రారంభించకపోయినా. ఉదాహరణకు, సంఘములో తరచూ కలిసే సంగీతకారుల బృందం ఉండవచ్చు. సాధన చేసే

గాయక బృందం ఉండవచ్చు. పరిచారకుల సమావేశము ఉండవచ్చు. ఆదివారం పాఠశాల తరగతులు ఉండవచ్చు మరియు ఆదివారం పాఠశాల ఉపాధ్యాయులు కూడా ఒక సమూహాన్ని ఏర్పాటు చేయవచ్చు. సంఘము యొక్క యువత అప్పుడప్పుడు కలుసుకోవచ్చు. వివిధ బాధ్యతలను జాగ్రత్తగా చూసుకోవడానికి కమిటీలు ఉండవచ్చు. ఒక కార్యక్రమములో కలిసి పనిచేసే వ్యక్తుల గురించి ఒక సమూహం అనధికారికంగా ఏర్పడవచ్చు. సహవాసము కొరకు అప్పుడప్పుడు కలిసిపోయే సంఘ కుటుంబాలు ఉండవచ్చు. ఇంటి బైబిలు అధ్యాయనాలు మరియు ప్రార్థన సమావేశాలు ఉండవచ్చు.

ఈ సమూహాలు శిష్యత్వం లేదా అధ్యాత్మిక జవాబుదారీతనం కొరకు ఏర్పడకపోవచ్చు, కానీ అవి ఆ ప్రయోజనాలకు సహాయపడొచ్చు. అధ్యాత్మిక జీవితాన్ని కలిగి ఉన్న ఏ సంఘములోనైనా ఆ జీవితానికి మద్దతుగా కొన్ని సమూహాలు పనిచేస్తున్నాయి. ఒక సంఘము శిష్యత్వము కొరకు తన కార్యక్రమాన్ని మెరుగుపరచాలని నిర్ణయించుకున్నప్పుడు, అది ఇప్పటికే ఉన్న సమూహాలను పరిశీలించి, ఏమి జరుగుతుందో తెలుసుకోవాలి, ఆపై ప్రయోజనాలను ఎలా బాగా సాధించవచ్చో ఆలోచించండి.

క్రొత్త సమూహాలు అవసరం కావచ్చు. బహుశా వివిధ రకాల సమూహాలు అవసరమవుతాయి. పరిచర్యకు ఆచరణాత్మక శిక్షణ ఇచ్చే సమూహాలు ఉండవచ్చు. ప్రధానంగా బైబిలు అధ్యయనము చేసి ప్రార్థించే సమూహాలు ఉండవచ్చు. తీవ్రమైన అధ్యాత్మిక జవాబుదారీతనం కొరకు చిన్న సమూహాలు ఉండవచ్చు.

సమూహం యొక్క ఉద్దేశ్యం అక్కడ ఎవరెవరు ఉండాలి మరియు సమూహం ఎలా పని చేయాలో నిర్ణయిస్తుంది. ఉదాహరణకు, తీవ్రమైన అధ్యాత్మిక జవాబుదారీతనం కొరకు ఒక సమూహంలో 10 కంటే తక్కువ మంది ఉండాలి. సమూహం చాలా పెద్దది అయితే, గోప్యత తగ్గుతుంది, పంచుకోవడము నిస్సారంగా మారుతుంది, అప్పుడు ఎక్కువ నియంత్రణ అవసరం, తక్కువ పాల్గొనడం సాధ్యమవుతుంది మరియు హాజరు అధ్వాన్నంగా ఉంటుంది. పురుషులు మరియు స్త్రీలు ఇద్దరూ ఒకే స్థలములో ఉంటే వ్యక్తిగత పంచుకోవడము యొక్క లోతు పరిమితం చేయబడుతుంది.

సమూహం యొక్క ఉద్దేశ్యం క్రొత్త సభ్యులకు ద్వారాలు తెరిచి ఉండాలా వద్దా అని నిర్ణయిస్తుంది. ఉద్దేశ్యం అధ్యాత్మిక జవాబుదారీతనం అయితే, సమూహం అనేకసార్లు కలుసుకున్న తర్వాత క్రొత్త సభ్యులను చేర్చకూడదు. సమూహంలోని ఇతరులతో సురక్షితంగా భావించే వరకు చాలా మంది తమ అధ్యాత్మిక స్థితి గురించి పంచుకోరు. సమూహం యొక్క ఉద్దేశ్యం పాఠాలను కవర్ చేయాలంటే, సమావేశాల వరుసలో మాటిమాటికి ప్రజలను జోడించడం ఆచరణాత్మకం కాదు.

క్రొత్తగా మారుమనస్సు పొందినవారి కొరకు ఒక సమూహం ఉండవచ్చు. క్రొత్తగా మారుమనస్సు పొందినవారు సమూహంలో చేరడానికి చాలా వారాలు వేచి ఉండకపోవడం చాలా ముఖ్యం, వారు వెంటనే సమూహాలలో చేర్చబడాలి. అందువల్ల, ఈ సమూహమునుకు ప్రారంభ పాఠాలు అవసరం, తద్వారా క్రొత్త వ్యక్తులు ఎప్పుడైనా చేరవచ్చు. కొంతమంది క్రొత్తగా మారుమనస్సు పొందినవారు సమూహాల నుండి తప్పుకుంటారని నాయకులు గ్రహించాలి. కొంతమంది సమూహాన్ని విడిచిపెట్టినందున సమూహం బాగా పనిచేయడం లేదు అని కాదు. కొందరు తప్పుకున్నప్పటికీ, క్రొత్తగా మారుమనస్సు ఒండిన వారి కొరకు సమూహం క్రొత్త వ్యక్తులకు ద్వారాలు తెరిచి ఉండాలి.

ఒక సమూహం పరిచర్య శిక్షణ లేదా లోతైన అధ్యాత్మిక అభివృద్ధి కొరకు ఉంటే, సమూహము సభ్యులు అధ్యాత్మికగా ఎదగాలని కోరుకునే వ్యక్తులు మరియు సమూహం యొక్క లక్ష్యాలకు కట్టుబడి ఉండటానికి సిద్ధంగా ఉండాలి. కొంతమంది సభ్యులు కట్టుబడి ఉండకపోతే, సమూహం దాని ప్రయోజనాన్ని సాధించడంలో విఫలమౌతుంది.

చాలా మంది సభ్యులను వ్యక్తిగత ఆహ్వానం ద్వారా నియమించుకోవాలి. ప్రజలు చేరమని అడిగే వరకు వేచి ఉండకండి.

సంఘములోని ప్రతి ఒక్కరూ చిన్న సమూహము కార్యక్రమంలో పాల్గొనలేరు. మీరు సంఘములో నాయకులైతే, ఒక చిన్న సమూహంలో లేనందుకు వారిని విమర్శించడం ద్వారా ప్రజలను చెదరకొట్టకండి. సమూహము పరిచర్య దాని ప్రయోజనాలను వివరించడం ద్వారా ప్రోత్సహించండి.

మొదటి సమావేశంలో, సమూహం యొక్క ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకున్నారని నిర్ధారించుకోండి. శిష్యత్వం యొక్క ప్రాముఖ్యతను చూపించే లేఖనాలను మరియు సమాచారాన్ని పంచుకోండి.

హాజరుకు సహాయపడటానికి, సమూహం ఖచ్చితమైన వారాల పాటు కలవడానికి క్రమపరచిన తయారు చేయవచ్చు. సమూహం ఒక ఖచ్చితమైన అంశముతో కూడిన పాఠాలను కవర్ చేస్తుందని వివరించండి మరియు అంశాలు ఎప్పుడు పూర్తవుతుందో వారికి చెప్పండి. ఆ విధంగా , ప్రతి సభ్యుడు తాను ఏమి చేస్తున్నాడో ఖచ్చితంగా తెలుసుకొంటాడు. సంపూర్ణ హాజరు అవసరాన్ని నొక్కి చెప్పండి. ఆ సమయం చివరలో, కొనసాగించాలనుకునే వారితో సమూహం మళ్లీ ప్రారంభించవచ్చు.

### పరిశీలన కొరకు దృశ్యం

కుమార్ చాలా సంవత్సరాలుగా క్రైస్తవుడిగా ఉన్నారు. అతడు సంఘములో సభ్యుడు మరియు అతడు సంఘములో సహాయం చేస్తాడు. తన సంఘానికి శిష్యత్వానికి ప్రణాళిక లేదని ఆయన ఆందోళన చెందుతున్నారు. సంఘము చిన్న సమూహాలను ప్రారంభించాలని అతడు భావిస్తాడు, కాని నాయకులకు ఆసక్తి లేదు.

► ఈలాంటి సమయములో కుమార్ ఏమి చేయాలి?

కుమార్ సంఘము నాయకులతో మాట్లాడి ఒక చిన్న సమూహానికి నాయకత్వం వహించడానికి వారి అనుమతి కోరాలి. అతడు సంఘము యొక్క పరిచర్యను విమర్శించకూడదు, బదులుగా సమూహం నుండి వచ్చే ప్రయోజనాలను వివరించాలి. సమూహం పరిచర్య బాగా చేస్తే, సంఘము ఆ రకమైన పరిచర్య యొక్క ప్రయోజనాలను అర్థం చేసుకోవడం ప్రారంభిస్తుంది.

## సమర్థవంతమైన సమూహానికి నాయకత్వం వహిస్తుంది

ఒక సమూహం ప్రారంభంలో, ఉత్సాహంతో మరియు నిరీక్షణతో ఉంటుంది. చాలామంది సభ్యులకు ఏమి కోరుకోవాలో ఖచ్చితంగా తెలియదు, కాని వారు సమూహము నుండి సహాయం పొందాలని ఆశిస్తున్నారు.

క్రింది ఆజ్ఞలు సమూహం ప్రభావవంతంగా ఉండటానికి మరియు దాని ప్రయోజనాన్ని నెరవేర్చడానికి సహాయపడతాయి. చిన్న సమూహాల పనితీరుకు ముఖ్యమైన సూత్రాలు ఉన్నాయి. ఈ సూత్రాలను అనుసరించడానికి నాయకుడు సమూహానికి సహాయం చేస్తే, అతడు విశ్వాసుల నిరాశ మరియు నిరుత్సాహాన్ని తగ్గిస్తాడు.

మొదటి సమావేశం ఇతరులకు భిన్నంగా ఉండవచ్చు ఎందుకంటే సమావేశాలు ఎలా జరుగుతాయో సమూహం ప్రారంభములో నేర్చుకుంటుంది. అయితే, మొదటి సమావేశం భవిష్యత్ సమావేశాలకు శైలిని నిర్దేశిస్తుంది. మొదటి సమావేశంలో ఒక వ్యక్తి మాట్లాడకపోతే, అతడు భవిష్యత్తులో మౌనంగా ఉండాలని ఆశిస్తాడు. చర్చలో ఎవరైనా ఆధిపత్యం చెలాయించినట్లయితే, భవిష్యత్ సమావేశాలు ఒకే వ్యక్తి ఆధిపత్యం చెలాయిస్తాయని సమూహం ఆశిస్తుంది. సమావేశం క్రమరహితంగా ఉంటే, భవిష్యత్తులో వారు కూడా అదే ఆశిస్తారు. సమావేశం తక్కువ పాల్గొనే తరగతి లాంటిది అయితే, వారు అదే విధానాన్ని ఆశిస్తారు.

కొంతమంది సభ్యులు కొన్ని సమావేశాల తర్వాత తప్పుకోవచ్చు ఎందుకంటే సమూహం వారు ఊహించినట్లుగా లేదు. సరైన విషయాలను ఆశించిన సభ్యులు నిరాశ చెందకుండా సమావేశాన్ని సరిగ్గా నడిపించడం చాలా ముఖ్యం.

**సమర్థముగా నడిపించుట కొరకు మార్గదర్శకాలు**

**(1) వీలైతే, వారానికొకసారి కలవడానికి సమూహాన్ని క్రమపరచండి. కొంతమంది పిల్లల సంరక్షణకొరకు ఏర్పాటు అవసరం కావచ్చు.**

**(2) సమావేశాల విధానము (1) వాక్య పఠన సమయము, తరువాత (2) వ్యక్తిగత అవసరాలను పంచుకోవడం తరువాత (3) ప్రార్థించడం.**

సమూహం యొక్క ప్రాథమిక ఉద్దేశ్యం అధ్యయనము అయితే, అధ్యాయన సమయం ఎక్కువ మరియు ఇతర భాగాలు తక్కువగా ఉండవచ్చు; కానీ మూడు భాగాలను ఇంకా చేర్చాలి. సమూహం యొక్క ఉద్దేశ్యం అధ్యాత్మిక జవాబుదారీతనం అయితే, అధ్యాయన సమయం తక్కువగా ఉండవచ్చు, కాని వారు చదువుతున్న కొన్ని విషయాలు ఉండాలి.

ఒక సమూహానికి వ్యక్తిగత పంచుకోవడము మరియు చర్చ ఉంటే కానీ అధ్యయనము చేయడానికి పాఠ్య అంశాలు లేకపోతే, అది అస్తవ్యస్తంగా మారుతుంది. ఇది కొంతమంది సభ్యుల వ్యక్తిత్వాలచే ఆధిపత్యం చెలాయించబడును. పాఠం వారి మనస్సులో ఉన్నడానికి మించి సత్యానికి ప్రతిస్పందించేలా చేస్తుంది.

**(3) కూడికలను సమయానికి ప్రారంభించండి మరియు సమయానికి ముగించండి.**

మీరు ప్రారంభించి ఆలస్యంగా ముగించినట్లయితే, వారి స్వంత విలుపైన సమయాన్ని వృధావారు అవుతారు, వారు ఆలస్యముగా రావడం ప్రారంభిస్తారు లేదా కొన్ని సమావేశాలకు రారు.

**(4) కూడిక ఎప్పుడు ముగుస్తుందో తేదీని నిర్ణయము చేయండి.**

సభ్యులు తమ సమర్పణ ఎంతకాలం ఉందో తెలుసుకోవాలి. సాధారణంగా, క్రొత్త సమావేశాల ప్రారంభము తరువాత క్రొత్త సభ్యులను సమూహములో చేరడానికి అనుమతించకూడదు, క్రొత్తగా మారుమనస్సు పొందినవారికి సమూహము వారి కోసం తిరిగి మళ్ళీ అవే పాఠాలను చెప్పేటప్పుడు తప్ప. సమూహం పాఠాల శ్రేణిని అధ్యయనము చేస్తుంటే, పాఠాల సంఖ్య వారు కలిసే వారాల సంఖ్యను అనుక్రమపరచండి. వారు అధ్యాత్మిక జవాబుదారీతనం కొరకు కలుస్తుంటే, వారు ఆరు నెలల వ్యవధిని నిర్ణయించవచ్చు. చివరికి, వారు మళ్ళీ కార్యక్రమమును నిర్వహించవచ్చు. ఆ సమయములో కొంతమంది సభ్యులకు వదిలిపేయవచ్చు, మరియు సమూహం క్రొత్త సభ్యులు చేరడానికి అనుమతిస్తూ వుందో లేదో పరిగణించవచ్చును.

**(5) అధ్యయనము చేసేటప్పుడు, జ్ఞానం కోసమే కాక జీవితాన్ని మార్చే ఉద్దేశ్యాన్ని దాని స్వంత ప్రయోజనం కొరకు నొక్కి చెప్పండి.**

అధ్యయనము నుండి వ్యక్తిగత, ఖచ్చితమైన అన్వయములను చేయగలిగితే సమూహం విలువైనదని ఒక సభ్యుడు భావిస్తాడు.

**(6) తీర్మానాలుపై అనుసరించండి.**

ఎవరైనా ఒక సమస్యను పంచుకున్నట్లయితే, అతడు ఒక ఖచ్చితమైన చర్య తీసుకోవాలని తీర్మానము చేస్తాడు, అతడు చేస్తానని చెప్పినట్లు అతడు చేశాడా అని తదుపరి సమావేశంలో అడగండి.

**(7) అధ్యాత్మిక మార్గదర్శకత్వం ఇవ్వడానికి వ్యక్తిగతంగా సభ్యునితో కలవడానికి నాయకుడు అందుబాటులో ఉండాలి.**

ఇతర సభ్యులు ప్రోత్సాహం కొరకు ఇతర సమయాల్లో కూడా వారిని కలువండి.

**(8) మంచి సమావేశ స్థలాన్ని ఎంచుకోండి.**

ఇది ఇంటి వాతావరణంతో అనధికారిక సమావేశ స్థలంగా ఉండాలి. సీటింగ్ వీలైనంత వృత్తాకారంగా ఉండాలి, తద్వారా ప్రతి సభ్యుడు ప్రతి ఇతర సభ్యుల ముఖాన్ని చూడగలడు. ఇది పాల్గొనడాన్ని ప్రోత్సహిస్తుంది. అంతరాయాలు లేదా పరధ్యానం లేని ప్రదేశంలో కలుసుకోండి.

**(9) మంచిగా వినే అలవాట్లను పాటించండి.**

మంచి శ్రవణ గుర్తులు కంటి పరిచయం, కేంద్రీకృత వ్యక్తీకరణ, పరధ్యానాన్ని విస్మరించడం మరియు ప్రాయకుని యొక్క హాస్యం లేదా ఇతర భావోద్వేగాలకు ప్రతిస్పందన ఉండాలి.

**(10) ఏ సభ్యుడు ఎప్పుడూ నిశ్శబ్దంగా ఉండకుండ నిర్ధారించుకోండి.**

పెద్దగా మాట్లాడని సభ్యునికి ఒక ప్రశ్నను అడగండి ("నవీన్, దీని గురించి మీరు ఏమనుకుంటున్నారు?").

**(11) వ్యక్తిగతంగా ఏదైనా పంచుకోవాలని సభ్యునిపై ఒత్తిడి చేయవద్దు.**

బదులుగా, అతడు మాట్లాడటానికి సంకోచించని వాతావరణాన్ని సృష్టించడానికి ప్రయత్నించండి. సభ్యుడిని కంటిచూపుతో చూడడము ద్వారా మరియు అతడు చెప్పినదాన్ని ప్రశంసించడం ద్వారా అతని విశ్వాసాన్ని పెంచుకోండి.

**(12) వారి విశ్వాసాన్ని పెంపొందించడానికి వారు సమాధానం చెప్పగల ప్రశ్నలను అడగడానికి ప్రయత్నించండి.**

ఎవరైనా తప్పు సమాధానం ఇస్తే, సరిచేయడానికి ముందు సమాధానం గురించి ఏదైనా మంచిగా ధృవీకరించడానికి ప్రయత్నించండి.

**(13) ప్రతి వ్యాఖ్యను విమర్శించే ముందు ఏదో ఒక విధంగా దానిని ధృవీకరించడానికి ప్రయత్నించండి.**

**(14) ఎవరైనా ఎక్కువగా మాట్లాడటం మరియు అన్ని ప్రశ్నలకు తానే సమాధానం చెప్పే ధోరణి ఉంటే, అతన్ని పరిమితం చేయడానికి ఒక మార్గాన్ని కనుగొనండి.**

ఖచ్చితమైన సభ్యులకు ప్రశ్నలను నిర్దేశించడం ఒక మార్గం. లేదా "మిగతావాళ్ళు ఏమనుకుంటున్నారు?" ఒక చర్చలో, “ఇంకా దీని గురించి మాట్లాడని వ్యక్తి నుండి వినండి” అని మీరు అనవచ్చు.

ఒక సభ్యుడు ఇంకా ఎక్కువగా మాట్లాడితే, నాయకుడు సమావేశానికి వెలుపల అతనితో మాట్లాడవచ్చు. అతడు ఇలా చెప్పగలడు: “ నవీన్, మీరు త్వరగా ఆలోచించేవారు మరియు చర్చలలో త్వరగా స్పందించగలరు, కాని మనం అన్నింటికి త్వరగా సమాధానం ఇస్తే మరికొందరు పాల్గొనరని నేను ఆందోళన చెందుతున్నాను. ప్రతి ఒక్కరిని పాల్గొనడానికి మీరు నాకు సహాయం చేయగలరా? ”

**(15) సమూహాన్ని విస్మరిస్తూ ఇద్దరు లేదా ముగ్గురు సభ్యులను వారిలో వారే స్వంత చర్చకు అనుమతించవద్దు.**

ఎవరైనా ఎవరిని గురించి అయిన చాలా సేపు వాదిస్తూ ఉండాలనుకుంటే, సమావేశం వెలుపల చర్చను ముగించాల్సి ఉంటుందని అతనికి చెప్పండి.

**(16) ఇతరులను అంతరాయం కలిగించడానికి ఎవరినీ అనుమతించవద్దు.**

మీ చేతిని పైకెత్తి, అంతరాయాన్ని నిశ్చయంగా ఆపండి మరియు మొదటి ప్రాయకుడిని పూర్తి చేయడానికి అనుమతించండి. లేకపోతే, చర్చ ఎల్లప్పుడూ తక్కువ మర్యాదగల సభ్యులచే ఆధిపత్యం చెలాయించబడును. తక్కువ నిశ్చయత కలిగిన వ్యక్తులు తమ వాక్యాలను పూర్తి చేయలేరని నిరాశ చెందుతారు.

**(17) ఫిర్యాదులను వినండి.**

ఏదైనా ఫిర్యాదు సరిదిద్దగల సమస్యను చూపవచ్చు. అసంతృప్తి గుర్తులను విస్మరించవద్దు. సమూహము సమావేశంలో ఎవరైనా అసంతృప్తిగా ఉంటే, అతడు ప్రయోజనం అర్థం చేసుకోకపోవచ్చు లేదా అతనికి చెల్లుబాటు అయ్యే ఫిర్యాదు ఉండవచ్చు.

**(18) ఒక సభ్యుడు నిరంతరం వ్యతిరేకత, విఘాతం కలిగించే, వాదించే లేదా విసుగు చెందితే, అతడు సమూహం యొక్క లక్ష్యాలను గ్రహించాలేదని గుర్తించండి.**

సమూహం అతడు ఊహించినది కాకపోవచ్చు. సమూహం యొక్క ఉద్దేశ్యాన్ని చూడటానికి అతనికి సహాయపడటానికి అతనితో వ్యక్తిగతంగా మాట్లాడండి.

**(19) నాయకుడు ప్రతి సమస్యకు సమాధానం తెలుసుకోవలసిన అవసరం లేదు.**

అతని పాత్ర అన్నింటికీ సమాధానం కలిగి ఉండటమే కాదు, ప్రార్ధనలో భారాలను భరించడానికి సమూహాన్ని నడిపించాలి.

**(20) కార్యక్రమములో అంతరాయాలతో సౌకర్యవంతంగా మరియు ఓపికగా ఉండండి.**

మన జీవితంలోని సంఘటనలు దేవుని అభివృద్ధిలో భాగమని గుర్తుంచుకోండి. అందులో సమస్య ఒక అవకాశం.

**(21) ఒక సభ్యుడు తన అవసరాలను పంచుకోవడానికి మొత్తం సమావేశాన్ని తరచూ తీసుకుంటే, మరొక సమయంలో అతనికి సలహా ఇవ్వండి.**

ఇలా జరిగితే, సమావేశం వారి నుండి దొంగిలించబడిందని ఇతర సభ్యులు భావిస్తారు. సమూహం దాని ప్రయోజనాన్ని కోల్పోనివ్వవద్దు, సభ్యులు కలిసి అంగీకరిస్తే తప్ప ప్రయోజనం మార్చబడాలి.

**(22) చర్చలు దెబ్బతినడానికి అనుమతించవద్దు.**

స్థానిక సంఘము మరియు ఇతర నాయకులను విమర్శించడానికి ఈ బృందం ఒక వేదికగా మారవద్దు.

**(23) సమూహం యొక్క ప్రభావం, దాని ద్వారా పనిచేసే దేవుని శక్తిపై ఆధారపడి ఉంటుందని గుర్తుంచుకోండి.**

సమూహం దేవుడు ఉపయోగించే ఒక లేఖన నిర్మాణం మాత్రమే.

# పాఠం 19

# శిష్యత్వము: ప్రార్థన మరియు అభ్యాసం

## తరగతి నాయకుడికి గమనిక

*ఈ చివరి పాఠంలో, విశ్వాసుల కొరకు పౌలు చేసిన ప్రార్థనలు మన ప్రార్థన మరియు పరిచర్యకు ఎలా మార్గనిర్దేశం చేస్తాయనే దాని గురించి సమూహం అధ్యయనము చేస్తుంది.*

*అప్పుడు, పాఠం శిష్యత్వానికి సంబంధించిన పాఠాలలోని శ్రేణిని పరిచయం చేస్తుంది. ఈ పాఠాన్ని అధ్యయనము చేసేటప్పుడు తరగతి మరికొన్ని పాఠాలను చూడాలి, ఆపై సాధన చేయవలసిన దానిని ఎలా చేయాలో ప్లాన్ చేయాలి.*

*ఈ నియామకాన్ని నెరవేర్చడానికి సమూహం ఒకటి కంటే ఎక్కువసార్లు కలుసుకోవాలి.*

*కోర్సు కొరకు పాఠాలు పూర్తి చేసిన విద్యార్థులు బైబిల్ సువార్తీకరణ మరియు శిష్యత్వం క్రొత్తగా మారుమనస్సు పొందినవారి కొరకు ఈ పాఠాలను అభ్యసించాలి. మొదట, సమూహానికి ఒకరికి బోధించడం ద్వారా పాఠం ఎలా నేర్పించాలో ఎవరైనా ఒకరు దానిని ప్రదర్శించాలి. అప్పుడు, ఈ తరగతి ప్రతి సభ్యులు సాధన చేయాలి, వారి సాధన కొరకు కనీసం ఒక పాఠమైన ఉండాలి. సమూహం ప్రదర్శించిన పాఠాన్ని చూసిన తరువాత, వారు చిన్న సమూహాలుగా విభజించబడతారు, తద్వారా ఎక్కువ మంది ఒకే సమయంలో ఆ పాఠంను ప్రముఖంగా సాధన చేయవచ్చు. నలుగురి సమూహాలలో, ప్రతి సభ్యుడు ఒక పాఠానికి సాధన చేయాలి మరియు మిగతా ముగ్గురు సభ్యులను ప్రతి ఒక్కరూ ఒక పాఠానికి గమనించాలి.*

## విశ్వాసుల కొరకు పౌలు చేసిన ప్రార్థనలను ప్రార్థించడం

విశ్వాసుల కొరకు పౌలు చేసిన ప్రార్థనలు క్రొత్త క్రైస్తవునికి ఏమి కావాలో తెలియజేస్తాయి. ఈ ప్రార్థనలు యవ్వన క్రైస్తవుల కొరకు ప్రార్థించడంలో మనకు మార్గనిర్దేశం చేస్తాయి, ఎందుకంటే పౌలు ప్రార్థించిన అంశాలను కూడా మనం ప్రార్థించాలి. ఈ ప్రార్థనలు మన పరిచర్యకు కూడా మార్గనిర్దేశం చేస్తాయి, ఎందుకంటే దేవుడు వారి కొరకు ఏమి చేస్తున్నాడో దానికి మనము సహకరించాలి.

మూడు వేర్వేరు సమూహాల కొరకు పౌలు చేసిన ప్రార్థనలను చూద్దాం.

**థెస్సలొనీకయుల కొరకు పౌలు చేసిన ప్రార్థన**

► 1 థెస్సలొనీక 5:23-24 చదవండి.

థెస్సలొనీకయులకు వ్రాసిన మొదటి లేఖన పరిశుద్ధతకు పిలుపునిచ్చింది. ప్రతి విశ్వాసి విజయం మరియు పవిత్రతో జీవించడానికి పిలువబడ్డారు, మరియు విశ్వాసం ద్వారా అది సాధ్యమని దేవుడు వాగ్దానం చేశాడు. ప్రతి విశ్వాసిని విజయం మరియు పవిత్రతలోనికి తీసుకురావాలనే లక్ష్యంతో మనం ప్రార్థన చేయాలి మరియు బోధించాలి.

**ఫిలిప్పీయుల కొరకు పౌలు చేసిన ప్రార్థన**

► ఫిలిప్పీయులకు 1:9-11 చదవండి.

ఈ వచనాలు నమ్మినవారి జీవితంలో కొనసాగుతున్న ప్రక్రియ గురించి చెబుతారు. అతని ప్రేమ నిరంతరం పెరుగుతూ ఉండాలి. అది జరిగినప్పుడు, ఏది ఉత్తమమో తెలుసుకునే అతని సామర్థ్యం కూడా పెరుగుతుంది. అతడు గ్రహించినప్పుడు, అతడు తన జీవితాన్ని ఉత్తమమైన వాటిపై దృష్టి పెట్టడానికి అనుగుణంగా మార్చుకుంటాడు. అతడు స్వచ్ఛమైన జీవితం జీవించడానికి మరియు నేరారోపణ లేకుండా ఉండటానికి ఇది జరగాలి.

ఈ వచనాలలో పౌలు వ్రాసిన విశ్వాసులు కొంతకాలంగా క్రైస్తవులే. అయినప్పటికీ, వారు దేవునిపట్ల తమ ప్రేమను అభివృద్ధి పొందుదురని , ఆ ప్రేమ ద్వారా , వారి పట్ల దేవుని చిత్తాన్ని బాగా అర్థం చేసుకోగలరని పౌలు ప్రార్థిస్తున్నాడు.

యవ్వన విశ్వాసి పరిగణించవలసిన కొన్ని ప్రశ్నలు ఇక్కడ ఉన్నాయి:

- ఒక వైఖరి, అలవాటు లేదా చర్య ఉత్తమమైనది కాదని దేవుడు నాకు చూపించినప్పుడు నేను నా జీవితంలో మార్పు కొరకు తీసుకొన్నఉదాహరణ ఏమిటి?
- నా జీవితంలో నాకు సందేహాలు ఏమైనా ఉన్నాయా?
- దేవుడు ప్రార్థన ద్వారా నేను మార్చుకోవాల్సినవి తెలియజేయుటకు నేను సిద్ధంగా ఉన్ననా ?

**కొలొస్సయుల కొరకు పౌలు చేసిన ప్రార్థన**

► కొలొస్సయులకు 1:9-12 చదవండి.

జ్ఞానం మరియు అధ్యాత్మిక అవగాహనతో వారు దేవుని చిత్తాన్ని తెలుసుకోవాలని ఆయన ప్రార్థించారు. క్రొత్తగా మారుమనస్సు పొందిన వారికి తమ జీవనశైలి కొరకు దేవుని చిత్తం గురించి ఇంకా అర్థం కాలేదు. తన జీవితంలో కొన్ని

అలవాట్లు, మాటలు మరియు వైఖరులు మారాలని అతడు క్రమంగా గ్రహిస్తాడు. అతడు దేవుణ్ణి ప్రేమిస్తున్నందున, అతడు తన జీవితాన్ని దేవుని చిత్తానికి అనుగుణంగా మార్చుకొంటాడు. శిష్యుడు ప్రార్థన చేయాలి మరియు దేవుని చిత్తాన్ని గుర్తించమని యవ్వన క్రైస్తవునికి జాగ్రత్తగా బోధించాలి.

దేవుని చిత్తాన్ని బాగా అర్థం చేసుకున్న ఫలితంగా, వారు "ప్రభువుకు తగిన నడకను కలిగి ఉంటారు" అని ఆయన అన్నారు. వారు దేవునికి మరింత సరైన ప్రతినిధులు అవుతారు. వారి జీవితాలు కృపతో రూపాంతరం చెందుతూ, వారి వృత్తికి సరిపోయినట్లుగా వారు జీవిస్తారు. శిష్యుడు గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటంటే, ఈ ప్రక్రియ కొంతకాలం కొనసాగేవరకు, యవ్వన క్రైస్తవుడి జీవితంలో కొన్ని అసమానతలు కనిపిస్తాయి.

“యోగ్యమైన నడక” యొక్క ఒక భాగంలో "ప్రతి శ్రేష్టమైన పనిలో ఫలభరితముగా ఉండాలి" ప్రతి శ్రేష్టమైన పనిలో ఒక యవ్వన క్రైస్తవుడు బాగా ఫలించకపోయినప్పుడు మనం ఆశ్చర్యపోనవసరం లేదు. అతడు ఇంకా బాధ్యతగా మరియు క్రైస్తవ పని పట్ల స్పృహలో ఉండకపోవచ్చు.

"సహనంతో మరియు దీర్ఘాయువుతో కూడిన ఆనందముతో" ఉండగలమని కూడా ఈ వచనాల ద్వారా చెబుతున్నాడు. అతడు సేవ చేస్తున్నప్పుడు మరియు భారము భరిస్తున్నప్పుడు ఆ వ్యక్తి క్రైస్తవ ఆనందాన్ని అనుభవిస్తూ కొంత అధ్యాత్మిక పరిపక్వతను పొందాతాడు.

**పౌలు ప్రార్థనల గురించి ముగింపు తీర్మానాలు**

యవ్వన క్రైస్తవులకు పౌలు చేసిన ప్రార్థనలు శిష్యత్వపు పని గురించి చాలా చెబుతాయి. విశ్వాసుల అభివృద్ధికి సరైన లక్ష్యాలను కలిగి ఉండాలి. మనం అభివృద్ధిని గుర్తించగలగాలి. యవ్వన క్రైస్తవుడిలో అసమానతలు, అపార్థాలు మరియు బాధ్యతారాహిత్యాన్ని చూసి మనం ఆశ్చర్యపోనవసరం లేదు. క్రైస్తవ లక్షణాలన్నీ అకస్మాత్తుగా కనిపిస్తాయని మనం ఆశించకూడదు.

పౌలు వారి పరిచర్య శిక్షణ లేదా పరిచర్య నైపుణ్యాల అభివృద్ధి గురించి పెద్దగా పట్టించుకోలేదని మనం గమనించాలి. వారి విశ్వాసం మరియు క్రైస్తవ స్వభావం యొక్క అభివృద్ధి గురించి అతడు చాలా శ్రద్ధ వహించాడు. కొందరు చక్కగా పరిచర్య చేయగలరు కాని క్రైస్తవ స్వభావం లేని వ్యక్తులతో మనం సంతృప్తి చెందకూడదు.

ఉపాధ్యాయుడు తన ఉదాహరణ మరియు సమాచారం విలువైనదిగా వివరించుట ముఖ్యమైనది. పై రెండు ప్రార్థనలలో అభ్యాసం నొక్కి చెప్పబడింది. జ్ఞానం అధ్యాత్మిక జీవిత ప్రవర్తనలు ఇమిడి ఉంటుంది. గురువు తన మాదిరిని చూపడము ద్వారా గొప్ప ప్రభావాన్ని చూపుతాడు.

మనం ప్రభావితం చేసే యవ్వన క్రైస్తవుల కొరకు పౌలు వలె ప్రార్థనలు చేయాలి. ఈ ప్రక్రియలు వారి జీవితంలో జరగడానికి మనము పరిశుద్ధాత్మపై ఆధారపడాలి.

క్రింది ప్రార్థన క్రొత్తగా నమ్మిన క్రైస్తవుల కొరకు పౌలు చేసిన ప్రార్థనల మీద ఆధారపడి ఉంటుంది.

**యవ్వన క్రైస్తవుల కొరకు నమూనా ప్రార్థన**

పరలోకమందున్న తండ్రీ,

మీరు అతన్ని సంపూర్ణంగా పరిశుద్ధపరచాలని నేను ____________ కొరకు ప్రార్థిస్తున్నాను. అతడు తన చర్యలు, వైఖరులు మరియు ఉద్దేశ్యాలలో పవిత్రంగా ఉండాలని ప్రార్థిస్తున్నాను.

మీ పట్ల అతని ప్రేమ పెరుగుతూ ఉండటానికి సహాయపడండి, తద్వారా అతని పట్ల మీ పరిపూర్ణ సంకల్పం ఏమిటో అతడు బాగా అర్థం చేసుకుంటాడు. ఏది ఉత్తమమో మరియు ఎల్లప్పుడూ దానిని ఎన్నుకోవటానికి అతనికి సహాయపడండి, తద్వారా అతని జీవితం మీ మహిమకు ఫలాలను ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను.

క్రైస్తవుడిలా ప్రతిరోజు జీవించడానికి అతనికి సహాయపడండి, ప్రతి విషయంలోనూ మిమ్మల్ని సంతోషపరచుటకు మరియు మీ మార్గాలను గురించి మరింత తెలుసుకోనుటకు సహాయపడండి. మీ నుండి బలాన్ని పొందటానికి అతనికి సహాయపడండి, తద్వారా అతడు విజయంతో జీవించగలడు మరియు శ్రమలను, పరీక్షలను ఆనందంతో భరించగలడు. మీరు ఇచ్చే కృపకు ఆయన ఎప్పుడూ కృతజ్ఞతలు తెలుపు విధముగా సహాయము చేయండి.

యేసు నామంలో నేను ప్రార్థిస్తున్నాను తండ్రీ, ఆమేన్.

# సిఫార్సు చేయబడిన పుస్తకాలు

**పుస్తకాలు:**


Coleman, Robert. *The Master Plan of Evangelism*. Ada: Revell, 2010.

Coleman, Robert. *The Master Plan of Discipleship*. Ada: Revell, 1997.

Eims, Leroy. *The Lost Art of Disciple Making*. Grand Rapids: Zondervan, 1978.

Friedeman, Matthew. *The Master Plan of Teaching*. Wheaton: Victor Books, 1991.

Gorman, Julie. *Community That is Christian: A Handbook on Small Groups*. (2nd edition). Ada: Baker Books, 2002.

Neighbor, Ralph. *Where Do We Go from Here?* Touch Publications, 1991. (Available on Kindle, 2011.)

Snyder, Howard. *The Radical Wesley: Patterns for Church Renewal*. Downers Grove: Intervarsity Press, 1980.

Snyder, Howard. *The Problem of Wineskins*. Franklin: Seedbed Publishers, 2017.

Wilkinson, Bruce. *The Seven Laws of the Learner*. New York: Multnomah, 1992.


**ఆన్‌లైన్ వనరులు:**

Evangelism training, gospel tracts, and other information is available from Ray Comfort and Kirk Cameron at https://www.livingwaters.com/.

For information about outdoor evangelism using painted diagrams, see the websites of Open Air Campaigners at https://www.oacgb.org.uk/ and https://oacusa.org.

*Cultivate Discipleship Lessons,* from Shepherds Global Classroom—26 lessons for discipling new believers. Available for download from https://www.shepherdsglobal.org/courses.

Excellent material for discipling new converts is available from Nathan Brown at https://comeafterme.com/.

# అసైన్‌మెంట్‌ల రికార్డు

విద్యార్థి పేరు ________________________________________

| పాఠం | అసైన్మెంట్ 1 | అసైన్మెంట్ 2 | అసైన్మెంట్ 3 |
|---|---|---|---|
| 1 | | | |
| 2 | | | |
| 3 | | | |
| 4 | | | |
| 5 | (పరీక్ష) | | |
| 6 | | | |
| 7 | | | |
| 8 | | | |
| 9 | | | |
| 10 | | | (పరీక్ష) |
| 11 | | | |
| 12 | | | |
| 13 | | | |
| 14 | | | |
| 15 | | | |
| 16 | | | |
| 17 | | | |

Shepherd's Global Classroom నుండి పూర్తి చేసిన సర్టిఫికేట్ కొరకు దరఖాస్తు మా వెబ్‌పేజీలో www.shepherdsglobal.org వద్ద పూర్తి కావచ్చు. సర్టిఫికెట్లు తమ విద్యార్థి (ల) తరపున దరఖాస్తును పూర్తిచేసే బోధకులు మరియు ఫెసిలిటేటర్లకు ఎస్జీసీ అధ్యక్షుడి నుండి డిజిటల్‌గా పంపబడతాయి.